సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 296

శనివారం 17-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

greenko am green

VIKSIT INDIA 2047 NGHM NATIONAL GREEN HYDROGEN MISSION

తొలి భారీ పరికరాల స్థాపనోత్సవం

ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ & గ్రీన్ అమోనియా కాంప్లెక్స్

కాకినాడ, ఆంధ్రప్రదేశ్

am green

సుస్వాగతం



శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
గౌరవనీయులైన ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు
గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి వర్యులు

ది. 17, శనివారం, జనవరి 2026, ఉదయం 11 గంటలకు,
వేదిక: AM గ్రీన్ అమ్మోనియా ఫెసిలిటీ, కాకినాడ, ఆంధ్రప్రదేశ్

ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు

- ప్లాంట్ కోసం USD 2+ బిలియన్ల పెట్టుబడి మరియు పునరుత్పాదక ఇంధనం & స్టోరేజ్ కోసం అదనంగా USD 8 బిలియన్ల పెట్టుబడిని ప్రోత్సహించే భారతదేశపు మొట్టమొదటి ఇంధన ఎగుమతి ప్రాజెక్ట్.
- FID (తుది పెట్టుబడి నిర్ణయం) పూర్తి చేయబడింది మరియు జర్మనీకి చెందిన M/s Uniper తో ఆఫ్-టేక్ (కొనుగోలు) ఒప్పందం కుదుర్చుకోబడింది.
- గ్రీన్ కో (Greenko) గ్రూప్ అభివృద్ధి చేస్తున్న 100 GWh ఎనర్జీ క్లౌడ్ స్టోరేజ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఇది సాధ్యమైంది.
- ఏడాదికి 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా (GNH3) సామర్థ్యం మరియు 1950 MW ఎలక్ట్రోలైజర్ సామర్థ్యం.
- AM Green సంస్థ 2032 నాటికి 5 MTPA గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది, ఇది భారత జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ (NGHM) లక్ష్యాలకు 20% తోడ్పడుతుంది.
- ఇది వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ యొక్క ట్రాన్సిషనింగ్ ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఇనిషియేటివ్‌లో భాగం.

భారతదేశం నుండి ప్రపంచానికి ఎగుమతి చేయడం కోసం సౌర, పవన, నీరు మరియు గాలి నుండి "పరివర్తనాత్మక శక్తిని" సృష్టించడం.

OTS:AMG:SAKSHI:170126

greenko am green

DELHI : 13th Floor, HT House, 18-20, KG Marg, New Delhi - 110001 | HYDERABAD : Plot No.12, Hitech City, Madhapur, Hyderabad - 500081 | Email us : info@amgreen.com

AM GREEN TRANSFORMATIONS
100 GWh శక్తి నిల్వ సామర్థ్యం (ఎనర్జీ స్టోరేజ్) భారతదేశంలో ఎనర్జీ మార్పును సాధ్యం చేసే క్లౌడ్-ఎనేబుల్డ్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్లాట్‌ఫారమ్, 6680 మెగావాట్ల IRESP కార్యకలాపాల్లో ఉంది.
ప్రపంచానికి ఎగుమతి చేయడం కోసం 10 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ / 50 లక్షల టన్నుల గ్రీన్ అమోనియా సామర్థ్యం నెలకొల్పుతుంది.
పునరుత్పాదక శక్తి (RE) సామర్థ్యాలతో నడిచే గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్, ప్రపంచ మార్కెట్ల కోసం అత్యల్ప కార్బన్ ఉద్గారాలున్న అల్యూమినియాన్ని ఉత్పత్తి చేస్తుంది.
AI
AI ఫ్యాక్టరీలు మరియు సార్వభౌమ డేటా క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌ల కోసం గ్రీన్ కంప్యూట్ మరియు గ్రీన్ డేటా సెంటర్లను నెలకొల్పుతుంది.
ABEPL
కెమ్పొలిస్ టెక్నాలజీ ఉపయోగించే Bio2x ప్లాట్‌ఫామ్ ద్వార లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్‌ను Gen2 ఇంధనాలుగా మార్పు చేసే పరిశ్రమలను నెలకొల్పుతుంది.
ట్రెడిషనల్ ఎనర్జీ వేల్యూ చైన్
Hydrocarbon fields
Steam Methane Reforming
Ammonia Synthesis
Methanol Synthesis
UPSTREAM
MIDSTREAM
DOWNSTREAM
AM Green ఎనర్జీ వేల్యూ చైన్
Solar
Wind
Non-Food Biomass
Storage Assets & National Grid Connectivity
Water Electrolysis Green H2 Production
RNG based Syngas / Ethanol production
Carbon Capture from existing fossil and bio sources
Ammonia Synthesis and Crackers
Methanol / MTO / SAF Synthesis
Hydrogen / Energy Carrier Transportation
Kurnool Integrated Renewable Energy Storage Project
greenko
am green
DELHI : 13th Floor, HT House, 18-20, KG Marg, New Delhi - 110001 | HYDERABAD : Plot No.12, Hitech City, Madhapur, Hyderabad - 500081 | Email us : info@amgreen.com
CTS:AMG:SAKSHI:170126

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 6.50
సంపుటి: 18 సంచిక: 296
శనివారం 17-1-2026
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు పాడిపంటలతో పులకించాలి'

నిదురించే తోటకు..
ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ తెలుగువారికి కొన్ని జ్ఞాపకాలను మిగిల్చారు - IVలో

ఆర్‌సీబీ విజయాల 'హ్యాట్రిక్'
డబ్ల్యూపీఎల్‌లో గుజరాత్‌పై బెంగళూరు 32 పరుగులతో గెలుపు -స్పోర్ట్స్‌లో


ఇక 'గ్రీన్‌లాండ్ టారిఫ్'!
గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో అమెరికాకు దన్నుగా నిలవని దేశాలపై అధిక టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు.
వివరాలు 6లో ▸

ముంబై కోటపై బీజేపీ జెండా!
ముంబై కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంది.
వివరాలు 6లో ▸

నాయకత్వ స్థానానికి ఎదగాలి
రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ ట్రెండ్స్, టెక్నాలజీలో భారత్ నాయకత్వం వహించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.
వివరాలు 6లో ▸

కెనడా, చైనాల స్నేహగీతం
కెనడా అమెరికాకు దూరమవుతూ.. చైనాకు దగ్గరవుతోంది. చైనా ఈవీలపై టారిఫ్‌లను 100% తగ్గించడానికి కెనడా అంగీకరించింది.
వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

ఇద్దరు మృతి.. ఇద్దరు గల్లంతు

పండుగ వేళ సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వెళ్లిన ఇద్దరు మృతి చెందగా.. ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. ఈ విషాద ఘటన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఇసుకపల్లిలో శుక్రవారం జరిగింది.
వివరాలు 12లో ▸

ఇదే చివరి అవకాశం

తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేల్లో.. ముగ్గురికి సంబంధించిన అనర్హత పిటిషన్ల విచారణను స్పీకర్ ఇంకా ముగించకపోవడం పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.
వివరాలు 12లో ▸

19న పోలవరానికి విదేశీ నిపుణుల కమిటీ

పోలవరం ప్రాజెక్టులో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి, గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన విదేశీ నిపుణుల కమిటీ ఈనెల 19న రాష్ట్రానికి వస్తోంది.
వివరాలు 9లో ▸

జల వివాదాలపై 30న తొలి భేటీ



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జల సంఘం చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ ఈ నెల 30న ఢిల్లీలో సమావేశం కానుంది. ఈ కమిటీ 3 నెలల్లో వివాదాలకు పరిష్కారాలు చూపించాల్సి ఉంటుంది.
వివరాలు 9లో ▸

విజయవాడ రామవరప్పాడు వద్ద ఏర్పాటు చేసిన క్యాసినో బరి

జూదాల జాతర

అధికార టీడీపీ-జనసేన ప్రజాప్రతినిధులు, నేతల పర్యవేక్షణ

- రూ.వందల కోట్ల ముడుపులు వసూలు చేసి జూదాలకు పచ్చజెండా
- పండుగను సైతం ఆదాయ వనరుగా మార్చుకున్న టీడీపీ ఎమ్మెల్యేలు
- కనీవిని ఎరుగని స్థాయిలో పేకాట, గుండాట, ఇతర జూద క్రీడలు..
- క్యాసినోలు.. గోవా నుంచి క్లబ్ డాన్సర్లను రప్పించిన నిర్వాహకులు
- స్టేడియం తరహాలో సిట్టింగ్, ఏసీ గదులు, ఎల్ఈడీ స్క్రీన్లు, క్యారవాన్లు,
- బౌన్సర్లతో హంగామా.. ఐపీఎల్‌ను తలపించేలా పందేల బరులు
- బరుల వద్ద రెట్టింపు ధరలకు మద్యం.. యథేచ్ఛగా అశ్లీల నృత్యాలు
- కన్నెత్తి చూడని పోలీస్ యంత్రాగం.. కోర్టు ఆదేశాలు బేఖాతర్
- సంక్రాంతి సంబరాలంటూ ఎల్లో మీడియా మభ్యపుచ్చే యత్నాలు

12 లో

బాబు సర్కారు మైక్రో బ్రూవరీలు!

మున్సిపల్ కార్పొరేషన్ పరిధి దాటి ఏర్పాటుకు అనుమతి	పర్యాటకం ముసుగులో అస్మదీయులకు పందేరం	టీడీపీ మద్యం సిండికేట్‌కు మరో నజరానా

సాక్షి, అమరావతి: టీడీపీ మద్యం సిండికేట్ ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది! ప్రైవేట్ మద్యం దుకాణాలు, బార్లను అడ్డగోలుగా టీడీపీ సిండికేట్‌కు కట్టబెట్టిన చంద్రబాబు సర్కారు, ఆ అడ్డగోలు దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా అనుమతులు జారీ చేస్తోంది. ఊరూవాడ బెల్టుషాపులతో మద్యాన్ని ఏరులై పారిస్తోంది చాలక నకిలీ మద్యం తయారీని రాష్ట్రంలో కుటీర పరిశ్రమలా మార్చేసింది. ఇప్పటికే మద్యం ధరల పెంపు, బార్లపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఏఆర్ఈటీ) రద్దు చేయగా.. తాజాగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు తలుపులు బార్లా తెరిచింది. తద్వారా రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ బీరు తయారీకి అనుమతులిచ్చేసింది. పర్యాటకం ముసుగులో పక్కాగా కథ నడిపించింది. ఈ మేరకు చట్ట సవరణ చేసి, తమ అస్మదీయులకు కాసుల పంట పండించడానికి మార్గం సుగమం చేసింది.

నిబంధనలు సవరించి మరీ..

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం క్రాఫ్ట్ బీరు ఉత్పత్తి చేసే మైక్రో బ్రూవరీలను

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఏర్పాటు చేయాలి. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ విధానానికి చంద్రబాబు ప్రభుత్వం తూట్లు పొడిచింది. మైక్రో బ్రూవరీలను మునిసిపల్ కార్పొరేషన్ పరిధితో నిమిత్తం లేకుండా

మిగతా 3వ పేజీలో ▶

సాల్మన్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్త

దారుణ హత్య

పిన్నెల్లిలో సాల్మన్‌పై ఇనుపరాడ్లతో దాడి చేసిన టీడీపీ గూండాలు

తీవ్రంగా గాయపడి ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాటం

9 లో

- బాధితుడిపైనే కేసు నమోదు.. చికిత్స పొందుతూ మృతి
- మృతదేహాన్ని స్వగ్రామం పల్నాడు జిల్లా పిన్నెల్లికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు.. కొత్త వారెవరూ గ్రామంలోకి రాకుండా చుట్టుముట్టిన పోలీసులు
- గ్రామస్తులెవరూ మృతుడి ఇంటికి వెళ్లకుండా బందోబస్తు
- వీధి వీధినా బారికేడ్లు.. అధిక సంఖ్యలో పోలీసులు

మందా సాల్మన్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం 9 లో
వైఎస్సార్‌సీపీ తరఫున వైఎస్ జగన్ ప్రకటన
సాల్మన్ కుటుంబసభ్యులకు ఫోన్‌లో పరామర్శ

పాలించడానికి మీరు అర్హులేనా?

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

- రెడ్‌బుక్ రాజ్యాంగం ముసుగులో హత్యా రాజకీయాలు
- కక్షపూరిత రాజకీయాల ఫలితంగానే వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ హత్య
- భార్యను చూడ్డానికి వచ్చిన దళితుడిపై ఇనుప రాడ్లతో దాడి
- పొలిటికల్ గవర్నెన్స్ పేరుతో శాంతి భద్రతలు ధ్వంసం
- తగిన మూల్యం తప్పకుండా చెల్లించాల్సి ఉంటుంది
- సాల్మన్ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది

9 లో

సర్కారు నిర్లక్ష్యానికి మరో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని బలైంది. సకాలంలో వైద్యం అందక అసువులుబాసింది. సంక్రాంతికి తల్లిదండ్రులతో ఆనందంగా గడపాలని వచ్చిన కుమార్తె పండగ రోజే అనారోగ్యంపాలై మరణించడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఏడాదిన్నరగా వరుసగా ఆశ్రమ పాఠశాలల్లో మరణాలు సంభవిస్తున్నా.. సర్కారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. గిరిజన బాలల ప్రాణాలను బలిపీఠం ఎక్కిస్తోంది.

పూజిత (ఫైల్)

సర్కారు నిర్లక్ష్యానికి

మరో 'ఆశ్రమ' విద్యార్థిని బలి

సకాలంలో అందని వైద్యం.. 108కి ఫోన్ చేస్తే 2 గంటల తర్వాత వస్తామని జవాబు

- ఆటోలో పెదబయలు పీహెచ్‌సీకి తరలింపు
- పరిస్థితి విషమించడంతో పాడేరు జిల్లా ఆస్పత్రికి రిఫర్
- పాడేరు ఆస్పత్రికి వెళ్లేందుకూ అందుబాటులో లేని 108
- సంక్రాంతి పండగ వేళ కొరుపల్లి గ్రామంలో పెను విషాదం
- చంద్రబాబు అధికారం చేపట్టాక ఆశ్రమ పాఠశాలల్లో మరణ మృదంగం

3 లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర	ఫారం దగ్గర లైవ్ బర్డ్	రిటైల్ లైవ్ బర్డ్	డ్రెస్డ్ స్కిన్‌తో	స్కిన్ లెస్
₹75	164	191	277	315

Conditions Apply
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇలాంటి ఇబ్బందులు పెడుతున్నారనే సార్! మాటిమాటికీ హైదరాబాద్ పోవాల్సి వస్తోంది!!

ట్రంప్‌కు నోబెల్!

బహూకరించిన వెనెజువెలా విపక్ష నాయకురాలు మచాడో 6 లో

◀ ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతిని బహూకరిస్తున్న కొరీనా మచాడో

ఇరాన్‌పై దాడులు లేనట్లే!

- పూర్తి సంయమనం పాటించాలని అమెరికాను కోరిన మధ్యప్రాచ్య దేశాలు
- సైనిక చర్యకు దిగితే ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఆందోళన
- ఇరాన్‌పై దాడుల ఆలోచన లేదన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- మరోవైపు కుదుటపడని ఇరాన్
- కొనసాగుతున్న నిరసనలు

6 లో

డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా జగ్గన్నతోటలో ప్రభలను మోసుకెళ్తున్న భక్తులు

కోనసీమ జిల్లాలో వైభవంగా ప్రభల తీర్థాలు.. పోటెత్తిన భక్తులు

ప్రభలసీమలో జనపరవశం

5 లో

సంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపంగా నిలిచే ప్రభల తీర్థాలతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పల్లెలు మురిసిపోయాయి. అంబాజీపేట మండలం జగ్గన్నతోటతో పాటు కొత్తపేట, మామిడికుదురు మండలం కొర్లగుంట, కాట్రేనికోన మండలం చెయ్యేరుల్లో ప్రభల తీర్థాలు ఘనంగా జరిగాయి. అలాగే ఏకాదశ రుద్రుల దర్శనానికి భక్తులు పోటెత్తారు.

ఆదివాసీకి ఎంత కష్టం

- భార్య మృతదేహంతో 36 గంటల పాటు పడిగాపులు
- కేజీహెచ్‌లో ఆదివాసీ గిరిజనుడికి దారుణ అనుభవం
- అంబులెన్స్ లేక ఇక్కట్లు... స్పందించని యంత్రాంగం
- పంచనామాకు సకాలంలో రాని పోలీసులు
- ఆస్పత్రి ఎస్టీ సెల్ ఏర్పాటు చేసిన వాహనంలో తరలింపు

3 లో

ఆనందపు ప్రతి క్షణానికి KISNA
KFNC40436NAM
UP TO ₹5000 తగ్గింపు 5 గ్రాముకు
డైమండ్ & బంగారు ఆభరణాల తయారీ ఛార్జీలపై*
UP TO ₹1000 తగ్గింపు గ్రాముకు
డైమండ్ & బంగారు ఆభరణాల తయారీ ఛార్జీలపై*
90%* బైబ్యాక్ | 95%* ఎక్స్ఛేంజ్
వజ్రాల నగలపై తయారీ ఛార్జీలతో సహా
KISNA
DIAMOND & GOLD JEWELLERY
BY HARI KRISHNA GROUP
డైమండ్ మ్యానుఫ్యాక్చరింగ్‌లో గ్లోబల్ లీడర్ నుండి
మా ప్రస్తుత ప్రత్యేక షోరూమ్‌లు: ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం - గాజువాక, సంపత్ వినాయక దేవాలయం ఎదురుగా | విజయవాడ | శ్రీకాకుళం
తెలంగాణ, హైదరాబాద్ - శరత్ సిటీ మాల్ | ఇనార్బిట్ మాల్ – సైబరాబాద్ | సోమాజిగూడ | ఎ. ఎస్. రావు నగర్ | కరీంనగర్ | కూకట్‌పల్లి |
రాబోయే షోరూమ్‌లు: ఆంధ్రప్రదేశ్ – గుంటూరు | విశాఖపట్నం – ఇనోర్బిట్ మాల్ | మధురవాడ | తెలంగాణ, హైదరాబాద్ - హిమాయత్‌నగర్ | చందా నగర్
ICICI Bank 5% Instant Discount*
KISNA ఇప్పుడు భారతదేశం అంతటా 125 ప్రత్యేక షోరూమ్‌లు మరియు 1,500 కంటే ఎక్కువ షాప్-ఇన్-షాప్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంది | www.kisna.com
SCAN HERE

క్లుప్తంగా...

ఏపీ జలజీవన్ కార్పొరేషన్ అప్పు రూ.12 వేల కోట్లకు పెంపు

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కార్పొరేషన్ల ద్వారానే కాకుండా కొత్తగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి బడ్జెట్ బయట అప్పులు చేసే పరంపరను వేగంగా కొనసాగిస్తోంది. ఏపీ జలజీవన్ నీటి సరఫరా కార్పొరేషన్ ద్వారా తొలుత రూ.10 వేల కోట్లు అప్పు చేసేందుకు అనుమతించిన చంద్రబాబు ప్రభుత్వం... ఆ అప్పు పరిమితిని ఇప్పుడు రూ.12 వేల కోట్లకు పెంచేసింది. అప్పు పరిమితి పెంచడంతోపాటు నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఏబీఎఫ్ఐడీ) నుంచి రూ.5,000 కోట్లు తీసుకునే అప్పునకు చంద్రబాబు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అసలు, వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. రుణ వ్యవధి మొత్తం కాలానికి ప్రభుత్వ హామీ వర్తించనుంది. వడ్డీ రేటు, కాలవ్యవధి, మారిటోరియం తదితర వివరాలతో అసలు, వడ్డీ చెల్లింపు షెడ్యూల్‌తోపాటు షరతులు ఏమైనా ఉంటే జలజీవన్ నీటి సరఫరా కార్పొరేషన్ సమర్పించాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొంది. జలజీవన్ నీటి సరఫరా కార్పొరేషన్ ద్వారా రుణ సంస్థకు తిరిగి డబ్బులు చెల్లించడంలో విఫలమైన సమయంలో ప్రభుత్వ గ్యారెంటీ అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చిన మొత్తానికి రెండు శాతం గ్యారెంటీ కమీషన్‌గా జలజీవన్ నీటి సరఫరా కార్పొరేషన్ చెల్లించాలి. ఈ కార్పొరేషన్ రుణాల మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి అవసరమైన రెవెన్యూ రాబడుల కోసం మార్గదర్శకాలను అమలు చేయాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది.

భక్తులతో పోటెత్తిన మేడారం

ఎస్ఎస్ తాడ్వాయి: తెలంగాణలోని ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క–సారలమ్మలను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కర్ణాటకల నుంచి భక్తులు మేడారానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మేడారం వచ్చే రహదారులన్నీ ప్రైవేట్ వాహనాలతో నిండిపోయాయి. భక్తులు జంపన్న వాగులో స్నానాలు చేసి, అమ్మవార్ల దర్శనానికి క్యూ కట్టారు. సుమారు 5 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. కాగా, పస్రా నుంచి మేడారానికి వచ్చే మార్గంలో సుమారు 6 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడినట్టు అధికారులు తెలిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, పస్రా నుంచి తాడ్వాయి మీదుగా వాహనాలు మళ్లించి రద్దీని నియంత్రించారు.

బాబు సర్కారు మైక్రో బ్రూవరీలు!

▶ మొదటి పేజీ తరువాయి

ఎక్కడైనా ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తూ నిబంధనలను సవరించింది. మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దాటి 5 కి.మీ.లలో ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాదు త్రీ స్టార్ హోటళ్లు, అంతకంటే ఉన్నతస్థాయి హోటళ్లు, పర్యాటక కేంద్రాలైతే ప్రదేశంతో నిమిత్తం లేకుండా ఎక్కడ ఉన్నా మైక్రో బ్రూవరీలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చేసింది. మరో మాటలో చెప్పాలంటే.. రాష్ట్రంలో ఎక్కడైనా సరే బ్రూవరీలను ఏర్పాటు చేసి బీరు ఉత్పత్తి చేసేందుకు పచ్చ జెండా ఊపింది. ఈమేరకు జీవో 21 జారీ చేసింది.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

RULES - The Andhra Pradesh Brewery Rules, 2006 - Amendments - Orders - Issued.

REVENUE (EXCISE.II) DEPARTMENT

G.O.MS.No. 21 Dated: 12-01-2026

AMENDMENTS

In the said rules, in sub rule (sss) of rule 2, the following shall be substituted namely:

Rule 2"(sss) Micro Brewery:

Micro-Brewery means a small brewery situated on the premises of a 2 B license under the A.P. Excise (Grant of Licence of selling by Bar and conditions of licence) Rules, 2005, where draught beer is manufactured and served for consumption in glasses or pitchers within the premises. The installed capacity of such Micro Brewery shall not exceed 1000 BLs per day and shall be permitted in the municipal corporations and within the 5 km belt from the Municipal Corporation limits, in the designated tourism centers and in 3 star and above Hotels irrespective of location."

మైక్రో బ్రూవరీలకు అనుమతినిస్తూ చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు

నాడు డిస్టిలరీలు.. నేడు మైక్రో బ్రూవరీలు

మద్యం సిండికేట్ అడ్డగోలు దోపిడీకి రాచబాట వేయడంలో చంద్రబాబు ప్రభుత్వ మరోసారి తన మార్కు చూపించింది. గతంలోనూ చంద్రబాబు ఇదే రీతిలో తమ అస్మదీయులు, బినామీలు, టీడీపీ నేతల కుటుంబాలకు ఇదే రీతిలో అడ్డగోలుగా మద్యం డిస్టిలరీల ఏర్పాటుకు లైసెన్సులు జారీ చేసిన విషయం తెలిసిందే. 2019 నాటికి రాష్ట్రంలో 20 డిస్టిలరీలు ఉంటే... వాటిలో 14 డిస్టిలరీలకు టీడీపీ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చింది. మిగిలిన ఆరు డిస్టిలరీలకు ఇతర ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2019 నుంచి 2024 మధ్య ఒక్కటి కూడా కొత్త డిస్టిలరీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేదు. ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం మళ్లీ డిస్టిలరీలు, బ్రూవరీల ఏర్పాటు పేరుతో దందాకు తెరతీసింది. అందుకే మైక్రో బ్రూవరీలను ఎక్కడైనా ఏర్పాటు చేసేందుకు వీలుగా చట్ట సవరణ చేసింది. పర్యాటక రంగానికి ప్రోత్సాహం ముసుగులో టీడీపీ నేతలు త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మైక్రో బ్రూవరీలు ఏర్పాటు చేయనున్నారు. అందుకు వత్తాసు పలుకుతూ చంద్రబాబు సర్కారు బ్రూవరీల ఏర్పాటుకు తలుపులు బార్లా తెరిచింది. లైసెన్సులు కూడా ప్రభుత్వం టీడీపీ నేతలకే ఇవ్వనుందని ఎక్సైజ్ శాఖ వర్గాలే చెబుతున్నాయి. తద్వారా టీడీపీ మద్యం సిండికేట్‌కు చంద్రబాబు ప్రభుత్వం దాసోహమైందన్నది మరోసారి స్పష్టమైంది.

ఆదివాసీకి ఎంత కష్టం.. ఎంత కష్టం

- భార్య మృతదేహంతో 36 గంటలు పడిగాపులు
- విశాఖ కేజీహెచ్‌లో ఆదివాసీ గిరిజనుడికి దారుణ అనుభవం
- అంబులెన్స్ లేక ఇక్కట్లు.. స్పందించని యంత్రాంగం

మహారాణిపేట: నిరుపేద ఆదివాసీ మహిళ మృతదేహాన్ని స్వగ్రామం తరలించేందుకు వారి కుటుంబం నరక యాతన అనుభవించింది. అంబులెన్సులు అందుబాటులో లేక దాదాపు రెండు రోజులు నానా ఇబ్బందులు పడింది. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం నిర్మతి గ్రామానికి చెందిన కూడ రత్నకుమారి (34)కి ఈ నెల 6వ తేదీన చెట్టు మీద పడడంతో తల, ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా గురువారం తెల్లవారుజామున చనిపోయింది. మెడికో లీగల్ కేసు కావడంతో మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. శవ పంచనామా చేయడానికి పోలీసులు 24 గంటల తర్వాత శుక్రవారం ఉదయం వచ్చారు. వారు నివేదిక ఇచ్చాక పోస్టుమార్టం పూర్తయింది. 36 గంటల పాటు మార్చురీ వద్ద మృతురాలి కుటుంబం పడిగాపులు కాసింది. ఎట్టకేలకు శుక్రవారం సాయంత్రం 4.15కు రత్నకుమారి మృతదేహాన్ని రమేష్‌కు అప్పగించారు. సుదూరాన ఉండే తమ గ్రామానికి రత్నకుమారి మృతదేహాన్ని తరలించడానికి తిప్పలు పడ్డారు. సంక్రాంతి కావడంతో కేజీహెచ్ సిబ్బంది, అధికారులు ఫోన్లకు అందుబాటులోకి రాలేదు. రత్నకుమారి భర్త రమేష్ రెండు రోజుల పాటు అందరినీ బతిమాలుకున్న వైనం చూపరులను కదిలించింది. ప్రైవేట్ అంబులెన్సుల వారు రూ.20 వేల వరకు అడిగారు. అంత మొత్తం భరించలేక బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. కేజీహెచ్ ఎస్టీ సెల్ ఏర్పాటు చేసిన వాహనంలో బయలుదేరారు. 6 గంటలు ప్రయాణించి పొద్దుపోయాక రమేష్ ఇంటికి చేరాడు.

కేజీహెచ్‌లో భార్య మృతదేహం వద్ద భర్త రమేష్

అందుబాటులో లేని వాహనాలు..

కేజీహెచ్‌లో గిరిజనుల కోసమే రెండు అంబులెన్సులను ప్రత్యేకించారు. కానీ, వీటిలో ఒకటి రిపేరులో ఉంది. మరొకటి అందుబాటులో లేదు. ఈ వాహనానికి డ్రైవర్ లేరని సమాచారం. గిరిజనుల కోసం, ముఖ్యంగా దూరప్రాంతాల వారి కోసం ప్రత్యేకంగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

'సత్య'లో సంక్రాంతి సేల్

సాక్షి, అమరావతి: సంక్రాంతి పండుగ సందర్భంగా సత్య సంస్థలో ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు బిగ్గెస్ట్ సంక్రాంతి సేల్ నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక సేల్‌లో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, మొబైల్స్‌పై 70 శాతం వరకు భారీ డిస్కౌంట్ ఇస్తున్నారు. టీవీలు రూ.7,990 నుంచి, ఫ్రిజ్‌లు రూ.13,990 నుంచి, ఏసీలు రూ.29,900 నుంచి, వాషింగ్ మెషీన్లు రూ.10,990 నుంచి అందుబాటులో ఉన్నాయి. మొబైల్ ఫోన్లపై 60శాతం డిస్కౌంట్, రూ.12వేల వరకు క్యాష్ బ్యాక్, జీరో డౌన్‌పేమెంట్ వంటి ఆఫర్లు కలవు. 5జీ మొబైల్స్ రూ.7,990 నుంచి అందుబాటులో ఉన్నాయి. నెక్ బ్యాండ్లు కేవలం రూ.199కే, పోర్టబుల్ పార్టీ బ్లూటూత్ స్పీకర్లు రూ.2,449కే లభిస్తున్నాయి. వంట గదిలో అవసరమైన వస్తువులన్నీ ఒకేసారి పొందేందుకు కంప్లీట్ కిచెన్ కాంబోను కేవలం రూ.10,999కే అందిస్తున్నారు. ఇందులో గ్యాస్ స్టౌ, కుక్కర్, గ్రైండర్, మిక్సీ వంటి ఉత్పత్తులు ఉన్నాయి. వాటర్ హీటర్లు రూ.3,300 నుంచి, ల్యాప్‌టాప్‌లు రూ.25,490 నుంచి అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసేందుకు వీలుగా రూ.888 నుంచి ఈఎంఐలు, రూ.25,000 వరకు క్యాష్‌బ్యాక్, ప్రతి కొనుగోలుపై కచ్చితమైన బహుమతులను కూడా అందిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

ఉద్యోగులకు సంక్రాంతి లేకుండా చేశారు

వైఎస్సార్‌సీపీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి లేకుండా చేశారని, ఏ ఒక్క ఉద్యోగీ సంతోషంగా పండుగ చేసుకోలేదని వైఎస్సార్‌సీపీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగులకు ప్రభుత్వం చేసింది ఒకటైతే, ఎల్లో మీడియాలో మరో విధంగా ప్రచారం చేశారని, దీనివల్ల ఉద్యోగులు, పెన్షనర్లలో గందరగోళం నెలకొందని ఒక ప్రకటనలో చెప్పారు. ఉద్యోగులకు డీఏ, పెన్షనర్స్‌కు డీఆర్‌ను 30 నెలలకు బదులు 60 నెలలకు ఇచ్చినట్లుగా ఎల్లో మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. పెన్షనర్లకు ఎవరికీ 60 నెలల డీఆర్ రాలేదని, కొందరికి 30 నెలలకు మాత్రమే వచ్చిందని తెలిపారు. అందులో కూడా కొందరికి రూ.4 వేలు, మరికొందరికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. 2019లో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉద్యోగులకు టీడీపీ ప్రభుత్వం ఎగ్గొట్టిన రెండు డీఏలను చెల్లించారని, ఆ సందర్భంగా ఇచ్చిన రెండు జీవోల వల్లనే ఈరోజు ఈ ప్రభుత్వం చెల్లింపులు చేస్తోందని తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఇస్తూ, సంక్రాంతి కానుకలు ఇస్తున్నట్లు ఊదరగొడుతున్నారని తెలిపారు. ఈ చర్యలను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పీఆర్‌సీ, ఐఆర్ ఇస్తామని ఓట్లేయించుకొని చంద్రబాబు ఉద్యోగులను మోసం చేశారని చెప్పారు. పీఆర్‌సీ చైర్మన్‌ను కూడా నియమించలేదన్నారు. జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పెన్షనర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి దాదాపు రూ.35 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్పారు. వెంటనే ఉద్యోగుల బకాయిలు చెల్లించి, ఐఆర్ ప్రకటించి, పీఆర్‌సీ చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు.

ఆ మావోయిస్టులను పెనమలూరు పీఎస్‌లో విచారించండి: హైకోర్టు

సాక్షి, అమరావతి: ఛత్తీస్‌గఢ్‌కి చెందిన మావోయిస్టులు రఘు, జ్యోతి, దివాకర్‌ను ఈనెల 16, 17 తేదీల్లో కృష్ణాజిల్లా, పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో విచారించేందుకు పోలీసులకు హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ ముగ్గురినీ రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలోనే ప్రశ్నించాలంటూ విజయవాడ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు ఈ మేరకు సవరించింది. వీరి భద్రత బాధ్యత గన్నవరం డీఎస్పీదేనని స్పష్టం చేసింది. విచారణ సమయంలో ముగ్గురు నిందితులపై ఎలాంటి థర్డ్ డిగ్రీ ప్రయోగించడానికి వీల్లేదంది. నిందితుల విచారణకు సంబంధించిన ఆడియో, వీడియో ప్రక్రియ మొత్తాన్ని రికార్డ్ చేసి, ఆ వివరాలను పెన్‌డ్రైవ్ లేదా సీడీ రూపంలో సంబంధిత మేజిస్ట్రేట్ ముందు ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

ఆన్‌లైన్ గేమ్‌కు బానిసై...

కోస్గి: ఆన్‌లైన్ గేమ్‌కు బానిసై ఓ బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం..ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జంటోలి గ్రామానికి చెందిన బాలేశ్‌కుమార్ జగత్ (17) జీవనోపాధి కోసం వలస వచ్చి 4 నెలలుగా కోస్గిలోని ఓ బేకరీలో పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున మిత్రులతో ఆన్‌లైన్‌లో పబ్జిగేమ్ ఆడి ఓడిపోయాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన జగత్.. 'నేను చనిపోతున్నా'అంటూ ఓ ఆన్‌లైన్ మిత్రుడికి మెసేజ్ చేశాడు. అనంతరం బేకరీలోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం బేకరీ తెరిచే సరికి జగత్ ఫ్యాన్‌కు విగతజీవిగా వేలాడుతూ కనిపించాడు. వెంటనే బేకరీ యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ బాలరాజ్ చేరుకొని ఆన్‌లైన్‌లో మెసేజ్ చేసిన వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడాడు. తాను కేవలం ఆన్‌లైన్‌లో పబ్జిగేమ్ ఆడుతానని, మిగతా వివరాలు తెలియవని చెప్పినట్టు సమాచారం. మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించామని పోలీసులు తెలిపారు.

సర్కారు నిర్లక్ష్యానికి మరో 'ఆశ్రమ' విద్యార్థిని బలి

- సకాలంలో అందని వైద్యం
- 108 వాహనానికి ఫోన్ చేస్తే రెండు గంటల తరువాత వస్తామని సమాధానం
- ఆటోలో పెదబయలు పీహెచ్‌సీకి తరలింపు
- పరిస్థితి విషమించడంతో పాడేరు జిల్లా ఆస్పత్రికి రిఫర్
- పాడేరు ఆస్పత్రికి వెళ్లేందుకూ అందుబాటులో లేని 108
- సంక్రాంతి పండగ వేళ కొరుపల్లి గ్రామంలో పెను విషాదం
- చంద్రబాబు అధికారం చేపట్టాక ఆశ్రమ పాఠశాలల్లో మరణ మృదంగం

అనారోగ్యంతో మృతి చెందిన కొర్ర పూజిత (14)

పెదబయలు(అల్లూరి సీతారామరాజు జిల్లా): చంద్రబాబు అధికారం చేపట్టాక ఆశ్రమ పాఠశాలల్లో మరణమృదంగం మోగుతోంది. పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వరుసగా విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నాయి. అయినా సర్కారు పట్టించుకోవడం లేదు. కారణాలు అన్వేషించి మరణాలకు అడ్డుకట్ట వేయడం లేదు. ఫలితంగా మరో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని బలైంది. పండగ రోజే తీవ్ర అనారోగ్యానికి గురై సకాలంలో వైద్యం అందక మరణించింది. తల్లిదండ్రులకు తీరని వేదన మిగిల్చింది. పెదబయలు మండలం సీకరి పంచాయతీ కొరుపల్లి గ్రామంలో జరిగిన ఈ దుర్ఘటన పండగ వేళ పెను విషాదం నింపింది. విద్యార్థిని తల్లిదండ్రులు కొర్రా భాస్కరరావు, లక్ష్మి దంపతుల కథనం ప్రకారం.. కొర్ర పూజిత(14) పెదబయలు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల–2లో 9వ తరగతి చదువుతోంది. ఈ నెల 8న సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో ఇంటికి వచ్చింది. గొంతులో నొప్పి, దగ్గు వస్తోందని చెప్పడంతో 10న తల్లిదండ్రులు పెదబయలు పీహెచ్‌సీకి తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. హెచ్‌బీ 6.2 ఉందని, మందులు ఇచ్చారు. ముంచంగిపుట్టు ఏరియా ఆస్పత్రికి వెళ్లాలని సూచించడంతో అక్కడ మళ్లీ పరీక్షలు చేసి తేడా ఏమీలేదని చెప్పారు. దీంతో పూజితను తల్లిదండ్రులు ఇంటికి తీసుకొచ్చారు. ఈ నెల 14న పూజితకు గొంతు నొప్పి ఎక్కువైంది. శ్వాస తీసుకోవడానికీ ఇబ్బంది పడింది. దీంతో తల్లిదండ్రులు ఉదయం 8 గంటలకు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అయితే రెండుగంటలు పడుతుందని సిబ్బంది సమాధానం చెప్పారు. దీంతో ఎంపీటీసీ ద్వారా తల్లిదండ్రులు 108కి ఫోన్ చేయించారు. గంటలో వస్తామని సిబ్బంది బదులివ్వడంతో నిరీక్షించారు. ఎంతకూ 108 రాకపోవడంతో ఆటోలో 8 కిలోమీటర్ల దూరంలోని పెదబయలు పీహెచ్‌సీకి వెళ్లారు. అక్కడ వైద్య సిబ్బంది పరీక్షలు చేసి వెంటనే పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లాలని రిఫర్ చేశారు. అక్కడ కూడా 108 అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యుల ఒత్తిడి మేరకు ఆస్పత్రి సిబ్బంది పీహెచ్‌సీ అంబులెన్సులో పూజితను తరలించారు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో వైద్యం అందిస్తుండగా పరిస్థితి వికటించి పూజిత మరణించింది. 108 అంబులెన్సు సకాలంలో వచ్చి ఉంటే పూజిత ప్రాణాలు దక్కేవని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. అల్లారుముద్దుగా చూసుకున్న బిడ్డ ఇలా వైద్యం అందక బలైపోతుందని ఊహించలేదని గుండెలవిసేలా రోదించారు.

పాఠశాలలో ఆరోగ్యంగానే ఉంది..

ఈ విషయంపై గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల హెచ్‌ఎం చిట్టమ్మను సాక్షి వివరణ కోరగా పాఠశాలలో ఉన్నప్పుడు ఆరోగ్యంగానే ఉండేదని తప్పించుకున్నారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యశ్రీని అడగ్గా గొంతులో ఇన్‌ఫెక్షన్ ఉందని, అయితే తల్లిదండ్రులు ఆస్పత్రిలో వైద్యం చేయించకుండా ఇంటి వద్ద పసరు వేయించి జాప్యం చేశారని, అందువల్లే పరిస్థితి విషమించిందని చెప్పుకొచ్చారు. అయితే తొలుత ఆస్పత్రికి వచ్చినప్పుడు సరైన వైద్యం అందించాలి కదా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. 108 సకాలంలో వచ్చి ఉంటే తమ బిడ్డ బతికేదని పేర్కొంటున్నారు. అధికారులు, సర్కారే తమ కుమార్తె మరణానికి కారణమని స్పష్టం చేస్తున్నారు.

క్లైమాక్స్‌కు సీఎం పదవి పోరు!

ఢిల్లీలో కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎం

- రాహుల్‌గాంధీ సూచనతో ఢిల్లీ వెళ్లిన డిప్యూటీ సీఎం డీకే
- సోనియాగాంధీతో భేటీకి సిద్ధమైన సీఎం సిద్ధరామయ్య

శివాజీనగర: కర్ణాటక ముఖ్యమంత్రి పదవి విషయం క్లైమాక్స్‌కు చేరినట్లు కనిపిస్తోంది. ఢిల్లీ, బెంగళూరుల్లో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి శుక్రవారం ఢిల్లీ వెళ్లడంతో ఈ పదవిపై స్పష్టత వచ్చేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమదే పైచేయి అవుతుందని ఇరువర్గాలు ధీమాగా ఉన్నాయి. అధికార మార్పిడికి సంబంధించి ఎలాంటి వివాదాలు లేవని ఒకసారి, హైకమాండ్ చెప్పినట్లుగా వింటానని మరోసారి సీఎం సిద్ధరామయ్య చెబుతుండటం ఉత్కంఠ కలిగిస్తోంది. తాజా పరిణామాలు చూస్తే డీకే వర్గం ముందంజలో ఉన్నట్లు భావిస్తున్నారు. ఇటీవల తమిళనాడు వెళ్లేందుకు మైసూరు విమానాశ్రయానికి వచ్చిన సమయంలో రాహుల్‌గాంధీతో సమావేశమైన డీకే శివకుమార్ అధికార మార్పిడి విషయాన్ని నేరుగా ప్రస్తావించారు. 'ఈ విషయం విమానాశ్రయం రన్‌వేలో చర్చించేదికాదు. ఢిల్లీకి రండి' అని చెప్పి రాహుల్‌గాంధీ వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ శుక్రవారం ఢిల్లీ వెళ్లారు. ఒకవేళ డీకే శివకుమార్‌కు రాహుల్‌గాంధీ భరోసా ఇస్తే పరిస్థితులు తన చేయిదాటిపోతాయని ఆందోళనకు గురైన సిద్ధరామయ్య వారి సమావేశానికంటే ముందే సోనియాగాంధీతో మాట్లాడాలని మంత్రి కేజే జార్జ్ ద్వారా ప్రయత్నించారు. 2013 నుంచి 2018 మధ్య సిద్ధరామయ్య ప్రభుత్వంలో బెంగళూరు నగర అభివృద్ధి మంత్రిగా పనిచేసిన కేజే జార్జ్ ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు. సిద్ధరామయ్య వర్గంలో నమ్మకమైన మద్దతుదారుడిగా గుర్తింపు పొందిన జార్జ్.. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ సన్నిహితవర్గంలో ఒకరని ప్రతీతి. కర్ణాటక రాజకీయాలకు సంబంధించి సోనియాగాంధీ ఆయన సలహాలు తీసుకుంటారని వినికిడి. దీంతో ఆయన ద్వారా సోనియాగాంధీతో మాట్లాడేందుకు ప్రయత్నించిన సీఎం.. తరువాత ఢిల్లీ వెళ్లారు. అధికార మార్పిడికి సంబంధించిన కార్యాచరణను ప్రారంభించడానికి ముందే డీకే శివకుమార్..మంత్రి కేజే జార్జ్‌ను కలిసి మద్దతు కోరారు.

సీఎం పదవి.. మా అంతర్గత విషయం: డీకే

సీఎం పదవి.. తనకు, సీఎంకు, హైకమాండ్‌కు మధ్య విషయమని, బహిరంగంగా చర్చించేది కాదని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చెప్పారు. ఆయన శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. విలేకరుల ప్రశ్నలకు ఆయన బదులిస్తూ.. అస్సోం ఎన్నికల విషయమై హైకమాండ్ నాయకులతో సమావేశం ఉండడంతో తాను ఢిల్లీ వచ్చినట్లు చెప్పారు. తమ పార్టీ ఉద్దేశాల గురించి పార్టీలో మాత్రమే చర్చిస్తామని, బహిరంగంగా కాదని పేర్కొన్నారు. ఏమైనా సమాచారం అందించాలంటే తమ పార్టీ ప్రధాన కార్యదర్శులు చెబుతారన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన, చట్టపరమైన విషయాలపై న్యాయనిపుణులను, కేంద్రమంత్రిని కలుస్తానని చెప్పారు. ఇటీవల మైసూరు విమానాశ్రయంలో రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా చర్చించిన విషయంపై స్పందిస్తూ.. ఆ మాటలు తనకు, ఆయనకు సంబంధించిన విషయమని.. అవన్నీ బహిరంగపరచటం సాధ్యపడదని తెలిపారు. తాను రాహుల్‌గాంధీతో భేటీ అవడం కొత్తేమీ కాదని పేర్కొన్నారు.

52 మంది మావోయిస్టుల లొంగుబాటు

- బీజాపూర్ జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్రకుమార్ వెల్లడి
- దంతెవాడ జిల్లాలో మందుపాతరల వెలికితీత

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌తో కకావికలమవుతున్న మావోయిస్టులకు మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. డీవీసీఎం స్థాయి నేతతో కలిపి మొత్తం 52 మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారు. గురువారం బీజాపూర్ జిల్లా కేంద్రంలో ఎస్పీ డాక్టర్ జితేంద్రకుమార్ యాదవ్ ఈ వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన 52 మందిలో 21 మంది మహిళలు, 31 మంది పురుషులు ఉన్నారని తెలిపారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, ఆంధ్రా – ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏఓబీ డివిజన్ కమిటీ, బామ్రాగఢ్ ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఇందులో ఉన్నారని ఆయన చెప్పారు. లొంగిపోయిన వారిలో డీవీసీఎం సభ్యుడు లక్కు కారం అలియాస్ అనిల్, పీపీసీ మెంబర్ లక్ష్మీ మాధి అలియాస్ రత్నంపై రూ.8 లక్షల చొప్పున రివార్డు ఉండగా, అందరిపై కలిపి రూ.1.41 కోట్ల రివార్డు ఉందని తెలిపారు.

బీజాపూర్‌లో లొంగిపోయిన మావోయిస్టులు

శక్తిమంతమైన మందుపాతరల వెలికితీత

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లా కుర్సిగ్‌బహార్ అటవీ ప్రాంతంలో పోలీసులే లక్ష్యంగా మావోయిస్టులు ఏర్పాటు చేసిన శక్తిమంతమైన మందుపాతరలను గురువారం వెలికి తీశారు. నిఘా వర్గాల సమాచారంతో కుర్సిగ్‌బహార్ అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా విభాగాల బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో పేలుడు పదార్థాల నిపుణుల బృందాలు తనిఖీ చేస్తుండగా పది కిలోల బరువైన మూడు పైపు బాంబులు, ఐదు కిలోల బరువు కలిగిన నాలుగు ప్రెజర్ కుక్కర్ బాంబులను గుర్తించారు. తర్వాత వాటిని వెలికితీసి అక్కడే నిర్వీర్యం చేశారు. మందుపాతరలను ముందుగా గుర్తించడంతో కూంబింగ్ విధుల్లో ఉన్న బలగాలకు పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

ఒక ప్రమాదం.. ఆరు ప్రాణాలు

- పది నెలల క్రితం సిలిండర్ పేలి ముగ్గురు చిన్నారులు, వృద్ధురాలి మృతి
- ఇటీవల తల్లి.. ఇప్పుడు తండ్రి ఆత్మహత్య

తల్లాడ: ఒక ప్రమాదం నాలుగు ప్రాణాలను బలి తీసుకోగా.. ఆ ఆవేదనతో కుటుంబంలోని ఇంకో ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారు. దీంతో ఏడాది గడవక ముందే ఆ కుటుంబంలోని ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్టయింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లికి చెందిన గుత్తికొండ వినోద్ ఇంట్లో గత ఏడాది ఏప్రిల్ 29వ తేదీ వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటలు వ్యాపించి వినోద్‌కు చెందిన కవల కుమారులు తరుణ్, వరుణ్‌తోపాటు వినోద్ నాయనమ్మ గుత్తికొండ సుశీల, మేనకోడలు మృతి చెందారు. ప్రాణంగా పెంచుకుంటున్న ఇద్దరు కుమారులు సహా నలుగురిని కోల్పోవడంతో తీవ్ర మనస్తాపంతో అప్పటి నుంచి బాధపడుతున్న వినోద్ భార్య రేవతి గత నెలాఖరున ఆత్మహత్యకు యత్నించింది. ఆమెను ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈ నెల 1వ తేదీన మరణించింది. అటు పిల్లలు, నాయనమ్మ, మేనకోడలితోపాటు భార్య మృతి చెందడంతో తాను మాత్రం ఎందుకు బతకాలని పలువురితో చెబుతూ రోదించిన వినోద్ ఈనెల 7వ తేదీన ఇంట్లో ఉరి వేసుకున్నాడు. కాసేపటికి గుర్తించిన చుట్టుపక్కల వారు కొనఊపిరి ఉండడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

కవల కుమారులు, భార్య రేవతితో వినోద్ (ఫైల్)

సాక్షి

శనివారం, 17 జనవరి 2026

విద్యాహక్కుకు చికిత్స!

జన సంక్షేమ చట్టాల్ని నీరుగార్చటంలో మనకెవరూ సాటిరారని పదహారేళ్ల నాడు సాకారమైన విద్యాహక్కు చట్టం నిరూపించింది. 6–14 మధ్యవయసు పిల్లలకు ప్రాథమిక విద్య తప్పనిసరి చేసే ఆ చట్టాన్ని అమలుచేసే రాజ్యాంగ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం గుర్తు చేయాల్సి వచ్చింది. ఇతర ప్రాథమిక హక్కులకూ, 21ఏ అధికరణం కింద వచ్చి చేరిన విద్యాహక్కుకూ మౌలికంగా వ్యత్యాసం ఉంది. ఇతర హక్కులన్నీ పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకూ, జీవించే హక్కుకూ ముడిపడినవైతే, ఇదొక్కటీ ప్రాథమిక విద్యను పిల్లల హక్కుగా పేర్కొంటున్నది. విద్యాహక్కు చట్టం, 2009 ప్రకారం అణగారిన వర్గాల కుటుంబాల పిల్లలు తమ పొరుగునున్న గుర్తింపు పొందిన ఏ పాఠశాలలోనైనా ఉచితంగా విద్య పొందవచ్చు. అలాంటి వారి కోసం ప్రతి విద్యాసంస్థా 25 శాతం సీట్లు అందుబాటులో ఉంచాలి. ఆ వర్గాల పిల్లలు దరఖాస్తు చేస్తే, ఫీజులు చెల్లించరన్న సాకుతో ప్రవేశం నిరాకరించకూడదు. వారి ఫీజు మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించాలి. చూడటానికీ, వినటానికీ ఎంత బాగుంది! కానీ సంకల్పమే కొరవడింది.

దీని అమలు 2010 ఏప్రిల్ 1న మొదలైనప్పుడు కేంద్రంలోని అప్పటి యూపీఏ ప్రభుత్వాన్ని అందరూ వేనోళ్ల కొనియాడారు. అప్పటికే ప్రాథమిక విద్యను హక్కుగా చేసిన 137 దేశాల సరసన మనం కూడా చేరామని సంబరపడ్డారు. ఏడాది తిరిగేసరికే దాని వాలకం తెలిసి పోయింది. విద్యారంగ నిపుణులు ఎప్పటికప్పుడు ఈ విషయంలో హెచ్చరిస్తున్నా ప్రభుత్వాలకు పట్టలేదు. 'ఎవరికి పుట్టిన బిడ్డో...' అన్నట్టు అనాథగా మారిన ఆ చట్టంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సమాజ పురోగతిలో విద్యాసంస్థలు బలమైన ఉపకరణాలు. అందుకే అణగారిన వర్గాలకు మాత్రమే కాదు... కుల,మత, ఆర్థిక స్థోమతలతో సంబంధం లేకుండా పీజీ వరకైనా అందరూ ఉచితంగా చదువుకునే అవకాశం ఉండాలి. పాశ్చాత్య దేశాల్లో పీహెచ్‌డీ స్థాయిలో సైతం అందరికీ ఉచితంగా ప్రవేశాలిస్తున్నారు. అందువల్లే అక్కడ ప్రపంచాన్ని శాసించే సంస్థలు ఆవిర్భవిస్తున్నాయి. సృజనాత్మకతలు వెల్లివిరుస్తున్నాయి. విద్యపై చేసే వ్యయాన్ని ఖర్చుగా కాక, అది భవిష్యత్ సమాజ నిర్మాణానికి పెట్టే పెట్టుబడిగా పరిగణించాలి.

అదంతా దురాశ అవుతుందేమోగానీ... కనీసం ఒకటి నుంచి ఎనిమిదో తరగతిలోపు అట్టడుగు వర్గాల పిల్లలకు కూడా ఉచిత విద్య అందించలేక పోవటం తలదించుకోవాల్సిన విషయం కాదా? అమలు చేతగానప్పుడు ఘనంగా కనబడేలా చట్టం చేయటం ఎందుకు? దాన్ని ప్రాథమిక హక్కు చేశామన్న చాటింపు దేనికి? మహారాష్ట్రకు చెందిన ఒక పౌరుడు తన పిల్లలకు దగ్గర్లోని ప్రైవేటు విద్యాసంస్థ ప్రవేశం కల్పించటం లేదని, ప్రభుత్వ యంత్రాంగం కళ్లు మూసుకుందని సుప్రీంకోర్టు తలుపుతట్టడంతో ఈ సమస్య చర్చకొచ్చింది. ఇది ఆయనొక్కరి సమస్య మాత్రమే కాదు... దేశంలోని పలువురు తల్లిదండ్రులది కూడా! గత్యంతరంలేని స్థితిలో చేర్చుకున్నా అలాంటి పిల్లల్ని 'వెలి' వేసి, విడిగా చదువు చెబుతున్న ఘనులు కూడా ఉన్నారు. ఇందుకు కారణం కార్పొరేట్ విద్యా మాఫియాల పలుకుబడి ప్రభుత్వాల్లో పెరగటమా లేక పిల్లల తరఫున ప్రభుత్వాలు చెల్లించాల్సిన ఫీజులు ఎగ్గొట్టడమా? ఈ రెండూ కారణాలైనా ఆశ్చర్యం లేదు. లాభార్జనపై పెద్దగా దృష్టిపెట్టకుండా తక్కువ ఫీజులతో విద్యాసంస్థలు నడిపేవారే ప్రభుత్వాలకు జడిసి అంతో ఇంతో ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు. లేకుంటే తమ సంస్థ గుర్తింపు ఏదో సాకుతో రద్దుచేస్తారన్న భయం వారిని నిరంతరం వెంటాడు తుంటుంది.

ఇప్పుడు సుప్రీంకోర్టు ఈ చట్టం అమలుకు రూపొందించిన మార్గదర్శకాలు ప్రశంసించదగ్గవి. అన్ని స్థాయుల అధికారుల ప్రమేయాన్ని పెంచి, లోటుపాట్లు కనబడిన మరుక్షణం వాటిని నివారించగలిగే వ్యవస్థను ధర్మాసనం సూచించింది. అందుకు అనుగుణంగా నియమ నిబంధనలు రూపొందించి సక్రమంగా అమలు చేయటం ప్రభుత్వాల బాధ్యత. పైచదువుల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యాదీవెన వంటి పథకాలు ఆచరణలో అటకెక్కిస్తున్న ప్రభుత్వాలు... చిన్నపిల్లలైనా సక్రమంగా చదివేలా చూడలేకపోతున్నాయంటే క్షమార్హం కాదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** బ.చతుర్దశి రా.12.07 వరకు, తదుపరి అమావాస్య, **నక్షత్రం:** మూల ఉ.8.37 వరకు, తదుపరి పూర్వాషాఢ, **వర్జ్యం:** ఉ.6.53 నుండి 8.38 వరకు, తదుపరి రా.7.02 నుండి 8.46 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.6.38 నుండి 8.07 వరకు, **అమృత ఘడియలు:** తె.5.27 నుండి 7.11 వరకు, ముక్కనుమ

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం: 5.42
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

సోషల్ టాక్

ఉత్సుకత



మీలోని ఉత్సుకతను ఎన్నడూ వదులుకోకండి. సమాజ పురోగతికి మీ కుతూహలమే పునాది. మారుతున్న కాలానికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు నేర్చుకుంటూనే ఉండండి. పాతబడిన భావాలను మీ యువతరమే మార్చగలదు.

– జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆర్మీ చీఫ్

తక్కువ కాదు!

అందరు స్త్రీలూ సమానమే. మీకు భర్త, కుటుంబం ఉన్నంత మాత్రాన... వాటిని వదులుకుని బయటికి రావలసి వచ్చిన స్త్రీలు మీ కంటే తక్కువ ఏం కాదు. వారిని అర్థం చేసుకోండి. అంగీకరించండి. మనస్ఫూర్తిగా వారిని స్వీకరించండి. ద్వేషించటం మాత్రం చేయకండి.

– స్వాతీ సింగ్ మాలిక్, అడ్వొకేట్

అవకాశాలు

భవిష్యత్తు గురించి భయపడకూడదు. దానికి సంతోషంగా ఆహ్వానం పలకాలి. ఎందుకంటే, అది ఈ రోజు మన ఊహకే అందని ఎన్నో అవకాశాలను మనకు కల్పిస్తుంది. చూస్తుండండి, కొత్త టెక్నాలజీతో ప్రపంచం సర్వ సుందరంగా మారబోతోంది.

– అజిత్ పాయ్, ఎఫ్.సి.సి. మాజీ ఛైర్మన్

ప్రవాహం

రచనపై మీకు చెప్పలేనంత ఇష్టం ఉంటే ఆ ఉత్సాహం మీ రచనల్లోకి ప్రవహిస్తుంది. ఆ ఉత్సాహమే నన్ను కార్పొరేట్ ఉద్యోగం మానేలా చేసింది. రాయటం అంటే ఒకటీ రెండు పుస్తకాలు కాదు. ఒక ప్రవాహంలా రాయాలి. పాఠకులు ఎదురుచూస్తుండాలి.

– మధులికా లిడిల్, రచయిత్రి

పై స్థాయి



నాయకత్వం అనేది పైస్థాయిలో ఉన్న కొంతమంది వ్యక్తులకే పరిమితమైనది కాదు. టీమ్‌లోని సభ్యులు కూడా చొరవగా మాట్లాడాలి. నిస్సంకోచంగా ఆలోచనలు చేయాలి. 'ఇది మీ పని కాదు' అని వారిని నిరుత్సాహపరిచారా... మీరు పరిమితంగానే సాధిస్తారు.

– అన్షు జైన్, డ్యూయిష్ బ్యాంక్ మాజీ సీఈవో

నాయకత్వం

ప్రజాస్వామ్యంలో అధికారం ఎప్పుడూ ప్రజల చేతుల్లోనే ఉంటుంది. ప్రజలు మీతో ఉంటే మీరు ఎల్లప్పుడూ బలంగా ఉంటారు. ఆ బలంతో మీరు న్యాయం కోసం, పౌరుల హక్కుల కోసం పోరాడవచ్చు. నాయకత్వ సామర్థ్యం ప్రజాసేవలో మాత్రమే కనిపిస్తుంది.

– మమతా బెనర్జీ, పశ్చిమ బెంగాల్ సీఎం

మూల రచయితలకు ద్రోహమేనా?

విశ్లేషణ

దినేశ్ సి. శర్మ

'కృత్రిమ మేధ (ఏఐ) చేసే సృజన – కాపీరైట్'పై దేశంలోని 'పారిశ్రామిక, ఆంతరంగిక వర్తక ప్రోత్సాహక శాఖ' 2025 చివరలో ఒక అధ్యయన పత్రాన్ని ప్రచురించింది. ఏఐ యుగంలో కాపీరైట్‌ను కాపాడడమెలా అనే జటిలమైన అంశాన్ని ఒక నిపుణుల కమిటీ పరిశీలించి ఆ నివేదికను రూపొందించింది. సమీప భవిష్యత్తులో, ఈ అంశంపై భారత్ అనుసరించబోయే విధానానికి ఆ నివేదికలోని అంశాలే ప్రాతిపదికగా మారే అవకాశాలున్నాయి.

ఛాట్ జీపీటీ, జెమినీ, పర్‌ప్లెక్సిటీ వంటి జనరేటివ్ ఏఐ ప్రాడక్టులు భారీ లాంగ్వేజి మోడళ్ళు. యూజర్లు చేసే సూచనలను ఆధారంగా చేసుకుని అవి కంటెంట్‌ను సృష్టిస్తాయి. ఉదాహరణకు, మనం ఇతివృత్తాన్ని ఇచ్చి ఆర్.కె. నారాయణ్ లేదా ప్రేమ్‌చంద్ శైలిలో కథానికను రాసివ్వాలని ఛాట్ జీపీటీని అడిగితే అది రాసి పెడుతుంది. అలాగే డయల్–ఈ, మిడ్ జర్నీ వంటివాటికి మనం ఒక వచనాన్ని లేదా కవితను అందిస్తే, దాన్నిబట్టి అవి పెయింటింగ్ వేయడం లేదా వీడియో సృష్టించడం చేస్తాయి. జెమినీరాయ్ లేదా ఎం.ఎఫ్. హుస్సేన్ పెయింటింగుల మాదిరిగా ఉండాలని కూడా మనం కోరవచ్చు. అంతేకాదు, సత్యజిత్ రే తరహాలో ఒక చిన్న మూవీ క్లిప్‌ను రూపొందించి ఇమ్మని అడిగినా అవి ఆ పని పూర్తి చేసేస్తాయి. ఆ పని ఎలా చేయగలుగుతున్నాయంటే వాటికి ఇచ్చిన ట్రయినింగును అనుసరించి అని మనం జవాబు చెప్పుకోవాల్సి ఉంటుంది. నారాయణ్ నవలలు, హుస్సేన్ పెయింటింగులు వంటి రకరకాల వనరుల నుంచి అవి డేటాను గ్రహిస్తాయి.

ఏఐ మోడళ్ళకు ట్రయినింగు ఇచ్చేటపుడు ఉపయోగించే డేటా వివిధ కేటగిరీలకు చెందినదై ఉండవచ్చు. అందులో కాపీరైట్ ఉన్నవీ, కాపీరైట్ గడువు తీరిపోయినవి కూడా ఉంటాయి. 'సమంజస వినియోగానికి' పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న డేటా మాదిరిగా అది వివిధ వనరుల నుంచి తెచ్చుకున్నదై ఉంటుంది. జనరేటివ్ ఏఐ మోడళ్ళ కమర్షియల్ వెర్షన్లను టెక్నాలజీ సంస్థలు ప్రారంభించినప్పటి నుంచి పుస్తకాలు, పరిశోధన పత్రాలు, ఫోటోలు, సినిమాలు, సృజనాత్మక శక్తిని వ్యక్తపరచిన ఇతర రూపాలలోని కాపీరైట్ మెటీరియల్‌ను వాడుకోవచ్చునా అనే ప్రశ్న తలెత్తింది. ఎందుకంటే, ఏఐ డేటాబేస్‌కి అవి పునాదిగా మారాయి. ఇది సంక్లిష్టమైన లీగల్, నైతికపరమైన ప్రశ్నలను లేవనెత్తింది. ఈ చిక్కుముడులే ఇంకా విడలేదనుకుంటే, ఏఐ జనరేట్ చేసినవాటి కర్తృత్వం, కాపీరైట్ హక్కుల వర్తింపునకు సంబంధించిన అంశం మరో అపరిష్కృత అంశంగా తయారైంది.



◆ నిపుణుల కమిటీ సిఫార్సులు ఏఐ పరిశ్రమకు తోడ్పడేవిగా ఉన్నాయి కానీ, రచయితలకు ఊతమిచ్చేవిగా లేవు. దేశంలో కాపీరైట్ చట్రాన్ని రూపొందించేవాళ్ళు పరిశ్రమకు చెందిన వారి కన్నా, మూల రచయితలకు పెద్ద పీట వేసే వారుగా ఉండాలి.

ఏఐ మోడళ్ళకు డేటా ట్రైనింగ్ అనే సరికొత్త సమస్యతో మనమే కాదు, చాలా దేశాలలోని ప్రభుత్వాలు, కోర్టులు సతమతమవుతున్నాయి. ఏఐ మోడళ్ళు కాపీరైట్ ఉన్న పుస్తకాలను లేదా ఫోటోలను కాపీ చేయడం లేదా చౌర్యం చేయడం లేదనీ, కనుక అవి కాపీరైట్ హక్కును ఉల్లంఘిస్తున్నట్లు కాదనీ ఇండియాలోని కంపెనీలతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్నాలజీ కంపెనీలు వాదిస్తున్నాయి. కొత్త కంటెంట్‌ను జనరేట్ చేయడానికి వీలుగా సరళులు, శైలులు, నిర్మాణ రీతులకు సంబంధించి కలన గణితాలను ట్రైన్ చేసుకునేందుకు, గణాంకాలతో సరిపోల్చుకునేందుకు వాటిని విభాగిత డేటాసెట్లుగా మాత్రమే వినియోగించుకుంటున్నాయని చెబుతున్నాయి. సృజనాత్మక వర్కులను సమంజసమైన రీతిలో వినియోగించుకోవచ్చన్న సాధారణ ఆమోదిత లోకోక్తినే అవి అనుసరిస్తున్నాయని ఆ కంపెనీలు తమ వ్యాసంగాన్ని వెనకేసుకొస్తున్నాయి.

కానీ, ఏఐ మోడళ్లు ఒరిజినల్ వర్కులను 'కాపీ' చేయడం లేదని, వాటి నుంచి 'నేర్చుకోవడం మాత్రమే చేస్తున్నాయని అనడం వాదనకు నిలిచే అంశం కాదు. ఏఐ సిస్టం ట్రైనింగ్ ప్రక్రియలో అనేక దశలుంటాయి. వాటిలో డేటా (ఒరిజినల్ వర్కుల) కాపీయింగ్, స్టోరేజి కూడా ఒకటి. అది కాపీరైట్ ఉల్లంఘన కిందకే వస్తుంది. ఇది మహా అయితే 'సాంకేతిక చౌరబాటు' కిందకు వస్తుంది కానీ, 'లీగల్ పరమైన ఉల్లంఘన' కిందకు రాదని ఏఐ పరిశ్రమ వాదించవచ్చు.

ఏ విధమైన కాపీరైట్ లైసెన్సింగ్ అవసరం లేదనే భావనను నిపుణుల కమిటీ కూడా తిరస్కరించింది. భారత్‌లో అమలుకు ఒక హైబ్రిడ్ చట్రాన్ని సిఫార్సు చేసింది. కాపీరైట్ హక్కుదారులకు రాయల్టీ చెల్లించే పక్షంలో, కాపీరైట్ సంరక్షణ ఉన్న వర్కులను గ్రహించి ఏఐ డెవలపర్లు వాడుకోవచ్చని, ట్రైనింగ్ ఇచ్చేందుకు వాటిని వినియోగించుకోవచ్చని నిపుణుల కమిటీ సూచించింది. కానీ, ఏఐ సిస్టంలకు ట్రైనింగ్ ఇచ్చేందుకు తమ వర్కులను ఇవ్వకుండా నిలిపి ఉంచే అవకాశం కాపీరైట్ హక్కుదారులకు లేదు.

ఏఐ డెవలపర్ల నుంచి ఆ (రాయల్టీ) చెల్లింపులను వసూలు చేసే బాధ్యత లాభాపేక్ష లేని ఒక కేంద్రీకృత సంస్థకు ఉండాలని కమిటీ పేర్కొంది. మొత్తానికి, అసలు సృజనశీలురకు రాయల్టీలను చేర్చవలసిన బాధ్యతను ఆ సంస్థకు అప్పగించాలని చెప్పింది. కాపీరైట్ కంటెంట్‌ను వాడుకున్న ఏఐ సిస్టంలు తద్వారా గడించిన ఆదాయంలో కొంత శాతాన్ని ఆ కాపీరైట్ ఉన్నవారికి చెల్లించాలి. రేట్లను ప్రభుత్వ కమిటీ నిర్ణయిస్తుంది. కమిటీ సిఫార్సుల పట్ల, కమిటీలో ఉన్న పరిశ్రమ (నాస్కామ్) ప్రతినిధి తన అసమ్మతిని వ్యక్తపరచారు. ఏఐ మోడళ్ళ రాబడిలో కొంత శాతాన్ని రాయల్టీలుగా చెల్లించాలన్న సిఫార్సుతో సదరు సభ్యుడు విభేదించారు.

టీడీఎంకు వీలుగా తమ వర్కు పబ్లిక్‌గా అందుబాటులో లేకుండా నివారించుకోవలసిన బాధ్యత కాపీరైట్ హక్కుదారులపైనే పెట్టాలని 'నాస్కామ్' ప్రతినిధి సూచించారు. వారి రచన బహిరంగంగా అందుబాటులో ఉందని భావించినపుడు, దాన్ని ఇతరులు వాడుకునేందుకు వీలులేకుండా, 'ఆప్ట్ ఔట్' అవకాశాన్ని రచయితలకు ఇవ్వవచ్చని ఆ ప్రతినిధి సూచించారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న కోట్లాది పుస్తకాలలోని అంశాలను టెక్నాలజీ కంపెనీలు తవ్వి తీసేశాయి. ఏఐ మోడళ్ళ ట్రైనింగుకు వాడుకున్నాయి. ఈ నేపథ్యంలో 'ఆప్ట్ ఔట్' కూడా ఆచరణసాధ్యమైన పరిష్కారంగా కనిపించడం లేదు. నిపుణుల కమిటీ సిఫార్సులు ఏఐ పరిశ్రమకు తోడ్పడేవిగా ఉన్నాయి కానీ, రచయితలకు ఊతమిచ్చేవిగా లేవు. దేశంలో కాపీ రైట్ చట్రాన్ని రూపొందించేవాళ్ళు పరిశ్రమకు చెందినవారి కన్నా, మూల రచయితలకు పెద్ద పీట వేసే వారుగా ఉండాలి.

వ్యాసకర్త సైన్స్ అంశాల వ్యాఖ్యాత ('ది ట్రిబ్యూన్' సౌజన్యంతో)

కారుణ్యమే రతన్ కిరీటం

వ్యూ పాయింట్:

పాడ్‌కాస్ట్: 'ద నియాన్ షో'

అతిథి: హరీశ్ భట్, 'టాటా సన్స్' బ్రాండ్ కస్టోడియన్ (రిటైర్డ్)

హోస్ట్: నాన్సీ మిశ్రా, 'ద నియాన్ షో' కో–ఫౌండర్

'టాటా' అనే ఒక మహా సామ్రాజ్యాన్ని నడిపించి వెళ్లిన రతన్ టాటా, ఆ సంస్థకు సంరక్షకుడిగా, కార్మికులకు బాసటగా ఉన్నారు తప్పితే, ఎప్పుడూ కూడా ఒక అధినేతగా వ్యవహరించలేదని 'టాటా సన్స్' పూర్వపు బ్రాండ్ కస్టోడియన్ హరీశ్ భట్ అంటున్నారు. నాన్సీ మిశ్రాకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు:

నాన్సీ మిశ్రా

హరీశ్ భట్

తోడూనీడగా ఉండే నాయకత్వం

''నేను తరచూ చెబుతుంటాను, టాటా సంస్థలో మేము కేవలం ఆస్తుల నిర్వహణలను మాత్రమే పర్యవేక్షిస్తూ ఉండిపోమని, సాటి మనుషుల పట్ల చూపే శ్రద్ధను మేము ఒక వారసత్వంగా కొనసాగిస్తుంటామని! 26/11 దాడుల తర్వాత, ఒక కార్పొరేట్ లీడర్ ఎంతటి 'సహానుభూతి (ఎంపథీ)ని చూపించగలరో నేను రతన్ టాటాను చూసి తెలుసుకున్నాను. ఆయన కేవలం చెక్కులు రాసి ఇవ్వడంతోనే ఆగిపోలేదు. చనిపోయిన ఉద్యోగుల పిల్లల చదువు కోసం జీవితాంతం అయ్యే ఖర్చు బాధ్యతను స్వీకరించారు. చివరికి తాజ్ హోటల్ బయట ఉండే వీధి వ్యాపారుల అప్పులను కూడా తీర్చారు. అప్పుడు నాకు అర్థమైంది, ఎంపథీ అనేది మనల్ని ప్రత్యేకం చేస్తుందని! కల్లోల పరిస్థితుల్లో, ''నా యజమాని నాకు తోడుగా ఉంటాడు'' అని ఉద్యోగులు అనుకున్నప్పుడు, వారు కేవలం పని మాత్రమే చేయరు. మిమ్మల్ని మనస్ఫూర్తిగా నమ్ముతారు. ఆ నమ్మకం విలువను మనం లెక్కల్లో చూపించలేం. అటువంటి నమ్మకమే వ్యాపారానికి అత్యంత బలమైన పునాది.

విమర్శలకు వెరవని ధీరత్వం

''నేను 'నానో' లేదా ఇండికా కార్ల ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్నప్పుడు, మాపై ఎంత ఒత్తిడి ఉండేదో జ్ఞాపకం వస్తుంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటోమొబైల్ నిపుణులందరూ మేము ఎప్పుడు విఫలమవుతామా అని ఎదురుచూశారు. కానీ రతన్ టాటా ధైర్యం చాలా విభిన్నమైనది. ఆయన గట్టిగా అరవరు, కానీ అనుకున్నది సాధించేవరకు వదిలిపెట్టరు. ఆయన మాతో తరచూ ఇలా అనేవారు: ''నేను పనిగట్టుకుని సరైన నిర్ణయాలు తీసుకోవాలని అనుకోను. నేను ఒక నిర్ణయం తీసుకుంటాను, ఆ తర్వాత దానిని సరైనదిగా నిరూపిస్తాను'' అని! వంద శాతం గ్యారెంటీ కోసం ఎదురు చూస్తే మనం ఎప్పటికీ కొత్తవి కనిపెట్టలేమని ఆ మాట నాకు నేర్పింది. 'కోరస్' స్టీల్ కంపెనీని కొనడం లేదా చిన్న కారును తయారు చేయడం... వీటి ద్వారా ఆయన నాకు ఒకటే నేర్పారు: మనం ఏదైనా పెద్దది సాధించాలనుకున్నప్పుడు, విమర్శలను తట్టుకునే శక్తి ఉండాలి.

నిజాయతీ సడలని వ్యక్తిత్వం

''టాటా ఫైనాన్స్ సంక్షోభం సమయంలో జరిగిన ఒక విషయాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. హఠాత్తుగా, కంపెనీ ఖాతాల్లో పెద్ద లోపం బయటపడింది. చట్టపరంగా చూస్తే, ఆ నష్టానికి ప్రధాన సంస్థ (పేరెంట్ కంపెనీ) ప్రతి రూపాయీ చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ రతన్ టాటా మాత్రం కచ్చితంగా ఉన్నారు. ఆయన ఏమన్నారంటే, 'ఆ గుమ్మం మీద టాటా అనే పేరే కదా ఉంది' అని! చిన్న చిన్న డిపాజిట్లు చేసిన ప్రతి ఒక్కరికీ వారి డబ్బును పూర్తిస్థాయిలో తిరిగి ఇచ్చేలా చూడటానికి మేము వందల కోట్లు ఖర్చు చేశాం. నిజాయతీగా ఉండటానికి మేము చెల్లించిన భారీ ధర అది. మీ బ్రాండ్ కేవలం ఒక పేరు మాత్రమే కాదు, అది ప్రజలకు మీపై ఉన్న 'నమ్మకం' అని నేను గ్రహించాను.

లక్ష కోట్ల వినయ సంపన్నత

''బాంబే హౌస్ (టాటా ప్రధాన కార్యాలయం) పునరుద్ధరణ పనులు జరుగుతున్నప్పుడు నేను ఒకటి గమనించాను. రతన్ తన సొంత ఆఫీసు నిర్మాణంలో విలాసాల కంటే కూడా, అక్కడ ఉండే వీధికుక్కల సౌకర్యం గురించే ఎక్కువ శ్రద్ధ చూపారు! ఆయన ఒక స్టార్టప్ యజమానితో మాట్లాడుతున్నా, లేదా జంషెడ్‌పూర్‌లోని ఒక ఫ్యాక్టరీ కార్మికుడితో మాట్లాడుతున్నా, పూర్తి ధ్యాసతో వినేవారు. ఈ గొప్ప సంస్థలకు మనం కేవలం తాత్కాలిక సంరక్షకులం మాత్రమేననీ, మనం వచ్చినప్పటి కంటే వాటిని మరింత మెరుగ్గా తీర్చిదిద్ది వెళ్లడమే మన బాధ్యత అనీ... నేడు ఆయన లేకున్నా, గుర్తు చేస్తూనే ఉంటారు.

❑ ఎడిటోరియల్ టీమ్

జనహితమే ఊపిరిగా...

అభిప్రాయం



కె. నారాయణ

పుట్టేవాడికి అన్నగా, పెరిగేవాడికి తమ్ముడిగా నిలిచిందే భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ). పార్టీ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న వేళ... సీపీఐ ఉనికినీ, ప్రస్థానాన్నీ విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'నీతోపాటే 1925లో పుట్టిన ఆర్ఎస్ఎస్ రాజ్యాధికారంలోకి వచ్చింది, నువ్వు మాత్రం ఇంకా ఎర్రజెండా పట్టుకుని తిరుగుతున్నావు కదా?' అని కొందరు ప్రశ్నించవచ్చు. కానీ, మెరిసేదంతా బంగారం కాదు. సీపీఐ ప్రస్థానాన్ని లోతైన చరిత్ర కోణంలో చూస్తేనే ఆ పార్టీ చేసిన త్యాగాలు, పోరాటాలు పూర్తిగా అర్థమవుతాయి.

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో 1885లో కాంగ్రెస్ ఆవిర్భవించినా, స్వేచ్ఛా పోరాటానికి ఒక స్పష్టమైన లక్ష్యం కొరవడింది. 'డొమినియన్ స్టేటస్ కావాలా' లేక 'సంపూర్ణ స్వాతంత్ర్యమా?' అనే చర్చలో కమ్యూనిస్టు భావజాలం ఉన్నవారి ఒత్తిడి మేరకే 'సంపూర్ణ స్వాతంత్ర్యం' తీర్మానం సాధ్యమైంది. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో జాతీయస్థాయిలో అవతరించిన సీపీఐ... సంపూర్ణ స్వాతంత్ర్యం, 'దున్నేవాడికే భూమి' వంటి మౌలిక అంశాలను తన ఎజెండాగా ప్రకటించి ప్రజల్లోకి వెళ్లింది.

భూ సమస్యను జాతీయ రాజకీయాల ముంగిటకు తెచ్చిన ఘనత ఈ పార్టీదే! 'తెలంగాణ సాయుధ పోరాటం', బెంగాల్‌లో 'తెభాగా', కేరళలో 'పున్నప్ర–వాయలార్', ఆంధ్రలో 'చల్లపల్లి జమీందారీ వ్యతిరేక' ఉద్యమాలు భూమి కోసం, భుక్తి కోసం సాగిన చారిత్రక పోరాటాలు. 1917 రష్యా విప్లవ ప్రభావం మన దేశంపై బలంగా పడింది. బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగంపై, నెహ్రూ హయాంలో జరిగిన పబ్లిక్ సెక్టార్ నిర్మాణాలపై కమ్యూనిస్టు ఆలోచనల ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. దేశ సమగ్రత కోసం పంజాబ్, కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల్లో వేర్పాటువాదానికి వ్యతిరేకంగా పోరాడి ఎందరో యోధులు బలిదానమయ్యారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ఏ రోజూ జైలుకు వెళ్లని శక్తులు ఇప్పుడు అధికారంలో ఉండవచ్చు గాక, కానీ అధికారం లేకపోయినా దేశాన్నీ, అట్టడుగు వర్గాలనూ కాపాడటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు. గతంలో పార్లమెంటులో 61 మంది వామపక్ష సభ్యులు ఉన్నప్పుడే 'పనికి ఆహార పథకం' వంటి ప్రజాహిత పథకాలు సాధ్యమయ్యాయి. ప్రస్తుతం కమ్యూనిస్టులు బలహీనపడబట్టేగదా అటు పార్లమెంట్‌లోనూ ఇటు శాసనసభలలోనూ ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా తిట్టి పోసుకుంటూ సంపద యావత్తూ కార్పొరేట్ వర్గాలకు ధారాదత్తం చేసే కుటిలయత్నాలకు కొమ్ముకాస్తున్నారు. వందేళ్ల ప్రస్థానంలో సీపీఐ ఎప్పుడూ నిబద్ధతతోనే నిలబడింది. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎర్రజెండా పార్టీలన్నీ ఒకే గూటికి చేరాల్సిన తరుణం ఆసన్నమైంది. 'ఆలస్యం అమృతం విషం' అన్న చందంగా, ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం వామపక్షాల ఐక్యత ఇప్పుడు దేశానికి అత్యంత అవసరం.

వ్యాసకర్త ఛైర్మన్, కంట్రోల్ కమిషన్; కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా

డేటా పాయింట్

వెనిజులా... ముడి చమురు భళా!

ప్రపంచంలో 2024 నాటికి అత్యధిక ముడి చమురు నిల్వలు ఉన్న దేశం వెనిజులా. మన దేశం వద్ద ఉన్నది కేవలం 5 బిలియన్ బ్యారెల్లే.

దేశాల వారీగా నిల్వలు (బిలియన్ బ్యారెళ్లలో)

దేశం	నిల్వలు
వెనిజులా	303
సౌదీ అరేబియా	267
ఇరాన్	209
ఇరాక్	145
యూఏఈ	113
కువైట్	102

ఆధారం: 'ఒపెక్' వార్షిక బులెటిన్ - 2025

దివ్య బోధ

జ్యోతిర్మయం

ఏ బోధను పాటిస్తే తరతరాలుగా మనం మోస్తున్న మూఢ విశ్వాసాల బరువు దిగిపోతుందో, మూర్ఖ ఆచారాల పట్టు సడలిపోతుందో, మన జీవితమే అర్థవంతం అవుతుందో, మనలో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కల్గుతుందో... ఆ బోధను దాదాపు రెండు వేల ఐదువందల సంవత్సరాల క్రితం అందించాడు కరుణామూర్తి గౌతమ బుద్ధుడు. ప్రఖ్యాత సనాతన ధర్మప్రచారకుడైన వివేకానంద స్వామి ఆ బోధను తన ఉపన్యాసాల్లో ఉటంకిస్తాడు ఇలా: 'విన్నదంతా నమ్మవద్దు, ఏ సిద్ధాంతాలనూ నమ్మవద్దు, అంధప్రాయంగా అనేకమంది అనుసరిస్తున్నారన్న కారణంగా దేన్నీ నమ్మవద్దు; ఎవరో వృద్ధ తపస్వి చెప్పాడన్న కారణంగా నమ్మవద్దు; మీకు అలవాటై ఉన్న కారణంగా ఏ సత్యాన్నీ నమ్మవద్దు; గురువులను, పెద్దలను ప్రమాణంగా తీసుకొని కేవలం ఆ కారణంగా నమ్మవద్దు; స్వబుద్ధితో విమర్శించండి, తర్కించండి. తరువాత దాని ఫలితం హేతు సమ్మతం, సర్వజన మంగళదాయకం ఐతే దాన్ని అంగీకరించి, తదనుగుణంగా జీవించండి. (పుట 173–'లేవండి, మేల్కొనండి' –02 – రామకృష్ణ మఠం).

అసత్యం నుంచి సత్యానికి, చీకటి నుంచి వెలుగులోకి, మృత్యువు నుంచి అమృతత్వానికి నడిపే దివ్యబోధ ఇది. 'యుక్తి యుక్తం వచోగ్రాహ్యం బాలాదపి శుకాదపి' అంటారు పెద్దలు. అంటే వివేక మార్గమును సూచించే, వివేకంతో కూడిన వచనాన్ని బాలుడు చెప్పినా, పక్షి చెప్పినా గ్రహించు అని అర్థం. అంతేకాదు అధిక జనులకు హితము, సుఖము కల్గించే విధంగా ఆ వాక్కు ఉంటే దాన్ని ఆచరించి తన్ను తాను ఉద్ధరించుకోవాలని, సమాజశ్రేయస్సుకు తోడ్పడాలని బోధించాడు గౌతమ బుద్ధుడు. అది నేటికీ ఉపయోగకరమైన బోధయే!

– రాచమడుగు శ్రీనివాసులు

క్లుప్తంగా...

ప్రభల తీర్థం ఉత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: కోనసీమ ప్రభల తీర్థం ఉత్సవాన్ని ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆకాంక్షించారు. కోనసీమ వ్యాప్తంగా శతాబ్దాలుగా నిర్వహిస్తున్న ప్రభల తీర్థం ఉత్సవాన్ని ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భక్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ శుక్రవారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

పశ్చిమ బైపాస్ ప్రారంభం

ఒకవైపు వాహనాలకు అనుమతి

మంగళగిరి టౌన్: మంగళగిరి మండలం కాజా నుంచి విజయవాడ గొల్లపూడి వరకు విజయవాడ పశ్చిమ బైపాస్‌ను గురువారం అందుబాటులోకి తెచ్చారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) ప్రాంతీయ అధికారి ఆర్.కె.సింగ్ శుక్రవారం పూజలు చేసి ఒక వైపు రహదారిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మంగళగిరి మండల కాజా నుంచి గొల్లపూడి వరకు 17.88 కి.మీ. పశ్చిమ బైపాస్ రహదారిలో ఒకవైపు వాహనాలను అనుమతించామన్నారు. మార్చిలోపు మరోవైపు రహదారిని కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే వరకు వాహనదారులు వెంకటపాలెం వద్ద ఉన్న టోల్‌గేట్ వద్ద ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని చెపప్పారు.

ప్రభల సీమలో జనపరవశం

కోనసీమ జిల్లాలో పలుచోట్ల ప్రభల తీర్థాలు | ఏకాదశ రుద్రుల దర్శనానికి పోటెత్తిన భక్తులు

సాక్షి, అమలాపురం: నింగిలో ఇంద్రధనస్సులు నేలమీద సప్తవర్ణాలతో నడయాడినట్లు.. రంగురంగుల సీతాకోక చిలుకలను తలపించే 'ప్రభలు' పైరుపచ్చని కోనసీమ పల్లెల్లో సందడి చేశాయి. సంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపంగా నిలిచే ప్రభల తీర్థాలతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ పల్లెలు మురిసిపోయాయి. ఇక్కడ ప్రభల తీర్థాల సంబరాలు అంబరాన్ని తాకాయి. జిల్లాలో సంక్రాంతి, కనుమ పండుగల రోజున జరిగే ప్రభల తీర్థాలకు పెద్ద ఎత్తున భక్తజనం తరలివచ్చారు. జాతీయస్థాయిలో పేరొందిన అంబాజీపేట మండలం జగ్గన్నతోటతో పాటు కొత్తపేట, మామిడికుదురు మండలం కొర్లగుంట, కాట్రేనికోన మండలం చెయ్యేరుల్లో ప్రభల తీర్థాలు గురు, శుక్రవారాల్లో ఘనంగా జరిగాయి. పెద్దపండుగ సంక్రాంతి నాడు గురువారం కొత్తపేటలో ఆరంభమైన తీర్థాలు శనివారం ముక్కనుమ వరకు జరుగుతాయి. సుమారు 40 గ్రామాల్లో ఈ తీర్థాలు జరగనున్నాయి.

కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం జగ్గన్నతోట ప్రభల తీర్థానికి తరలివచ్చిన జనం

ఈశ్వర రూపాల దర్శనంతో పులకించిన భక్తులు

నాలుగున్నర శతాబ్దాల చరిత్ర ఉన్న జగ్గన్నతోట తీర్థం శుక్రవారం కనులపండువగా జరిగింది. దీన్ని రాష్ట్ర పండుగగా గుర్తించినా.. ప్రభుత్వం నుంచి నిధులు రాలేదు. అయినా నిర్వాహకులు చందాలతో.. శతాబ్దాలుగా జరుగుతున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా తీర్థాన్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. పంటపొలాలు, కాలువలు దాటుకుంటూ ఏకాదశ రుద్రులు (11 ప్రభలు) జగ్గన్నతోటకు రావడాన్ని తిలకించిన భక్తులు పరవశించిపోయారు. ప్రభలపై వచ్చిన ఈశ్వరుని ప్రతిరూపాలను చూసి తన్మయులయ్యారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ తీర్థానికి వేలాది మందికి పైగా వచ్చారని అంచనా. పోలీసు ఆంక్షల వల్ల భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. తీర్థాల వల్ల రావులపాలెం–అమలాపురం ప్రధాన రోడ్డులో పలుచోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ తీర్థాలకు ఎన్‌ఆర్‌ఐలు, వివిధ ప్రాంతాల్లో నివాసముంటున్న స్థానికులు, కుటుంబాలతో కలిసి పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంబాజీపేట మండలం వాకలగరువు సరిహద్దులో జరిగిన ప్రభల తీర్థంలో వాకలగరువుకు చెందిన ఉమాసర్వేశ్వరస్వామి ప్రభ, తొండవరం ఉమా తొండేశ్వరస్వామి ప్రభలు 55 అడుగుల ఎత్తున రూపొందించారు. జిల్లాలో ఇవే అతి ఎత్తయిన ప్రభలుగా గుర్తింపు పొందాయి. వీటితోపాటు మామిడికుదురు మండలం కొర్లగుంటకు 12 ప్రభలు తరలివచ్చాయి. కొత్తపేటలో జరిగిన తీర్థంలో మూడుచోట్ల జరిగిన బాణసంచా కాల్పులను చూసేందుకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి జనం పెద్ద సంఖ్యలో వచ్చారు. కాట్రేనికోన, పి.గన్నవరం, ఆత్రేయపురం, అమలాపురం, ముమ్మిడివరం, మలికిపురం మండలాల్లో కూడా ప్రభల తీర్థాలు జరిగాయి.

కనులపండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

శ్రీశైలంలో వైభవంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

శ్రీశైలం టెంపుల్: ఇల కైలాసం శ్రీగిరిలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు అంబరాన్నంటాయి. గురువారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పార్వతీ, పరమేశ్వరుల లీలాకళ్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. శ్రీశైలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ.సురేష్ కుమార్, అధికారులు స్వామి అమ్మవార్ల కళ్యాణానికి తీసుకొచ్చిన నూతన వస్త్రాలకు, చెంచులు ప్రత్యేకంగా అడవి ఆకులతో తయారు చేసిన అభరణాలకు ఆలయ రాజగోపురం వద్ద ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రదక్షిణ చేయించి స్వామి, అమ్మవార్లకు సమర్పించి కళ్యాణానికి తీసుకొచ్చారు. అంతకుముందు స్వామి, అమ్మవార్లకు నందివాహనసేవ జరిపారు. కళ్యాణోత్సవంలో మూడు జిల్లాల పరిధిలోని చెంచులు పాల్గొన్నారు. అలాగే కనుమ రోజైన శుక్రవారం స్వామి, అమ్మవార్లకు రావణవాహనసేవ నిర్వహించారు. అనంతరం గోపూజ మహోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు.

మహిళపై విచక్షణారహితంగా దాడి

- పండుగ రోజు రహదారిపై దుండగుల దాష్టీకం
- కారులో నుంచి దింపి మరీ చితకబాదిన వైనం
- అడ్డు వచ్చిన మరో వ్యక్తిపై పిడిగుద్దులు
- ద్విచక్ర వాహనంపై కిడ్నాప్‌నకు యత్నం
- అడ్డుకున్న స్థానికులు.. పరారైన దుండగులు

తాడేపల్లి రూరల్: రాత్రి సమయంలో ఇంటికి వస్తున్న ఓ మహిళపై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేసి, అపహరణకు యత్నించిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వీవీఐపీలు నిత్యం పర్యటించే సీతానగరం బోటుయార్డు సమీపంలో ఈ దారుణం చోటుచేసుకోవడం విస్మయానికి గురిచేస్తోంది. పోలకంపాడు పల్లెకారుల బజారుకు చెందిన తిరుపతమ్మ వివాహం అనంతరం భర్తతో కలిసి విజయవాడ యనమలకుదురులో నివాసం ఉంటోంది. గురువారం సంక్రాంతి కావడంతో వెల్డింగ్ పనిచేసే భర్త కోడి పందేలకు మచిలీపట్నం వెళ్లగా తిరుపతమ్మ తాను పనిచేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్‌లో విధులకు హాజరైంది. రాత్రి 10 గంటల సమయంలో తన తమ్ముడి స్నేహితుడు అయిన శ్యామ్‌తో కలసి పోలకంపాడు, పల్లెకారుల బజారులో నివాసముండే తండ్రి ఇంటికి వస్తుండగా అదే బజారులో నివాసం ఉండే ఏడుగురు యువకులు బైపాస్‌రోడ్ ఎక్కి కారును వెంబడించి సీతానగరం బోటు యార్డు వద్దకు వచ్చిన తర్వాత ద్విచక్ర వాహనాలను కారుకు అడ్డంపెట్టి ఆపారు. అనంతరం కారు మీదకు రాళ్లు విసిరేందుకు యత్నించారు. శ్యామ్ డోర్ తీసి కిందకు దిగుతుండగానే దుండగులు కారులో ఉన్న తిరుపతమ్మను జుట్టు పట్టుకుని బయటకు లాగారు. అసభ్యకరంగా మాట్లాడుతూ విచక్షణా రహితంగా దాడి చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన శ్యామ్‌పై పిడిగుద్దులు కురిపించారు. అందులో ముగ్గురు వ్యక్తులు తిరుపతమ్మను ద్విచక్రవాహనంపై అపహరించేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో స్థానికంగా ఉన్నవారు వచ్చి కేకలు వేయడంతో తిరుపతమ్మను వదిలివేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై తిరుపతమ్మ గురువారం రాత్రి తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సమాచార శాఖ డీడీ సెల్ నుంచి నగ్న వీడియోలు

చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా సమాచార శాఖ డీడీ వేలాయుధం ఫోన్ నుంచి కొన్ని నగ్న చిత్రాలు పలు వాట్సాప్ గ్రూపులకు వచ్చాయి. గురువారం జరిగిన ఈ ఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. సమాచార శాఖ డీడీ పేరిట కుప్పం మీడియా గ్రూపులో వేలాయుధం మొబైల్ నంబరు నుంచి ఇద్దరు మైనర్ల అశ్లీల చిత్రాలు అప్‌లోడ్ అయ్యాయి. వీటిని తెరిచేందుకు ప్రయత్నించిన అందరి మొబైళ్ల నుంచి పలు వాట్సాప్ గ్రూపులకు అశ్లీల చిత్రాలు వెళ్లిపోయాయి. దీంతో పలువురు పాత్రికేయులు వేలాయుధంకు ఫోన్ చేసి చెప్పడంతో మేల్కొన్న ఆయన.. వాటిని తొలగించారు. తన ప్రమేయం లేకుండా ఇవి గ్రూపుల్లోకి వచ్చాయని, తన ఫోన్ హ్యాక్ అయ్యిందని వివరణ ఇచ్చారు. విషయం కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ముందుగా కొన్ని అశ్లీల చిత్రాలు రావడం, 19 నిముషాలున్న పూర్తి పార్ట్–2 వీడియో కోసం కింది లింకును క్లిక్ చేయమని మెసేజ్ రావడం, వచ్చిన అశ్లీల చిత్రాలను చూసిన వాళ్లు పార్ట్–2 కోసం ఏపీకే ఫైళ్లను క్లిక్ చేయడంతో వారి పేరిట గ్రూపులకు ఫార్వర్డ్ అయినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితినంతా వేలాయుధం చిత్తూరు ఎస్పీకి వివరించారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు.

సుబ్రహ్మణ్యుని సేవలో జస్టిస్ జయసూర్య

మోపిదేవి/చల్లపల్లి/ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ): కృష్ణా జిల్లా మోపిదేవిలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య కుటుంబసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. అంతకుముందు ఆయనకు ఆలయమర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే చల్లపల్లి మండలం నడకుదురులో శ్రీ పృథ్వేశ్వర స్వామిని కూడా జస్టిస్ జయసూర్య దంపతులు దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకున్న న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య దంపతులు

ముంబై కోటపై బీజేపీ జెండా!

బీఎంసీ పోరులో ఘనవిజయం

- శివసేన 28 ఏళ్ల ఆధిపత్యానికి గండి
- కలిసి పోటీ చేసినా ఠాక్రేలకు ఓటమే
- పురపాలికలన్నింటా మహాయుతి జోరే
- రాష్ట్రవ్యాప్తంగా 29కి గాను 25 చోట్ల గెలుపు
- లాతూర్ మినహా కాంగ్రెస్‌కు మొండిచేయే
- చంద్రపూర్‌లోనూ మెజారిటీకి చేరువగా
- ఊసులో లేకుండా పోయిన పవార్ పార్టీ
- సొంత గడ్డ పుణెలోనూ ఘోర పరాభవం

ముంబై: మహారాష్ట్రలో పురపాలక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని అధికార మహాయుతి కూటమి మెరిసింది. ముఖ్యంగా దేశ ఆర్థిక రాజధాని ముంబైపై కాషాయ జెండా ఎగరేసింది. తద్వారా బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)పై దాదాపు మూడు దశాబ్దాల శివసేన ఆధిపత్యానికి ఎట్టకేలకు తెర దించింది. దేశంలోనే గాక ఆసియా ఖండంలోనే అత్యంత సంపన్న కార్పొరేషన్‌గా పేరొందిన బీఎంసీలో 227 కార్పొరేటర్ స్థానాలకు గాను అధికార మహాయుతి కూటమి భాగస్వాములు శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్)తో కలిసి బీజేపీ ఇప్పటికే 116 సీట్లను కైవసం చేసుకుంది. తద్వారా 114 స్థానాల మెజారిటీ మార్కును దాటేసింది. కడపటి ఫలితాలు అందేసరికి కాషాయ పార్టీ సొంతంగానే 87 స్థానాలు సాధించింది. తద్వారా 2017లో 82 సీట్లు సాధించిన సొంత రికార్డును అధిగమించింది. ఇంకా పలుచోట్ల ముందంజలో ఉంది. శివసేన (షిండే) 27 స్థానాలను గెలుచుకుంది. మహాయుతి కూటమిలోని మరో పార్టీ ఎన్సీపీ (అజిత్) 2 సీట్లు గెలుచుకుంది. బీఎంసీపై పట్టును ఎలాగైనా నిలుపుకునేందుకు ఠాక్రే సోదరులు శివసేన (ఎంబీటీ) సారథి ఉద్ధవ్, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన (ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ పరస్పర వైరానికి స్వస్తి పలికి ఎన్నికల ముంగిట చేతులు కలిపినా లాభం లేకపోయింది. వారి ఆశలపై ముంబై ఓటర్లు నీళ్లు చల్లారు. ఉద్ధవ్ సేన 64 సీట్లకు పరిమితం కాగా ఎంఎన్ఎస్ 6 చోట్ల మాత్రం నెగ్గింది. ఉద్ధవ్ పార్టీ కనీసం మరో 5 చోట్ల ముందంజలో ఉంది. బీఎంసీ సహా రాష్ట్రంలో 29 మున్సిపల్ కార్పొరేషన్లలో గురువారం ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. శుక్రవారం చేపట్టిన ఓట్ల లెక్కింపులో మహాయుతి ఆరంభం నుంచే స్పష్టమైన ఆధిక్యం కనబరిచింది. ముంబైతో పాటు అత్యధిక కార్పొరేషన్లను చేజిక్కించుకుంది. ఇక శరద్ పవార్ సారథ్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఘోర ఓటమే చవిచూసింది. భివండీ మినహా ఏ కార్పొరేషన్‌లోనూ కనీసం రెండంకెల స్కోరుకు కూడా చేరుకోలేక చతికిలపడింది. ముంబైలోనైతే ఒకే ఒక్క కార్పొరేటర్ స్థానానికి పరిమితమైంది! సొంత గడ్డ అయిన పుణెలో కూడా ఘోర పరాభవం పాలైంది. 165 స్థానాలకు గాను కేవలం నాలుగు సీట్లతో సరిపుచ్చుకుంది. అక్కడ బీజేపీ ఒంటరిగానే ఏకంగా 123 సీట్లు దక్కించుకుంది. ఇక ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కూడా అత్యధిక పురపాలికల్లో నేలచూపులే చూసింది. బీఎంసీలో హస్తం పార్టీకి కేవలం 24 స్థానాలు దక్కాయి. లాతూర్ కార్పొరేషన్‌లో సొంతంగా మెజారిటీ సాధించడం ఒక్కటే ఆ పార్టీకి ఊరటగా నిలిచింది. మొత్తం 29 కార్పొరేషన్లకు గాను మహాయుతి కూటమి 25 స్థానాలను చేజిక్కించుకోవడం ఇప్పటికే ఖాయమైంది. పురపాలికల ఫలితాల పట్ల ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హర్షం వెలిబుచ్చారు.

54 శాతం పోలింగ్

మహారాష్ట్రలో అన్ని పురపాలికల గడువూ మూడు నుంచి ఐదేళ్ల క్రితమే ముగిసింది. నాటినుంచీ అధికారుల పాలనలో ఉన్న ఆ కార్పొరేషన్లకు గురువారం ఎన్నికలు జరిగాయి. మొత్తమ్మీద 54.77 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. కొత్తగా ఏర్పాటైన ఇచల్‌కరంజీ మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 69.76 శాతం ఓటింగ్ జరిగింది. 66.53 శాతంతో కొల్హాపూర్ రెండో స్థానంలో నిలిచింది. మీరా–భయందర్‌లో అత్యల్పంగా 48.64 శాతం నమోదైంది. ముంబైలో 52.94 శాతం పోలింగ్ జరిగింది. ప్రతిష్టాత్మకమైన పుణెతో పాటు పంప్రీ–చించ్వాడ్, నాసిక్, ఛత్రపతి శంభాజీనగర్... ఇలా మెజారిటీ కార్పొరేషన్లలో బీజేపీ కూటమి హవాయే కొనసాగింది. శుక్రవారం రాత్రి పొద్దుపోయేసరికి మొత్తం 2,784 వార్డుల ఫలితాలు వెలువడగా వాటిలో బీజేపీ 1,372 చోట్ల గెలుపొందింది. లాతూర్ కార్పొరేషన్లో మాత్రం 70 స్థానాలకు గాను కాంగ్రెస్ 43 చోట్ల గెలిచింది. బీజేపీ 22 సీట్లకు పరిమితమైంది. చంద్రపూర్‌లో కూడా 66 స్థానాలకు గాను కాంగ్రెస్ 27 సీట్లు నెగ్గి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఉద్ధవ్ శివసేనకు 6 స్థానాలు దక్కాయి. రెండు పార్టీలూ కలిసి మేయర్ పదవి దక్కించుకోవచ్చంటున్నారు. జనవికాస్ సేనకు 3 సీట్లు రాగా ఇద్దరు స్వతంత్రులు నెగ్గారు. వారి మద్దతూ తమకేనని కాంగ్రెస్ పేర్కొంది. బీజేపీ 23 సీట్లకు పరిమితం కాగా మజ్లిస్, బీఎస్పీలకు ఒక్కో స్థానం దక్కాయి. వసై–వీరార్ కార్పొరేషన్‌లో స్థానిక పార్టీ బహుజన్ వికాస్ అగాఢీ విజయం సాధించడం విశేషం. 115కు గాను ఆ పార్టీ ఏకంగా 71 స్థానాలను చేజిక్కించుకోగా బీజేపీ 43 సీట్లతో సరిపెట్టుకుంది. ఇక పర్భాణిలో 65 స్థానాలకు గాను శివసేన (యూబీటీ) 25, కాంగ్రెస్ 12 సీట్లలో నెగ్గాయి. బీజేపీకి 12, ఎన్సీపీ (అజిత్) వర్గానికి 11 సీట్లొచ్చాయి.

'ధురంధర్' ఫడ్నవీస్!

మహాయుతి కూటమికి పురపాలిక పోరులో బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన హీరోగా ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పేరు మారుమోగిపోతోంది. 'మా గత రికార్డులన్నింటినీ తిరగరాస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేషన్లనూ కైవసం చేసుకోనున్నాం' అని ఎన్నికల ముందు చెప్పి మరీ ఫలితం సాధించి చూపించారాయన. తద్వారా రాష్ట్రంలో అట్టడుగు స్థాయి దాకా ప్రజల్లో తనపట్ల గట్టి ఆదరణ ఉందని నిరూపించుకున్నారు. ముఖ్యంగా ముంబైపై పట్టును ఎలాగైనా నిలుపుకునేందుకు ఠాక్రే సోదరులు ఉద్ధవ్, రాజ్ 20 ఏళ్ల వైరాన్ని గట్టుమీద పెట్టి ఒక్కటైనా ఫడ్నవీస్ వ్యూహాలు వారి ఆశలపై నీళ్లుజల్లాయి. ప్రచారంలో అంతా తానై వ్యవహరించారు. దాదాపు అన్ని కార్పొరేషన్లలోనూ కలియదిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు. వయోజన ఓటర్లతో పాటు జెన్ జెడ్‌ను కూడా తన ప్రచార తీరుతో బాగా ఆకట్టుకున్నారు. అంతేగాక దక్షిణ భారతీయులను ముంబై నుంచి వెళ్లగొడతామన్న ఠాక్రేల హెచ్చరికల నడుమ, నగరంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఆ ప్రాంతీయులను కూడా సీఎం తానున్నానంటూ అక్కున చేర్చుకున్నారు. ఆసియాలోనే అతి పెద్ద మురికివాడ అయిన ముంబై ధారావీ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేసేందుకు తలపెట్టిన ప్రాజెక్టుతో పాటు ముంబైవాసుల కోసం పలు పథకాలు ప్రకటించి ఆకట్టుకున్నారు. ఈ విజయంతో 54 ఏళ్ల ఫడ్నవీస్ మరాఠా రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా అవతరించినట్టేనని చెబుతున్నారు.

అభివృద్ధికే ఓటేశారు: మోదీ

న్యూఢిల్లీ: మహారాష్ట్ర మున్సిపల్ పోరులో బీజేపీ కూటమి విజయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వెలిబుచ్చారు. ఎన్డీఏ కూటమి సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రజలు ఎంత సంతృప్తిగా ఉన్నారో చెప్పేందుకు ఈ విజయమే తార్కాణమని ఆయన అన్నారు. అత్యధిక కార్పొరేషన్లలో ఘనవిజయం కట్టబెట్టడం ద్వారా తమ పనితీరును వారు మరోసారి ఆశీర్వదించారన్నారు. 'థాంక్యూ మహారాష్ట్ర!' అంటూ ఎక్స్ పోస్టులో రాష్ట్ర ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫలితాల నేపథ్యంలో వారితో ఎన్డీఏ బంధం మరింత బలపడిందని అభిప్రాయపడ్డారు. ''ఎన్డీఏకు ఇంతటి ఘనవిజయం సాధించిపెట్టిన కూటమి కార్యకర్తలను చూసి గర్విస్తున్నా. మీ అవిశ్రాంత శ్రమే ఇందుకు కారణం'' అన్నారు.

బీజేపీ ఓట్ల చోరీ: రాహుల్

న్యూఢిల్లీ: ఎప్పట్లాగే మహారాష్ట్ర పురపాలికల ఎన్నికల్లో కూడా అధికార బీజేపీ కండబలంతో ఓట్ల చోరీకి పాల్పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటర్ల వేలిపై గుర్తు పెట్టేందుకు వాడిన మార్కర్ పెన్నుల్లో ఎన్నికల సంఘం ఉద్దేశపూర్వకంగానే నాసిరకం ఇంకు వాడిందని మరోసారి ఆరోపించారు. ఈ ఆరోపణలపై దర్యాప్తు జరపనున్నట్టు ముంబై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించడం తెలిసిందే. రానున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో మార్కర్ పెన్నులు వాడబోమని కూడా ఎస్ఈసీ దినేశ్ వాగ్మారే పేర్కొన్నారు. 2011 నుంచీ రాష్ట్రంలో అన్ని స్థానిక ఎన్నికల్లోనూ మార్కర్లనే వాడుతున్నట్టు ఆయన గుర్తు చేశారు.

గౌరీ లంకేశ్ హత్య కేసు నిందితుని గెలుపు

జల్నా: జర్నలిస్టు, సామాజిక కార్యకర్త గౌరీ లంకేశ్ హత్య కేసులో నిందితుడైన శ్రీకాంత్ పనగార్కర్ పురపాలిక ఎన్నికల్లో విజయం సాధించాడు. జల్నా కార్పొరేషన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన అతడు 13వ వార్డు కార్పొరేటర్‌గా నెగ్గాడు. సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన రావ్‌సాహెబ్ ధోబ్లేపై స్వల్ప మెజారిటీతో గెలుపొందాడు. లంకేశ్ 2017లో దారుణ హత్యకు గురవడం తెలిసిందే. ఆమెను బెంగళూరు నివాసం బయటే దారుణంగా కాల్చిచంపారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శ్రీకాంత్‌ను 2018 ఆగస్టులో యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అదుపులోకి తీసుకుంది. 2024లో అతను బెయిల్‌పై బయటికొచ్చాడు.

మజ్లిస్‌కు 114 స్థానాలు

మహారాష్ట్ర పుర పోరులో ఆలిండియా మజ్లిస్ ఈ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) 114 కార్పొరేటర్ స్థానాలు గెలుచుకుంది. ఛత్రపతి శంభాజీనగర్‌లో అత్యధికంగా 33 సీట్లు నెగ్గడం విశేషం. మాలెగావ్ (21), అమరావతి (15), నాందేడ్ (13), ధులే (10) కార్పొరేషన్లలో పార్టీ రెండంకెల స్కోరు దాటింది. బీఎంసీలో కూడా ఖాతా తెరిచింది. 2017 నాటి కార్పొరేషన్ ఎన్నికల్లో మజ్లిస్ 80 స్థానాలు నెగ్గింది.

చతికిలపడ్డ శివసేన

శివసేన. మహారాష్ట్రలో ఈ పేరే ఓ సంచలనం. ముంబైలో శివసేన తిరుగులేని శక్తి. వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే రోజుల నుంచీ నగరంలో ఆ పార్టీ హవాయే సాగుతూ వచ్చింది. కొన్నేళ్లుగా కొడిగడుతూ వచ్చిన ఆ ప్రభ తాజా బీఎంసీ ఎన్నికల ఫలితాలతో దాదాపుగా పరిసమాప్తమైనట్టేనని పరిశీలకులు భావిస్తున్నారు. మూడు దశాబ్దాల శివసేన ఆధిపత్యానికి ఇక తెర పడ్డట్టేనని చెబుతున్నారు. ఉద్ధవ్ ఠాక్రే అధికార యావే ఇందుకు కారణమని, ఆయన అత్యాశ కారణంగా చిట్టచివరి దుర్గమైన ముంబై కూడా శాశ్వతంగా పార్టీ చేజారిందని ఆయన వర్గీయులే వాపోతున్న పరిస్థితి. ముంబైపై పట్టును సవతి సోదరుడు రాజ్ ఠాక్రేతో ఉద్ధవ్ చేతులు కలిపినా లాభం లేకపోయింది.

ట్రంప్‌కు నోబెల్!

- బహూకరించిన వెనెజువెలా విపక్ష నాయకురాలు మచాడో
- పరస్పర గౌరవానికి ప్రతీకగా అభివర్ణించిన ట్రంప్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు తన ముచ్చట తీర్చుకున్నారు. ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి స్వీకరించారు. 2025 సంవత్సరానికి గాను ఈ బహుమతిని అందుకున్న వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మారా కొరీనా మచాడో అదే బహుమతిని ట్రంప్‌కు అభిమానపూర్వకంగా బహూకరించారు. ఆమె గురువారం వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. మచాడో చేతుల మీదుగా నోబెల్ శాంతి బహుమతిని అందుకోవడం పట్ల ట్రంప్ సంతోషం వ్యక్తంచేశారు. పరస్పర గౌరవానికి ఇదొక ప్రతీక అంటూ అభివర్ణించారు. ఈ మేరకు 'ట్రూత్ సోషల్'లో పోస్టుచేశారు. ''వెనెజువెలా నేత మచాడోను కలుసుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఆమె అద్భుతమైన మహిళ. మంచి నాయకురాలు. ఆమె తనకు దక్కిన నోబెల్ శాంతి బహుమతిని నాకు ప్రదానం చేశారు. నేను సాధించిన ఘనతకు, చేసిన పనులకుగాను ఈ గుర్తింపునిచ్చారు. పరస్పర గౌరవానికి ఇది ఉత్తమమైన ప్రతీక. మచాడోకు నా కృతజ్ఞతలు'' అని ట్రంప్ పేర్కొన్నారు. ఓవల్ ఆఫీసులో మచాడో నుంచి ట్రంప్ నోబెల్ బహుమతిని అందుకున్న ఫొటోను, మచాడో సంతకం చేసిన ఓ సందేశాన్ని వైట్‌హౌస్ అధికారులు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ''బలం, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పడంతోపాటు స్వేచ్ఛ, సౌభాగ్యాన్ని కాపాడే విషయంలో అసాధారణ నాయకత్వానికి కృతజ్ఞతగా మచాడో తన నోబెల్ బహుమతిని ట్రంప్‌కు బహూకరించారు. స్వేచ్ఛాయుత వెనెజువెలా కోసం నిర్ణయాత్మక చర్య తీసుకున్నందుకు వెనెజువెలా ప్రజల తరఫున కృతజ్ఞతగా ఈ బహుమతి అందజేశారు. అమెరికాతో పాటు ట్రంప్ ధైర్య సాహసాలను వెనెజువెలా ప్రజలు ఎప్పటికీ మరువలేరు'' అని ఉద్ఘాటించారు. ట్రంప్‌తో భేటీ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. వెనెజువెలా శాంతి పట్ల ఆయనకున్న విశిష్టమైన అంకితభావానికి గుర్తింపుగా బహుమతి అందజేశానని తెలిపారు.

అలా బదిలీ చేయడం కుదరదు

డొనాల్డ్ ట్రంప్ సంతోషం ఎక్కువసేపు నిలవలేదు. నోబెల్ బహుమతిని మరొకరికి బదిలీ చేయడం సాధ్యం కాదని నోబెల్ పీస్ సెంటర్ తేల్చిచెప్పింది. నార్వేజియన్ నోబెల్ కమిటీని ఉటంకిస్తూ 'ఎక్స్'లో పోస్టుచేసింది. నోబెల్ బహుమతిని ఒకసారి ఒకరికి ప్రదానం చేసిన తర్వాత దాన్ని రద్దు చేయడం గానీ, ఇతరులతో పంచుకోవడం గానీ, బదిలీ చేయడం గానీ కుదరదు. ఈ నిర్ణయమే అంతిమం. ఇందులో మరోమాటకు తావులేదు. నోబెల్ పతకం చేతులు మారొచ్చేమో గానీ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అనే టైటిల్ ఒకరి నుంచి మరొకరికి బదిలీ కాదు'' అని తేల్చిచెప్పింది.

అమెరికాతో అత్యుత్తమ వాణిజ్య ఒప్పందం

ప్రకటించిన తైవాన్..ఖండించిన చైనా

తైపీ: అమెరికాతో అత్యుత్తమ వాణిజ్య ఒప్పందం కుదిరిందని తైవాన్ ప్రధాని చో టుంగ్–టై ప్రకటించారు. అమెరికాతో వాణిజ్యంలో మిగులు ఉన్నప్పటికీ ఈ ఒప్పందం కుదరడంపై హర్షం వ్యక్తంచేశారు. తాజా ఒప్పందం ప్రకారం తైవాన్ ఉత్పత్తులపై 15 శాతం వరకు టారిఫ్‌లు తగ్గుతాయి. ప్రతిగా అమెరికాలో 25 వేల కోట్ల డాలర్ల మేర తైవాన్ కంపెనీలు పెట్టుబడులుగా పెడతాయి. ఇప్పటికే అమెరికా యూరోపియన్ యూనియన్, జపాన్‌లతో ఇలాంటి ఒప్పందాలే కుదుర్చుకుంది. ట్రంప్ ప్రభుత్వం తైవాన్‌పై వాస్తవానికి 32 శాతం టారిఫ్‌లను విధించింది. ఆ తర్వాత దానిని 20 శాతానికి తగ్గించింది. కాగా, తైవాన్‌తో అమెరికా తాజా వాణిజ్య ఒప్పందాన్ని చైనా వ్యతిరేకించింది. తమ భూభాగమైన తైవాన్‌తో దౌత్య సంబంధాలను నెలకొల్పుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తామంది.

స్టార్టప్‌లలో నాయకత్వ స్థానానికి ఎదగాలి: మోదీ

న్యూఢిల్లీ: దేశంలో స్టార్టప్ కంపెనీలు, అవి చేసే నవీన ఆవిష్కరణలపై సంపూర్ణ విశ్వాసం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ ట్రెండ్స్, టెక్నాలజీలో భారత్ నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో మనం ముందంజలో ఉండాలని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో 'స్టార్టప్ ఇండియా' సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాబోయే పదేళ్లలో నూతన స్టార్టప్ ఆవిష్కరణలు, సాంకేతికతకు మనమే సారథ్యం వహించేలా ఎదగాలని పేర్కొన్నారు. నూతన ఆలోచనలు, సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, అదే సమయంలో నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అందించాలని స్టార్టప్ కంపెనీలను కోరారు.

ముఖ్యంగా తయారీ, పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈనాటి పరిశోధనే రేపటి మేధో సంపత్తి అవుతుందన్నారు. స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఇవ్వడానికి, నిధులు అందజేయడానికి తమ ప్రభుత్వం పలు పథకాలు తీసుకొచ్చినట్లు ప్రధానమంత్రి గుర్తుచేశారు. కాలం చెల్లించిన నిబంధనలు తొలగించామని అన్నారు. స్టార్టప్‌ల ప్రతినిధులతో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్టార్టప్ ఇండియా మిషన్ ఒక విప్లవాత్మకమైన ముందడుగుగా అభివర్ణించారు. మన దేశంలో 2014లో కేవలం నాలుగు స్టార్టప్‌లు ఉండేవని, ఇప్పుడు వాటి సంఖ్య 2 లక్షలకు చేరిందని హర్షం వ్యక్తంచేశారు. 125 యాక్టివ్ యూనికార్న్ కంపెనీలు ఉన్నాయని తెలియజేశారు. ప్రపంచంలో మూడోఅతిపెద్ద స్టార్టప్‌ల వ్యవస్థ మన దేశంలోనే ఉందన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇలాంటి కంపెనీలు ఏర్పాటవుతున్నాయని పేర్కొన్నారు. 45 శాతం స్టార్టప్ కంపెనీల్లో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉండడం సంతోషం కలిగిస్తోందని ఉద్ఘాటించారు.

అమెరికాలోని మిన్నెపొలిస్‌లో అలియా రెహ్మాన్‌ను బలవంతంగా ఈడ్చుకెళ్తున్న పోలీసులు

జంతువులా ఈడ్చుకెళ్లారు

- అమెరికాలో పౌరురాలి పట్ల ఇమిగ్రేషన్ అధికారుల అమానవీయ ప్రవర్తన
- కారులో ఆసుపత్రికి వెళ్తుండగా బలవంతంగా బయటకు లాగి అరెస్టు

వాషింగ్టన్: అమెరికాలో ఒక మహిళను ఇమిగ్రేషన్ అధికారులు కారులోనుంచి బలవంతంగా బయటకు లాగి అరెస్టు చేసి, చేతులు పట్టుకొని బరబరా ఈడ్చుకెళ్లడం సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన పట్ల అధికారులు దారుణంగా ప్రవర్తించారని బాధితురాలు ఆవేదన వ్యక్తంచేశారు. అలియా రెహ్మాన్(42) అమెరికా పౌరురాలు. ఇక్కడే జన్మించారు. మిన్నెపొలిస్ నగరంలో నివసిస్తున్నారు. చాలారోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరీ సెంటర్‌లో చికిత్స కోసం ముందే అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. మంగళవారం కారులో అక్కడికి బయలుదేరారు. మధ్యలో ముఖాలకు మాస్కులు ధరించిన ఇమిగ్రేషన్ ఏజెంట్లు అడ్డుకున్నారు. ఆమె కూర్చున్నవైపు కారు అద్దం పగులగొట్టారు. సీటు బెల్టును కట్ చేశారు. డ్రైవర్ సీటు గుండా ఆమెను బయటకు లాగారు. కాళ్లు చేతులు పట్టుకొని ఈడ్చుకెళుతూ తమ వాహనంలోకి ఎక్కించారు. డిటెన్షన్ సెంటర్‌కు తరలించారు. ఆసుపత్రికి వెళ్లాల్సి ఉందని, వదిలిపెట్టాలని రోదిస్తూ వేడుకున్నా కనికరించలేదు. కనీసం చికిత్స అందించే ఏర్పాటు కూడా చేయలేదు. దాంతో బాధితురాలు చాలాసేపు స్పృహ కోల్పోయారు. చివరకు ఆమెను ఆసుపత్రికి తరలించారు. తాను ఇప్పటికీ బతికి ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అలియా రెహ్మానచెప్పారు. ఒక జంతువును ఈడ్చుకెళ్లినట్లుగా తనను ఈడ్చుకెళ్లారని ఆవేదన వ్యక్తంచేశారు. మిన్నెపొలిస్‌లో అక్రమ వలసదారులపై ఇమిగ్రేషన్ అధికా రులు ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. వారిని గుర్తించడానికి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. అనుమానితులను డిటెన్షన్ కేంద్రాలకు తరలించి ప్రశ్నిస్తున్నారు. మరోవైపు వలసదారులకు మద్దతుగా ఆందోళనలు జరుగుతున్నాయి.

ఇరాన్‌పై దాడులు లేనట్లే!

- పూర్తి సంయమనం పాటించాలని అమెరికాను కోరిన మధ్యప్రాచ్య దేశాలు
- సైనిక చర్యకు దిగితే ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఆందోళన
- ఇరాన్‌పై దాడుల ఆలోచన లేదన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్ విషయంలో పూర్తి సంయమనం పాటించాలని అమెరికాతో సన్నిహితంగా మెలిగే పలు మధ్య ప్రాచ్య దేశాలు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఇరాన్‌పై దాడులు చేయొద్దని అమెరికాను కోరినట్లు అరబ్ దౌత్యవేత్త ఒకరు చెప్పారు. అయతొల్లా అలీ ఖమేనీ నాయకత్వంలోని ఇరాన్‌పై సైనిక చర్య తప్పదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్ని రోజులుగా సంకేతాలిస్తున్నారు. నిరసనకారులపై దమనకాండ ఆపకపోతే భీకర దాడులకు దిగుతామని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల పట్ల ఈజిప్టు, ఒమన్, సౌదీ అరేబియా, ఖతార్ తదితర దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆయాదేశాల అత్యున్నత దౌత్యవేత్తలు తాజాగా సమావేశమై చర్చించుకున్నారు. ఇరాన్‌పై ఇప్పుడు సైనిక చర్యకు పాల్పడితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ఆర్థిక వ్యవస్థను మరింత అస్థిరంగా మార్చొద్దని విన్నవించారు. మధ్యప్రాచ్య దేశాల విజ్ఞప్తిని ట్రంప్ మన్నించినట్లే కనిపిస్తోంది. ఆయన కొంత మెత్తబడ్డారు. ఇరాన్‌పై దాడులకు దిగే ఆలోచన లేదని ప్రకటించారు. సానుకూల సంకేతాలు రావడంతో గురువారం చమురు ధరలు కొంత తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. 26 ఏళ్ల యువకుడు ఇర్ఫాన్ సుల్తానీకి విధించిన మరణ శిక్షను ఇరాన్ ప్రభుత్వం రద్దు చేయడంపై ఫాక్స్‌న్యూస్‌లో ప్రచురితమైన వార్తను ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టుచేశారు.

ఎప్పుడేం చేయాలో ట్రంప్‌కు తెలుసు

మరోవైపు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లెవిట్ భిన్న స్వరం వినిపించారు. ఇరాన్‌ను డీల్ చేసే విషయంలో అన్ని రకాల ఐచ్ఛికాలు ట్రంప్ చేతిలో ఇప్పటికీ ఉన్నాయని స్పష్టంచేశారు. ఎప్పుడేం చేయాలో ఆయనకు తెలుసని ఉద్ఘాటించారు. ఇరాన్‌లోని క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని వెల్లడించారు.

ఆగని ఆందోళనలు

ఇరాన్‌లో పరిస్థితులు కుదుటపడే సూచనలు కనిపించడం లేదు. ఖమేనీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. జనం వీధుల్లోకి వచ్చి, ఖమేనీపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. నిరసనకారులకు, భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన ఘర్షణలో ఇప్పటిదాకా కనీసం 2,637 మంది మరణించారు. వాస్తవ సంఖ్య మరింత ఎక్కువ ఉంటుందని స్థానిక ప్రసార మాధ్యమాలు చెబుతున్నాయి.

ఆ ఆలోచన ఇంకా ఉంది

ఇరాన్ సైనిక చర్య అనే ఆలోచన ఇంకా ఉందని ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి మైక్ వాల్జ్ పేర్కొన్నారు. గురువారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అత్యవసర సమావేశం జరిగింది. అమెరికాతోపాటు ఇరాన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అధ్యక్షుడు ట్రంప్ మాటల మనిషి కాదు, చేతల మనిషి అని మైక్ వాల్జ్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌లో ప్రజల ఊచకోతను ఆపడానికి ట్రంప్ కట్టుబడి ఉన్నారని తెలిపారు. అందుకోసం అన్ని రకాల అవకాశాలను ఆయన ఉపయోగించుకుంటారని, ఆ విషయం ఇరాన్ నాయకత్వానికి బాగా తెలుసని స్పష్టంచేశారు.

20న బీజేపీ జాతీయ అధ్యక్షుడి ప్రకటన

ఎన్నిక షెడ్యూల్ విడుదల చేసిన రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్

సాక్షి, న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడి పేరును ఈ నెల 20వ తేదీన అధికారికంగా ప్రకటించనుంది. ఈ మేరకు శుక్రవారం ఎన్నిక షెడ్యూల్‌ను పార్టీ జాతీయ రిటర్నింగ్ అధికారి, ఎంపీ కె.లక్ష్మణ్ శుక్రవారం ప్రకటించారు. 'సంఘటన్ పర్వ్–2024'లో భాగంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ మార్గ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈనెల 19న నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది. 20వ తేదీన ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఓటింగ్ జరుగుతుంది. అదే రోజు అధికారికంగా ఫలితాన్ని ప్రకటించడం లేదా అవసరమైతే ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా బీజేపీ అధ్యక్షుడిగాను బాధ్యతల్లో ఉన్నారు. ఈయన స్థానంలో ఇటీవలే బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ పార్టీ కొత్త బాస్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు అవకాశముందని చెబుతున్నారు. ఈ పదవి రేసులో మరొకరు ఉండేందుకు దాదాపు అవకాశాలు లేవంటున్నారు.

కెనడా, చైనా స్నేహగీతం

- చైనా ఈవీలపై కెనడా టారిఫ్‌లు 100 శాతం తగ్గింపు
- కెనడా ఉత్పత్తులపై ఇప్పటికే టారిఫ్‌లు తగ్గించిన చైనా

బీజింగ్: కెనడా క్రమంగా అమెరికాకు దూరమవుతూ చైనాకు దగ్గరవుతోంది. చైనా నుంచి దిగుమతయ్యే ఎలక్ట్రానిక్ వాహనాలపై టారిఫ్‌లను 100 శాతం తగ్గించనున్నట్టు కెనడా ప్రధాని మార్క్ కార్నీ శుక్రవారం ప్రకటించారు. కెనడా వ్యవసాయ ఉత్పత్తులపై చైనా ఇప్పటికే టారిఫ్‌లను 84 శాతం నుంచి 15 శాతానికి తగ్గించింది. ఇరుదేశాల నేతలు రెండు రోజుల క్రితం బీజింగ్‌లో సమావేశమయ్యారు. వాణిజ్య బంధం బలోపేతం చేసుకోవాలని నిర్ణయానికొచ్చారు. ఐదేళ్లలో చైనా నుంచి 70 వేలకు పైగా ఈవీలను దిగుమతి చేసుకుంటామని కార్నీ వెల్లడించారు. గత రెండు రోజులు చరిత్రాత్మక, ఫలవంతమైన దినాలు అంటూ వ్యాఖ్యానించారు. కెనడాతో సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్తామని చైనా అధినేత జీ జిన్‌పింగ్ స్పష్టంచేశారు. గత ఏడాది అక్టోబర్‌లో మార్క్ కార్నీతో సమావేశమయ్యాయని, చైనా–కెనడా సంబంధాల్లో అప్పుడే నూతన అధ్యాయం ప్రారంభమైందని స్పష్టంచేశారు. గత ఎనిమిదేళ్లలో చైనాలో పర్యటించిన తొలి కెనడా ప్రధానిగా మార్క్ కార్నీ రికార్డుకెక్కారు. వాస్తవానికి కెనడా, చైనాల మధ్య టారిఫ్‌ల యుద్ధం నడిచింది. అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్న తర్వాత కెనడా ప్రభుత్వం చైనా వైపు మొగ్గుచూపుతోంది.

ఇక 'గ్రీన్‌లాండ్ టారిఫ్'!

కలిసి రాని దేశాలపై సుంకాలే: ట్రంప్

కోపెన్‌హగన్: పిడుగుకూ బియ్యానికీ టారిఫ్‌ల మంత్రమే జపిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, గ్రీన్‌లాండ్ విషయంలోనూ అదే బాట పట్టారు. ఆ ద్వీపాన్ని ఎలాగైనా స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆయన, అందుకు అన్ని దేశాల మద్దతు కూడగట్టేందుకు అనూహ్యంగా 'టారిఫ్'మార్గం ఎంచుకున్నారు! ఈ విషయంలో అమెరికాకు దన్నుగా నిలవని దేశాలపై అధిక సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం వైట్‌హౌస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో హఠాత్తుగా ట్రంప్ గ్రీన్‌లాండ్ ప్రస్తావన తెచ్చారు. ఫార్మాస్యూటికల్స్ విషయంలో తన టారిఫ్ బెదిరింపులకు యూరప్ దేశాలు దిగొచ్చాయంటూ గుర్తు చేసుకున్నారు. గ్రీన్‌లాండ్ విషయంలో కూడా వాటినే ఆయుధంగా ప్రయోగిస్తానన్నారు.

గ్రీన్‌లాండ్‌కు ఫ్రాన్స్ సేనలు

మరోవైపు, గ్రీన్‌లాండ్‌లో తమ సైనిక బలగాల సంఖ్యను పెంచుతున్నట్టు ఫ్రాన్స్ పేర్కొంది. తొలి విడతగా పదుల సంఖ్యలో ఫ్రాన్స్ సైనికులు ఆ ద్వీపానికి చేరుకున్నారు. వారి సంఖ్యను మరింత పెంచుతామని అధ్యక్షుడు మాక్రాన్ ప్రకటించారు.

మధ్యవర్తిత్వానికి సిద్ధంగా ఉన్నాం

ఇరాన్, ఇజ్రాయెల్ నేతలకు పుతిన్ ఫోన్

మాస్కో: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రాజుకుంటున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం ఇరాన్, ఇజ్రాయెల్ నేతలతో ఫోన్‌లో మాట్లాడారు. మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు సిద్ధంగా ఉన్నామని, సంబంధిత పక్షాలతో నిర్మాణాత్మక చర్చలను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో మాట్లాడిన పుతిన్.. ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో పరిస్థితులపై చర్చించారని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, భద్రత కోసం రాజకీయ, దౌత్యపరమైన ప్రయత్నాలకు సానుకూలంగా ఉన్నామని చెప్పారు. అన్ని స్థాయిల్లో సంబంధాలను కొనసాగించేందుకు ఇరువురు నేతలు అంగీకరించారని క్రెమిన్ వెల్లడించింది. అదే విధంగా, ఆర్థిక సమస్యల కారణంగా కొనసాగుతున్న నిరసనలను చల్లార్చి, దేశంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్‌లో పుతిన్‌కు వివరించారని కూడా తెలిపింది. ఐరాసతోపాటు ఇతర ప్రపంచ వేదికలపై ఇరాన్ వైఖరికి మద్దతు తెలిపేందుకు అంగీకరించిన రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు పెజెష్కియాన్ ధన్యవాదాలు తెలిపినట్లు ఇరాన్ వార్తా సంస్థ తెలిపింది. ఇలా ఉండగా, ఇరాన్ అణు నిరాయుధీకరణకు అంగీకరిస్తే ఈ సమస్యకు దౌత్యపరమైన పరిష్కారం లభించినట్లేనని ట్రంప్ దూత స్టీవ్ విట్కాఫ్ చెప్పారని టాస్ పేర్కొంది. అలా జరక్కుంటే పరిస్థితి దారుణంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించినట్లు కూడా తెలిపింది.

Study the flow chart and write a paragraph..

Section C (Creative Writing)

Conversation

(Question No. 35)

1. In the lesson 'A Letter to God', Lencho was eagerly looking at the north-east sky, predicting a rain or shower to have a good harvest. He was content at the cornfields he grew. He shared his pleasure with his wife. ***Imagine a possible conversation between Lencho and his wife.***

Answer:

Lencho: Look at the north-east sky. The clouds are forming nicely.
Lencho's Wife: Yes, Lencho. They look heavy. Rain may come soon.
Lencho: A good shower will help the com grow well
Lencho's Wife: Our fields need it. The plants are waiting for water.
Lencho: I feel happy when I see the green cornfields.
Lencho's Wife: They look healthy because of your hard work.
Lencho: God is kind. He will send rain for us.
Lencho's Wife: I believe so. He never forgets the poor.
Lencho: With rain, we will get a good harvest this year.
Lencho's Wife: Yes, and we will not suffer from hunger.
Lencho: We can sell some corn and buy clothes for the children.
Lencho's Wife: That will make them very happy
Lencho: Today feels like a day of hope.
Lencho's Wife: Hope makes our hearts strong.
Lencho: Let us wait and watch the sky.
Lencho's Wife: Yes, Lericho May the rain come soon.

2. In the lesson 'A Letter to God', a few days after sending his letter to God, Lencho went to the post office to check if there was a reply. The postmaster, who had collected money with his friends to help Lencho, had placed the envelope on his desk. Lencho arrived with great faith and hope in his eyes. ***Now, write a possible conversation between Lencho and the postmaster when Lencho came to collect the money sent by "God."***

Answer:

Lencho: Good morning, sir. I have come for a letter from God.
Postmaster: Good morning, Lencho. Yes, there is a letter for you.
Lencho: Did God really send it? I knew He would help me.
Postmaster: Yes, Lencho. Someone has answered your prayer.
Lencho: My crops were ruined. I needed help badly.
Postmaster: We understand your trouble and pain.
Lencho: How much money has God sent me?
Postmaster: Please open the envelope and see for yourself.
Lencho: (opens the letter) God is kind, but this is less money.
Postmaster: This is what could be arranged for now.
Lencho: God never makes mistakes. Someone must have taken the rest.
Postmaster: Do not worry too much, Lencho.
Lencho: I will write to God again for the remaining amount.
Postmaster: That is your choice, Lencho.
Lencho : Thank you for giving me the letter.
Postmaster: You are welcome. I hope things get better.
Lencho: I still trust God fully.
Postmaster: Your faith is truly strong, Lencho.

3. In the lesson 'The Black Aeroplane', The pilot wants to land the flight and tries to contact the ground station. But he could not as the sky was full of clouds and the ground control does not respond. Even the compass fails. But, dramatically he lands the aeroplane safe in those conditions, meets an officer at the control centre and talks to her. ***Now, write a possible conversation between the pilot and the officer at the control station.***

4. For an hour the hail rained on the house, the garden, the hillside, the cornfield and on the whole valley. The total field was covered with hailstones. It destroyed the entire crop. Lencho's soul was filled with sadness. He shared his feelings with his wife. ***Write a possible conversation between Lencho and his wife based on the above situation:***

5. In the lesson, 'Madam Rides the Bus' Valli has a strong desire to travel on a bus to the town. One day she ran after the bus and got on the bus with the help of the conductor. She bought a ticket also. While journey she talks to the conductor like a mature person. The conductor also makes fun of her behaviour. ***Now, write a possible conversation between Valli and the conductor.***

Diary Entry

(Question No. 36)

1. You have read the story of Kisa Gotami and her bereaved only son at a young age. You also learned how Buddha tried to teach her that death was inevitable. She went from house to house seeking mustard seeds from any house from which nobody had died before. She was not convinced with the reply every one gave her. Finally, she looked at the glimmer of light and understood the essence of life. ***Imagine you are Kisa Gotami and write a diary entry after she realizes that death is inevitable after looking at the glimmer of lights.***

Answer:

Date: 17th January 2026
Day: Saturday
Time: 9:30 p.m.

Dear Diary,

Today I learned a very important lesson about life. I have been so sad after losing my only son. I went from house to house asking for mustard seeds from a home where nobody had died. But every family told me that someone in their house had also died.

At first, I was angry and sad. I did not want to believe it. But then, I saw a glimmer of light and understood something very important. Death happens to everyone, and it is a part of life Everyone loses someone they love, and we cannot stop it.

I feel a little lighter now. I know that I must accept life as it is. I will try to live fully and cherish the moments i have. My grief is still there, but now I understand the truth, and I feel a small peace in my heart.

Kisa Gotami

2. In the lesson The Proposal', Lomov wants to marry Natalya, for some reasons. He finds some good traits in Natalya. He hopes that she will make a good wife. He has other points about his own self that needed his marriage to take place soon. ***Write a diary entry for Lomov in this context. Include his reasons and points as mentioned in the lesson.***

Answer:

Date: 17th January 2026
Day: Saturday
Time: 9:30 p.m.

Dear Diary,

Today I thought a lot about marrying Natalya. I truly admire her many good qualities. She is clever. beautiful, and strong-willed, I feel she will make a kind and loving wife. I want to spend my life with someone like her, someone who understands family and home.

I also thought about myself. I am not getting any younger, and my health sometimes worries me. I want to settle down soon and have a peaceful life. Marriage will give me stability and happiness. I belleve that together, Natalya and I can build a good home and live a happy life.

I feel nervous but hopeful. I wish everything goes well and that she accepts me. I am determined to express my feelings to her and hope that our future will be full of joy and understanding.

Lomov

3. The thief's story', Hari Singh steals money from Anil, and runs away to catch the 10:30 express to Lucknow to leave the city. But at the station, he does not board the train. He regrets his action thinking that he had betrayed Anil's trust and lost the chance of becoming a cleaver, respectful and educated man. In the end he decided to go back to Anil and return his money. Write a dairy entry of Hari Singh describing his feelings in the above context.

4. Lencho had received some money by mail. He thought that God had sent him the money. He felt very happy and satisfied. He wanted to write a letter to God expressing his gratitude to Him. Imagine you were Lencho and write an entry in your diary expressing your feelings about God's help.

Continued on next page..

Letter Writing

(Question No. 37)

1. There is an issue of spread of sewage water in your area. It causes a major health hazard and inconvenience to the residents. It becomes a breeding ground for mosquitoes. It also causes discomfort to people. Write a letter to the Municipal Commissioner to take steps to prevent such problems and take prompt action against the municipal workers.

2. The people of the A.P have witnessed how the incessant rains that lasted for many days caused the over flow of Budameru rivulet in and around the city of Vijayawada. Imagine you are one of the victims of this unexpected catastrophe, and write a letter to your friend about the untold woes it inflicted on the citizens of Vijayawada. Letter to a friend about the havoc of floods in Vijayawada.

3. Traffic congestion has become a routine in your city. As a result, the travellers, students and other sections of people are under severe pressure of not reaching offices and schools in time. Your school area is also facing the same problem. The parents are facing difficulty to drop their children at school during morning hours and even while picking them up in the evening. You think there is a need of traffic constables at your school. Write a letter to the Superintendent of Police to make a note of this issue and request him to post traffic constables at your school point to control traffic and avoid accidents.

4. On 23rd August, 2023, we all witnessed the proud moment of Chandrayan- 3 landing on the South Pole of the moon. With this success, India has become the first country to achieve this landmark. This historic moment brought laurels to our scientists who brought glory to our country. Write a letter to your friend sharing your feelings of joy and pride over this stupendous success of Mission Chandrayan- 3.

Script for speech

(Question No. 37)

1. Books are very important sources of knowledge. They help us develop intellectually. Book reading is a very good habit. It needs to be cultivated in student life. But now, book reading among students is not up to the mark. Prepare a script for speech on the occasion of International Literacy Day (ILD), 8th September, 2024. Include the benefits of book reading, and how it can help in individual progress and prospects.

2. You read the story 'Bholi.' In this story, you come to know that her father ignores his daughters' education. But, with the encouragement of her teacher, she proved herself. After reading this story we realized the importance of girl education. Now prepare a script for a speech on the importance of 'girl education,' and also include the details like eradication of the dowry system and child marriages. Script for speech on the importance of girl education:

3. You have read the lesson "A Long Walk to Freedom". You liked Nelson Mandela's speech very much. Now, prepare a script for speech on the subject of human rights, their violation and the need to implement the laws made for the protection of human rights.

Description

(Question No. 39)

1. In the lesson 'The Triumph of Surgery' Mrs Pumphrey was a rich and loving woman who adored her pet dog, Tricki. She overfed him out of affection and treated him like her own child. Though her love was genuine, it made Tricki sick and weak. Dr. Herriot's care later taught her the value of proper discipline and moderation. Now, write a description of Mrs Pumphrey's character, her love for Tricki, and what she anxiety and love towards Tricki as he underwent treatment.

2. In the story 'The Thief's Story', Hari Singh stole Anil's money and left from there. After that, Hari Singh recalled Anil's treatment. He also thought about the loss of everyday privileges by leaving Anil's place. Hari Singh started repenting.
Now, describe Hari Singh's feelings in this context. Include details of how Anil treated him and Hari Singh's decision about his future.

3. In the story 'The Midnight Visitor' Fowler went to Ausable's hotel room to spend the evening. But he faced strange situation with Max in that room. They found Max with a gun in the room before they had entered. There was an argument between Max and Ausable. Fowler watched the situation with fear.
Now describe the incident that occurred in the room.

(Question No. 40)

Study the following pie-chart and write a paragraph based on the information given in it.



C. Bhagya Sekhar Reddy
SA, English
Govt. High School
Chandragiri, Tirupati Dt

Q. 40) Study the following table and write a paragraph based on the information given in it.

Internet Activities by Age Group

Activity %	Age Group						
	10s	20s	30s	40s	50s	60s	70s
Get News	76	73	76	75	71	74	70
Online games	81	54	37	29	25	25	32
Downloads	52	46	27	15	13	8	6
Product research	0	79	80	83	79	74	70
Buying a product	43	68	69	68	67	65	41
Searching for people	5	31	23	23	24	29	27

Q. 40) Study the following flow chart and write a paragraph based on the information given in it.



Daily Quiz 16

1. **When the inspector finally __________, the workers __________ on the project for hours.**
   A) arrived / were working
   B) arrived / had been working
   C) had arrived / were working
   D) was arriving / had worked
2. **By the time she __________ the truth, everyone __________ the room.**
   A) realized / left B) realized / had left
   C) had realized / left D) was realizing / had left
3. **After the train __________ the platform, the passengers __________ their seats.**
   A) reached / took B) reached / had taken
   C) had reached / took D) had arrived / have taken
4. **They __________ each other for many decades before they _____ business partners.**
   A) knew / became
   B) have known / became
   C) had known / became
   D) have been knowing / became
5. **If you __________ him tomorrow at 7pm, he __________ working on the new project.**
   A) meet / will work
   B) meet / will be working
   C) will meet / works
   D) met / will be working

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్త దారుణ హత్య

పిన్నెల్లిలో సాల్మన్‌పై ఇనుపరాడ్లతో దాడిచేసిన టీడీపీ గూండాలు

తీవ్రంగా గాయపడి ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాటం..

బాధితుడిపైనే కేసు నమోదు.. చికిత్స పొందుతూ మృతి

- మృతదేహాన్ని స్వగ్రామం పల్నాడు జిల్లా పిన్నెల్లికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు
- కొత్త వారెవరూ గ్రామంలోకి రాకుండా చుట్టుముట్టిన పోలీసులు
- గ్రామస్తులెవరూ మృతుడి ఇంటి వద్దకు వెళ్లకుండా బందోబస్తు
- వీధి వీధినా బారికేడ్లు.. గ్రామస్తులకంటే అధిక సంఖ్యలో పోలీసులు

మందా సాల్మన్ (ఫైల్)

మందా సాల్మన్ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లు.. బందోబస్తులో పోలీసులు

దాచేపల్లి, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల రూరల్ : పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో టీడీపీ గూండాలు ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడికి తెగబడటంతో వైఎస్సార్‌సీపీకి చెందిన దళిత కార్యకర్త మందా సాల్మన్ (65) తీవ్రంగా గాయపడి ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడి గురువారం ఉదయం మృతి చెందాడు. గురజాల టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రోద్బలంతో ఈ హత్య జరిగింది. దాచేపల్లి సీఐ పొన్నూరి భాస్కర్ మృతుడిపైనే కేసు నమోదు చేయటం సంచలనంగా మారింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పిన్నెల్లికి చెందిన సాల్మన్ వైఎస్సార్‌సీపీ కార్యకర్త. భార్య కుమారి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక, గ్రామంలోని టీడీపీ మూకల ఆగడాలు మితిమీరాయి. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డారు. దీంతో చాలా మంది గ్రామం వదిలి వెళ్లిపోయారు. ఈ క్రమంలో సాల్మన్ కుటుంబం పుట్టిపెరిగిన పిన్నెల్లి గ్రామాన్ని, ఇంటిని, పొలాలను వదిలి బ్రాహ్మణపల్లిలో ఉంటోంది. సంక్రాంతి పండుగ తరుణంలో ఇంటిని శుభ్రం చేసేందుకు సాల్మన్ భార్య కుమారి పిన్నెల్లికి వచ్చింది. ఆ తర్వాత కుమారికి జ్వరం వచ్చి మంచాన పడింది. అనారోగ్యానికి గురైన భార్యను చూసేందుకు ఈ నెల 9వ తేదీన సాల్మన్ పిన్నెల్లి వచ్చాడు. 10వ తేదీ ఉదయం 8.30 గంటలకు ఇంటి బయట ఉండగా, టీడీపీ నాయకుడు మోటుమర్రి పేతురు, అతని తమ్ముడు కాంతారావు ముందస్తు పథకం ప్రకారం ఇనుపరాడ్లతో సాల్మన్‌పై విచక్షణ రహితంగా దాడి చేశారు. తలపై బలమైన గాయం కావడంతో సాల్మన్ కోమాలోకి వెళ్లాడు. చుట్టుపక్కల వారు సాల్మన్‌ను తొలుత పిడుగురాళ్లకు అక్కడ నుంచి నరసరావుపేట ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గుంటూరు జీజీహెచ్‌లో తలకు ఒక శస్త్ర చికిత్స చేశారు. మరో శస్త్ర చికిత్స చేసేందుకు వైద్యులు ప్రయత్నిస్తుండగా.. పరిస్థితి విషమించి సాల్మన్ గురువారం ఉదయం 7:40 గంటలకు మృతి చెందాడు.

మృతుడిపైనే కేసు నమోదు చేసిన పోలీసులు

టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రోద్బలంతో దాచేపల్లి సీఐ పొన్నూరి భాస్కర్.. టీడీపీ నాయకుడు మోటుమర్రి పేతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాధితులైన సాల్మన్, అతని తమ్ముడు అన్నోజిపైనే తొలుత కేసు నమోదు చేశారు. అనంతరం మృతుడు సాల్మన్ భార్య కుమారి ఫిర్యాదు మేరకు టీడీపీ గూండాలు మోటుమర్రి పేతురు, కాంతారావులపై కేసు నమోదు చేశారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం సాల్మన్ మృతదేహానికి పంచనామా చేసి పోస్టుమార్టం నిర్వహించారు. ఆ తర్వాత మృతదేహాన్ని స్వగ్రామం పిన్నెల్లికి తరలించారు. పిన్నెల్లిలో మృతదేహం వద్ద వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు గౌతంరెడ్డి నివాళులర్పించారు. సాల్మన్ పాడె మోశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పోలీసుల గుప్పెట్లో పిన్నెల్లి

పిన్నెల్లి గ్రామం పోలీసులమయం అయింది. గ్రామంలో ప్రజల కంటే పోలీసులే ఎక్కువగా ఉన్నారు. గ్రామం మొత్తాన్ని పోలీసులు చుట్టుముట్టారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి గ్రామంలోని ప్రజలు నిద్ర లేవక ముందే పోలీసులు పిన్నెల్లి గ్రామాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నారు. గ్రామంలోకి ఎవరూ వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. సొంత గ్రామస్తులు కూడా ఆధార్ కార్డు చూపించి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పిన్నెల్లి గ్రామానికి వెళ్లే అన్ని దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. అంజనీపురం చెట్టు వద్ద, మాచవరం, బ్రాహ్మణపల్లి, తుమ్మలచెరువు, బ్రాహ్మణపల్లి–మాచవరం మధ్య రంగుల ఫ్యాక్టరీ, మాచవరం హైస్కూల్ వద్ద, తుమ్మలచెరువు–పిన్నెల్లి మధ్య బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఒక వీధి నుంచి మరో వీధికి ఎవరైనా వెళ్లాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి చేశారు. కొత్తవారెవరూ గ్రామంలోకి వెళ్లకుండా, గ్రామం నుంచి ఎవరూ బయటకు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతుడు మందా సాల్మన్ ఇంటికి ఎవరూ వెళ్లకుండా భారీగా పోలీసులను మోహరించారు.

పాలించడానికి మీరు అర్హులేనా?

సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

రెడ్‌బుక్ రాజ్యాంగం ముసుగులో హత్యా రాజకీయాలు

కక్షపూరిత రాజకీయాల ఫలితంగానే వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ హత్య

సాక్షి, అమరావతి : రెడ్‌బుక్ రాజ్యాంగం ముసుగులో రాష్ట్రంలో హత్యా రాజకీయాలు సాగుతున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కక్షపూరిత రాజకీయాల ఫలితంగానే గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ కిరాతకంగా హత్యకు గురయ్యాడని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూసేందుకు సొంత గ్రామానికి వచ్చిన సాల్మన్‌పై ఇనుప రాడ్లతో దాడి చేసి ప్రాణాలు తీసిన ఘటన బాధాకరమన్నారు. పైగా హత్యకు గురైన వ్యక్తిపైనే తప్పుడు కేసులు నమోదు చేయడం అత్యంత అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబూ.. మీరు పాలించడానికి అర్హులేనా? అని నిలదీశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్షలతో హింసను ప్రోత్సహిస్తోందని, ఇది స్పష్టమైన రాజ్యాంగ ఉల్లంఘన అని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్‌సీపీ పూర్తి అండగా నిలుస్తుందని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఈ పోస్టులో ఏం చెప్పారంటే..

ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటారు?

సీఎం చంద్రబాబూ.. మీరు పాలించడానికి అర్హులేనా? రాజకీయ కక్షలతో ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటారు? ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా? మీ కక్షల పాలన ఫలితంగా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన మా పార్టీ కార్యకర్త, ఒక దళితుడు, ఒక పేదవాడు అయిన మందా సాల్మన్ హత్యకు గురైన ఘటనపై మీరు ఏం సమాధానం చెబుతారు? అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి హత్య చేస్తారా? పైగా సాల్మన్‌పైనే తప్పుడు ఫిర్యాదుతో కేసు పెట్టిస్తారా? ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచ్చింది? ఈ ఘటన ముమ్మాటికీ వైఎస్సార్‌సీపీని భయపెట్టడానికి, కట్టడిచేయడానికి మీరు, మీ పార్టీ వారి ద్వారా, కొంత మంది పోలీసులు ద్వారా చేస్తున్న, చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమే.

మీరు మూల్యం చెల్లించక తప్పదు

ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, మీరు అజమాయిషీ చెలాయిస్తూ, ఊళ్లో మీకు గిట్టని వారు ఉంటే చంపేస్తామని మీ వాళ్లు, మీ ఎమ్మెల్యే, మీ పోలీసుల బెదిరింపులతో పిన్నెల్లి గ్రామం నుంచి వందల కొద్దీ వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కుటుంబాల వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇదొక్కటే కాదు, అసెంబ్లీ ఎన్నికలు ముగిసింది మొదలు ఇలాంటి ఎన్నో ఘటనలు పల్నాడు సహా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సిగ్గు లేకుండా మారణకాండను ప్రోత్సహించారు. పొలిటికల్ గవర్నెన్స్ పేరుతో శాంతి భద్రతలను ధ్వంసం చేస్తున్నారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా తమ జీవితాలను గడిపేలా చూడ్డం మీ బాధ్యత కాదా? అలాంటి బాధ్యతలను నిర్వర్తించడంలో మీరు విఫలం చెందడం, పైగా మీరే మీ కక్షల కోసం శాంతిభద్రతలను దెబ్బ తీసి.. హత్యా రాజకీయాలకు వెన్నుదన్నుగా నిలవడం దుర్మార్గం కాదా? మీరు ముఖ్యమంత్రిగా ఉంటూ చేస్తున్న రాజ్యాంగ ఉల్లంఘన కాదా? హింసా రాజకీయాలకు పాల్పడుతున్న మిమ్మల్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరు. తప్పకుండా ఇలాంటి ఘటనలకు మీరు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ఏది విత్తుతారో రేపు అదే పండుతుందన్నది ఎప్పుడూ మరిచిపోకూడదు. టీడీపీ వారి చేతిలో హత్యకు గురైన సాల్మన్ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటూ వారిని ఆదుకుంటుంది.

సాల్మన్‌ది ప్రభుత్వ హత్యే

వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

సాక్షి, అమరావతి: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ హత్య వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు భావజాలమే ఉందని, ఇది ప్రభుత్వ హత్యేనని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టి.జె.ఆర్.సుధాకర్‌బాబు చెప్పారు. ఇది పోలీసుల్ని కాపలాగా పెట్టి చేయించిన ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, స్థానిక సీఐ బెదిరింపులకు భయపడి వందలాదిమంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఇప్పటికీ గ్రామం బయటే ఉన్నారన్నారు. ఇలాంటి సమయంలో అనారోగ్యంతో ఉన్న భార్యను చూసేందుకు వచ్చిన మందా సాల్మన్‌ను కొందరు రాడ్లతో కొట్టి హత్యచేశారని చెప్పారు. ఇక్కడ సాల్మన్‌ను చంపేస్తే చంద్రబాబు నారావారిపల్లెలో కూర్చుని సంక్రాంతి వేడుకలు చేసుకుంటున్నారని విమర్శించారు. హంతకుల్లో ఒక్కరినైనా ఇప్పటివరకు అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. 'చంద్రబాబు కొన్నివర్గాల కోసమే పుట్టిన నాయకుడు. పెత్తందారీ వ్యవస్థతో, కార్పొరేట్ శక్తుల ఆర్థికబలంతో గ్రామాల్లో పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీ వర్గాలపై పెత్తనం చేయాలని తహతహలాడే ఆ వర్గాలకు నాయకుడు చంద్రబాబు. సాల్మన్ హత్య కూడా ఆ భావజాలంతో జరిగిందే. ఇప్పుడు పిన్నెల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరగట్లేదు. రాజకీయ గొడవలు కూడా లేవు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు గ్రామాన్ని వీడి చాలా కాలమైంది. అయినా తృప్తిచెందని తెలుగుదేశం నాయకులు, వారికి మద్దతు పలికే స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మంత్రి లోకేశ్, ముఖ్యమంత్రి చంద్రబాబు వారి అధికారమదం, దళిత వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శించి మాదిగ వర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తను చంపేశారు. 2024లో చంద్రబాబు అధికారంలోకి వచ్చినరోజు నుంచి దళితుల మీద దాడులు పెరిగిపోయాయి..' అని చెప్పారు.

దళిత సంఘాలతో కలిసి నేడు జిల్లా కేంద్రాల్లో నిరసనలు

సాల్మన్ హత్యకు నిరసనగా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ దళిత సంఘాలతో కలిసి శనివారం (నేడు) జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సుధాకర్‌బాబు తెలిపారు. జిల్లా కేంద్రాల్లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాల వద్ద ఉదయం 10 గంటలకు చేపట్టే ఈ నిరసనకు దళిత సమాజాన్ని ప్రేమించేవారు, దళిత సంఘాలవారు పాల్గొనాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతలు

- దళిత కార్యకర్త మందా సాల్మన్‌ను టీడీపీ నేతలు పొట్టనపెట్టుకున్నారు
- రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు
- సాల్మన్ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించిన వైఎస్ జగన్
- పార్టీ అండగా ఉంటుందని.. ధైర్యంగా ఉండాలని భరోసా
- తప్పులు చేస్తున్న వారికి చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరిక

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, చట్టబద్ధ పాలన లేదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. దళిత కార్యకర్తను అన్యాయంగా టీడీపీ నాయకులు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మీద, నాయకుల మీద దాడులు పరిపాటిగా మారాయన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారని, రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కచ్చితంగా చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. శుక్రవారం ఆయన సాల్మన్ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. సాల్మన్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పిన్నెల్లి గ్రామంలో టీడీపీ నేతల అరాచకాలు, దౌర్జన్యాలను వైఎస్ జగన్‌కు సాల్మన్ సోదరుడు వివరించారు. స్థానిక పోలీసులు అధికార పార్టీ నేతలకు వంత పాడుతూ, తమపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జగన్ స్పందిస్తూ.. వైఎస్సార్‌సీపీ క్యాడర్ ఎవరూ ఆందోళన చెందవద్దని, పార్టీ నుంచి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. సాల్మన్ కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలన్నారు. ఇక చేయకూడని తప్పులు చేస్తున్న వారికి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇదేం ప్రభుత్వం ఇంత దుర్మార్గమా?

- అంత్యక్రియలకు కుటుంబ సభ్యులనూ అనుమతించరా?
- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మండిపాటు
- సాల్మన్ బంధువులను కామేపల్లి రంగుల ఫ్యాక్టరీ వద్ద అడ్డుకున్న పోలీసులు

సాల్మన్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మురళీధర్‌రెడ్డి, మందపాటి శేషగిరిరావు

కాసు మహేష్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డిలను అడ్డుకుంటున్న పోలీసులు

పిడుగురాళ్ల రూరల్/దాచేపల్లి : టీడీపీ రౌడీల చేతిలో హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ మృతదేహాన్ని తీసుకొని కుటుంబ సభ్యులు, బంధువులు స్వగ్రామానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకోవడంపై గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పిన్నెల్లికి తీసుకెళ్తుండగా పిడుగురాళ్ల మండలం కామేపల్లి సమీపంలోని రంగుల ఫ్యాక్టరీ వద్ద అందరినీ వెళ్లనివ్వమంటూ సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐ నాగమల్లేశ్వరరావుల ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. కొన్ని వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తామని చెప్పారు. దగ్గరి బంధువులు చాలా మంది ఉన్నారని, వారందరి వాహనాలు అనుమతించాల్సిందేనని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. ఇందుకు పోలీసులు ఒప్పుకోక పోవటంతో కాసు మహేష్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి రోడ్డుపై బైఠాయించారు. 'ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా? ఇలా చేయమంటూ మీకెవరు చెప్పారు? ఇదేం ప్రభుత్వం' అంటూ వారు ధ్వజమెత్తారు. 'మేము ఏం నేరం చేశాం? మట్టి చేసేందుకు కూడా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలా?' అంటూ సాల్మన్ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటన్నర వాగ్వాదం అనంతరం ఎట్టకేలకు అన్ని వాహనాలు వెళ్లేందుకు పోలీసులు అనుమతించారు.

రెడ్‌బుక్ రాజ్యాంగం ఇంకా ఎన్నాళ్లు?

రాష్ట్రంలో నారా లోకేశ్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద సాల్మన్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం మాజీ మంత్రి మేరుగ నాగార్జునతో కలిసి మీడియాతో మాట్లాడారు. సాల్మన్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ శ్రేణులను వేధిస్తోందని.. ఒక్క పిన్నెల్లి గ్రామంలోనే దాదాపు 300 కుటుంబాలను 19 నెలలుగా గ్రామంలోకి రానీయడం లేదని మండిపడ్డారు. పిడుగురాళ్ల, దాచేపల్లిలో గత 19 నెలల్లో ఏడుగురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను అమానుషంగా చంపేశారన్నారు. పిన్నెల్లి వాసులు దాదాపు వెయ్యి మందిని గ్రామం నుంచి తరిమేశారని చెప్పారు. ఈ ఘటనపై వైఎస్ జగన్ స్పందించారని, త్వరలో బాధిత కుటుంబాన్ని కలుస్తారని తెలిపారు. ఈ ఘటనపై చంద్రబాబు, లోకేశ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. సాల్మన్ అంత్యక్రియలను గ్రామంలో నిర్వహించనీయకుండా అడ్డుకుంటున్నారంటే ఇంతకన్నా అమానుషం ఇంకోటి ఉంటుందా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మందా సాల్మన్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

వైఎస్సార్‌సీపీ తరఫున ప్రకటించిన వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో టీడీపీ గూండాల చేతిలో హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్త మందా సాల్మన్ కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. సాల్మన్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించినట్లు వైఎస్సార్‌సీపీ గురజాల ఇన్‌చార్జ్ కాసు మహేష్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మృత్యువులోనూ వీడని బంధం

- రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం
- శబరిమలకు వెళ్తొస్తుండగా కన్యాకుమారిలో ప్రమాదం

సత్యనారాయణ, రమాదేవి దంపతులు (ఫైల్)

లక్సెట్టిపేట: తమిళనాడులోని కన్యాకుమారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట పట్టణానికి చెందిన వ్యాపారి పాలకుర్తి సత్యనారాయణ (64), ఆయన భార్య రమాదేవి (58) దుర్మరణం చెందారు. దంపతులిద్దరూ అయ్యప్ప దీక్ష స్వీకరించారు. శబరిమలలో అయ్యప్ప దర్శనం తర్వాత గురువారం కన్యాకుమారి వెళ్లారు. అక్కడ దర్శనం ముగించుకుని రాత్రి వారు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో వారికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించారు. సత్యనారాయణ, రమాదేవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు హైదరాబాద్‌లో నివసిస్తుండగా, చిన్న కూతురు జగిత్యాలలో ఉంటున్నారు. తల్లిదండ్రుల మరణవార్త తెలియడంతో కూతుళ్లు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం అనంతరం అంబులెన్స్‌లో లక్సెట్టిపేటకు తీసుకువస్తున్నట్లు బంధువులు తెలిపారు.

19న పోలవరానికి విదేశీ నిపుణుల కమిటీ

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టులో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి, గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు కేంద్రం ఏర్పాటుచేసిన విదేశీ నిపుణుల కమిటీ ఈనెల 19న రాష్ట్రానికి వస్తోంది. గియాన్‌ఫ్రాంకో డీ సిస్కో(అమెరికా), రిచర్డ్ డొన్నెల్లి(కెనడా), డేవిడ్ బి.పాల్ (అమెరికా), సీస్ హిన్స్ బెర్గర్ (కెనడా)లతో కూడిన ఈ కమిటీ 19 నుంచి 21 వరకూ ప్రాజెక్టు పనులను పరిశీలించనుంది. అనంతరం ప్రాజెక్టు అధికారులు, కేంద్ర జల సంఘం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనుంది. పెండింగ్‌లో ఉన్న డిజైన్‌లకు తుది రూపు ఇవ్వడం, పనులను సకాలంలో పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వనుంది. విదేశీ నిపుణుల కమిటీ పోలవరంలో పర్యటిస్తుండటం ఇది ఆరోసారి కావడం గమనార్హం.

'ఐవీఆర్ఎస్' ద్వారా బాబు తప్పుడు ప్రచారం

- ఆ కాల్స్‌పై పోరాటం చేస్తాం
- పండుగ వేళ నీచ, నికృష్ట సంస్కృతి
- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబు సర్కారు ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తోందని, వాటిపై పోరాటం చేస్తామని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ చెప్పారు. ఈమేరకు ఆయన గురువారం ఒక వీడియో ప్రకటనను విడుదల చేశారు. తెలుగు ప్రజలంతా సంక్రాంతి సంబరాలు చేసుకుంటున్న సమయంలో చంద్రబాబు తన నీచ, నికృష్ట రాజకీయ సంస్కృతిని మరోసారి బయటపెట్టుకున్నారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక, ప్రజల్లో నిలదొక్కుకోలేక, ఈ ప్రభుత్వ విధానాలపై ప్రజలోఉన్న వ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకు తిరుమల వేంకటేశ్వరస్వామిని రాజకీయ ఎజెండాగా మార్చుకున్నారని మండిపడ్డారు. హిందువులను, హిందూ సంస్థలను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడుతున్నారన్నారు. 2007లో వైఎస్సార్ జీవో ఇచ్చి ఏడు కొండలు పూర్తిగా టీటీడీ ఆధీనంలోనే ఉంటాయని స్పష్టంగా చెప్పారని తెలిపారు. గుళ్లు, దేవుళ్ల విగ్రహాలు కూల్చింది చంద్రబాబేనని చెప్పారు. రామతీర్థంలో రాముడి తల నరికిన వ్యక్తికి చంద్రబాబు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.5 లక్షలు ఇచ్చిందని, దీన్ని బట్టి హిందువులను ఎవరు రెచ్చగొడుతున్నారో, ఎవరు ప్రోత్సహిస్తున్నారో ప్రజలే అర్థం చేసుకోవాలని కోరారు. కృష్ణా పుష్కరాల పేరుతో చంద్రబాబు 40 ఆలయాలు కూల్చివేస్తే, వాటిని వైఎస్ జగన్ పునర్నిర్మించారని తెలిపారు. అనేకానేక పాపాలు చేస్తున్న చంద్రబాబు సర్కారుకు శ్రీవేంకటేశ్వర స్వామి తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైఎస్సార్‌సీపీ హిందూ ధర్మాన్ని కాపాడుతుందని తెలిపారు.

జల వివాదాలపై 30న తొలి భేటీ

- సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ అధికారులతో సమావేశం
- చర్చకు కీలక అంశాలను ప్రతిపాదించాలి : కమిటీ సభ్యకార్యదర్శి

సాక్షి, అమరావతి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలో తొలిసారిగా సమావేశం కానుంది. ఈమేరకు సీడబ్ల్యూసీ ప్రాజెక్టుల మదింపు విభాగం చీఫ్ ఇంజనీర్, కమిటీ సభ్యకార్యదర్శి రాకేశ్‌కుమార్ తాజాగా ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గతేడాది జూలై 16న ఢిల్లీలో తెలంగాణ, ఏపీ సీఎంలతో నిర్వహించిన సమావేశంలో సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకునేందుకు కమిటీని ఏర్పాటుచేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల మధ్య నీటి విషయంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై సమగ్ర అధ్యయనం, పరిష్కారాలను సూచించేందుకు కమిటీని కేంద్రం నియమించింది. మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించింది. ఇందుకోసం ఇతర విభాగాల అధికారులు/నిపుణుల సేవలను వినియోగించుకోవాలని పేర్కొంది. ఈ కమిటీలో ఏపీ తరఫున జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సలహాదారు, ఈఎన్‌సీ (ఇరిగేషన్), అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం చీఫ్ ఇంజనీర్‌తోపాటు తెలంగాణ తరఫున నీటిపారుదల శాఖ సలహాదారు, శాఖ ముఖ్యకార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి, ఈఎన్‌సీ (జనరల్) కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ) సీఈ సభ్యులుగా ఉంటారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్టుల మదింపు విభాగం సీఈ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కృష్ణా జలాల్లో వాటా.. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టే ప్రధాన అజెండా

రాష్ట్ర విభజన చట్టంతోపాటు బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వం పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును ప్రతిపాదించిందంటూ తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తోంది. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలంటూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు సూచనతో ఉపసంహరించుకుంది. అయితే సివిల్ సూట్ రూపంలో మళ్లీ సుప్రీంకోర్టులో కేసు వేసేందుకు తెలంగాణ ఏర్పాట్లుచేస్తోంది.

ట్రిబ్యునల్ తీర్పు వరకూ పాతవిధానమే..

ఈ నేపథ్యంలో తాజాగా కమిటీ సమావేశం అజెండాలో, ఈ ప్రాజెక్టునే ప్రధాన అంశంగా ఇరు రాష్ట్రాలు ప్రతిపాదించే అవకాశం ఉంది. దీంతోపాటు 66 : 44 నిష్పత్తిలో కృష్ణా జలాలను తాత్కాలికంగా పంపిణీ చేస్తూ రాష్ట్ర విభజన తర్వాత తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసి 50 : 50 నిష్పత్తిలో పంపకాలు జరపాలని తెలంగాణ పట్టుబడుతుండగా.. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వెలువడే వరకూ పాత విధానాన్నే కొనసాగించాలని ఏపీ డిమాండ్ చేస్తోంది.

● పేరెంటింగ్

ప్రతి పలుకూ ప్రేమగా... హాయిగా

పసిపిల్లలకు పదోనెల పడిన ప్పటినుంచి అమ్మ, అత్త, తాత అని ముద్దు ముద్దుగా ఎప్పుడు పలుకుతారా అని ఎంతో ఆతృతగా ఎదురు చూస్తూ ఉంటాం. ఆ తరువాత ప్రతి దశలోనూ వారి మాట తీరులో, నడవడిలో మార్పును గమనిస్తూ ఉంటాం. అదే వారి వ్యక్తిత్వాన్నీ ప్రతిబింబిస్తూ ఉంటుంది. అది వారి పసితనం నుండి పెద్ద వారయ్యే వరకు ఇంట్లోని పెద్దవారు మాట్లాడే విధానంపై ఆధారపడి ఉంటుందనేది కాదనలేని విషయం. మరి వారితో నెలల వయసు నుండి యుక్తవయసు వరకు ఎలా మాట్లాడాలో తెలుసుకుందామా...

మొదటి రెండు సంవత్సరాలు...

పిల్లలు అర్థం చేసుకునే మొదటి భాష స్పర్శ. ఆ తరువాత సంజ్ఞల ద్వారా నేర్చుకుంటారు. పాపాయి చేసే ముద్దు శబ్దాలకు మనం పూర్తి మాటలతో ప్రతి స్పందించాలి. ఈ వయసులో మనం చెప్పే విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకునేలా నిత్యం వారితో మాట్లాడుతూనే ఉండాలి. అపుడే వారిలో భాషా నైపుణ్యాలు పెంపొందుతాయి.

3 నుండి 5 సంవత్సరాల వయసులో...

ఈ వయసులో పిల్లలు మనం మాట్లాడుతున్న ప్రతి మాటను శ్రద్ధగా వింటారు. వారు భావోద్వేగాలను నియంత్రించుకునే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు సహాయపడాలి. ఒక విషయాన్ని సరళంగా ఎలా వివరించాలో తెలిపే మెళకువలు నేర్పించాలి.

6-11 సంవత్సరాల వయసులో...

పిల్లలతో గౌరవ పూర్వకంగా మాట్లాడాలి. వారి నుండి ఏదైనా విషయం తెలుసుకోవాలనుకుంటే నిర్దిష్టమైన ప్రశ్నలు వేయాలి. వారు సమాధానం చెప్పకపోయినా మాట్లాడుతూనే ఉండాలి. పిల్లలు మాట్లాడుతున్నపుడు మధ్యలో అడ్డుపడకుండా వుండాలి. వారు అడిగే ప్రశ్నలకు పరిణతితో కూడిన సమాధానాలు ఇవ్వాలి. కుటుంబ విషయాలలో వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకోవాలి. నవ్విస్తూ, నవ్వుతూ మాట్లాడాలి. మనం మాట్లాడేపుడు వచ్చే పొరపాట్లను కూడా అంగీకరించాలి.

12 నుంచి 18 సంవత్సరాల వయసులో...

ఈ వయసులో పిల్లలతో చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. అహంకార ధోరణిలో కాకుండా ప్రేమతో మాట్లాడాలి. వారి అభిప్రాయాలను గౌరవించాలి. మాట్లాడే అవకాశాలను కల్పించుకుని మాట్లాడుతుండాలి. వారి వ్యక్తిగత విషయాలను పంచుకునేలా నమ్మకాన్ని కల్పించాలి. మనం మాట్లాడే మాటలు వారు మనల్ని గౌరవించే విధంగా వుండాలి.

లైఫ్@360

క్రియేటివ్ హాబీస్

పెయింటింగ్, కుండలు చేయడం వంటి సృజనాత్మక పనులు నేర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందడం కొత్త ట్రెండ్.



హోమ్ వర్కౌట్స్

ఖరీదైన జిమ్ మెంబర్‌షిప్‌ల కంటే, ఇంట్లోనే 15–25 నిమిషాల పాటు సాధారణ వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయడం మంచి ఫలితాలను ఇస్తుంది.

ఎలక్ట్రిక్ కలర్స్

నియాన్ రంగులకు బదులుగా ఎలక్ట్రిక్ బ్లూ, డిజిటల్ లావెండర్, నియో–పేస్టల్ రంగులు ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇవి దుస్తులకు రిచ్ అండ్ మోడ్రన్ లుక్‌ని ఇస్తాయి. వోగ్ ఇండియా వంటి ఫ్యాషన్ వెబ్సైట్లలో వీటి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.

టెక్–వేర్

స్మార్ట్ వాచ్‌లే కాకుండా, ఇప్పుడు దుస్తుల్లో కూడా టెక్నాలజీ వస్తోంది. శరీర ఉష్ణోగ్రతను బట్టి రంగు మారే బట్టలు లేదా సెన్సార్లు ఉన్న ఫిట్‌నెస్ టీ–షర్టులు యువతను ఆకర్షిస్తున్నాయి.

ఎకో–ఫ్రెండ్లీ ఫ్యాషన్

పర్యావరణానికి హాని చేయని రీసైకిల్డ్ కాటన్, వెదురు నారతో చేసిన దుస్తులకు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది.

ఓవర్ సైజ్డ్ క్లాత్స్

టైట్ ఫిట్టింగ్ కంటే వదులుగా ఉండే కోట్లు, ప్యాంట్లు, గ్రాఫిక్ టీ–షర్టులు ధరించడం 2026లో కూడా ఒక ప్రధాన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా కొనసాగుతోంది.

బ్యూటీ – స్కిన్ కేర్ గ్లాస్ స్కిన్ లుక్

మేకప్ వేసుకున్నట్లు కాకుండా, చర్మం సహజంగా మెరుస్తూ కనిపించే 'గ్లాస్ స్కిన్' ట్రెండ్ కొనసాగుతోంది.

మినిమలిస్ట్ బ్యాగ్స్

భారీ హ్యాండ్ బ్యాగుల కంటే అవసరమైనవి మాత్రమే పెట్టుకునేలా ఉండే చిన్న సైజు క్రాస్–బాడీ బ్యాగులు ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉన్నాయి.

సస్టైనబుల్ గార్డెనింగ్

బాల్కనీలో లేదా టెర్రస్ మీద వర్టికల్ గార్డెన్స్ ఏర్పాటు చేసి సొంతంగా కూరగాయలు పండించుకోవడం ఒక హెల్తీ లైఫ్ స్టైల్ హాబీగా మారింది.

● యోగా

ఉదయం మేల్కొలుపు

ఉదయపు బద్ధకాన్ని పోగొట్టి దినచర్యను ఉపయుక్తంగా మార్చే యోగాసనాలను ప్రతిరోజూ సాధన చేయవచ్చు. రోజూ కనీసం 20 నిమిషాలు చేసే యోగ సాధన జీవనశైలిలో సానుకూల మార్పులను తీసుకువస్తుంది.

రక్త ప్రసరణను మెరుగుపరిచే చైల్డ్ పోజ్

దీనిని బాలాసనం అంటారు. ముందుగా మోకాళ్ల మీదుగా మ్యాట్‌పైన నిటారుగా కూర్చోవాలి. చేతులు పూర్తిగా పైకి ఎతి, శరీరాన్ని ముందుకు వంచి, తొడల మీదుగా ఉంచుతూ ముందుకు వంగి నుదుటిని నేలకు ఆనించాలి. అదే సమయంలో చేతులను ముందుకు నేల మీదుగా పెట్టి, తుంటి, వీపు భాగాలను సాగదీయాలి. శ్వాస దీర్ఘంగా తీసుకుని, నెమ్మదిగా వదులుతూ పైకి లేవాలి. ఇలా నాలుగైదుసార్లు చేయవచ్చు. ఒకేసారి సాధ్యం కాదు అనుకునేవాళ్లు తల, మోకాళ్ల కిందుగా పలచటి కుషన్‌ని ఉపయోగించవచ్చు.

- ఒత్తిడిని తగ్గించడానికి పద్మాసనంలో కూర్చొని, ప్రాణాయామాన్ని సాధన చేయవచ్చు.
- బ్యాక్ బెండ్స్ వంటి రక్త ప్రసరణను ప్రేరేపించే భంగిమలపై దృష్టి పెట్టాలి. ఈ సాధన మీ రోజును శక్తిమంతంగా మార్చడానికి సహాయపడుతుంది.

● మీకు తెలుసా?

- ఫైబర్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండే పండు ఖర్జూరం.
- ఈ పండులోని పోషకాలు మహిళల్లో ఋతుచక్రాన్ని క్రమబద్ధీకరించడంలో, సరైన సమయంలో అండం విడుదల అయేలా చూసుకోవడంలో సహాయపడతాయి.
- కొంతమంది స్త్రీల గర్భాశయం తగినంత బలంగా ఉండదు.. అలాంటివారు ఖర్జూరాలను తీసుకోవడం వల్ల
- స్త్రీలలో గర్భాశయ కండరాలు బలంగా మారుతాయి. ఖర్జూరాలు పిండం పెరగడానికి గర్భాశయానికి శక్తిని ఇస్తాయి.
- సంతానం కావాలనుకునే వారు రెండు ఖర్జూరాలను రాత్రిపూట తినాలి. పురుషులు కూడా తినడం వల్ల వారిలో శక్తి పెరుగుతుంది.

సాక్షి సినిమా

● దేవిశ్రీ ప్రసాద్

ఎల్లమ్మతో హీరోగా...

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా పరిచయం కానున్నారు. దశాబ్దాలుగా సంగీత ప్రపంచాన్ని ఏలిన దేవిశ్రీ 'ఎల్లమ్మ' సినిమాతో కెమెరా ముందుకు అడుగుపెడుతున్నారు. 'బలగం' మూవీ ఫేమ్ వేణు యెల్దండి దర్శకత్వంలో 'దిల్' రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై శిరీష్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'ఎల్లమ్మ' చిత్రంలో దేవిశ్రీ హీరోగా నటించనుండటంతో పాటు సంగీతం అందించనున్నారు. మకర సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ని విడుదల చేశారు మేకర్స్. ''తొలి చిత్రం 'బలగం'తో జాతీయ అవార్డు సాధించిన వేణు... 'ఎల్లమ్మ' కోసం శక్తిమంతమైన, ఆధ్యాత్మికతతో నిండిన కథని సిద్ధం చేశారు. దైవిక శక్తి నేపథ్యంలో స్థానిక సంప్రదాయాలు, జానపద విశ్వాసాలు, ఆధ్యాత్మిక భావాన్ని బలంగా ప్రతిబింబించేలా రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నాం'' అని చిత్రయూనిట్ తెలిపింది.

స్పిరిట్ డేట్ ఫిక్స్

● ప్రభాస్, త్రిప్తి దిమ్రీ

వరుస పాన్ ఇండియన్ సినిమాలతో దూసుకెళుతున్నారు ప్రభాస్. ఆయన హీరోగా నటించిన 'ది రాజా సాబ్' చిత్రం ఈ నెల 9న విడుదలైన విషయం తెలిసిందే. ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా పాన్ ఇండియన్ మూవీ 'స్పిరిట్'. 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్' చిత్రాల ఫేమ్ సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్'కి దర్శకత్వం వహిస్తున్నారు. 'యానిమల్' మూవీ ఫేమ్ త్రిప్తి దిమ్రీ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రకాశ్‌రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ–సిరీస్ బ్యానర్స్‌పై ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు శుక్రవారం ప్రకటించారు మేకర్స్. ''స్పిరిట్' చిత్రంలో తన కెరీర్‌లోనే మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు ప్రభాస్. తన మార్క్ ఇంటెన్స్, యాక్షన్, ఎమోషన్స్‌తో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా తీర్చిదిద్దుతున్నారు సందీప్. మా మూవీ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడతో పాటు చైనీస్, జపనీస్, కొరియన్ సహా మొత్తం 8 భాషల్లో యూనివర్సల్‌గా రిలీజ్ కానుంది'' అని చిత్రబృందం తెలిపింది.

టెంపుల్ రోడ్‌లో...

● విజయ్ సేతుపతి

విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న విజయ్ సేతుపతిని ఇప్పటివరకూ ప్రేక్షకులు చూడని ఓ స్టైలిష్, మాస్ క్యారెక్టర్‌లో పూరి జగన్నాథ్ చూపించనున్నారు. సంక్రాంతి సందర్భంగా విడుదలైన పోస్టర్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'స్లమ్ డాగ్' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్లు ప్రకటించి, విజయ్ సేతుపతి లుక్‌ని విడుదల చేశారు. టైటిల్‌కి ట్యాగ్ లైన్‌గా '33 టెంపుల్ రోడ్' అని ఫిక్స్ చేశారు. విజయ్ సేతుపతి పుట్టినరోజు (జనవరి 16) సందర్భంగా ఈ అప్‌డేట్ ఇచ్చారు. పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జేబీ నారాయణరావు కొండ్రోల్లా నిర్మించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో సంయుక్త హీరోయిన్‌గా నటించారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్ ఇండియా చిత్రం షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. టబు, దునియా విజయ్ కుమార్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

యాక్షన్ మిరాకిల్

● హెబ్బా పటేల్, రణధీర్ భీసు

'సత్య గ్యాంగ్, ఫైటర్ శివ' చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'మిరాకిల్'. రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణధీర్ భీసు, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రెండో షెడ్యూల్ ఈ నెల 22న హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆరంభం కానుంది. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ – ''పూర్తి స్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. హెబ్బా పటేల్ గ్లామర్, సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ పోషిస్తున్న కీలక పాత్రలు, ఫైట్స్ మా చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి'' అని తెలిపారు. అక్షర నున్న సుజన ఓ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు.

● అనిల్ సుంకర, శ్రీను వైట్ల, శర్వానంద్, సంయుక్త, 'దిల్' రాజు, రామ్ అబ్బరాజు

మళ్లీ హ్యాట్రిక్ అందుకున్నాం - 'దిల్' రాజు

''చిరంజీవిగారి 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమా అద్భుతంగా ఆడుతోంది. అలాగే 'అనగనగా ఒక రాజు' కూడా సూపర్ హిట్ అయింది. 'నారీ నారీ నడుమ మురారి' మూవీ విజయాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. 1999లో 'ఒకే ఒక్కడు, సఖి, నువ్వు వస్తావని' సినిమాలతో డిస్ట్రిబ్యూటర్‌గా హ్యాట్రిక్ కొట్టాం. ఇప్పుడు మేము రిలీజ్ చేసిన మూడు సినిమాలతో మళ్లీ హ్యాట్రిక్ అందుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది'' అని నిర్మాత 'దిల్' రాజు చెప్పారు. శర్వానంద్ హీరోగా నటించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి'. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సంయుక్త, సాక్షీ వైద్య కథానాయికలు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదలైంది. శుక్రవారం జరిగిన 'సంక్రాంతి విన్నర్ మీట్'లో శర్వానంద్ మాట్లాడుతూ– ''ఈ సినిమాతో హిట్ కొడతానని చెప్పాను... కొట్టాను. ఇది గర్వంతోనో, పొగరుతోనో కాదు... వినయంగా చెబుతున్నాను. రామ్ అబ్బరాజులాంటి డైరెక్టర్ ఇండస్ట్రీకి కావాలి. నేను సంక్రాంతికి వస్తే అన్ని సినిమాలు బాగుంటాయి. అందుకే కచ్చితంగా నా కోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి. శ్రీను వైట్ల, మైత్రీ మూవీ మేకర్స్, నా కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమాతో 2027 సంక్రాంతికి వస్తాం'' అన్నారు. ''ఈ సినిమా హిట్ కావడం హ్యాపీగా ఉంది'' అన్నారు శ్రీను వైట్ల. ''మా మూవీని ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు'' అని సంయుక్త పేర్కొన్నారు. ''మా సినిమాని సంక్రాంతి విన్నర్ అని చెబుతుంటే ఆనందంగా ఉంది'' అని రామ్ అబ్బరాజు చెప్పారు. ''ఈ సినిమా గురించి మహేశ్‌బాబుగారు ఫోన్ చేసి, మాట్లాడటం మరచిపోలేని ప్రశంస. మా సినిమాకి ఇంత అద్భుతమైన విజయాన్నిచ్చిన ప్రేక్షకులకు థ్యాంక్స్'' అని పేర్కొన్నారు అనిల్ సుంకర.

నా సినిమాలను మోసేది ప్రేక్షకులే

- నవీన్ పొలిశెట్టి

● మీనాక్షీ చౌదరి, నవీన్ పొలిశెట్టి, నాగవంశీ, మారి

''నాకు సపోర్ట్‌గా ఉన్నది, నా వెనకున్న శక్తి ప్రేక్షకులే. నా సినిమాలను మోసేది వాళ్లే. ఒక్క అవకాశం అంటూ తిరిగిన నాకు వరుసగా నాలుగు విజయాలు అందించిన ప్రతి తెలుగు కుటుంబానికి పేరు పేరునా ధన్యవాదాలు. ఇక ముందు కూడా మిమ్మల్ని అలరించడానికి నా శక్తికి మించి కృషి చేస్తాను'' అని నవీన్ పొలిశెట్టి తెలిపారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'అనగనగా ఒక రాజు'. మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించారు. మారి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా బుధవారం విడుదలైంది. శుక్రవారం నిర్వహించిన ఈ సినిమా థ్యాంక్స్ మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ– ''ఈ సినిమా విజయంతో నాగవంశీగారి ముఖంలో చిరునవ్వు చూడటం సంతోషాన్నిచ్చింది. దర్శకుడు మారి సహకారం మరువలేనిది. రచనలోనూ తనదైన సహకారం అందించారు'' అని చెప్పారు. సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ– ''2020లో వచ్చిన 'అల వైకుంఠపురములో...' సినిమా తర్వాత ఆ స్థాయి సంతృప్తిని ఇచ్చిన సంక్రాంతి ఇది. ఈ పండక్కి 'అనగనగా ఒక రాజు'కి ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. మా సినిమా రెండు రోజుల్లోనే రూ. 41 కోట్ల గ్రాస్ రాబట్టగలిగింది'' అన్నారు. ''మా చిత్రానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది'' అని చెప్పారు మీనాక్షీ చౌదరి. ''చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ మా సినిమాని ఎంజాయ్ చేస్తున్నారు'' అని మారి తెలిపారు. ఇంకా నటుడు రావు రమేశ్, ఛాయాగ్రాహకుడు యువరాజు, రచయిత్రి, క్రియేటివ్ డైరెక్టర్ చిన్మయి, కళా దర్శకుడు గాంధీ, నటుడు చంద్ర తదితరులు మాట్లాడారు.

పార్వతి

● నభా నటేష్

భారతదేశంలోని పురాతన విష్ణు దేవాలయాల నేపథ్యంలో సాగే కథాంశంతో రూపొందిన చిత్రం 'నాగ బంధం'. ఈ మైథలాజికల్ యాక్షన్ డ్రామాలో విరాట్ కృష్ణ హీరోగా నటించారు. నభా నటేష్ హీరోయిన్ పాత్రను పోషించారు. ఈ చిత్రంలో ఆమె చేసిన పార్వతి పాత్ర ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. సంప్రదాయబద్ధంగా కనిపించే పార్వతిగా నభా లుక్ ఆకట్టుకునేలా ఉంది. అభిషేక్ నామా దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో ఐశ్వర్యా మీనన్ మరో కథానాయికగా నటించారు. ''నాగబంధం సంప్రదాయంలోని పవిత్ర రహస్యాలను అన్వేషించే కథాంశంతో పురాణాలు, సస్పెన్స్, డివోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉంటుంది. ఉత్కంఠభరితంగా సాగే కథనంతో ఈ చిత్రాన్ని రూపొందించాం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఈ ఏడాది వేసవికి తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో భారీగా విడుదల చేయనున్నాం'' అని దర్శక–నిర్మాతలు తెలిపారు.

సూడే బసవన్న వచ్చాడు...

● ధ్రువ

నటుడు అర్జున్ సర్జా కుమార్తె ఐశ్వర్యా అర్జున్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సీతా పయనం'. ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో పాటు అతిథి పాత్రలో నటిస్తున్నారు అర్జున్. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందుతోన్న ఈ మూవీ ఫిబ్రవరి 14న రిలీజ్ కానుంది. ఈ సినిమాలో బసవన్న అనే పవర్‌ఫుల్ పాత్రను అర్జున్ మేనల్లుడు, హీరో ధ్రువ సర్జా చేస్తున్నారు. ఆయన పాత్రను పరిచయం చేసి, 'బసవన్న' పాటని విడుదల చేశారు. 'సూడే బసవన్న వచ్చాడు...' అంటూ ఈ పాట సాగుతుంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు. ఈ పాటకి కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించగా, నకాష్ అజీజ్, ఎల్. కీర్తన పాడారు. లలితా శోభి, శ్రుష్టీ వర్మ కొరియోగ్రఫీ అందించారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
188	29
83,570	25,694

విదేశీ సూచీలు

నాస్‌డాక్	23,552	▲	21
డోజోన్స్	49,403	▼	39
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,221	▼	18
డాక్స్	25,349	▼	4
షాంఘై	4,102	▼	11
నికాయ్	53,936	▲	174

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.75	90.77
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.90	122.88
€	యూరో	ఎస్‌బీఐ	103.70	106.57
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.05	57.41
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.98	61.87
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.85	71.59
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.18	24.69
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.69	24.95
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.07	13.89

విప్రోకు కార్మిక చట్టాల సెగ

- క్యూ3 లాభం రూ. 3,119 కోట్లు
- ఆదాయం రూ. 23,556 కోట్లు
- షేరుకి రూ. 6 డివిడెండ్
- రూ. 29,700 కోట్ల విలువైన డీల్స్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో సాఫ్ట్‌వేర్ సేవల దేశీ దిగ్గజం విప్రో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 7 శాతం క్షీణించి రూ. 3,119 కోట్లకు పరిమితమైంది. కొత్త కార్మిక చట్టాల అమలు నేపథ్యంలో చేపట్టిన రూ. 303 కోట్ల వన్‌టైమ్ కేటాయింపులు ప్రభావం చూపాయి. అంతేకాకుండా పునర్‌వ్యవస్థీకరణ పూర్తికావడంతో మరో రూ. 263 కోట్ల వ్యయాలు సైతం లాభాలను దెబ్బతీశాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 3,354 కోట్లు ఆర్జించింది. అయితే మొత్తం ఆదాయం మాత్రం 6 శాతం ఎగసి రూ. 23,556 కోట్లకు చేరింది. ఈ ఏడాది క్యూ2(జూలై–సెప్టెంబర్)తో పోలిస్తే నికర లాభం 4 శాతం నీరసించగా.. ఆదాయం 4 శాతం పుంజుకుంది. ఈ నెల 27 రికార్డ్ డేట్‌తో వాటాదారులకు షేరుకి రూ. 6 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది.

వృద్ధి ఓకే

విప్రో తాజాగా ఐటీ సర్వీసుల నుంచి పూర్తి ఏడాదికి 0–2 శాతం వృద్ధితో 263.5–268.8 కోట్ల డాలర్ల ఆదాయం ఆర్జించగలమని అంచనా వేసింది. ఏఐ వ్యూహాత్మకంగా కీలక పాత్ర పోషిస్తున్నట్లు కంపెనీ సీఈవో, ఎండీ శ్రీని పాలియా తెలియజేశారు. వెరసి డీల్స్ గెలుచుకోవడంలో విప్రో ఇంటెలిజెన్స్ ప్రత్యేకతను చాటుకుంటున్నట్లు వెల్లడించారు.

ఇతర విశేషాలు

- క్యూ3లో 6 శాతం తక్కువగా 3.3 బిలియన్ డాలర్ల(రూ. 29,700 కోట్లు) విలువైన డీల్స్ కుదుర్చుకుంది.
- 6,529 మంది ఉద్యోగులను జత కలుపుకుంది. మొత్తం సిబ్బంది సంఖ్య 2,42,021ను తాకింది.
- తాజాగా 400 మంది ఫ్రెషర్స్(ఇప్పటివరకూ 5,000మంది)కి ఉపాధి కల్పించింది. తద్వారా ఈ ఏడాది చివరికి 8,000 మందిని తీసుకునే వీలున్నట్లు తెలియజేసింది.

ఫలితాల నేపథ్యంలో విప్రో షేరు బీఎస్‌ఈలో 3 శాతం ఎగసి రూ. 267 వద్ద ముగిసింది.

అంబానీ సామ్రాజ్యం స్థిరం

క్యూ3లో రిలయన్స్ మిక్స్‌డ్ ఫ్లేవర్

- జియో జోరు, రిటైల్ రికార్డులు
- ప్రాఫిట్ రూ. 18,645 కోట్లు
- ఆదాయం రూ. 2.69 లక్షల కోట్లు
- రూ. 221కు జియో ఏఆర్‌పీయూ
- కొత్తగా 431 రిలయన్స్ రిటైల్ స్టోర్లు



ఓ2సీ, న్యూ ఎనర్జీపై దృష్టి

ఓ2సీ, న్యూ ఎనర్జీ బిజినెస్‌లలో వృద్ధికి వీలుగా ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులపై పెట్టుబడులను వెచ్చిస్తున్నాం. అంతేకాకుండా జియో, రిటైల్ నెట్‌వర్క్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణ, పటిష్టతలకు పెట్టుబడి వ్యయాలను కేటాయిస్తున్నాం. వివిధ విభాగాలలో నిలకడైన ఆర్థిక పనితీరు, నిర్వహణ సామర్థ్యాలను తాజా ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి.
– ముకేశ్ డి.అంబానీ, చైర్మన్, రిలయన్స్ ఇండస్ట్రీస్

న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్‌ఐఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం ఫ్లాట్‌గా రూ. 18,645 కోట్లను తాకింది. ఇతర విభాగాలు పుంజుకున్నప్పటికీ గ్యాస్ ఉత్పత్తి క్షీణించడం, రిటైల్ బిజినెస్ నీరసించడం ప్రభావం చూపాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 18,540 కోట్లు ఆర్జించింది. కన్జూమర్ బిజినెస్ విడదీత, జీఎస్‌టీ క్రమబద్ధీకరణ నేపథ్యంలో రిటైల్ బిజినెస్ ఆర్జన మందగించగా.. ఎనర్జీ, డిజిటల్ విభాగాలు మెరుగైన మార్జిన్లు సాధించాయి. కాగా.. మొత్తం ఆదాయం రూ. 2.43 లక్షల కోట్ల నుంచి రూ. 2.69 లక్షల కోట్లకు ఎగసింది. నిర్వహణ లాభం(ఇబిటా) 6 శాతం వృద్ధితో రూ. 48,003 కోట్లకు చేరింది.

విభాగాల వారీగా

రిలయన్స్ రిటైల్ నికర లాభం 3 శాతం పుంజుకుని రూ. 3,551 కోట్లను తాకింది. కొత్తగా 431 స్టోర్లను ప్రారంభించింది. ఆదాయం 8 శాతం ఎగసి రూ. 97,605 కోట్లకు చేరింది. జియో ప్లాట్‌ఫామ్స్ నికర లాభం 11 శాతం వృద్ధితో రూ. 7,629 కోట్లకు చేరింది. త్రైమాసికవారీగా కస్టమర్ల సంఖ్య 50.64 కోట్ల నుంచి 51.53 కోట్లకు పెరిగింది. ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదాయం(ఏఆర్‌పీయూ) రూ. 213.7 నుంచి రూ. 221.4కు బలపడింది. కేజీ ఫీల్డ్స్‌లో ఉత్పత్తి తగ్గడంతో ఇబిటా 13 శాతం క్షీణించి రూ. 4,857 కోట్లకు పరిమితమైంది. కేజీడీ6లో సగటున గ్యాస్ ఉత్పత్తి 26.1 ఎంఎస్‌సీఎండీకి చేరగా.. రోజుకి 18,400 బ్యారళ్ల చమురును వెలికితీసింది. జియోస్టార్ రూ. 8,010 కోట్ల ఆదాయం సాధించింది. ఇబిటా రూ. 1,303 కోట్లుకాగా.. యాక్టివ్ యూజర్ల సంఖ్య 13 శాతం వృద్ధితో నెలవారీ 45 కోట్లను తాకింది. 2025 డిసెంబర్31కల్లా ఆర్‌ఐఎల్ నికర రుణ భారం రూ. 1.17 లక్షల కోట్లుగా నమోదైంది. ఈ కాలంలో రూ. 33,286 కోట్ల పెట్టుబడి వ్యయాలను కవర్ చేసేలా రూ. 41,303 కోట్ల నగదు ఆర్జన సాధించింది.

ఆర్‌ఐఎల్ షేరు ఫ్లాట్‌గా రూ.1,458 వద్ద ముగిసింది.

టెక్ మహీంద్రా లాభం అప్

- క్యూ3లో రూ. 1,122 కోట్లు
- ఆదాయం రూ. 14,393 కోట్లు

ముంబై: ఐటీ సర్వీసుల దిగ్గజం టెక్ మహీంద్రా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం వార్షికంగా 14 శాతం ఎగసి రూ. 1,122 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 983 కోట్లు ఆర్జించింది. అయితే ఈ ఏడాది క్యూ2(జూలై–సెప్టెంబర్)లో నమోదైన రూ. 1,194 కోట్లతో పోలిస్తే క్యూ3 నికర లాభం నీరసించింది. కాగా.. మొత్తం ఆదాయం మాత్రం రూ. 13,286 కోట్ల నుంచి రూ. 14,393 కోట్లకు బలపడింది. ఈ క్యూ2లో సాధించిన రూ. 13,994 కోట్లతో చూసినా టర్నోవర్ పెరిగింది. నిర్వహణ లాభ మార్జిన్లు 2.9 శాతం మెరుగుపడి 13.1 శాతాన్ని తాకాయి. అయితే కొత్త కార్మిక చట్టాల కారణంగా మార్జిన్లపై 0.2 శాతం ప్రతికూల ప్రభావం పడినట్లు కంపెనీ సీఎఫ్‌వో రోహిత్ ఆనంద్ పేర్కొన్నారు. ఇందుకు 3 కోట్ల డాలర్లు(రూ. 270 కోట్లు) కేటాయించినట్లు వెల్లడించారు. ఈ కాలంలో కొత్తగా 1.096 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు పొందింది. ఇవి 47 శాతం అధికంకాగా.. 2025 డిసెంబర్ 31 కల్లా సిబ్బంది సంఖ్య 872 తగ్గి 1,49,616కు పరిమితమైంది. ఉద్యోగ వలసల(అట్రిషన్) రేటు 12.3 శాతంగా నమోదైంది. నగదు, తత్సమాన నిల్వల విలువ రూ. 7,666 కోట్లకు చేరింది.

ఫలితాల నేపథ్యంలో టెక్ ఎం షేరు బీఎస్‌ఈలో 5.2 శాతం జంప్‌చేసి రూ. 1,671 వద్ద ముగిసింది.

వెండి.. బ్రేకుల్లేని బండి..

కిలో ధర రూ. 2,92,600

న్యూఢిల్లీ: వెండి రేటు బ్రేకు ల్లేని బండిలా దూసుకెళుతూ ఏరోజుకారోజు కొత్త రికార్డుల్లో నిలుస్తోంది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో వెండి ధర రూ. 3,600 పెరిగి, రూ. 2,92,600కి చేరింది. స్టాకిస్టులు భారీగా కొనుగోళ్లు చేస్తుండటం, పరిశ్రమల నుంచి డిమాండ్ నెలకొనడం కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. దీనితో జనవరి 8న రూ. 2,43,500గా ఉన్న ధర 6 సెషన్లలోనే ఏకంగా రూ. 49,100 (20%) పెరిగినట్లు వివరించాయి. మరోవైపు, బంగారం ధర మాత్రం ఆల్‌టైమ్ రికార్డు నుంచి వెనక్కి తగ్గింది. 99.9 శాతం స్వచ్ఛత గల పసిడి 10 గ్రాముల రేటు రూ. 1,100 తగ్గి రూ. 1,46,200కి దిగి వచ్చింది. అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో ఔన్సు (31.1 గ్రాములు) ధర 12.46 డాలర్లు తగ్గి 4,603.51 డాలర్లకు చేరింది. వెండి కూడా 2.08 డాలర్లు నెమ్మదించి 90.33 డాలర్లకు చేరింది.

ఆదుకున్న ఐటీ షేర్లు

రెండు రోజుల నష్టాలకు బ్రేక్

ముంబై: ఐటీ షేర్లు రాణించడంతో దేశీయ స్టాక్ మార్కెట్ లాభాలతో ముగిసింది. సెన్సెక్స్ 188 పాయింట్లు పెరిగి 83,570 వద్ద, నిఫ్టీ 29 పాయింట్లు లాభపడి 25,694 వద్ద నిలిచాయి. సెన్సెక్స్ ఒక దశలో 752 పాయింట్లు ఎగసి 84,135 వద్ద, నిఫ్టీ 207 పాయింట్లు దూసుకెళ్లి 25,873 వద్ద ఇంట్రాడే గరిష్టాలు నమోదు చేశాయి.

- మెరుగైన క్యూ3 ఆర్థిక ఫలితాలతో ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ షేరు 5.65% పెరిగి రూ.1,689 వద్ద నిలవగా, టెక్ మహీంద్రా (5%), హెచ్‌సీఎల్ టెక్ (2%), టీసీఎస్ (0.50%) రాణించాయి.
- కేంద్రం 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఫిబ్రవరి 1న (ఆదివారం) స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ జరగనుంది. ఈ మేరకు బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలు సర్క్యులర్లు జారీ చేశాయి.
- బీఎస్‌ఈ ఇండెక్సుల్లో ఐటీ 1.50%, బ్యాంకెక్స్ 1.16%, పీఎస్‌యూ బ్యాంకు 1.12%, ఆయిల్‌అండ్‌గ్యాస్ 0.43% పెరిగాయి.

రూపాయి పతనం

44 పైసలు బలహీనపడి 90.78 వద్ద ముగింపు

రూపాయి విలువ జీవితకాల కనిష్ట స్థాయి ముగింపు (90.93)కి 15 పైసల దూరంలో నిలిచింది. డాలర్ మారకంలో శుక్రవారం 44 పైసలు బలహీనపడి 90.78 వద్ద స్థిరపడింది. డాలర్లకు డిమాండ్, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు దేశీయ కరెన్సీపై ఒత్తిడి పెంచాయి. అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కొలిక్కి రాకపోవడమూ రూపాయిని దెబ్బతీశాయని ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు.

ఫెడరల్ బ్యాంక్ లాభం 9 శాతం అప్..

క్యూ3లో రూ. 1,041 కోట్లు

ముంబై: వడ్డీయేతర ఆదాయం దన్నుతో ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ. 1,041 కోట్ల నికర లాభం ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం క్యూ3లో నమోదైన రూ. 955 కోట్లతో పోలిస్తే ఇది 9 శాతం అధికం. కీలకమైన వడ్డీ ఆదాయం 9 శాతం పెరిగి రూ. 2,653 కోట్లకు చేరగా, వడ్డీయేతర ఆదాయం 20 శాతం ఎగసి రూ. 1,100 కోట్లుగా నమోదైంది. డిసెంబర్ త్రైమాసికంలో నికర వడ్డీ మార్జిన్ 0.07% పెరిగి 3.18 శాతానికి చేరింది. మరోవైపు, స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.95% నుంచి 1.72 శాతానికి దిగి వచ్చింది. వ్యక్తిగత రుణాలు, సూక్ష్మ రుణాల విభాగంలో మొండిపద్దుల ఒత్తిడి తగ్గుతోందని, రాబోయే రోజుల్లో ఈ విభాగం మెరుగుపడగలదని బ్యాంక్ తెలిపింది. కొత్తగా 6 శాఖలను ఏర్పాటు చేసింది.

బీఎస్‌ఈలో బ్యాంక్ షేరు 9.50% పెరిగి రూ. 270.35 వద్ద క్లోజయ్యింది.

భారత టి20 జట్టులో శ్రేయస్ అయ్యర్

న్యూజిలాండ్‌తో జరిగే టి20 సిరీస్‌లో పాల్గొనే జట్టులో బ్యాటర్ శ్రేయస్ అయ్యర్, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌లను ఎంపిక చేశారు. గాయపడిన తిలక్ వర్మ స్థానంలో తొలి మూడు మ్యాచ్‌లకు అయ్యర్ టీమ్‌లోకి వచ్చాడు. ప్రస్తుతం భారత వన్డే టీమ్‌లో రెగ్యులర్ సభ్యుడిగా ఉన్న శ్రేయస్ జాతీయ జట్టు తరఫున 51 టి20ల్లో 136.12 స్ట్రయిక్ రేట్‌తో 1104 పరుగులు సాధించాడు. అయితే డిసెంబర్ 2023 తర్వాత అతను ఈ ఫార్మాట్‌లో టీమిండియాకు ఆడలేదు. మరో వైపు ఆఫ్ స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పక్కటెముకల గాయం కారణంగా టి20 సిరీస్‌కు దూరమయ్యాడు. కివీస్‌తో తొలి వన్డే సందర్భంగా గాయపడిన అతడు కోలుకునేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)కు బీసీసీఐ పంపించింది. సుందర్ స్థానంలో లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌కు సెలక్టర్లు స్థానం కల్పించారు. 42 అంతర్జాతీయ టి20ల్లో బిష్ణోయ్ 19.37 సగటుతో 61 వికెట్లు పడగొట్టాడు. గత ఏడాది ఫిబ్రవరిలో ఇంగ్లండ్‌తో అతను తన చివరి టి20 మ్యాచ్ ఆడాడు.

జోరు మీదున్న భారత కుర్రాళ్లు

- నేడు బంగ్లాదేశ్‌తో పోరు
- అండర్–19 వరల్డ్ కప్
- మ.గం.1.00 నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లలో ప్రసారం

బులవాయో: అండర్–19 వరల్డ్ కప్‌లో ఐదు సార్లు చాంపియన్ భారత జట్టు మరో టైటిల్ వేటలో తమ జోరు కొనసాగించేందుకు రెండో మ్యాచ్ బరిలోకి దిగుతోంది. నేడు (శనివారం) జరిగే గ్రూప్ ‘బి’ పోరులో బంగ్లాదేశ్ అండర్–19తో భారత కుర్రాళ్లు తలపడతారు. అన్ని రంగాల్లో పటిష్టంగా ఉన్న భారత్‌ను నిలువరించడం బంగ్లాకు కూడా కష్టమే. కెప్టెన్ ఆయుశ్ మాత్రే, విధ్వంసక బ్యాటర్ వైభవ్ సూర్యవంశీలతో ఓపెనింగ్ బలంగా ఉండగా వేదాంత్, విహాన్ మల్హోత్రాలు కీలక బ్యాటర్లు. మెరుపు బ్యాటింగ్‌తో ఆకట్టుకునే అభిజ్ఞాన్ కుందు మిడిలార్డర్‌లో జట్టు బలం. దీపేశ్, హెనిల్, ఖిలాన్, అంబరీశ్‌లతో జట్టు బౌలింగ్ కూడా పదునుగా ఉంది. గత ఏడాది కాలంగా మన అండర్–19 టీమ్ అద్భుత ఫామ్‌లో ఉంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలపై సిరీస్‌లు నెగ్గడంతో పాటు ఆసియా కప్‌లో కూడా జట్టు ఫైనల్ చేరింది. గత 17 మ్యాచ్‌లలో భారత్ 14 గెలిచింది. తొలి మ్యాచ్‌లో అమెరికాను భారత్ చిత్తు చేయగా...టోర్నీలో బంగ్లాకు ఇదే తొలి మ్యాచ్. బంగ్లా టీమ్‌లో కెప్టెన్ అజీజుల్ హకీమ్ మినహా మిగతావారికి పెద్దగా అనుభవం లేదు. హకీమ్‌తో పాటు రెండేళ్ల క్రితం వరల్డ్ కప్‌లోనూ రాణించిన జవాద్ అబ్రార్‌ల, కలీమ్ సిద్దిఖీలపై బ్యాటింగ్ భారం ఉండగా... జింబాబ్వేలో పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై తమ బౌలర్లు ఇక్బాల్ హుస్సేన్, అల్ ఫహద్ రాణిస్తారని బంగ్లా ఆశిస్తోంది. సమీయుల్ బషర్ ప్రధాన స్పిన్నర్.

భారత్ గెలుపు బోణీ...

అండర్–19 వరల్డ్ కప్‌ను భారత్ ఘన విజయంతో ప్రారంభించింది. గురువారం జరిగిన పోరులో భారత్ 6 వికెట్ల తేడాతో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్‌ఏ)ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అమెరికా 35.2 ఓవర్లలో 107 పరుగులకే కుప్పకూలింది. నితీశ్ సూదిని (52 బంతుల్లో 36; 4 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలవగా, ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ హెనిల్ పటేల్ (5/16) ఐదు వికెట్లు తీశాడు. అనంతరం పదే పదే వాన అంతరాయం కలిగించడంతో భారత్ లక్ష్యాన్ని డక్‌వర్త్ – లూయిస్ ప్రకారం 37 ఓవర్లలో 96 పరుగులుగా నిర్దేశించారు. భారత్ 17.2 ఓవర్లలో 4 వికెట్లకు 99 పరుగులు చేసింది. ఆయుశ్ మాత్రే (19), వైభవ్ సూర్యవంశీ (2) విఫలమైనా... అభిజ్ఞాన్ కుందు (41 బంతుల్లో 42 నాటౌట్; 5 ఫోర్లు, 1 సిక్స్) జట్టును గెలిపించాడు.

క్వార్టర్స్‌లో ఓడిన లక్ష్యసేన్

సాత్విక్-చిరాగ్ జోడి నిష్క్రమణ ● ముగిసిన భారత పోరాటం

వివాదాస్పద పాయింట్ సందర్భంగా అంపైర్‌కు వివరణ ఇస్తున్న సాత్విక్

న్యూఢిల్లీ: సొంతగడ్డపై జరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్–750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. ఒకే ఒక్కడు లక్ష్యసేన్ మాత్రమే క్వార్టర్ ఫైనల్ చేరగా... అతనూ అంతకుమించి ముందంజ వేయలేకపోయాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 21–17, 13–21, 18–21తో చైనీస్ తైపీ ప్లేయర్ లిన్ చున్ యి చేతిలో పరాజయం చవిచూశాడు. 2021 ప్రపంచ చాంపియషిప్ కాంస్య పతక విజేత అయిన లక్ష్యసేన్ ప్రిక్వార్టర్స్‌లో 21–19, 21–10తో జపాన్ ఆటగాడు కెంట నిషిమోతోపై అలవోక విజయం సాధించాడు.

సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్, హెచ్.ఎస్.ప్రణయ్, మాళవిక బన్సోద్ గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌లలో పరాజయం పాలయ్యారు. పురుషుల సింగిల్స్‌లో క్రిస్టో పొపొవ్ (ఫ్రాన్స్)తో జరిగిన పోరులో శ్రీకాంత్ 14–21, 21–17, 17–21తో ఐదో సీడ్ ఫ్రాన్స్ ప్లేయర్ ధాటికి పరాజయం చవిచూశాడు. ప్రణయ్ కూడా 21–18, 19–21, 14–21తో ఎనిమిదో సీడ్ లోహ్ కియన్ యూ (సింగపూర్) చేతిలో పోరాడి ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్లో మాళవిక బన్సోద్ 18–21, 15–21తో చైనాకు చెందిన ఐదో సీడ్ హన్ యూవ్ చేతిలో ఓడిపోయింది. మహిళల డబుల్స్ రెండో రౌండ్లో పుల్లెల గాయత్రి–ట్రెసా జాలీ జంట 22–20, 22–24, 21–23తో ఏడో సీడ్ లి యిజింగ్–లూయో జుమిన్ (చైనా) చేతిలో పరాజయం చవిచూసింది.

వివాదాస్పద నిర్ణయంతో....

పురుషుల డబుల్స్ రెండో రౌండ్లో మూడో సీడ్ సాత్విక్–చిరాగ్ ద్వయం 27–25, 21–23, 19–21తో ప్రపంచ 22వ ర్యాంకు జోడీ హిరోకి మిదొరికవ–క్యోహే యామషిత (జపాన్) చేతిలో ఓడింది. భారత, జపాన్ జోడీలు అప్పటికే చెరో గేమ్ గెలిచాయి. నిర్ణాయక గేమ్‌లో హోరాహోరీగా తలపడుతున్నాయి. ఇలాంటి దశలో స్కోరు 15–15 వద్ద దురదృష్టవశాత్తు నెట్‌కు సాత్విక్ తగిలాడు. దీంతో చైర్ అంపైర్ ప్రత్యర్థి జోడీకి పాయింట్ ఇచ్చాడు. వెంటనే దీనిపై అంపైర్‌కు సాత్విక్ వివరణ ఇచ్చాడు. చిరాగ్ వీడియో రిఫరల్‌ను పరిశీలించాలని కోరాడు. కానీ చైర్ అంపైర్ తన నిర్ణయానికే కట్టుబడి ఉండటంతో ఇది భారత జోడీ తిరిగి పుంజుకోకుండా చేసింది. ప్రతీ గేమ్‌లోనూ అసాధారణ పోరాటపటిమ కనబరిచిన అగ్రశ్రేణి భారత ద్వయం ఇంత జరిగినా కూడా తమ పరాజయానికి సాకుగా ఈ ప్రతికూలతను చెప్పనేలేదు. కీలకమైన సమయంలో ప్రత్యర్థి జోడీనే తమకన్నా మిన్నగా పాయింట్లు సాధించడం వల్లే ఓడిపోయామని సాత్విక్ జంట మ్యాచ్ ముగిసిన అనంతరం వెల్లడించింది.

బెంగళూరు ‘హ్యాట్రిక్’

- 32 పరుగులతో గుజరాత్‌పై గెలుపు
- రాణించిన రాధ, రిచా
- శ్రేయాంకకు 5 వికెట్లు

రాధ

నవీ ముంబై: మాజీ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వరుసగా ఆడిన మూడు మ్యాచ్‌లు గెలిచి ‘హ్యాట్రిక్’ సాధించింది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 32 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై నెగ్గింది. మొదట బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 182 పరుగులు చేసింది. రాధా యాదవ్ (47 బంతుల్లో 66; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), రిచా ఘోష్ (28 బంతుల్లో 44; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిపించారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ 18.5 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌటైంది. భారతి (20 బంతుల్లో 39; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించింది. శ్రేయాంక పాటిల్ (5/23) ఐదు వికెట్లు తీయడం విశేషం. **లీగ్‌లో నేడు ముంబైతో యూపీ తలపడనుంది.**

శ్రేయాంక

43 పరుగులకే 4 వికెట్లు!

ఆరంభంలో గుజరాత్ కట్టుదిట్టమైన బౌలింగ్, చురుకైన ఫీల్డింగ్‌తో బెంగళూరును కష్టాల్లోకి నెట్టింది. గ్రేస్ హారిస్ (17), హేమలత (4)లను వరుస ఓవర్లలో కాశ్వీ గౌతమ్ అవుట్ చేసింది. తర్వాత స్మృతి మంధాన (5)ను రేణుక, గౌతమి (9)ని సోఫీ డివైన్ పెవిలియన్ చేర్చడంతో 5.3 ఓవర్లలో 43 పరుగులకే టాప్–4 వికెట్లను కోల్పోయింది. ‘పవర్ ప్లే’లోనే పనైపోయిన బెంగళూరుకు బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుగా వచ్చిన రాధా కొత్త ఊపిరి పోసింది. రిచా ఘోష్‌తో కలిసి సులువుగా పరుగులు చక్కబెట్టింది. రిచా తన సహజశైలిలో చెలరేగగా, రాధ కూడా బౌండరీలు బాదింది. దీంతో 50 స్కోరుకు ముందే 4 వికెట్లను కోల్పోయిన బెంగళూరు మరో వికెట్ కోల్పోకుండానే 12.3 ఓవర్లలో వంద దాటేసింది. రాధ 36 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. చివర్లో నదైన్ డిక్లెర్క్ (12 బంతుల్లో 26; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులతో జట్టు భారీ స్కోరు చేసింది.

ధాటిగా మొదలై...

జెయింట్స్ లక్ష్యఛేదన ధాటిగా మొదలైంది. ఫోర్లు, భారీ సిక్సర్‌తో విరుచుకుపడిన బెత్ మూనీ (14 బంతుల్లో 27; 4 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా పరుగులు చేసింది. అయితే ఆ తర్వాత సోఫీ (8), కెప్టెన్ గార్డ్‌నర్ (3), కనిక (16), జార్జియా వేర్‌హమ్ (13) వరుసగా విఫలం కావడంతో 70/5 స్కోరు వద్ద జట్టు ఓటమి దిశగా పయనించింది. భారతి, తనూజ (21) చేసిన పరుగులతో ఓటమి అంతరం మాత్రమే తగ్గింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ 7 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై గెలిచింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: గ్రేస్ (ఎల్బీ) (బి) కాశ్వీ 17; స్మృతి (సి) రాజేశ్వరి (బి) రేణుక 5; హేమలత (సి) శివాని (బి) కాశ్వీ 4; గౌతమి (ఎల్బీ) (బి) డివైన్ 9; రాధ (సి) వేర్‌హమ్ (బి) డివైన్ 66; రిచా (సి) గార్డ్‌నర్ (బి) వేర్‌హమ్ 44; డిక్లెర్క్ (సి) రాజేశ్వరి (బి) డివైన్ 26; అరుంధతి (నాటౌట్) 2; శ్రేయాంక (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 182. వికెట్ల పతనం:** 1–26, 2–33, 3–39, 4–43, 5–148, 6–179, 7–180. **బౌలింగ్:** రేణుక 4–0–41–1, కాశ్వీ 4–0–42–2, గార్డ్‌నర్ 4–0–32–0, డివైన్ 4–0–31–3, వేర్‌హమ్ 4–0–35–1.

గుజరాత్ జెయింట్స్ ఇన్నింగ్స్: మూనీ (ఎల్బీ) (బి) శ్రేయాంక 27; డివైన్ (సి) అండ్ (బి) అరుంధతి 8; కనిక (ఎల్బీ) (బి) శ్రేయాంక 16; గార్డ్‌నర్ (సి) రిచా (బి) బెల్ 3; వేర్‌హమ్ (సి) రాధ (బి) డిక్లెర్క్ 13; భారతి (సి) గ్రేస్ (బి) బెల్ 39; కాశ్వీ (సి) గ్రేస్ (బి) శ్రేయాంక 18; తనూజ (సి) స్మృతి (బి) శ్రేయాంక 21; శివాని (సి) అరుంధతి (బి) బెల్ 0; రాజేశ్వరి నాటౌట్ 0; రేణుక (సి) అరుంధతి (బి) శ్రేయాంక 2; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (18.5 ఓవర్లలో ఆలౌట్) 150. వికెట్ల పతనం:** 1–34, 2–38, 3–46, 4–63, 5–70, 6–126, 7–139, 8–139, 9–148, 10–150. **బౌలింగ్:** లారెన్ బెల్ 4–0–29–3, లిన్సీ స్మిత్ 2–0–27–0, అరుంధతి 4–0–31–1, శ్రేయాంక 3.5–0–23–5, డిక్లెర్క్ 3–0–30–1, రాధ 2–0–9–0.

తాడేపల్లిగూడెంలో బరి వద్ద కూటమి ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాసు, ఆదిరెడ్డి వాసు చిరుమందహాసం

ఐ.పోలవరం మండలం మురమళ్ల బరి వద్ద కూటమి ఎంపీలు ఉదయ శ్రీనివాస్, హరీష్, ఎమ్మెల్యే దాట్ల

కాళ్ల మండలం పెదఅమిరంలో పందేలను తిలకిస్తున్న రఘురామకృష్ణరాజు, కామినేని, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంలో పందేలను తిలకిస్తున్న రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్

బరుల వద్దే క్యాసినోలు

జూదాల జాతర!

రాష్ట్రవ్యాప్తంగా కనీవినీ ఎరుగని స్థాయిలో జూద క్రీడలు.. మద్యం ప్రవాహం

సాక్షి, అమరావతి/సాక్షి నెట్‌వర్క్: కోర్టు తీర్పులను లెక్క చేయకుండా.. టీడీపీ ఎమ్మెల్యేలు ముడుపులు తీసుకుని యథేచ్ఛగా కోడి పందేలు, జూదాలు ఆడించారు. కోడి పందేల చాటున మూడు రోజుల్లో రూ.వేల కోట్లు చేతులు మారాయి! ప్రభుత్వ స్థాయిలోనే అనధికారికంగా పచ్చ జెండా ఊపడంతో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల తరహాలో జూదాల జాతర సాగుతోంది. అన్ని బరుల వద్దా పేకాట, గుండాట, కోతముక్క నంబర్ల ఆటలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. బరుల వద్దే బెల్టు షాపులు ఏర్పాటు చేసి మద్యం సరఫరా చేస్తున్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో సుమారు రూ.5 వేల కోట్ల మేర పందేలు జరిగినట్లుగా అంచనా. పెద అమిరం వద్ద బరిలో క్యాసినో ఏర్పాటు చేసి గోవా నుంచి క్లబ్ డ్యాన్సర్లను ప్రత్యేక అతిథుల కోసం రప్పించినట్లు తెలిసింది. లాస్‌వెగాస్, గోవా తరహాలో రాష్ట్రంలో ఇంత దారుణంగా క్యాసినోలు, కోతాటలు నడుస్తున్నా ఎల్లో మీడియాకు మాత్రం సంక్రాంతి సంబరాల్లా కనిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో బరులు ఏర్పాటయ్యాయి. ఎప్పటి మాదిరిగానే అత్యధిక బరులు పశ్చిమ గోదావరి జిల్లాలో సిద్ధం కాగా ఆ తర్వాత తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఏర్పాటయ్యాయి. తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, నరసాపురం, దెందులూరు, నూజివీడు ప్రాంతాల్లో భారీగా పందేల బరులు నడిచాయి. భీమవరం, ఉండి, దెందులూరు, రావులపాలెంలో బరులు గోవా, శ్రీలంక క్యాసినోలను తలదన్నేలా ఏర్పాటయ్యాయి. గన్నవరం, నూజివీడు మధ్య మీర్జాపురం, బిళ్లనపల్లి గ్రామాల సమీపంలో ఏర్పాటైన పందేల బరి హైలైట్‌గా నిలిచింది. అక్కడికి పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు రావడంతో ప్రత్యేకంగా వీవీఐపీ గ్లాస్ గ్యాలరీలు ఏర్పాటు చేసి క్యారవాన్లు, బౌన్సర్లను రంగంలోకి దించారు. ఏసీ గ్యాలరీలు, ఎల్ఈడీ స్క్రీన్లు, రాత్రయితే ఫ్లడ్ లైట్లతో బరులు ఎగ్జిబిషన్లను తలపిస్తున్నాయి. ఈ గ్యాలరీల్లో ప్రవేశ రుసుం కింద రూ.2 వేలు చొప్పున వసూలు చేశారు. ఇక అతిథులకు స్థానిక వంటలు రుచి చూపించేందుకు ప్రత్యేకంగా వంట మాస్టర్లను రప్పించి సకల మర్యాదలు చేశారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంలో బరుల వద్ద దగ్గరుండి మరీ పందేలను పర్యవేక్షించారు. గురు, శుక్రవారం కోడి పందేలను వీక్షించారు. హోంమంత్రి అనిత ప్రాతినిథ్యం వహిస్తున్న పాయకరావుపేటతోపాటు యలమంచిలి, అనకాపల్లి, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం, పెందుర్తి నియోజకవర్గాల్లో కోడి పందేలు భారీ స్థాయిలో జరిగాయి.

రాజమహేంద్రవరం రమేష్ జాక్‌పాట్..! రెండు రోజుల్లో రూ.2.50 కోట్లు..

తాడేపల్లిగూడెంలోని పైబోయిన వెంకట్రామయ్య బరిలో నిర్వహించిన కోడి పందెంలో ఏకంగా రూ.1.53 కోట్ల భారీ పందెం జరిగింది. గుడివాడ ప్రభాకర్ సేతువ జాతి పుంజు, రాజమహేంద్రవరంవాసి రమేష్ డేగ జాతి కోడి పుంజుల మధ్య పందెం జరగ్గా డేగ జాతి పుంజు గెలిచింది. దీంతో రమేష్ పందెంలో రూ.1.53 కోట్లు నెగ్గారు. శుక్రవారం కనుమ రోజు నిర్వహించిన మరో పందెంలో రమేష్ రూ.90 లక్షలు గెలుచుకోవడం విశేషం.

ఏలూరు మండలం కొమడవోలులో ఏర్పాటు చేసిన కోడిపందేల బరి

ఇన్నోవా కారు, బుల్లెట్లు.. క్యాసినోలు.. క్లబ్ డ్యాన్సులు.. మద్యం

రావులపాలెంలో పందెంలో గెలుపొందిన గ్రూపు రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను సొంతం చేసుకుంది. ఏడు పోటీలకు ఆ గ్రూపు 6 పందేలలో గెలిచింది. మరుమిళ్లలో ఇన్నోవా కారు, బుల్లెట్ ప్రైజ్ మనీగా ఇచ్చారు. ఏలూరు జిల్లా దుగ్గిరాల సమీపంలో స్థానిక ప్రజాప్రతినిధి ఏర్పాటు చేసిన బరిలో సర్వ హంగులు కల్పించారు. పశ్చిమగోదావరి జిల్లా పెద అమిరం బరి వద్ద బిరియానీ పాయింట్లు, కోడి పకోడి సెంటర్లు ఆహార పదార్థాల స్టాల్స్ ఏర్పాటు చేశారు.

మూడు రోజులుగా రూ.వందల కోట్లాట..!

చిన్న బరుల్లో ఒక్కో పందేనికి రూ.వేల నుంచి మొదలై రూ.లక్షల వరకూ వెళుతున్నాయి. పెద్ద బరుల్లో రూ.లక్షల్లో మొదలై రూ.కోట్లకు చేరుకుంటున్నాయి. భీమవరం, ఉండి ప్రాంతాల్లోని 14 పెద్ద బరుల్లో రూ.వందల కోట్ల మేర పందేలు జరిగినట్లు తెలుస్తోంది. మూడు రోజులుగా రూ.200 కోట్ల వరకూ పందేలు జరిగి ఉంటాయని చెబుతున్నారు. ఒక్కో బరిలో రోజుకు 25 నుంచి 30 వరకు ప్రధాన పందేలు జరగ్గా, కనీస పందెం రూ.50 లక్షల నుంచి మొదలై రూ.కోటి వరకూ వెళ్లాయి. తాడేపల్లిగూడెం బెల్ట్‌లోనే రూ.250 కోట్ల మేర పందేలు జరిగినట్లు చెబుతున్నారు. 3 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,500 కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల వరకు పందేలు జరిగినట్లు అంచనా.

భీమవరంలో భలే గిరాకీ..

భోగి పండుగ రోజు మొదలైన పందేలు సంక్రాంతి రోజు పతాక స్థాయికి చేరి ఇంకా కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బడా బాబులతోపాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర చోట్ల నుంచి తరలివచ్చారు. దీంతో హోటళ్లు, వాహనాల అద్దెలు, తాత్కాలిక వసతులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. భీమవరంలోని పెద్ద హోటళ్లలో రూమ్ కోసం ఒక రోజుకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకూ ఇచ్చిన ఉదంతాలు కూడా ఉన్నాయి.

బౌన్సర్లు.. 'జబర్దస్త్' వినోదం

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గుండాట, పేకాట, కోతాట, క్యాసినోల నిర్వాహకులు పగలు రాత్రి తేడా లేకుండా జూదాలు నిర్వహిస్తూ పందెంరాయుళ్లు బరి నుంచి బయటకు రాకుండా సకల సదుపాయాలు కల్పించారు. ఈసారి మినీ ఏటీఎంలు వెలిశాయి. జబర్దస్త్ నటులు, ఇతర కళాకారులతో వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు బరుల వద్ద మాడుగుల హల్వా, సంగం డెయిరీ అవుట్ లెట్, ఐస్ బర్గ్ లాంటి ఐస్‌క్రీం స్టాల్స్ కనిపించాయి. పెద అమిరం బరి వద్ద డెప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, సినీ ప్రముఖులు పందేలు తిలకించారు.
- అంబేడ్కర్ కోనసీమ జిల్లా రికార్డింగ్ డ్యాన్సులతో హోరెత్తుతోంది. ఐ.పోలవరం మండలం మురమళ్లలో రోజుకు 25 చొప్పున మూడు రోజుల్లో మొత్తం 75 పందేలు నిర్వహించారు. కాకినాడ, అమలాపురం ఎంపీలు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, గంటి హరీష్ మాధుర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, సినీ నటి హేమ తదితరులు పందేలను వీక్షించారు. తూర్పు గోదావరి జిల్లాలో కడియం – వీరవరం రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో క్యాసినో నిర్వహించారు.
- ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో బరుల వద్ద భారీ పందేలు జరిగాయి. ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరులో కోడి పందేల బరివద్ద వివాదం కేతనకొండలో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణకు దారి తీయడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.
- కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం కేసరపల్లి శిబిరంలో టీడీపీ నేతలు ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటు చేసి పేకాట, క్యాసినో నిర్వహించారు. రూ.10 వేలు కట్టిన వారిని మాత్రమే ఎంట్రీ బ్యాండ్‌తో లోపలికి అనుమతించారు. పెనమలూరు నియోజకవర్గం ఆకునూరు, ఉప్పులూరు గ్రామాల్లో క్యాసినో తరహా జూద క్రీడలు సాగాయి. ఎంట్రీ టికెట్ రూ.లక్ష చొప్పున బరుల నిర్వాహకులు వసూలు చేశారు. కాకినాడ జిల్లాలో బరులకు వెళ్లే దారిలో రెండు కి.మీ. మేర ప్రైవేట్ సైన్యాన్ని మోహరించి సెల్‌ఫోన్లతో వెళ్లకుండా ఆంక్షలు పెట్టారు.

అధికార పార్టీ కనుసన్నల్లోనే..

కోడి పందాల బరులన్నీ స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే ఏర్పాటయ్యాయి. వారి సూచనల మేరకే పోలీసులు బరులకు అనుమతి ఇచ్చినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ముందే ఎమ్మెల్యే వద్దకు వెళ్లి ముడుపుల బేరం కుదుర్చుకున్నాక పోలీసు అధికారుల వద్దకు వెళుతున్నారు. అక్కడ కూడా లంచాలు ఇచ్చాక తూతూమంత్రంగా కేసులు పెట్టేందుకు కొంతమందిని నిర్వాహకులే పోలీసులకు అప్పగిస్తున్నారు. వారిని పోలీసులు ముందే బైండోవర్ చేసి కొన్నిచోట్ల దాడి చేసి అరెస్టు చేసినట్లు చూపుతున్నారు. ఇందుకోసం స్టేషన్‌కి రూ.10 నుంచి రూ.15 లక్షలు ఇచ్చినట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేల విజేతకు బహుమతి అందజేస్తున్న సినీ నటి డింపుల్ హయాతీ

- పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో ఓ జనసేన నాయకుడి ఆధ్వర్యంలో సినీ సెట్టింగ్ మాదిరిగా ఏర్పాట్లు చేసి కోడిపందాలు, గుండాట నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో కోడిపందాల విజేతలకు రెండు కార్లు, ఒక బైక్ బహుమతిగా అందించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ ఎత్తున పందేలు జరిగాయి. పూతలపట్టు మండలం బండపల్లి గ్రామంలో పేకాటలో డబ్బులు పోగొట్టుకున్నట్లు ఓ బాధితుడు ఫిర్యాదు చేశాడు.
- శ్రీకాకుళం జిల్లాలో మూడు రోజుల వ్యవధిలో రూ.12.26 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అదనపు రేట్లకు అమ్మారు. రణస్థలం మండల పరిధిలో కోడి పందేలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సోదరుల కనుసన్నల్లో పందేలు సాగాయి. అచ్యుతాపురం మండలంలో బెల్టు షాపులకు వేలం నిర్వహించారు. సబ్బవరం మండలం అమృతపురం, మొగలిపురం గ్రామాల్లో టీడీపీ, జనసేన కూటమి నేతల ప్రత్యక్ష పర్యవేక్షణలో కోడిపందాలు, గుండాట నిర్వహించారు. టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ స్వగ్రామమైన మొగలిపురంలో పందేల వద్ద గొడవ జరిగింది. సుజాతనగర్‌కు చెందిన ఓ వ్యక్తి కత్తితో దాడి చేయడంతో ఓ నిర్వాహకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో దాడికి పాల్పడిన వారిని వెంబడించి ముగ్గురిని పట్టుకుని రాత్రంతా విద్యుత్ స్తంభాలకు కట్టేశారు. ఇంత జరిగినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం.

రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకుల దుర్మరణం

తాడి వెంకయ్య, మహాలక్ష్మి

మేదరమెట్ల: పండుగకు తల్లిని తన ఇంటికి తీసుకెళ్లేందుకు వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో తల్లితో పాటు దుర్మరణం పాలైన దుర్ఘటన బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం పి.గుడిపాడు జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తాడి మహాలక్ష్మి(73)ని అద్దంకిలో నివాసం ఉంటున్న ఆమె కుమారుడు తాడి వెంకయ్య(55) కనుమ సందర్భంగా ఇంటికి తీసుకెళ్దామని గుడిపాడు వెళ్లాడు. ద్విచక్రవాహనంపై తల్లిని తీసుకొని అద్దంకి బయలు దేరాడు. మోపెడ్ జాతీయ రహదారిని క్రాస్ చేసే క్రమంలో విశాఖపట్నం నుంచి ఒంగోలు వైపు వెళుతున్న కారు వారి వాహనాన్ని ఢీకొంది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మేదరమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడు వెంకయ్య అద్దంకి డిపోలో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తున్నాడు.

విషాద తరంగం

- పండగ పూట తీరని వేదన
- ఇసుకపల్లి తీరంలో విహారానికి వెళ్లిన ఆరుగురు
- బాలిక, బాలుడి మృతి
- మరో ఇద్దరు గల్లంతు.. ఆచూకీ కోసం గాలింపు
- సురక్షితంగా బయటపడిన ఇంకో ఇద్దరు

ఈగ అమ్ములు, ఈగ బాలకృష్ణ మృతదేహాలు

అల్లూరు: కనుమ పండగ వేళ వారి ఆనందాలు కనుమరుగయ్యాయి. సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వెళ్లిన ఆరుగురిలో ఇద్దరు మరణించారు. ఇద్దరు గల్లంతయ్యారు. ఈఘటన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలం ఇసుకపల్లిలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఈగ అమ్ములు (14), ఈగ బాల కృష్ణ (15) అన్నాచెల్లెళ్లు. బుచ్చిరెడ్డిపాళెం గిరిజన కాలనీకి చెందిన వీరు అల్లూరు మండల నార్త్‌ఆములూరు పంచాయతీ గోళ్లపాళెం చైల్డ్ ఆశ్రమంలో చదువుతున్నారు. వీరి బంధువులు అల్లూరు యర్రపగుంటలో ఉండగా సంక్రాంతి పండగ కావడంతో ఇక్కడకు వచ్చారు. శుక్రవారం మరో నలుగురు స్నేహితులు కె.అభిషేక్(16), జి.సుధీర్(15), ఈగ చిన్నబయ్య, ఎస్.వెంకటేష్‌తో కలిసి ఇసుకపల్లి సముద్ర తీరానికి వెళ్లారు. తీరంలో నీటిలో మునుగుతుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలకు ఈగ అమ్ములు, ఈగ బాలకృష్ణ, కె.అభిషేక్, జి సుధీర్ గల్లంతయ్యారు. ఈగ చిన్నబయ్య, వెంకటేష్ ప్రమాదం నుంచి బయటపడి స్థానికంగా ఉన్న మత్స్యకారులకు సమాచారం ఇచ్చారు. వారు తీరం వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. తొలుత ఈగ అమ్ములు, కాసేపటికి ఈగ బాలకృష్ణ మృతదేహాలను వెలికి తీశారు. అభిషేక్, సుధీర్ ఆచూకీ కోసం మెరైన్ పోలీసులు గజఈత గాళ్ల సహాయంతో ముమ్మరంగా గాలిస్తున్నారు.

వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

సాక్షి, అమరావతి: నెల్లూరు జిల్లా అల్లూరు మండలంలోని ఇసుకపల్లి బీచ్‌లో కనుమ పండుగ రోజు సరదాగా గడిపేందుకు వెళ్ళిన ఆరుగురిలో ఇద్దరు విద్యార్థులు మృతిచెందడం, మరో ఇద్దరు గల్లంతు కావడం విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటన తనను కలచివేసిందని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

'జననాయకన్'కు సుప్రీంలో చుక్కెదురు

తమిళ సినిమా: జననాయకన్ సినిమాకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ సినిమా విడుదల సెన్సార్ సమస్యలతో వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో చిత్ర నిర్మాత చెన్నై హైకోర్టును ఆశ్రయించగా, వెంటనే సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా కోర్టు ఆదేశించింది. దీనిపై సెన్సార్ బోర్డు రిట్ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో.. చిత్ర నిర్మాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గురువారం ఈ కేసు విచారణ చేపట్టిన సుప్రీం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది.

నకిలీ విమాన టికెట్లు అంటగట్టిన ఏజెంట్

మోసపోయిన శ్రీకాకుళం, విశాఖపట్నం వాసులు

హైదరాబాద్: కువైట్‌కు వెళ్లేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన 8 మంది ప్రయాణికులు.. తాము కొనుగోలు చేసిన విమాన టికెట్లు నకిలీవిగా తేలడంతో తెల్లమొహం వేశారు. వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన లింగం దిల్లారావు, దున్న కోదండరావు, వంక ఢిల్లీరావు, రాజేశ్వర్‌రావు, గొల్లవిల్లి నాయుడు, బద్రీ అప్పారావు, శ్రీనివాస్‌రావు, ఆనంద్‌రావు కువైట్‌కు వెళ్లేందుకు శ్రీకాకుళానికి చెందిన ఓ ఏజెంట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేశారు. అతడు శంషాబాద్ విమానాశ్రయం నుంచి గురువారం సాయంత్రం క్యూఆర్–4777 విమానంలో దోహాకు వెళ్లే టికెట్లు అందజేశాడు. ఈ మేరకు వారంతా లగేజీని సర్దుకొని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. సంబంధిత ఎయిర్‌లైన్స్ కౌంటర్ వద్ద టికెట్లు చూపించగా, అవి నకిలీవి అని చెప్పారు. ఆపై ఆర్‌జీఐఏ పోలీసులకు సమాచారం ఇచ్చారు. తాము టికెట్‌లు కొనుగోలు చేసిన చోటే ఫిర్యాదు చేస్తామని చెప్పి అక్కడి నుంచి బాధితులు వెళ్లిపోయారు.

మరో రెండు 'అమృత్ భారత్' రైళ్లు

సాక్షి, హైదరాబాద్: రైల్వే బడ్జెట్‌కు ముందే కేంద్రం హైదరాబాద్ నుంచి రెండు కొత్త రైళ్లను కేటాయించింది. రైల్వేశాఖ దేశవ్యాప్తంగా కొత్తగా ప్రవేశపెడుతున్న అమృత్ భారత్ కేటగిరీలో ఈ రెండు రైళ్లు నడుస్తాయి. త్వరలో అధికారికంగా వీటి వివరాలు వెల్లడి కానున్నాయి. ఈనెల 23న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తిరువనంతపురం నుంచి ఈ రెండు రైళ్లను ప్రారంభించనున్నట్టు సమాచారం.

కేదార్‌కంఠ శిఖరంపై వైఎస్సార్‌సీపీ బ్యానర్ రెపరెప

తాటిచెట్లపాలెం: ఉత్తరాఖండ్‌లోని హిమాలయ పర్వతాల్లో భాగమైన కేదార్‌కంఠ శిఖరంపై వైఎస్సార్ సీపీ బ్యానర్ రెపరెపలాడింది. వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు మేరువ గణేష్ నేతృత్వంలోని బృందం ఈ సాహస యాత్రను విజయవంతంగా పూర్తి చేసింది. గడ్డకట్టే చలిని సైతం లెక్క చేయకుండా సముద్ర మట్టానికి సుమారు 12,500 అడుగుల ఎత్తులో ఉన్న ఈ శిఖరాన్ని ఈ నెల 12న బృందం అధిరోహించింది. శిఖరాగ్రంపైకి చేరుకున్న అనంతరం పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటంతో కూడిన వైఎస్సార్‌సీపీ బ్యానర్‌ను ప్రదర్శించి తమ అభిమానాన్ని చాటుకుంది. ఈ సాహస యాత్రలో మేరువ గణేష్‌తో పాటు ఆదర్శ్, శర్మ, దీపాంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ స్పేస్ క్యాంప్‌నకు తిరుపతి ఉపాధ్యాయుడు ఎంపిక


లోకేశ్

తిరుపతి కల్చరల్: రష్యాలో ఈనెల 16 నుంచి 20 వరకు జరుగనున్న ఇంటర్నేషనల్ స్పేస్ క్యాంప్–2026కు భారత్ తరపున తిరుపతికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు తొండమనాటి లోకేశ్ ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఎంపికైన అతికొద్ది మందిలో ఒకరుగా ఈయనకు అరుదైన అవకాశం దక్కింది. నెలరోజుల క్రితం రష్యా మోస్టా కంపెనీ నిర్వహించిన పోటీల్లో లోకేశ్ సమర్పించిన శాటిలైట్ డిజైన్ పత్రాల ప్రజెంటేషన్ ద్వారా ప్రతిభ చాటి ఇంటర్నేషనల్ స్పేస్ క్యాంప్‌నకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం రష్యాలోని గగారిన్ కాస్మోనాట్ ట్రెయినింగ్ సెంటర్‌లో జరగనుంది. ఇదే కేంద్రంలో నాసా, ఈసా, అలాగే ఇస్రో గగనయాన మిషన్‌కు చెందిన వ్యోమగాములు శిక్షణ పొందుతారు.

నాటిక మానవ జీవితానికి దర్పణం

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్
- సినిమాతో సమానంగా నాటకానికి ప్రాధాన్యత కల్పించాలి: దర్శకుడు అనిల్ రావిపూడి
- యద్దనపూడిలో తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ దంపతులు

మాట్లాడుతున్న సినీ దర్శకుడు అనిల్ రావిపూడి

యద్దనపూడి: సమాజంలోని వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు అవలోకనం చేసుకుంటూ ప్రజల కష్టాలను, కడగండ్లను ప్రేక్షకుల దృష్టికి తీసుకొచ్చే నాటకం మానవ జీవితానికి దర్పణం వంటిదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ చెప్పారు. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలంలోని అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలుత హైకోర్టు న్యాయమూర్తి బొప్పూడి కృష్ణమోహన్, న్యాయవాది వసంతలక్ష్మి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆత్మీయ అతిథిగా హాజరైన చలన చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి నటరాజ పూజ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పటంలో నాటికలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. నాటికల్లోని పాత్రల్లో ప్రేక్షకులు తమను తాము చూసుకోవటం ద్వారా సామాజిక చైతన్యం పెరుగుతుందని అన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపటానికి నాటికలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా రంగంతో సమానంగా నాటక రంగానికి ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరుగున పడిపోతున్న నాటక రంగాన్ని అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తాను యద్దనపూడి మండలం చిలుకూరివారిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిని అయినందున గత మూడు సంవత్సరాలుగా అనంతవరంలో జరిగే కళా పరిషత్ నాటికలకు హాజరవుతున్నానన్నారు. ఈ సందర్భంగా రంగస్థల, టీవీ నటి టి.లక్ష్మిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనంతవరం ఎన్టీఆర్ కళా పరిషత్ నిర్వాహకులు గుదే పాండురంగారావు, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, మురుకొండ ఈశ్వరప్రసాద్, గాదే తారక రామారావు, కొరిటాల వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాటికలు

ఇళయరాజా క్రియేషన్స్ విజయవాడ వారి 'ప్రపంచ తంత్రం' బాలల నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. రెండో నాటిక బీవీకే క్రియేషన్స్ కాకినాడ వారి 'కన్నీటికి విలువెంత' నాటిక అలరించింది. అభ్యుదయ ఆర్ట్స్ విజయవాడ వారి 'ఇదేనా ధర్మం' ప్రేక్షకులను కట్టిపడేసింది.

ఇదే చివరి అవకాశం

- రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేల్లో చివరి ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన అనర్హత పిటిషన్ల విచారణను అసెంబ్లీ స్పీకర్ ఇంకా ముగించకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే చివరి అవకాశమని.. మిగిలిన అనర్హత పిటిషన్లపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనంటూ అల్టిమేటం జారీ చేసింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి 8 వారాల గడువు ఇవ్వాలంటూ స్పీకర్ కార్యాలయం చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. స్పీకర్ తీసుకోబోయే నిర్ణయాలతోపాటు ఇప్పటివరకు జరిగిన పురోగతిపై తదుపరి విచారణ నాటికి నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అంతకు ముందు ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఇరుపక్షాలు వాడీవేడిగా వాదనలు వినిపించాయి.

మొదలైన తిరుగు ప్రయాణం

చౌటుప్పల్: సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు పండుగ ముగియడంతో తిరుగు ప్రయాణం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు బయలుదేరారు. దాంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి గుంటూరు

శనివారం, 17, జనవరి, 2026

గ్రామోత్సవంలో అమరేశ్వరుడు

అమరావతి: సంక్రాంతి నాడు అమరారామంలో అమరేశ్వరునికి ప్రత్యేక పూజలు. స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. కనుమ నాడు ఆలయంలో గోపూజ చేశారు.

పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 2,900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 38.4553 టీఎంసీలు.

కొండపై పర్యావరణ పరిరక్షణ



మంగళగిరి టౌన్: పానకాల లక్ష్మీ నరసింహస్వామి కొండపై పర్యావరణ పరిరక్షణకు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు.

న్యూస్‌రీల్

నరసింహ స్వామి వారి గ్రామోత్సవం

మంగళగిరి టౌన్: సంక్రాంతి వేళ మంగళగిరి పట్టణంలోని వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి గ్రామోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం దేవస్థానం నుంచి బయలుదేరి ఆయా ప్రాంతాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో అర్చక స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో సునీల్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కొండపాటూరులో ప్రత్యేక పూజలు

ప్రత్తిపాడు: కాకుమాను మండలం కొండపాటూరులోని శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో గురువారం ఐక్యరాజ్య సమితిలో భారతదేశ శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన హరీష్‌కు దేవస్థానం చైర్మన్ పొన్నం వీరయ్య చౌదరి, కార్యనిర్వహణ అధికారి జక్కా శ్రీనివాసరావులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు. వెంట కాటూరి మెడికల్ కళాశాల, హాస్పిటల్ అధినేత కాటూరి సుబ్బారావు ఉన్నారు.

క్రెడాయ్ గుంటూరు చాప్టర్ డైరీ ఆవిష్కరణ

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): క్రెడాయ్ గుంటూరు చాప్టర్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ శుక్రవారం ఇన్నర్ రింగ్ రోడ్ లో జరిగింది. ఈ సందర్భంగా క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ మాజీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆవిష్కరిస్తున్న డైరీలో పలు జీవోలు ఉంటాయన్నారు. దాంతోపాటు ప్రభుత్వ బిల్డింగ్ రూల్స్ కు సంబంధించిన వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. గుంటూరు చైర్మన్ ఆరుమళ్ళ సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా క్రెడాయ్ గుంటూరు డైరీ ని ఆవిష్కరిస్తున్నామని చెప్పారు. డైరీ ప్రింటింగ్‌కు సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. గుంటూరు చాప్టర్ అధ్యక్షుడు మామిడి రాము మాట్లాడుతూ గుంటూరు సభ్యులందరూ నేషనల్ క్రెడాయ్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం భవనాలు నిర్మిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మెట్టు సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షులు వి శివ నాగేశ్వరరావు, గోన శివ నాగబాబు, బడే సుబ్బారెడ్డి, ఎం. శంకర్ రాజగోపాల్, పి సాహిత్, మెట్టు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ



తాడేపల్లి రూరల్: యుటీఎఫ్ (ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) మంగళగిరి ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉండవల్లి సెంటర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర రావు మాట్లాడుతూ గంజాయి మహమ్మారి నుంచి భవిష్యత్ తరాలను కాపాడుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి, మత్తు పదార్థాల జోలికి యువత వెళ్లరాదని తల్లిదండ్రులు పిల్లలపై పెంచుకున్న ఆశలను నిరాశపరచవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ తాడేపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి సత్య శివనాగేశ్వరరావు, మంగళగిరి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, చింత శ్రీనివాస రావు, మంగళగిరి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి యు. ఏడుకొండలు, సీఐటీయు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బాబూరావు, దుర్గారావు, మేరి తదితరులు పాల్గొన్నారు.

కడచూపునకు ఖాకీల ఆంక్షలు

- టీడీపీ నేతల చేతిలో హత్యకు గురైన సాల్మన్ భౌతికకాయం తరలింపునకు అడుగడుగునా ఆంక్షలు
- ఎక్కడికక్కడ బారికేడ్లు పెట్టి అడ్డుకున్న పోలీసులు
- తనిఖీల పేరుతో పార్టీ శ్రేణులకు, బంధువులకు ఇబ్బందులు
- సాల్మన్ కోడలు, ఇతర కుటుంబసభ్యులకూ వేధింపులు
- రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, గౌతంరెడ్డి
- వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, గౌతంరెడ్డి, యెనుముల

సాల్మన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు, గౌతంరెడ్డి, యెనుముల

దాచేపల్లి /పిడుగురాళ్ల /పిడుగురాళ్ల రూరల్: టీడీపీ నాయకుల చేతిలో హత్యకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త దళితుడైన మందా సాల్మన్ అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం పూర్తి అయిన తరువాత సాల్మన్ భౌతికకాయాన్ని స్వగ్రామమైన పిన్నెల్లికి తీసుకెళ్లారు. వేలాది మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సాల్మన్‌కు నివాళులు అర్పించారు. జోహార్ సాల్మన్ నినాదాలతో పిన్నెల్లి మారుమ్రోగింది. బంధువులు, కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ శ్రేణుల అశ్రునయనాల మధ్య సాల్మన్ అంత్యక్రియలు జరిగాయి.

బరువెక్కిన హృదయంతో..

సాల్మన్ అంత్యక్రియల్లో గురజాల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి బరువెక్కిన హృదయంతో పాల్గొన్నారు. సాల్మన్ భౌతిక కాయాన్ని చూడగానే కన్నీటి పర్యంతమయ్యారు. పూలదండలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటుగా తామంతా అండగా ఉంటామని కాసు భరోసా ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు పూనూరి గౌతంరెడ్డితో కలిసి సాల్మన్ పాడె మోశారు. అంత్యక్రియలు జరిగే ప్రదేశం వరకు ముందుకుసాగారు. పిన్నెల్లిలో స్వగృహం వద్దకు సాల్మన్ భౌతికకాయం చేరుకున్న తరువాత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సాల్మన్ భార్య కుమారి, కుమారులు మరియదాసు, బిక్షం, కుమార్తెలు జ్యోతి, రాహేలు విలపించిన తీరు చూసి స్థానికులు కూడా కన్నీటి పర్యంతమయ్యారు. 'నాన్న.. మా కోసం లే... నాన్న' అని కుమారులు, కుమార్తెలు గుండెలు పగిలేలా ఏడ్చారు. 'అయ్యా నా కోసం వచ్చి హత్యకు గురయ్యావా' అంటూ భార్య కుమారి విలపించిన తీరు చూపరుల గుండె బరువెక్కెలా చేసింది. కుమారి స్పృహతప్పి పడిపోవటంతో వైద్యసేవలు అందించారు. వినుకొండ, పెదకూరపాడు నియోజకవర్గాల పరిశీలకుడు ఎం. మురళీధర్‌రెడ్డి, సీనియర్ నేత కొమ్మినేని వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ ప్రసాద్, సొసైటీ మాజీ అధ్యక్షుడు చింతపల్లి పెదసైదా, వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే, మాజీ ఎంపీపీ దారం లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ మోషే, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ మహ్మద్ జానీ, నాయకులు మందపాటి రమేష్‌రెడ్డి, చింతపల్లి పెదసైదా, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల వైఖరికి నిరసన

అంతకుముందు సాల్మన్ అంత్యక్రియలకు పోలీసులు శుక్రవారం అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. గుంటూరు జీజీహెచ్‌లో పోస్టుమార్టం పూర్తి చేసిన తరువాత పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లికి సాల్మన్ భౌతికకాయాన్ని తీసుకువచ్చేంత వరకు పోలీసులు అందర్నీ వేధింపులకు గురిచేశారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆంక్షలు విధించారు. పిన్నెల్లి గ్రామంలో సాల్మన్ అంత్యక్రియలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాకుండా నిర్బంధం చేశారు. వచ్చే వారిని అడ్డుకునేందుకు రోడ్లపై మకాం వేశారు. తనిఖీ పేరుతో అడ్డుకుని, ఆధార్ కార్డు ఉండాలంటూ వేధించారు. పిన్నెల్లి గ్రామం నిర్మానుష్యంగా మారింది. దుకాణాలను పోలీసులు మూసివేయించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఆంక్షలు విధించారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, దాచేపల్లి సీఐ పొన్నూరి భాస్కర్ ప్రాద్బలంతోనే సాల్మన్‌ని టీడీపీ నాయకులు హత్య చేశారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. పిన్నెల్లి వెళ్లే ప్రతి మార్గంలో తెల్లవారుజాము నుంచే తనిఖీలు చేశారు. గురజాల, సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని వందలాది పోలీసులు అన్ని మార్గాలను నిర్బంధం చేశారు. అద్దంకి–నార్కెట్‌పల్లి హైవే నుంచి పిన్నెల్లికి వెళ్లే రెండు ప్రధాన రోడ్లపై పోలీసులు బారికేడ్లు పెట్టారు. గురజాల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు పూనూరు గౌతంరెడ్డి, వినుకొండ, పెదకూరపాడు నియోజకవర్గాల పరిశీలకులు యెనుముల మురళీధర్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులతో గుంటూరు నుంచి సాల్మన్ భౌతికకాయంతో బయలుదేరి మాచవరం మండలంకు చేరుకున్నారు. పోలీసులు అంబులెన్స్‌తో పాటుగా ఐదు కార్లు వెళ్లాలని హుకుం జారీ చేశారు. దీంతో అందరూ రోడ్డుపైనే బైఠాయించారు. తప్పనిసరి పరిస్థితుల్లో వారిని వెళ్లనిచ్చారు. డ్రోన్ కెమెరాలతో అంత్యక్రియలను పోలీసులు చిత్రీకరించారు. తుమ్మలచెరువు, కామేపల్లి వైపు నుంచి వచ్చిన వారిని పోలీసులు అటు ఇటు తిప్పుతూనే ఉన్నారని బంధువులు, స్నేహితులు వాపోయారు. చివరిచూపునకు కూడా నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

చంటిబిడ్డతో నిలబెట్టారు

అంత్యక్రియల్లో పాల్గొనేందుకు చెన్నయపాలెం నుంచి మా అమ్మతో కలిసి నా 42 రోజుల బిడ్డతో వచ్చాను. పిన్నెల్లిలోకి వచ్చిన తరువాత పోలీసులు ఆపి ఆధార్‌కార్డు అడిగితే చూపించాను. ఎంత మొర పెట్టుకున్నా చంటి బిడ్డతో గంటన్నర సేపు నిలబెట్టి ఇబ్బందులు పెట్టారు. వాగ్వివాదం పెట్టుకుంటే నన్ను పంపించారు.

– మందా మరియమ్మ, సాల్మన్ పెద్ద కోడలు

బతిమిలాడితే పంపించారు

నా మరిది అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చాను. పిన్నెల్లి వద్ద పోలీసులు ఆపి ఆధార్ కార్డు చూపించమన్నారు. ఎంత చెప్పినా పోలీసులు పంపించలేదు. ఎక్కిఎక్కి ఏడ్చి దండాలు పెట్టాను. అయినా కనికరించలేదు. ఏం పాపం చేశామని ఏడ్చి ప్రాధేయపడితే పిన్నెల్లికి పంపించారు. ఇంత దారుణమైన పరిస్థితులు ఎన్నడూ చూడలేదు.

– మందా మల్లేశ్వరి, సాల్మన్ వదిన

ఆతిథ్యంలో తగ్గేది లేదండి

గోదావరి జిల్లా అల్లుడికి 158 రకాల వంటలతో విందు భోజనం

విందు భోజనంలో శ్రీదత్త, మౌనిక. పక్కన మురళీకృష్ణ దంపతులు

తెనాలి: ఉభయ గోదావరి జిల్లాల్లో పండుగలకు వచ్చిన అల్లుళ్లకు అత్తవారింట అతిథి మర్యాదలకు లోటుండదు...రకరకాల పిండి వంటలతో భారీస్థాయిలో విందు భోజనాలు పెడుతుంటారు. ఒక్కోసారి ఆహార పదార్థల సంఖ్య వందల్లో ఉంటూ ఆశ్చర్యపరుస్తుంది. గోదావరి జిల్లాకు చెందిన అల్లుడు గుంటూరు జిల్లా తెనాలిలోని అత్తారింటికి వస్తే మర్యాదలు ఆస్థాయిలోనే ఉండాలి కదా..అనుకున్నారు కామోసు! తెనాలి చెంచుపేటలోని శ్రీవేంకటేశ్వర గ్యాస్ కంపెనీ నిర్వాహకులు వందనపు మురళీకృష్ణ దంపతులు తమ అల్లుడు శ్రీదత్తకు సంక్రాంతి పర్వదినం రోజున 158 రకాలతో విందు భోజనం పెట్టారు. మురళీకృష్ణ కుమార్తె మౌనికకు, రాజమండ్రి యువకుడు శ్రీదత్తకు గత ఏడాది వైభవంగా వివాహం జరిగింది. వివాహం తర్వాత వచ్చిన పెద్ద పండగ సంక్రాంతికి అల్లుడిని ఆహ్వానించారు. గోదావరి జిల్లా నివాసి అయిన అల్లుడికి ఆస్థాయి మర్యాద చేయాలనే భారీ విందు ఇచ్చారు. ఈ విందును గురించి పట్టణవాసులు ఆసక్తిగా చర్చించుకున్నారు.

కొత్త అల్లుడికి 145 రకాలతో విందు భోజనం

విందు భోజనం చేస్తున్న సుదీష్‌కుమార్, పక్కన భార్య నిఖిత

తెనాలి: సంక్రాంతి పండుగకు కొత్త అల్లుళ్లకు ఇచ్చే మర్యాదల్లో తెనాలి వాసులు గోదావరి జిల్లాలతో పోటీ పడుతున్నారు. ఆయా జిల్లాల సంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు. పట్టణానికి చెందిన బదరీ బేకరీ నిర్వాహకుడు కనిగిచర్ల రమాకాంత్, సంక్రాంతి రోజున ఆహ్వానించుకున్న అల్లుడు సుదీష్‌కుమార్‌కు 145 రకాల వంటకాలతో విందు భోజనం వడ్డించారు. రమాకాంత్ కుమార్తె భవ్య నిఖిత, నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన సుదీష్‌కుమార్‌కు గత ఆగస్టు 13న వివాహమైంది. పెళ్లయ్యాక వచ్చిన తొలి సంక్రాంతికి కుమార్తెను, అల్లుడిని రమాకాంత్‌ను ఆహ్వానించారు. పట్టణ నందులపేటలోని తన నివాసంలో పిండివంటలు, కమ్మని భోజనంతో అల్లుడికి ఘనమైన విందు ఇచ్చారు. తమ ప్రేమను చాటారు.

దూరవిద్యలో అవినీతి దందా

- అక్రమంగా రూ.లక్షలు వసూలు చేస్తున్న సిబ్బంది
- నిబంధనలు పక్కన పెట్టి అడ్డగోలుగా వ్యవహారాలు
- నానాటికీ మసకబారుతున్న ఏఎన్‌యూ ప్రతిష్ట

పరీక్ష కేంద్రాల పేరుతో నగదు దండుకోవాలన్నా... పీసీసీల పేరుతో సొమ్ము స్వాహా చేయాలన్నా దూరవిద్యలో కొందరు నాన్ టీచింగ్ సిబ్బందికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు సదరు సిబ్బందిని ప్రసన్నం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హోటల్‌కు వచ్చి ముడుపులు ఇచ్చుకోవాలని సిబ్బంది చెబుతున్న తీరు వివాదాస్పదంగా మారింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ దుస్థితి నెలకొంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

మంగళగిరి టౌన్: దూరవిద్య కేంద్రంలో కొందరు నాన్ టీచింగ్ ఉద్యోగులు షాడో అధికారులుగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారి తన జేబులో మనిషి అని, ఎంపీ బంధువునని, ఒక అధికారికి అత్యంత సన్నిహితుడినని ఓ ఉద్యోగి బెదిరిస్తూ బేరసారాలు చేస్తున్నట్లు సమాచారం. మహిళా ఉద్యోగి ఒకరు కూడా దూరవిద్య కేంద్రంలో సర్వం తానే అన్నట్లు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. సైన్స్ కళాశాలకు చెందిన ఒక అతిథి అధ్యాపకుడు కూడా ఒక అధికారి మనిషినని, స్కాలర్‌ను అంటూ బెదిరిస్తున్నారు. పరీక్ష కేంద్రాల కేటాయింపు, పీసీసీల వసూళ్లు, బఫర్ల అమ్మకాలు, పరిశీలకులకు కమీషన్ల ప్రాతిపదికన నియమించడంలో వీరే కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

అడ్డగోలుగా దోపిడీ

దూరవిద్యలో కొందరు నాన్‌టీచింగ్ ఉద్యోగుల అవినీతికి అడ్డే లేకుండా పోయింది. గతంలో సస్పెండ్ అయ్యి, పోలీసు విచారణ ఎదుర్కొన్న ఒక ఉద్యోగి దూరవిద్య అవినీతిలో కీలక వ్యక్తిగా మారినట్లు సమాచారం. ఇటీవల ఒక ఉన్నతాధికారికి సన్మానం పేరిట వివిధ సెంటర్ల నుంచి ఖర్చు పేరుతో రూ.లక్షలు వసూలు చేసినట్లు వెలుగులోకి రావడం, ఇతనిపై అధికార పార్టీలోని ఒక వర్గం శాసనసభ్యునికి ఫిర్యాదు అందినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వర్సిటీలోని ఒక బీసీ వర్గానికి చెందిన ఉద్యోగి కూడా తనను కులం పేరుతో దూషించారంటూ పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన దూరవిద్య పరీక్షల్లో సైన్స్ కళాశాలకు చెందిన ఒక అతిథి అధ్యాపకుడు చీరాల, బాపట్లలో స్టడీ సెంటర్లలో బినామీగా వ్యవహరించినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ఈ వ్యక్తి నకిలీ రిలీవింగ్ ఇప్పించిన స్కాలర్‌కు రాయలసీమలో దేహశుద్ధి చేశారనే ఆరోపణలు ఉన్నాయి. వర్సిటీలోనే ఒక హాస్టల్ కేంద్రంగా ఈ దందా సాగిస్తున్నట్లు సమాచారం. సైన్సు కళాశాలలో గత వీసీ హయాంలో జీతాల పెంపుదల చేయించుకున్న ఒక అతిథి అధ్యాపకుడు... తూర్పు గోదావరి, ఉత్తరాంధ్రలో ఒక సెంటర్‌లో గత పరీక్షల్లో పరిశీలకుడిగా వెళ్లి రూ. 11 లక్షలు వసూలు చేసినట్లు కొంతమంది ఆరోపిస్తున్నారు.

సమావేశం ఏర్పాటు.....

ఈ నెల 20వ తేదీ నుంచి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య పరీక్షలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో దూరవిద్య కేంద్రం డైరెక్టర్ వంకాయలపాటి వెంకటేశ్వరరావు, పరీక్షల కో ఆర్డినేటర్ రామచంద్రన్‌లు సోమవారం పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లకు వర్సిటీలో సమావేశం నిర్వహించారు. గతంలో అవకతవకలు జరిగిన పరీక్ష కేంద్రాలనే కొనసాగిస్తారా? లేదంటే మారుస్తారా? అనేది వేచి చూడాలి. ఈ విషయమై వివరణ కోరేందుకు పరీక్షల కో ఆర్డినేటర్ రామచంద్రన్‌కు ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

సంఘాల వారూ పరిశీలకులే...

దూరవిద్య కేంద్రంలో అక్రమాల వెలుగు చూడకుండా ఉండడానికి కొన్ని విద్యార్థి సంఘాల నాయకులకు తాయిలాలు ఇస్తున్నట్లు తెలిసింది. కొందరు నాన్ టీచింగ్ సిబ్బందికి, వారి బంధువులకు విధులు కేటాయిస్తూ పరీక్షల నిబంధనలకు పాతర వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనుబంధ కళాశాలల అధ్యాపకులంటూ రాజకీయ నిరుద్యోగులకు రూ.లక్షలు వచ్చేలా కేంద్రాలను కేటాయిస్తున్నారు. దూరవిద్యలో తిష్టవేసిన ఒక అవినీతి బాబు, ఒక సైన్స్ అతిథి అధ్యాపకుడు కమీషన్లు తీసుకుని పరిశీలకుల నియామకంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. తాజాగా ఓ ఉన్నతాధికారి పరీక్ష కేంద్రాల విధులు తానే దగ్గరుండి పరిశీలించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ నెలలో జరిగే పరీక్షల్లోనైనా పారదర్శకత వస్తే బాగుంటుందని పలువురు ఆశిస్తున్నారు. మరోవైపు డిగ్రీ దూరవిద్యకు సంబంధించి మూడో, ఐదో సెమిస్టర్‌కు సంబంధించి హాల్‌టిక్కెట్‌లు విడుదల చేశారు. వర్సిటీ దూరవిద్య వెబ్‌సైట్ నుంచి వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

వైభవంగా శ్రీవారి తెప్పోత్సవం

పడవలో స్వామివార్ల తెప్పోత్సవం

స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులు

తెనాలి: స్థానిక వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తెప్పోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సంక్రాంతి రోజైన గురువారం సాయంత్రం స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఆలయం వద్ద నుంచి ఊరేగింపుగా తీసుకు వచ్చారు. ముత్యంశెట్టిపాలెం వంతెన వద్ద నిజాంపట్నం కాల్వలో విద్యుత్ దీపాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహన పడవలో వేడుక జరిగింది. ఆలయ సహాయ కమిషనర్ అనుపమ పర్యవేక్షణలో అర్చకులు సత్యానారాయణ గౌతమ్, అళహరి రవికుమార్‌లు పూజలు చేశారు.

క్లుప్తంగా

సచ్చిదానంద ఆశ్రమంలో సంక్రాంతి వేడుకలు

తెనాలి రూరల్: మండలంలోని పెదరావూరు గ్రామంలో గల శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ రోజైన గురువారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం సూర్య హోమం, యజుర్వేద పారాయణం, చక్ర పూజ, ధాన్యలక్ష్మి పూజ, లక్ష రుద్రాక్ష అర్చన, కూష్మాండ దానం, మహా హారతి నిర్వహించారు. సాయంత్రం దివ్య నామ సంకీర్తన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. శుక్రవారం కనుమ పండుగ సందర్భంగా నారాయణ హోమం, యజుర్వేద పారాయణం, శ్రీనివాస కళ్యాణం, దివ్య నామ సంక్రీన, మంగళ హారతి వైభవంగా నిర్వహించారు. పండుగ వేడుకల సందర్భంగా స్వామీజీ అనుగ్రహ భాషణ చేశారు.

బంగారం చోరీ కేసులో అరెస్ట్

కేజీఎఫ్ : కర్ణాటకలోని కోలారు జిల్లా బంగారుపేట పట్టణంలోని నగల దుకాణంలో 2025 ఆగస్టు 4న జరిగిన దోపిడీ కేసును బంగారుపేట పోలీసులు ఛేదించారు. నిందితుడిని ఏపీలోని గుంటూరు జిల్లా కొరిటెపాడు, చైతన్యపుర నివాసి రాయపాటి వెంకన్న (49)గా గుర్తించారు. ఇతను పలమనేరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో చిత్తూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నట్లు తెలుసుకొని బంగారుపేట పోలీసులు వెళ్లి అతన్ని బాడీ వారెంట్‌పై కోలారుకు తీసుకువచ్చి విచారణ చేపట్టారు. అతను ఇచ్చిన సమాచారంతో రూ. 1.05 కోట్ల విలువైన 879 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్య

తెనాలిరూరల్: రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తెనాలిలో శుక్రవారం జరిగింది. మండలంలోని సోమసుందరపాలెం గ్రామానికి చెందిన మల్లోలు ఏడుకొండలు(65) తెనాలిలోని యడ్లలింగయ్య కాలనీ రైల్వే గేటు వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని తెనాలి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ ఎల్. సరస్వతి తెలిపారు.

కలెక్టరేట్‌లో సాహితీవేత్త త్రిపురనేనికి నివాళులు

నరసరావుపేట: పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రముఖ సాహితీవేత్త, మహిళా పక్షపాతి త్రిపురనేని రామస్వామి చౌదరికి ఘనంగా నివాళులు అర్పించారు. త్రిపురనేని జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ఆదేశాల మేరకు రెవెన్యూ, పర్యాటక శాఖల ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలు చల్లి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రామస్వామి సాహిత్యాలు, స్వాతంత్ర్య ఉద్యమం మీద ప్రభావం, మహిళల పట్ల గౌరవభావం, కుల వివక్ష, అంటరానితనం, అందవిశ్వాసాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన ఉద్యమాలు, చేసిన పోరాటాల గురించి తలుచుకున్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ: వ్యక్తి మృతి

చెరుకుపల్లి: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ఓ వ్యక్తి ప్రాణాలు గాలిలో కలిసిపోయిన ఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం చందోలు నుంచి పిట్లవానిపాలెం వెళ్లే రహదారిలో రాంబొట్ల పాలెం పంచాయతీ పరిధిలో గురువారం ఒంటి గంట సమయంలో నిజాంపట్నం గ్రామానికి చెందిన ఏమినేని రామకృష్ణ(42) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నిజాంపట్నం వెళుతుండగా అదే మార్గంలో చందోలు గ్రామానికి చెందిన కంకణాల శ్రీను అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై ఎదురుగా వచ్చి రామకృష్ణ వాహనాన్ని ఢీ కొనటంతో తీవ్ర గాయాలైన రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై టి.అనిల్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని రేపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నృసింహుని ఆలయంలో సంక్రాంతి శోభ

రాజ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లో వేచివున్న భక్తులు

ఆలయంలో గోపూజ

పోటెత్తిన భక్తులు

మంగళగిరి టౌన్: మంగళగిరిలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురు, శుక్రవారాల్లో సంక్రాంతి పండుగ శోభ సంతరించుకుంది. భక్తులు స్వామిని దర్శించుకునేందుకు పోటెత్తారు. ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నృసింహస్వామిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి దర్శనానంతరం రాజ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన గంగిరెద్దుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు గంగిరెద్దులకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికి కె. సునీల్ కుమార్ ప్రత్యేక ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో పారువేట ఉత్సవం.. ఘనంగా గోపూజ

మంగళగిరి టౌన్ : మంగళగిరి పట్టణంలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట ఉత్సవం శుక్రవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో గోపూజ చేశారు. గోపూజ అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయం నుంచి స్వామి వారి పారువేట ఉత్సవం ప్రారంభమయ్యింది. స్వామివారితో గిరి ప్రదక్షిణ చేశారు. గిరి ప్రదక్షిణ ఆలయం నుంచి ప్రారంభమై గౌతమ బుద్ధ రోడ్, ఎయిమ్స్ హాస్పిటల్ మీదుగా స్వామివారి కొండముచ్చు సాగి నాలుగుకాళ్ల మండపం మీదుగా తెనాలి రోడ్డు, వడ్లపూడి సెంటర్, మిద్దె సెంటర్ మీదుగా తిరిగి దేవస్థానం వద్దకు చేరుకుంది. ఆయా ప్రాంతాల్లో పారువేట ఉత్సవంలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికి కె. సునీల్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించి పారువేట ఉత్సవంలో పాల్గొన్నారు.

స్వామి, అమ్మవార్ల వస్త్రాలు వేలం

మంగళగిరి టౌన్ : మంగళగిరి పట్టణంలో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో రెండు రోజుల పాటు అధికారులు భక్తులు సమర్పించిన వస్త్రాలకు బహిరంగ వేలం నిర్వహించారు. బుధ, గురు వారాల్లో జరిగిన వేలం పాటలో సుమారు వెయ్యిమందికిపైగా భక్తులు పాల్గొన్నారు. సుమారు 200 వస్త్రాలను విక్రయించగా మొదటి రోజు రూ. 25,800లు, రెండవ రోజు రూ. 27,200లు మొత్తం రూ. 53,000లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. సునీల్ కుమార్ శుక్రవారం తెలియజేశారు.

'మాల్యవంతం' బొమ్మల కొలువు

మంగళగిరి టౌన్: మంగళాద్రి దివ్యక్షేత్రంలో వంశపారంపర్యంగా మాల్యవంతం వంశీకులు మంగళాద్రి పురోహితులైన శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి వార్ల పాదసేవ, అర్చనలతో తరిస్తోంది. ప్రస్తుతం 7వ తరంలో మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్ల దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా స్వామి వారి సేవలో ఉన్నారు. మాల్యవంతం వంశీకులు 100 సంవత్సరాలకు పైగా సంక్రాంతి సందర్భంగా తమ నివాసాల్లో బొమ్మలకొలువు ఏర్పాటు చేయడం విశేషం. ప్రధానంగా సంక్రాంతి సందర్భంగా చిన్నారులకు ఉత్తరాయణ పుణ్యకాలంలో ముత్తయిదువులచే భోగిపళ్లు పోసి ఆశీర్వదనాలు అందించడం ఆనవాయితీ. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు నివాసంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. దశావతారాలు, జంతువుల అవతారాలు వంటి విశేషమైన బొమ్మలను చూడముచ్చటగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ బొమ్మల కొలువు ఏర్పాటు ద్వారా తరతరానికి మన ఆచార, వ్యవహారాలు, వాటి విశిష్టతను తెలియజేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. బొమ్మల కొలువును వీక్షించేందుకు బంధుమిత్రులతో పాటు సమీప మంగళగిరి వాసులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో విచ్చేశారు. వీక్షించేందుకు విచ్చేసిన ముత్తయిదువులకు మాల్యవంతం కుటుంబ సభ్యులు పసుపు, కుంకుమలు అందించి మిఠాయిలు పంచిపెట్టారు.

మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు నివాసంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు

కొత్త అల్లుడికి 'సంక్రాంతి' మర్యాద

ప్రత్తిపాడు: తెలుగు సంస్కృతిలో కొత్త అల్లుళ్లకు సంక్రాంతి పండుగకు ఉన్న అనుబంధం విడదీయలేనిది. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో అల్లుడికి ఘనమైన మర్యాదలు చేస్తుంటారు. ఇప్పుడు ఆ సంప్రదాయం గుంటూరు జిల్లాలోనూ కనిపించింది. ప్రత్తిపాడుకు చెందిన అరవపల్లి నాగేశ్వరరావు రేణుక దంపతులు తమ కుమార్తె సరయును రెండు నెలల కిందట పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన ప్రణీత్‌కు ఇచ్చి వివాహం చేశారు. వివాహానంతరం అల్లుడు ప్రణీత్ తమ ఇంటికి తొలి సంక్రాంతికి వచ్చిన నేపథ్యంలో మరిచిపోలేని విందు ఇచ్చారు. ఏకంగా 75 రకాలకు కు పైగా సంప్రదాయ వంటకాలతో అల్లుడిని ముంచెత్తారు. సరయు తల్లి రేణుక గోదావరి జిల్లాకు చెందిన మహిళ కావడంతో తన అల్లుడికి తమ ప్రాంతం మర్యాద చేశారు.

అత్తమామలు ఇచ్చిన ఆతిథ్యం స్వీకరిస్తున్న అల్లుడు

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మంటలు

- వివిధ కేసుల్లో ఉన్న 12 బైక్‌లు దగ్ధం
- వారధి వద్ద ఉన్న స్టేషన్‌లో ఘటన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారి మధ్యలో కనకదుర్గ వారధి వద్ద ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఒక్కసారిగా శుక్రవారం మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో వివిధ కేసుల్లో వున్న 12 ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధం కాగా, ఒక ద్విచక్ర వాహనం పాక్షికంగా దగ్ధమయింది. ఉదయం 11 గంటల సమయంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వెనుకభాగంలో ఎండిపోయిన గడ్డి ఉన్న ప్రాంతంలో ఈ మంటలు చెలరేగాయి. జాతీయ రహదారికి సంబంధించిన విద్యుత్‌లైట్లు ఆపరేట్ చేసేందుకు విద్యుత్‌వైర్లు ఉన్నాయి. కనకదుర్గ వారధి వద్ద ఈ పోలీస్‌స్టేషన్ ఆవరణ ప్రహరీ అడ్డులేకుండా, జాతీయ రహదారి సేఫ్టీ గ్రిల్స్ మాత్రమే ఉన్నాయి. ఎవరైనా పొరపాటున సిగరెట్ తాగి విసిరివేస్తే మంటలు చెలరేగాయా? లేదా అక్కడ వున్న విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయా అనే విషయాన్ని పోలీసులు నిర్ధారించలేకపోతున్నారు. అదే సమయంలో పారిశుద్ధ్య కార్మికులు అక్కడ ఉండడంతో వారిని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ద్విచక్రవాహనాలకు ఉన్న టైర్లు, సీట్లు, పెట్రోల్ ట్యాంకులు తగలబడి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో సిబ్బంది అక్కడే ఉన్న వాటర్ పాండ్‌లో నుంచి బకెట్‌లలో నీళ్లు తీసుకువచ్చి మంటలను అదుపుచేశారు. జరిగిన సంఘటనపై ట్రాఫిక్ పోలీసులు, తాడేపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

దగ్ధమైన ద్విచక్ర వాహనాలు

రక్షకుడే 'శిక్ష'కుడయ్యాడు

చిలకలూరిపేట టౌన్: అతనో పోలీస్ అధికారి.. రోడ్డు నిబంధనల గురించి అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత గల వ్యక్తి. ఆయనే నిద్రమత్తులో వాహనం నడిపి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారు. సంక్రాంతి పండుగ పూట చిలకలూరిపేట మార్గంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రకాశం జిల్లా ఉప్పుమాగులూరుకు చెందిన దండా వీరయ్య (63) పాల వ్యాపారి. ఎప్పటిలా పండుగ రోజు ఉదయం తన బైక్‌పై పాల క్యాన్లతో చిలకలూరిపేట బయలుదేరారు. ఉదయం 7:30 గంటల సమయంలో పోతవరం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోకి రాగానే, అదే మార్గంలో వెనుకగా అతివేగంతో వస్తున్న ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐ చౌడయ్య కారు అదుపు తప్పి రెండు బైక్‌లను బలంగా ఢీకొట్టింది.

ఘటనా స్థలిలో భీతావహ దృశ్యం

ఈ ప్రమాద ధాటికి రెండు బైక్‌లతో పాటు కారు ముందుభాగం దెబ్బతిన్నది. పాల క్యాన్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడి నేలపాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఎస్‌ఐ చౌడయ్య కిందకు దిగి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, తీవ్రంగా గాయపడిన వీరయ్య మార్గమధ్యలోనే ప్రాణాలు విడిచారు. రెండో బైక్‌పై అదేమార్గంలో ప్రయాణిస్తున్న మద్దిరా వాసి మస్తాన్‌వలికి గాయాలయ్యాయి.

నిద్రమత్తే కొంపముంచింది..

రక్షణ కల్పించాల్సిన పోలీసు ఈ ప్రమాదానికి కారకులు కావడంతో సర్వత్రా చర్చనీయాంశమైంది. ఎస్‌ఐ నిద్రమత్తులో ఉండటం వల్లే కారుపై నియంత్రణ కోల్పోయారని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతుడి కుమారుడు నరేంద్ర ఇచ్చిన ఫిర్యాదుతో రూరల్ ఎస్‌ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు. పండుగ పూట ఇంట్లో వెలుగులు నింపాల్సిన తండ్రి, రోడ్డు ప్రమాదంలో విగతజీవిగా మారడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.

ఎడ్ల పందేలు చూసేందుకు వెళ్తూ అనంత లోకాలకు..

బైక్‌లు ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి

మృతుడు జి.వేణుగోపాలకృష్ణ (ఫైల్)

చిలకలూరిపేటటౌన్: వినోదం కోసం వెళ్తున్న ఆ ప్రయాణం విషాదాంతమైంది. ఎడ్ల పందేల సందడిని చూడాలన్న కుతూహలం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కొత్తగా నిర్మిస్తున్న జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామానికి చెందిన గాంధ్రు వేణుగోపాల కృష్ణ ప్రస్తుతం చిలకలూరిపేట పట్టణంలోని పండరీపురంలో నివసిస్తున్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా అన్నంబోట్లవారిపాలెంలో జరుగుతున్న ఎడ్ల పందేలను చూసేందుకు ఆయన శనివారం తన బుల్లెట్‌పై బయలుదేరారు. పసుమర్రు గ్రామ పరిధిలోని లక్ష్మి లలిత కోల్డ్ స్టోరేజ్ సమీపానికి చేరుకోగానే, ఎదురుగా అన్నంబోట్లవారిపాలెం వైపు నుంచి వస్తున్న బైక్ వేగంగా వచ్చి బుల్లెట్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో వేణుగోపాలకృష్ణ(48) రోడ్డుపై పడిపోగా, తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న చిలకలూరిపేట రూరల్ ఎస్‌ఐ జి.అనిల్ కుమార్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య దీప్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పండుగ పూట ఇంట యజమాని మృతి చెందడంతో పండరీపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

అవమాన భారంతో పురుగు మందు తాగి వ్యక్తి మృతి

బొల్లాపల్లి : బంగారం చోరీ విషయంలో ప్రశ్నించడంతో, అవమానంతో పురుగు మందు తాగి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో జరిగింది. బండ్ల మోటు ఎస్సై సయ్యద్ సమీర్ బాషా శుక్రవారం వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన ఇ.లింగారెడ్డి (47) పురుగు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామంలోని ఒకరి ఇంట్లో బంగారం చోరికి గురైంది. బంగారం యజమాని అనుమానం తో పాటు మృతుని కుటుంబ సభ్యులు నిలదీయడటంతో అవమానంతో పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స కోసం తరలించ గా బొల్లాపల్లి పి హెచ్ సీ లో ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మీ, ఇరువురు సంతానం ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పజెప్పారని ఎస్సై తెలిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి వృషభ రాజాల బండలాగుడు ప్రదర్శనలు

రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజాల బండలాగుడు ప్రదర్శనలో విజేతగా నిలిచిన ఎంకేఎం బుల్స్

రెండు పళ్ల విభాగంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీఎస్టీ డెప్యూటీ కమిషనర్ రవీంద్రబాబు దంపతులు

ఘంటసాల: ఒంగోలు జాతి వృషభాల సంరక్షణకు ఘంటసాల గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వృషభ రాజాల ప్రదర్శన ఆదర్శంగా నిలుస్తుందని ఎన్నారై గొర్రెపాటి రంగనాథబాబు అన్నారు. మన ఊరు మన సంక్రాంతి సంబరాల్లో భాగంగా డాక్టర్ గొర్రెపాటి నవనీతకృష్ణ మెమోరియల్ వారి ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతల సహకారంతో నిర్వహించిన మూడు రోజుల రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజాల బండలాగుడు ప్రదర్శనలు శుక్రవారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యూ కేటగిరి, రెండు పళ్ల విభాగం బండలాగుడు ప్రదర్శనలను ఎన్నారై రంగనాథబాబు, మూల్పూరి వెంకట్రావు, ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు, టీడీపీ నేత బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, పలువురు ప్రముఖులు పోటీలను ప్రారంభించి ప్రసంగించగా నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు.

న్యూ కేటగిరి విభాగం విజేత ఎంకేఎం బుల్స్..

గురువారం జరిగిన న్యూ కేటగిరి విభాగంలో విజయవాడ – ఘంటసాలకు చెందిన ఎంకేఎం బుల్స్ అధినేత మేకా కృష్ణ మోహన్ ఎడ్ల జత మొదటిస్థానం సాధించగా, గుంటూరు జిల్లా కొండవాలవారిపాలెంకు చెందిన జీపీ చౌదరి బుల్స్ గూడవల్లి లక్ష్మీదీక్షిత చౌదరి జత రెండో స్థానం, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరుకు చెందిన పోతిన లక్ష్మీత్ చౌదరి జత మూడో స్థానం సాధించాయి. నాల్గవ స్థానంలో గుంటూరు జిల్లా తోటపాలెంకు చెందిన రామినేని రత్తయ్య చౌదరి జత, ఐదో స్థానంలో కృష్ణాజిల్లా కళ్లంవారిపాలెంకు చెందిన బదిగం సుబ్బారెడ్డి జత, 6వ స్థానం సుఖవాసి సతీష్ బాబు జత, 7, 8 స్థానాల్లో కృష్ణాజిల్లా చినపులిపాకకు చెందిన ఆర్‌వీఎస్ బుల్స్ నిలిచాయి.

రెండు పళ్ల విజేత ఆర్కే బుల్స్ జత..

శుక్రవారం సాయంత్రం జరిగిన రెండు పళ్ల విభాగంలో బాపట్లజిల్లా వేటపాలెంకు చెందిన అత్తోట శిరీషా చౌదరి, శివకృష్ణ చౌదరి జత విజేతగా నిలవగా, కృష్ణాజిల్లా అయినపూడికు చెందిన మేడిశెట్టి వెంకటేశ్వరరావు జత, కొల్లిపరకు చెందిన ఆరేపల్లి ముక్తేశ్వరరావు జత ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. బాపట్ల జిల్లా క్రాపకు చెందిన టీఎస్ఆర్ బుల్స్ తలశిల రవితేజ, సాయితేజల జత నాల్గవస్థానం, ఘంటసాల గ్రామానికి చెందిన వీవీఆర్ బుల్స్ వేమూరి చిన్మయి ఎడ్ల జత, వల్లూరిపాలెంకు చెందిన చెన్నుపాటి నాగేంద్రం జత తర్వాత స్థానాల్లో నిలిచాయి. విజేతలైన వృషభాల యజమానులకు జీఎస్టీ డెప్యూటీ కమిషనర్ గొర్రెపాటి రవీంద్ర బాబు, రాధిక దంపతుల చేతుల మీదుగా నగదు బహుమతులను అందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

■ సంక్రాంతి స్పెషల్ డిస్కౌంట్‌తో నల్లపాడు రోడ్ సాయిభార్గవి కన్‌స్ట్రక్షన్ మధు ఎస్టేట్ 2BHK ఫ్లాట్స్ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్లు అమ్మకానికి కలవు. 9849851331, 7989958789

PLOT FOR SALE

■ సంక్రాంతి బంపర్ ఆఫర్! ఇంటి స్థలాలు, 111చ.గ కేవలం 1లక్ష రూపాయలు మాత్రమే. ఇండ్లకు అతి దగ్గరలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్రదేశం. ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. 8886899212, 9398875236

SERVICES

CHANGE OF NAME

■ I, Hitherto Known As Mekala Rajasekhar Reddy S/o Mekala Venkata Reddy R/o At 4-75, Maseed Veedhi, Karampudi Mandal, Miryala, Dist: Guntur, Andhra Pradesh- 522415, Have Changed My Name And Shall Hereafter Be Known As Mekala Rajasekhar For All Future Purposes

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

WANTED

■ మేడికొండూరులోని మా CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ ఉద్యోగస్తులు, గృహిణులు, LIC ఏజెంట్స్ & ఫ్రెషర్స్ కావలెను. మంచి కమిషన్ ఇవ్వబడును. 8885556620

■ ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ. వ:18-28 సం॥లోపు ✆ 9133444985 / 89

■ AGM / RM / BM కావలెను. P.G., వివిధ రంగాలలో 10సం॥ అనుభవం, 45సం॥ల లోపు వారు గుంటూరులో పని చేయుటకు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

■ గుంటూరు జిన్నాటవర్ సెంటర్ రామా ఎంటర్ ప్రైజెస్ నందు పనిచేయుటకు 2సం॥ సేల్స్ అనుభవం కలిగిన లేడీ కావలెను. అర్హత: ఇంటర్ టైం: 8-9.30, జీతం: 10వేలు. ఉదయం 8 – 9లోపు సంప్ర॥ 9441665758

గుంటూరు
7075167663
7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశదంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

వైఎస్సార్‌ సీపీ సంస్థాగత కమిటీ నిర్మాణంపై సమావేశం నేడు

మంగళగిరి టౌన్‌: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌ సీపీ అధ్యక్షులు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పార్టీ సంస్థాగత కమిటీ నిర్మాణంపై సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మంగళగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు ఆత్మకూరులోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర టాస్క్‌ఫోర్స్‌ సభ్యులు టీజేఆర్‌ సుధాకర్‌ బాబు, పార్లమెంట్‌ పరిశీలకులు పోతిన వెంకట మహేష్‌, మాజీ పార్లమెంట్‌ సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్‌ చిల్లపల్లి మోహనరావు విచ్చేయనున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఎస్‌ఆర్‌ఎం ప్రతిభ

మంగళగిరి టౌన్‌: ఆల్‌ ఇండియా అథ్లెటిక్స్‌లో ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ విద్యార్థులకు ప్రతిభ చాటారు. వర్సిటీ స్పోర్ట్స్‌ అసిస్టెంట్‌ డైరెక్టర్‌ సుస్మిత సింగ్‌ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు మంగళూరు రాజీవ్‌గాంధీ హెల్త్‌ యూనివర్సిటీలో జరిగిన 85వ ఆల్‌ ఇండియా ఇంటర్‌ యూనివర్సిటీ అథ్లెటిక్‌ చాంపియన్‌ షిప్‌ పోటీల్లో తమ వర్సిటీ విద్యార్థులు ఆదిత్య, అనామిక, ముబాసిన మొహమ్మద్‌ పాల్గొని మూడు బంగారు పతకాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. క్రీడాకారుడు ఆదిత్య జావలిన్‌త్రో, క్రీడాకారిణి అనామిక హెప్టాథాన్‌, క్రీడాకారిణి ముబాసిన మొహమ్మద్‌ లాంగ్‌ జంప్‌లో ప్రథమ స్థానాల్లో నిలిచి బంగారు పతకాలు సొంతం చేసుకున్నట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అఖిల భారత ఇంటర్‌ యూనివర్సిటీ అథ్లెటిక్స్‌లో తొలిసారి బంగారు పతకాలు సాధించిన ముగ్గురు విద్యార్థులను యూనివర్సిటీ ప్రెసిడెంట్‌ డాక్టర్‌ సత్యనారాయణన్‌, వైస్‌ చాన్సలర్‌ ప్రొఫెసర్‌ సతీష్‌కుమార్‌, రిజిస్ట్రార్‌ డాక్టర్‌ ప్రేమ్‌ కుమార్‌ అభినందించారు.

అనారోగ్యంతో వీఆర్‌ఏ కోటిరత్నం మృతి

ఫిరంగిపురం: తహసీల్దార్‌ కార్యాలయంలో పనిచేసే వీఆర్‌ఏ కె.కోటిరత్నం(50) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. కొద్దిరోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్‌ జె.ప్రసాదరావు, రెవెన్యూ సిబ్బంది జగనన్న కాలనీలో ఉంటున్న ఆమె ఇంటి వద్దకు వెళ్లి కోటిరత్నం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. కోటిరత్నంకు భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

తక్కెళ్లపాడులో ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు



పెదకాకాని(చేబ్రోలు): పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో డాక్టర్‌ కాసరనేని సదాశివరావు నాటక కళాపరిషత్‌ ఆధ్వర్యంలో లలిత కళానికేత నిర్వహిస్తున్న 15వ జాతీయ నాటికల పోటీలు శుక్రవారం ముగిశాయి. ముఖ్య అతిథులుగా నంది అవార్డు గ్రహీత పిన్నమనేని మృత్యుంజయరావు, ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, ఎన్టీఆర్‌ కళాపరిషత్‌ వ్యవస్థాపకుడు గుద పాండురంగారావు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్‌ వ్యవస్థాపకుడు పోపూరి నాగేశ్వరరావు, మోదుగుల రవికృష్ణ పాల్గొన్నారు. మమ్మల్ని బతకనివ్వండి, అల్లరి బాజాలు – వీధి దీపాలు, నాన్న నాటికలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ డాక్టర్‌ కాసరనేని సదాశివరావు ప్రజా వైద్యశాల ఏర్పాటు చేసి పేదలకు అందించిన సేవలను నేటితరం అందిపుచ్చుకోవాలని సూచించారు. లలిత కళానికేతన్‌ కార్యవర్గ సభ్యులు నందిపాటి ప్రసాద్‌, అప్పసాని నాగమల్లేశ్వరరావు మోపర్తి నాగేశ్వరరావు, పరమేశ్వరరావు, రామారావు, రాంబాబు, శ్రీనివాసరావు ఏర్పాట్లను పరిశీలించారు.

అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

- వేడుకగా ముగ్గులు పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

తాడేపల్లి రూరల్‌: తాడేపల్లి పట్టణం సుందరయ్య నగర్‌లో వివిధ ప్రాంతాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు ఘనంగా ముగిశాయి. పలు పోటీలలో పాల్గొని ప్రతిభ చూపిన విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. బాలబాలికల కోలాటాలు, శాస్త్రీయ నృత్యాలు, జానపద పాటలు, వెస్టర్న్‌ డ్యాన్స్‌, సోలో, గ్రూప్‌ సాంగ్స్‌తో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. బహుమతి ప్రదాన ఉత్సవానికి పిల్లలతో పాటు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పండుగ ఆవశ్యకతను వివరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఐద్వా, సీఐటీయూ, యువజన, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సాగిన కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రజా సంఘాల బాధ్యులు ఎస్‌.వెంకటరావు, గిరిజ, హరినాథ్‌, ఉషారాణి, నాగేశ్వరరావు, రాఘవయ్య, బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, భాస్కరరెడ్డి, మువ్వల సుధ, జ్యోతి, భ్రమరాంబ, అంజలి, సాయి, నృత్య రూపకర్తలు రవితేజ, మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.

వేమన కళాపరిషత్‌ ఆధ్వర్యంలో..

రావెల(తాడికొండ): తాడికొండ మండలం రావెల గ్రామంలో వేమన కళా పరిషత్‌ ఆధ్వర్యంలో 9వ సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఏపీజే అబ్దుల్‌ కలాం కళా వేదిక వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో భాగంగా భోగి మంటలు, చిన్నారులకు ఆటల పోటీలు, మహిళలకు రంగవల్లుల పోటీలు, మ్యూజికల్‌ చైర్స్‌, కబడ్డీ, అంత్యాక్షరీ, క్విజ్‌, కోలాటం, అల్లూరి సీతారామరాజు ఏక పాత్రాభినయం వంటివి ప్రదర్శించారు. ఆలీఖాన్‌ మిత్ర బృందంతో నిర్వహించిన సంగీత విభావరి, జూనియర్‌ సూపర్‌స్టార్‌ కృష్ణ, జూనియర్‌ మహేష్‌ బాబు డ్యాన్స్‌లతో పాటు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం విజేతలకు వేమన కళా పరిషత్‌ అధ్యక్షులు శ్యామల జయ కోటిరెడ్డి, అధ్యక్షులు ఈమని భాస్కరరెడ్డి, గౌరవ అధ్యక్షులు భీమవరపు ధర్మారెడ్డిలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

సుందరయ్య నగర్‌లో చిన్నారుల నృత్యాలు

దుగ్గిరాల: పండుగ నాడు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశామని ఫ్రెండ్స్‌ అసోసియేషన్‌ కన్వీనర్‌ తాడిబోయి రామస్వామి యాదవ్‌ అన్నారు. సంక్రాంతి సందర్భంగా దుగ్గిరాలలో మండలంలో 5 ప్రాంతాలలో ఫ్రెండ్స్‌ అసోసియేషన్‌, సీపీఎం ఆధ్వర్యంలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. సీపీఎం మండల వ్యవసాయ కార్మిక అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారని తెలిపారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు 5 ప్రోత్సాహక బహుమతులు అందించామన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు సామ్రాజ్యం, వెంకరమణ, కుమారి, ఫ్రెండ్స్‌ వెల్ఫేర్‌ సభ్యులు, వెంకటేశ్వరరావు, శ్రీధర్‌ బాబు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

ఏక పాత్రాభినయం కళాకారుడికి సత్కారం

విజేతలకు బహుమతులు అందజేత..

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఇర్ల.నరసింహయూత్‌ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలీబాల్‌ ఓపెన్‌ టోర్నమెంట్‌ నిర్వహించారు. పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 23 టీంలు పాల్గొన్నాయి. పోటీల్లో పెదకూరపాడు గ్రామానికి చెందిన జీఆర్సీఆర్కే ప్రథమ విజేతగా.. వేములూరిపాడు సీనియర్‌ టీం ద్వితీయ స్థానంలో.. యడ్లపాడు టీం తృతీయ స్థానంలో.. వేములూరిపాడు జూనియర్‌ టీం నాలుగో స్థానంలో నిలిచారు. విజేతలకు వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్‌ అధికార ప్రతినిధి సయ్యద్‌ హబీబుల్లా, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్‌ కె.ఆనంద్‌, కె.కొండలరావు, సయ్యద్‌మీరాలు శుక్రవారం నగదు బహుమతి, షీల్డులు అందజేశారు. బహుమతులను బి.లక్ష్మన్‌, ఎస్‌.హబీబుల్లా, శివరామయ్య, ఇర్ల, మనోజ్‌, వి.పున్నయ్యలు అందజేశారు.

బహుమతి అందజేస్తున్న సయ్యద్‌ హబీబుల్లా, కె.ఆనంద్‌

పవిత్ర స్థలాల పరిరక్షణలో రాజీకి సిద్ధంగా లేం

ఖబరస్తాన్‌ పరిరక్షణ కమిటీ

మంగళగిరి టౌన్‌: ముస్లిం సమాజం తమ విశ్వాసం, హక్కులు, పవిత్ర స్థలాల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీకి సిద్ధంగా లేదని మంగళగిరి ఖబరస్తాన్‌ పరిరక్షణ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. మంగళగిరి పట్టణం అన్వరి మస్జిద్‌ వద్ద కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రహదారి విస్తరణకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ధార్మిక సంఘాల ప్రతినిధులు, పలువురు కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెనాలి రోడ్డులో ఉన్న అతి పురాతనమైన ముస్లింల పవిత్ర ఖబరస్తాన్‌పై రహదారి విస్తరణ చేపట్టాలన్న నగరపాలక సంస్థ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్‌ చేశారు. ఖబరస్తాన్‌పై దాడి చేయడం మత విశ్వాసాలపై దాడి చేయడమేనని.. ఇటువంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకారయోగ్యం కాదని పేర్కొన్నారు. ఇస్లామిక్‌ ధర్మశాస్త్రానికి, వక్ఫ్‌ చట్టానికి కూడా పూర్తిగా వ్యతిరేకమని, ఒకసారి వక్ఫ్‌గా నోటిఫై అయిన భూమిని దాని నిర్దిష్ట ధార్మిక ప్రయోజనాలకు తప్ప మరే ఇతర అవసరాలకు వినియోగించడం చట్టరీత్యా నిషిద్ధమని పేర్కొన్నారు. ముస్లిం సమాజం మంగళగిరి అభివృద్ధికి వ్యతిరేకం కాదని, అభివృద్ధి పేరుతో పవిత్ర స్థలాలపై దాడిచేయడం సమంజసం కాదని తెలిపారు. నిరసన కార్యక్రమంలో ముస్లిం యువతరం గౌరవ అధ్యక్షులు ఇక్బాల్‌ అహమ్మద్‌, ముస్లిం యువసేన అధ్యక్షులు ఇస్మాయిల్‌, ఖబరస్తాన్‌ పరిరక్షణ కమిటీ కన్వీనర్‌ యూసుఫ్‌, అహలె సున్నత్వల్‌ జమాత్‌ అధ్యక్షులు మునీర్‌ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో మోసం

మంగళగిరి టౌన్‌: నవరంగ్‌ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్‌ జలీల్‌ తమకు చెందిన విలువైన భూములకు నకిలీ పత్రాలు సృష్టించి, నకిలీ రిజిస్ట్రేషన్‌ చేయించారని పలువురు బాధితులు శుక్రవారం మంగళగిరి రూరల్‌ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. ఓ ఆస్తికి సంబంధించిన 56 మంది వారసులను కేవలం ముగ్గురుగా చూపించి నకిలీ ఫ్యామిలీ సర్టిఫికేట్‌తో పాటు మరికొన్ని ఇతర నకిలీ ధృవపత్రాలు సృష్టించారని ఆరోపించారు. ఒక జాతీయ పార్టీ కార్యాలయ నిర్మాణానికి కొనుగోలు చేసిన 10 ప్లాట్లను కూడా వేరే వ్యక్తులకు షేక్‌ జలీల్‌ నకిలీ రిజిస్ట్రేషన్‌ చేయించారని.. మోసపూరిత మాటలతో నమ్మించి సంతకాలు చేయించుకుని తమ ఆస్తులను నకిలీ రిజిస్ట్రేషన్‌ చేయించుకున్నారని తెలియజేశారు. దీంతో జలీల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్‌ చేశారు. కాగా పెదవడ్లపూడి గ్రామానికి చెందిన నవరంగ్‌ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్‌ జలీల్‌కు చెక్‌బౌన్స్‌ కేసులో మంగళగిరి ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి కె.సురేష్‌బాబు ఏడాది జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామానికి చెందిన బొప్పన గోపాలరావు వద్ద 2022లో రూ.11 లక్షలు జలీల్‌ అప్పుగా తీసుకున్నారు. జలీల్‌ ఇచ్చిన చెక్కు బ్యాంకులో బౌన్స్‌ కావడంతో మంగళగిరి న్యాయస్థానాన్ని గోపాలరావు ఆశ్రయించారు. మంగళగిరి న్యాయస్థానం జలీల్‌కు రూ.9 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఏడాది జైలు శిక్ష విధించింది.

పోలీస్‌స్టేషన్‌లో జలీల్‌పై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులు

మంత్రి లోకేష్‌ ఆర్థిక సాయం

మంగళగిరి టౌన్‌: పాత మంగళగిరి 26వ వార్డులో పునఃనిర్మించిన హజరత్‌ అలీ పీర్ల పంజా, మదరసాను శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ సందర్శించారు. అభివృద్ధికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. పీర్లపంజా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు ముస్లిం పెద్దలు ఘనస్వాగతం పలికి అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆర్థిక సాయం అందించిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో హజరత్‌ కమిటీ అధ్యక్షులు షేక్‌ సుభాని, షేక్‌ రఫి, షేక్‌ జాని, సాదిక్‌, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రామారావు కుటుంబానికి సుజనా చౌదరి పరామర్శ

మందడం(తాడికొండ): రాజధానిలో సభ సాక్షిగా మనస్తాపంతో ఇటీవల మరణించిన దొండపాడు గ్రామానికి చెందిన రైతు దొండపాటి రామారావు కుటుంబాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన అనంతరం ఆయన రాజధాని రైతులతో సమావేశమై వారి సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు మందడం రైతు రామారావు మరణించడం బాధాకరం అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఇక్కడి రైతులు ఆహ్వానించగా వచ్చి వారి సమస్యలు విన్నానని పేర్కొన్నారు. కాగా త్రిసభ్య కమిటీ పెట్టిన తరువాత అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్నారు కానీ ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించగా.. తాను అధికార పక్షం గురించి ఇతర పనుల గురించి రాలేదని, పర్సనల్‌గా వచ్చానని ఆ ప్రశ్నకు తానేం సమాధానం చెప్పలేనని దాటవేయడం గమనార్హం.

రామారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సుజనా చౌదరి

కార్మికుల సమస్యపై ప్రభుత్వం స్పందించాలి

తాడేపల్లి రూరల్‌: ఏసీసీ కార్మికుల సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని యూనియన్‌ నాయకులు కూరపాటి స్టీవెన్‌ డిమాండ్‌ చేశారు. శుక్రవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను నాయకులు సాంబశివరావు, అంకయ్య, తుపాకుల నాగేశ్వరరావు, సుభానీలతో కలిసి సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏసీసీ సిమెంట్‌ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. కార్మికులు గత 409 రోజులగా దీక్షలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. దీక్షల్లో దానయ్య, గురవయ్య, పిచ్చయ్య, నాగేశ్వరరావు, హగ్గయ్య కూర్చొన్నారు. కార్యక్రమంలో సాంబశివరావు, శారద, టి.నాగేశ్వరరావు, రిబ్కా, నవనీతమ్మ, బేబి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతు తెలియజేస్తున్న నాయకులు

ముత్యాలరావుకు సీపీఐ నివాళులు

తాడేపల్లి రూరల్‌: కామ్రేడ్‌ మానికొండ ముత్యాలరావు 45వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని సీపీఐ కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పేదల సమస్యల కోసం, ఇళ్ల పట్టాల సమస్యల కోసం పోరాడిన వ్యక్తి ముత్యాలరావు అని పేర్కొన్నారు. ముత్యాలరావు ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడతామని అన్నారు. పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాడే పార్టీ సీపీఐ అని వివరించారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల కాశయ్య, తుడిమెల్ల వెంకటయ్య, మునగాల రామారావు, మానికొండ డాంగే, శివ, ఖాసిం, బాషా, అనిల్‌, శ్యామ్‌, ప్రసాద్‌, ఎం.శంకరరావు, రైతు సంఘం నాయకులు పెద్దిశెట్టి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

పెదకాకాని(చేబ్రోలు): బాలిక అదృశ్యంపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. పెదకాకాని యువజన నగర్‌ ప్రాంతానికి చెందిన కొండ స్వప్న 15వ తేదీన ఇంటి నుంచి వెళ్లింది. బాలిక ఆచూకి లభ్యం కాలేదు. దీంతో బాలిక తండ్రి జగదీష్‌ అంబేడ్కర్‌ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వేణుగోపాలుడికి విశేష పూజలు

ఫిరంగిపురం: మండంలోని పలు గ్రామాల్లోని ఆలయాలల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. అమీనాబాద్‌ గ్రామంలోని మూలాంకురేశ్వరి ఆలయంలో అమ్మవారికి అర్చకులు అయ్యన్నశాస్త్రి విశేష పూజలు, కుంకుమార్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మను దర్శించుకున్నారు. వేములూరిపాడులోని జలపాలేశ్వరుడికి అర్చకులు ఉమాపతి శాస్త్రి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. వేమవరం గ్రామంలోని కోటిఒక్క లింగాల క్షేత్రంలో భక్తులు మహాకాళేశ్వరుడిని దర్శించుకున్నారు. ఫిరంగిపురంలోని నగరేశ్వరస్వామికి, వాసవీమాతకు అర్చకులు విశేష పూజలు చేశారు. 113.తాళ్లూరు గ్రామంలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామికి అర్చకులు డి.ప్రసన్నమూర్తి, ఎన్‌.రాజభట్టాచార్యులు, నిఖిల్‌ భరద్వాజ్‌లు విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు.

విశేష అలంకరణలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

దుగ్గిరాల: ప్రభుత్వ తుపాను భవనాన్ని మత కార్యక్రమాలకు వినియోగిస్తున్న ఆర్‌సీఎం క్రైస్తవ మత వ్యవస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్‌ లీగల్‌ సెల్‌ స్టేట్‌ కన్వీనర్‌ చిలువూరు నాగరాజు అన్నారు. శుక్రవారం దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత కొన్ని దశాబ్దాలుగా చిలువూరు గ్రామంలోని మాదిగ పల్లెలో ఉన్న పేదల తుపాను భవనాన్ని ఆర్‌సీఎం క్రైస్తవ మత సంస్థ ఆక్రమించడం దారుణమన్నారు. సదరు విషయంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా మూడేళ్ల కిందట అత్యవసర నోటీసులు జారీ చేశారని.. అయినా వాటిని బేఖాతరు చేస్తూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నా సదరు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్‌సీఎం మత పెద్దలు, విధులు సక్రమంగా నిర్వహించని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌ చేశారు.

సరస్‌లో సంగీత విభావరి

గుంటూరు రూరల్‌: నల్లపాడు రోడ్డులో నిర్వహిస్తున్న సరస్‌ ఎగ్జిబిషన్‌లో ప్రసిద్ధ వీణా విద్వాంసురాలు రామరాజు లక్ష్మీశ్రీనివాస్‌ శుక్రవారం వీణా కచేరి నిర్వహించారు. సంగీత విభావరిలో ఆమె ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

బాధ్యతల స్వీకరణ

తెనాలి: బాపట్ల ఉప ఖజానా అధికారిగా అమృతలూరి పరిశుద్ధరావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం గురువారం రాత్రి తెనాలి వచ్చారు. ఈ సందర్భంగా తెనాలిలోని అంబేడ్కర్‌ చారిటబుల్‌ ట్రస్ట్‌ (యాక్ట్‌) కార్యాలయంలో ఆయన్ను సత్కరించారు. తెనాలి రూరల్‌ మండల గ్రామం పెదరావూరుకు చెందిన పరిశుద్ధరావు ఉప ఖజానా అధికారిగా పదోన్నతి పొంది బాపట్ల ఎస్‌టీఓగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా ఎన్‌జీజీవో అసోసియేషన్‌ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

మణిపాల్‌ వైద్యులు రవిశంకర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

తాడేపల్లి రూరల్‌: తాడేపల్లి పట్టణం మహానాడులోని మణిపాల్‌ హాస్పిటల్‌ యూరాలజీ, రీనల్‌ ట్రాన్స్‌ప్లాంట్‌ కన్సల్టెంట్‌ వైద్యులు డాక్టర్‌ రవిశంకర్‌కు టైమ్స్‌ ఐకాన్‌ ఆఫ్‌ హెల్త్‌కేర్‌ అవార్డు లభించినట్లు హాస్పిటల్‌ యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య శాస్త్రంలో అత్యున్నత నైపుణ్యం, నూతన ఆవిష్కరణలు, రోగి సంరక్షణపై నిరంతర నిబద్ధత చూపిన ప్రముఖ వైద్యులకు అందించే ఈ పురస్కారం రవిశంకర్‌కు అందజేస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్లు, అడ్వాన్స్‌డ్‌ లాపరోస్కోపిక్‌, రోబోటిక్‌ సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్‌ రవిశంకర్‌కు టైమ్స్‌ ఐకాన్‌ ఆఫ్‌ హెల్త్‌కేర్‌ అవార్డు లభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్‌ రవిశంకర్‌ను మణిపాల్‌ హాస్పిటల్‌ వైద్యవర్గాలు అభినందించాయి.

టైమ్స్‌ ఐకాన్‌ ఆఫ్‌ హెల్త్‌కేర్‌ అవార్డును అందుకుంటున్న డాక్టర్‌ రవిశంకర్‌

‘త్రిపురనేని’ ఆదర్శంగా హేతువాద ప్రచారం

తెనాలి: సమాజంలోని అసమానతలను, మూఢ నమ్మకాలను నిర్మూలించటానికి జీవితకాలం కృషిచేసిన ప్రముఖ సంఘ సంస్కర్త కవిరాజు త్రిపురనేని రామస్వామి హేతువాద భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శుక్రవారం జరిగిన 83వ వర్ధంతి సభలో వక్తలు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ హేతువాద సంఘం ఆధ్వర్యంలో స్థానిక కవిరాజు పార్కులోని వీజీకే భవన్‌లో ఏర్పాటైన సభకు భారత హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన రచనలతో ప్రజాచైతన్యానికి కృషిచేసిన త్రిపురనేని రామస్వామి సామాజిక విప్లవకారుడుగా చెప్పారు. విశ్రాంత డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలను బద్దలుగొట్టేందుకు త్రిపురనేని తన రచనలతో తొలి సమ్మెట దెబ్బను వేసిన మహనీయుడని చెప్పారు. సభాధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. త్రిపురనేని రామస్వామి భావాలకు అనుగుణంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని చెప్పారు. పరిశోధక రచయిత ముత్తేవి రవీంద్రనాథ్‌ సభకు స్వాగతం పలికారు. త్రిపురనేని మనవడు, సాహిత్యకారుడు అట్లూరి అనిల్‌ వందన సమర్పణ చేశారు. తొలుత పార్కులోని కవిరాజు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

త్రిపురనేని రామస్వామి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

త్రిపురనేనికి ఘన నివాళి..

త్రిపురనేని రామస్వామి భావాలను నేటికాలానికి అన్వయించుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ గరికపాటి సుబ్బారావు అన్నారు. పట్టణానికి చెందిన సాహితి, సాంస్కృతిక సంస్థ ప్రజ్వలిత ఆధ్వర్యంలో శుక్రవారం రామస్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నందులపేటలోని కవిరాజు పార్కులోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ గరికపాటి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో త్రిపురనేని రామస్వామి వ్యక్తిత్వాన్ని, భావాలను స్మరించుకున్నారు.

అగస్త్యేశ్వర స్వామి ఆలయానికి ఉపకరణాల అందజేత

గుంటూరు రూరల్‌: నల్లపాడులోని గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామి దేవస్థానానికి గ్రామానికి చెందిన భక్తుడు మునగా వీరయ్య, వెంకాయమ్మ దంపతులు ఉత్సవ ఊరేగింపుకు అవసరమైన ఉపకరణాలు శుక్రవారం అందజేశారు. స్వామివారికి అలంకరణ నిమిత్తమై రాబోవు శివరాత్రి పర్వదినానికి గ్రామోత్సవంలో ఉపయోగించే రెండు గొడుగులు అలంకరణకు ఉపయోగించే పరదా రెండు విసిరిలు, రెండు రెండు తోంబీలు, తోరణంను చెన్నై నుంచి ప్రత్యేకంగా దేవస్థానం కోసం తయారు చేయించి అందజేశారు. ఈసందర్భంగా దంపతులకు కార్యనిర్వహణ అధికారి ప్రత్యేక పూజలు చేయించి స్వామి శేష వస్త్రములు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి దివి వెంకటేశ్వర్లు, దేవస్థానం ప్రధాన అర్చకులు పవన్‌కుమార్‌శర్మ, మునగా వెంకటేశ్వరరావు, రమాదేవి దంపతులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

నివాళి

'జీవితం ఒక ప్రయాణం
చివరి మజిలీ మరణం'
అని రాసుకున్న ప్రఖ్యాత హిందీ, ఆంగ్ల కవయిత్రి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ (96) మరణంతో తెలుగు సాహిత్యానికీ, రాచరిక అభిలాషకీ ఉన్న అనుబంధం ముగిసిపోయింది.
ధన్‌రాజ్‌గిర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అయినా గుంటూరు శేషేంద్రశర్మ సహచరిగానే తెలియడం ఒక పరిమితి.
పట్టుదల, కవితాభిలాష, సాహితీ జిజ్ఞాస మెండుగా ఉన్న ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ తెలుగువారికి కొన్ని జ్ఞాపకాలను మిగిల్చారు. ఒక జ్ఞాపకంగా మిగిలారు.

ఇందిరాదేవి

గుంటూరు శేషేంద్రశర్మ – ఇందిరాదేవి

నిదురించే తోటకు పాట వెళ్లిపోయింది

గాంధార దేశ రాకుమారి గురించి వినేవారం. కాని ఇందిరా ధన్‌రాజ్‌గిర్ రూపంలో చూడగలిగాం. అవును. ఇందిరాదేవి పూర్వీకులు నేటి అఫ్ఘానిస్తాన్ నుంచి పూణె మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. నిజాం తర్వాత అంతటి సంపన్నులుగా, దాతృత్వం కలవారుగా పేరు గడించిన రాజా జ్ఞాన్ గిరిరాజ్ బహదూర్, ప్రమీలా దేవిల పెద్ద కుమార్తె అయిన ఇందిరా దేవి చిన్నప్పటి నుంచి తన వ్యక్తిత్వాన్ని, వ్యక్తిగత అభిలాషలను, కళా సౌందర్యాన్ని కాపాడుకుంటూ వచ్చారు. గొప్ప గొప్ప కవులు, కళాకారులతో పరిచయం కలిగి కళాభిరుచిని పరిపుష్టం చేసుకున్నారు. ఏ రాకుమారుణ్ణో వలచాల్సిన ఈ రాకుమార్తె కవిని వలచడం, ఆ కవి తెలుగువాడు కావడం విశేషం. గుంటూరు శేషేంద్ర శర్మ సాహచర్యంలో ఇందిరా ధన్‌రాజ్‌గిర్ తన జీవితాన్ని కవితాత్మకం చేసుకున్నారు.

■ ఎస్టేటే విద్యాలయం

ఇందిరా దేవి జీవితం చివరి వరకూ సాగిన తాత తండ్రుల ప్యాలెస్ 'జ్ఞాన్‌బాగ్ ఎస్టేట్' లేదా 'ధన్‌రాజ్‌గిర్ బాగ్' నాంపల్లి

దాపున 8 ఎకరాల్లో 30 వేల చదరపు అడుగుల్లో 19 విశాల గదులతో ఉంటుంది. అక్కడే ఆమె బాల్యం, వైవాహిక జీవితం, విశ్రాంత జీవితం కొనసాగింది. ఒక దశలో ప్యాలెస్‌ను విడిచి బంజారా హిల్స్‌కు మారిపోవాలని భావించినా మనసు మార్చుకుని అక్కడే ఉండిపోయారు. లాక్‌డౌన్ సమయంలో పని వాళ్లందరూ వెళ్లిపోగా ఒకరిద్దరు సహాయకులతో ఒంటరిగా ఉండాల్సి వచ్చింది. అంతటి మమకారం ఆ ప్యాలెస్ అంటే ఆమెకు. ఇందిరాదేవి కొంతకాలం మెహబూబియా బాలికల పాఠశాలలో చదువుకున్నా ఈ జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్సే ఆమె విద్యాలయంగా మారింది. ఇంటి వద్ద ఆంగ్ల గవర్నెస్ ద్వారా చదువుకున్నారు. ఆ తర్వాత ప్రఖ్యాత కవి అల్లామా ఇక్బాల్ ప్రేరణతో తొమ్మిదో ఏటనే రచనలు చేయడం ప్రారంభించారు. ఆంగ్లం, హిందీ, ఉర్దూ, మరాఠా భాషలు ఆమెకు కొట్టిన పిండి. ఇంగ్లిష్‌లో గొప్ప పాండిత్యం ఉంది. ప్రఖ్యాత కవి, ప్రోగ్రెసివ్ రైటర్స్ మూవ్‌మెంట్ సభ్యుడు మఖ్దూం మొహియుద్దీన్‌తో ఉన్న స్నేహం ఆమె ప్రగతివాద దృష్టిని ఇచ్చిందని చెబుతారు.

■ సొంతగా టైప్ నేర్చుకుని...

ఇందిర తనకు తానుగా టైప్ చేయడం నేర్చుకోవడమే కాదు ఉర్దూలో ద్విపదలు కంపోజ్ చేయడం మొదలెట్టారు. ఫొటోలు తీయడం హాబీగా మొదలై తర్వాతి కాలంలో గొప్ప నైపుణ్యంగా మారింది.

1964లో తన మొదటి కవితా సంపుటి 'ది అపోస్టల్', 1965లో 'రిటర్న్ ఎటర్నిటీ' వరుసగా వెలువరించడంతో కవులు ఆమెతో పరిచయ భాగ్యం కలిగి ఉండటం గౌరవంగా భావించారు. జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌లో గుంటూరు శేషేంద్ర శర్మ, మఖ్దూం మొహియుద్దీన్, జ్వాలాముఖి తదితరులు ఆమెతో కవిత్వంపై చర్చించడానికి, చదవడానికి కలిసేవారు. శేషేంద్ర శర్మతో పరిచయం వివాహానికి దారితీసింది. ఆయనకు అప్పటికే మొదటి వివాహం ద్వారా ముగ్గురు పిల్లలు ఉన్నా ఆమె పరిగణనలోకి తీసుకోలేదు.

■ పూలు పూసే తోట

'నా మనసు పూలు పూసే తోట' అని కవిత్వం రాయగలిగిన ఇందిరా దేవి వివాహం తర్వాత అంత ఎక్కువగా కవిత్వం రాయలేదు. 'ఒక ఇంటిలో ఇద్దరు కవులు ఉండరాదు' అని ఆమె అన్నట్టుగా చెబుతారు. అయితే 'ఈ తోట'ను శేషేంద్ర కవిత్వం చేశారు. 'నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది' అని బహుశా తన జీవితంలో ఆమె రాకను సూచిస్తూ కవిత రాస్తే దానిని బాపు, రమణలు 'ముత్యాల ముగ్గు' కోసం గొప్ప పాటగా తెలుగువారికి కానుక చేశారు. 'ముత్యాల ముగ్గు' కోసం ఇందిరా దేవి తన ప్యాలస్‌ను షూటింగ్‌కు అనుమతి ఇచ్చారు. 'ముత్యాల ముగ్గు'లో అలా జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్ చిరస్థాయిగా నిలిచిపోయింది.

■ చివరి కోరిక

అంబర్ పేట్ శ్మశాన వాటికలో శేషేంద్ర సమాధి పక్కనే ఆమె అంత్యక్రియలు నిరాడంబరంగా జరిగిపోయాయి. అది ఆమె చివరి కోరిక. అట్టహాసం లేకుండా అంత్యక్రియలు జరిగిపోవాలనేది కూడా ఆమె ఆఖరి ఆలోచన. మొత్తానికి ఒక చరిత్ర ముగిసింది. కవిత్వంలో ఒక రాజకుమారి వీడ్కోలు తీసుకుంది.

అనేక ఘనతలు

ఇందిరాదేవి 'మెమోరీస్ ఆఫ్ ది డెక్కన్' అనే కాఫీ టేబుల్ బుక్‌ను తయారు చేసి ఎనిమిదవ నిజాం యువరాజు ముకరం జాకు 2008లో అంకితమిచ్చారు. ఆమె రాసిన ఒక కాలం ఉర్దూ పత్రికలో 12 ఏళ్లు కొనసాగి 750 పేజీల పుస్తకంగా వచ్చింది. 1973 సాహిత్యంలో నోబెల్ బహుమతికి ఆమె పేరును నామినేట్ చేయడాన్ని నేటికీ విశేషంగా చెప్పుకుంటారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆమె పేరుతో ఒక హాల్‌ను కళా సాహిత్యాలకు అంకితం చేసింది.

హ్యూమర్‌మరాలు

అ..ఆ

అతడు పండక్కి వెళ్లొచ్చాడు...
ఆ తరువాత...

ఏఐ చిత్రం

ఏమైందో ఏమిటో పండక్కి ఊరు వెళ్లి వచ్చిన కోటి వింత వింతగా ప్రవర్తిస్తున్నాడు.

'ఎలాన్ మస్క్ మన ఆఫీసుకు వచ్చాడట... నన్ను ఏమైనా అడిగాడా?' అని ఆరా తీశాడు.

'మీకో బ్రేకింగ్ న్యూస్ తెలుసా? ట్రంప్ మన మున్సిపల్ ఎలక్షన్‌లో పోటీ చేస్తున్నాడు' అని బాంబు పేల్చాడు.

'వీడికి ఏమైంది? పిచ్చి గానీ పట్టిందా?' అని అరిచాడు అతడి స్నేహితుడు సందేహ్ కుమార్.

'అతడికి పట్టింది పిచ్చి కాదు, పిల్ఫిడెన్సియా పిలాసాపీయ సోపియా నైజీరియో బరబ్బర' అని బదులు ఇచ్చింది ఆకాశవాణి.

'పిల్ఫిడెన్సియా పిలాసాఫీయా సోపీయా!!!!!!!... అదేమిటి?????' అని మిక్కిలి ఆశ్చర్యపోయాడు సందేహ్ కుమార్.

'గూగుల్ స్టోర్‌లోకి వెళ్లి బ్యాక్ ఫ్లాష్ ట్యాబ్ ఓపెన్ చెయ్యి. ఫ్లాష్‌బ్యాక్ ఏమిటో నీకే అర్థమవుతుంది' అని క్లుప్తంగా చెప్పింది ఆకాశవాణి. అలాగే చేశాడు సందేహ్ కుమార్. సరిగ్గా కొన్ని రోజుల ముందు...

సంక్రాంతి పండక్కి స్వగ్రామానికి వెళ్లాడు కోటి. పండగ రోజు ఊళ్లో వేప చెట్టుకు వేలాడదీసిన పెద్ద బ్యానర్ కంటపడింది. అందులో ఇలా ఉంది...

'సమస్త గ్రామ ప్రజలకు... ఈరోజు కూడా ఇంట్లోనే తినాలా? ఎప్పుడూ అవే వంటకాలా? అందుకే వంటల పోటీ పెడుతున్నాం. కనీవినీ ఎరుగని కొత్త వంటకానికి... అక్షరాలా కోటి రూపాయల ప్రైజ్ మనీ ప్రకటిస్తున్నాం'

'పేరులోనే కోటి... బ్యాంక్ బ్యాలెన్స్ లక్ష కూడా లేదు' అని ఎప్పుడూ నిట్టూర్చే కోటికి ఇది తనను వెదుక్కుంటూ వచ్చిన బంపర్ ఆఫర్ అని బలంగా అనిపించింది. నిజానికి కోటికి వంట కాదు కదా కాఫీ చేయడం కూడా రాదు. అయితే అతడిలోని శ్రుతిమించిన ఆత్మవిశ్వాసం వంటల పోటీలో పాల్గొనేలా చేసింది. తాను కనిపెట్టిన వంటకానికి పిలాసాపియా సోపీయా నైజీరియో బరబ్బర (పి.సో.నై.బ) అని పేరు పెట్టి, దాని ప్రాశస్త్యం గురించి గాలి పోగేసి ఘనంగా చెప్పడం వల్ల... పోటీలో అతడే కోటి రూపాయల విజేత!

'ఒక విజేతగా మీరు ఆవిష్కరించిన వంటకాన్ని మీరే మొదట రుచి చూడాలి' అని చెప్పారు నిర్వాహక కమిటీ వాళ్లు. టైటానిక్ షిప్‌లో సముద్రం లోతుల్లోకి మునిగిపోతున్నట్లుగా ముఖం పెట్టాడు కోటి. కానీ... కోటి రూపాయలు దక్కాలంటే టేస్ట్ చేయక తప్పదు కదా!

'పి.సో. నై. బ' రెండు గరిటెలు నోట్లో పెట్టుకున్నాడో లేదో... భూమి తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరిగినట్లు కోటి తల కోటి విధాలుగా తన చుట్టూ తాను తిరుగుతూ, చుట్టూ ఉన్నవారి చుట్టూ తిరిగింది.

కట్ చేస్తే... కోటి... మునపటి కోటి కాదు!

నీతి 2026: కోటి విద్యలు 'కోటి' కోసం కాదు..!

– యాకుబ్ పాషా

ఉమెన్ పవర్

గేమ్ చేంజర్స్ వచ్చారు!

'వీడియో గేమింగ్ ఇండస్ట్రీ అంటే చాలా టాలెంట్ ఉండాలి. మహిళల శక్తి సరిపోదు'... ఇలాంటి పురుషాధిపత్య ప్రేలాపనలు గేమింగ్ ఇండస్ట్రీలో మహిళల ప్రాతినిధ్యాన్ని తగ్గించాయి.

అయితే కాలం మారుతోంది.

గేమ్ డెవలపర్స్‌గా మహిళలు సత్తా చాటుతున్నారు. గేమింగ్ ఇండస్ట్రీలో వివిధ విభాగాలలో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతోంది.

'మీ అభిప్రాయం ఏదైనా కావచ్చు. మా సత్తా ఇది' అని తమ కళతో కళ్లు తెరిపిస్తున్నారు.

తాజాగా... 'గేమ్ జామ్ జైపూర్ 2026' సదస్సులో దేశ నలుమూలల నుంచి ఎంతోమంది ఫిమేల్ గేమ్ డెవలపర్స్ పాల్గొన్నారు. వారి మాటల్లోని ఆత్మవిశ్వాసం... మహిళలే కీలకంగా మారే రేపటి గేమింగ్ ఇండస్ట్రీని ఆవిష్కరించింది.

ఆల్ ఇండియా గేమ్ డెవలపర్స్ ఫోరం, కోరల్ రిక్రూట్, ఎం–లీగ్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం... మొత్తం గేమర్స్‌లో దాదాపు సగం మంది మహిళలు ఉన్నప్పటికీ గేమింగ్ ఇండస్ట్రీలో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. నిజానికి ఇది మన దేశానికే పరిమితమైన విషయం కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. యూకేలో 2018–19కి సంబంధించి డేటా ప్రకారం వీడియో గేమ్ డెవలప్‌మెంట్ కోర్సుల లోని విద్యార్థులలో 88 శాతం మగవాళ్లే ఉన్నారు!

గుర్తింపు లేకపోవడం వల్లే...

'అత్యంత వివక్షాపూరిత విషయం ఏమిటంటే, పురుషులు మహిళలను గేమర్‌లుగా చూడకపోవడం. మీ ఎదుటి వ్యక్తి గేమర్ అని, గేమ్‌ల గురించి వారికి బాగా తెలుసునని మీరు నమ్మకపోతే వారిలోని ప్రతిభను గుర్తించడం మీకు కష్టమవుతుంది' అంటుంది గేమ్ డెవలప్‌మెంట్ స్టూడియో 'వాలా ఇంటరాక్టివ్' కో–ఫౌండర్ మేఘా గుప్తా. ఆమె గేమ్ జామ్ జైపూర్ 2026 జ్యూరీ సభ్యురాలు కూడా.

'గుర్తింపు లేకపోవడం వల్ల గేమింగ్ కెరీర్‌ను కొనసాగించాలనే ఆలోచన, ఆసక్తిని అడ్డుకుంటుంది' అంటోంది గుప్తా.

ఇరవై లక్షల ఉద్యోగాలు!

'గేమ్ డెవలప్‌మెంట్ నేర్చుకోవడానికి కారణం అది నాకు అత్యంత సంతోషం కలిగించే పని. ఒక గేమ్‌ను క్రియేట్ చేయడానికి సంబంధించిన సంతోషం మాటలకు అందనిది. పెద్ద కంపెనీలో చేరిన తరువాత నా కలల గేమ్‌లను సృష్టిస్తాను' అంటుంది ఔత్సాహిక గేమర్ కె.శ్రావణి కామేశ్వరి.

'మీకు గేమింగ్ స్కిల్స్ లేవు అనేవారి మాటలకు నిరాశ చెందకుండా, ఉత్సాహంగా, పట్టుదలగా పనిచేయాలనుకుంటున్నాను' అంటుంది మరో ఔత్సాహిక గేమర్ శ్రేయా అరోర.

గతంలో గేమింగ్ పరిశ్రమను జూదంలా భావించేవారు. ఉద్యోగ భద్రతపై అనుమానాలు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ఉద్యోగాల సంఖ్య, భద్రత పెరిగింది. మన దేశంలో యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్, కామిక్స్, రియాలిటీ రంగంలో 2035 నాటికి దాదాపు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయి.

'సామాజిక కట్టుబాట్లతో పాటు వివిధ కారణాల వల్ల కొన్ని ఉద్యోగాల వైపు మహిళలు దృష్టి సారించడం లేదు' అంటుంది మేఘా గుప్తా.

అడ్డుగోడలు ఉన్నాయి... అయినప్పటికీ...

ఇప్పుడు అడ్డుగోడలు బద్దలవుతున్నాయి. మన దేశంలో నాణ్యమైన గేమ్‌లను రూపొందించడానికి కొత్త కొత్త స్టూడియోలు వస్తున్నాయి. గేమింగ్ పరిశ్రమలో పెట్టుబడులు ఆశాజనకంగా ఉండడంతో మహిళలు ఇప్పుడు గేమింగ్ ఇండస్ట్రీలో చేరడం సులువు అయింది. 'గేమ్ జామ్ జైపూర్' లాంటి కార్యక్రమాలు ఔత్సాహికులకు మరింత ఉత్సాహాన్నిస్తున్నాయి.

'గేమ్ జామ్ జైపూర్ విలువైన ఎన్నో అనుభవాలను అందించింది' అంటున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతులు.

'భారతీయ గేమింగ్ పరిశ్రమలో లింగవివక్ష ఉంది' అని గేమ్ జామ్ జైపూర్ 2026లో పాల్గొన్న చాలామంది మహిళలు అభిప్రాయపడ్డారు. అయితే ఆ వివక్ష వారినేమీ భయపెట్టడం లేదు. 'చిన్న చూపు అనేది అడ్డంకి కాదు. మమ్మల్ని మేము నిరూపించుకునే ఇంధనం' అంటున్నారు.

విశేషం ఏమిటంటే గత కొన్ని సంవత్సరాలుగా గేమ్ జామ్స్‌లో పాల్గొనే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. 'అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి ఇంకా ఏమి చేయాలి?' అనే దానిపై గేమ్ జామ్‌లో నిర్మాణాత్మక చర్చ జరిగింది. 'గేమింగ్ ఇండస్ట్రీలో మహిళల భాగస్వామ్యాన్ని తప్పనిసరి చేయాలి' అని సూచించాడు గేమింగ్ డెవలపర్ జతిన్ వర్మ.

స్థూలంగా ఈ కార్యక్రమం ఇచ్చిన సందేశం ఏమిటి?

మేఘా గుప్తా మాటల్లో చెప్పాలంటే... 'గేమింగ్ రంగంలో ఇకపై మహిళలు ఎవరి అనుమతి కోసమో వేచి చూడనక్కర్లేదు. వారు ఒక్కో కోడ్‌లైన్‌తో తమ దారిని తామే నిర్మించుకుంటున్నారు. ఒకవేళ పరిశ్రమ వారికి చోటు కల్పించక పోతే వారు తమ సొంత మార్గాన్ని సృష్టించుకుంటారు'

ఆహా... ఏమి ప్రతిభ!

'ఆసక్తి, ప్రతిభ ఉండాలేగానీ గేమింగ్ ఇండస్ట్రీకి వయసు, జెండర్ అడ్డు కాదు' అని చెప్పకనే చెప్పింది అమి పలాన్ అనే మహిళ తాజా వైరల్ పోస్ట్. పుణే టు బెంగళూరు విమానంలో ప్రయాణిస్తున్న పన్నెండేళ్ల బాలుడితో మాట్లాడినప్పుడు తెలిసిన విషయం ఏమిటంటే, ఆ పిల్లాడు గేమ్ డెవలపర్, వీడియో ఎడిటర్‌గా డబ్బు సంపాదిస్తున్నాడు. 'ఆ అబ్బాయి రోబ్‌లాక్స్ అనే గేమ్ కోసం రిసోర్స్ ప్యాక్ క్రియేట్ చేశాడు. మరో ఆశ్చర్యం... బిట్‌కాయిన్, డాగ్ కాయిన్‌ల గురించి అద్భుతంగా మాట్లాడడం' అని రాసింది అమి పలాన్.

ట్రెండ్ సెట్టర్... సీతారామన్

ప్రతిష్ఠాత్మకమైన ఉమెన్ ఇన్ గేమ్స్ గ్లోబల్ అవార్డ్స్(డబ్ల్యూఐజీ) అందుకున్న తొలి భారతీయ గేమ్ డెవలపర్‌గా నిలిచింది పూర్ణిమ సీతారామన్. 'జింగా'లో లీడ్ గేమ్ డిజైనర్ అయిన సీతారామన్, మొబైల్ గేమ్ డెవలప్‌మెంట్ సంస్థలో ప్రోగ్రామర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. తనకంటూ సొంత కంప్యూటర్ సమకూర్చుకున్నాక గేమింగ్‌పై ఆమెలో ఆసక్తి పెరిగింది. ఆ ఆసక్తి గేమ్ డెవలపింగ్‌కు సంబంధించి ప్రయోగాలు చేసేలా, గేమ్ ఇండస్ట్రీలో పై స్థాయికి చేరుకునేలా చేసింది. గేమ్ డెవలప్‌మెంట్, డిజైన్‌లో రాణించాలనుకునే యువతులకు పూర్ణిమా సీతారామన్ పోస్టర్ గర్ల్‌గా మారింది.

'నా కెరీర్ నల్లేరు మీద నడకేమీ కాదు. చాలామంది అమ్మాయిలలాగే నేను తొలిరోజుల్లో ఇబ్బంది పడ్డాను. వెక్కిరింపులు, వివక్షపూరిత మాటలు ఎదుర్కొన్నాను. గేమ్ డిజైనింగ్, డెవలపింగ్ రంగంలో లింగ అసమానతకు పక్షపాతంతో పాటు, సమాచార లోపం కూడా పెద్దకారణం. ఇది తమ భవిష్యత్తుకు ఉపకరించే కెరీర్ మార్గం అనేది తెలియకపోవడం వల్ల చాలామంది మహిళలు గేమింగ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడం లేదు' అంటుంది సీతారామన్.

'సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో లాగే గేమ్ డెవలప్‌మెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం కచ్చితంగా పెరుగుతుంది' అనేది సీతారామన్ ఆశవాదామే కాదు భవిష్యత్ వాస్తవం కూడా. 'అది క్యాండీ క్రష్ అయినా, డోటా 2 అయినా, కాల్ ఆఫ్ డ్యూటీ అయినా, మీరు గేమర్ కాదని ఎవరూ చెప్పడానికి వీల్లేదు. గేమింగ్ ఫోరమ్‌లలో చేరండి. గేమ్ జామ్స్‌లో పాల్గొనండి. మీలోని సృజనాత్మక శక్తిని పరిచయం చేయండి' అని గేమింగ్‌పై ఆసక్తి ఉన్న మహిళలకు పిలుపునిస్తోంది సీతారామన్.

ఓ సర్పంచ్ డిజిటల్ డిటాక్స్

నేడు జీవితం మొత్తం స్మార్ట్ స్క్రీన్ల చుట్టూనే తిరుగుతోంది. ముఖ్యంగా చిన్నారుల్లో, యువతలో డిజిటల్ స్క్రీన్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఇది ఎన్నో సమస్యలకు కారణమవుతోంది. శారీరకంగానూ, మానసికంగాను ఎన్నో ఇబ్బందులను తెస్తుంది. ఇదే ఇపుడు మహారాష్ట్రలోని ఓ గ్రామానికి చెందిన ఒక సర్పంచ్ అద్భుతమైన ఆలోచనకు నాంది పలికింది. పిల్లలను, యువతను డిజిటల్ స్క్రీన్‌నుంచి బయటపడవేసే మహత్తర ప్రణాళిక రూపొందించారు. ఆ నిర్ణయం ఇపుడు అద్భుతమైన ఫలితాలనూ సాధిస్తూ, ఆ గ్రామం దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలిచేలా చేస్తోంది.

మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో ఉన్న అగ్రాన్ దుల్గావ్ అనే ఒక చిన్న గ్రామం డిజిటల్ స్క్రీన్ వినియోగంపై పరిమితులను విధించింది. ప్రతిరోజు నాలుగు గంటల పాటు డిజిటల్ స్క్రీన్‌కి దూరంగా ఉండాలని ఆ గ్రామ సర్పంచ్ శివ్‌దాస్ భోస్లే నిర్ణయించారు. ఉదయం 5 గంటలకు ఒకసారి, సాయంత్రం 7 గంటలకు ఒకసారి మొత్తంగా ఒక రోజులో నాలుగు గంటలపాటు మొబైల్ ఫోన్‌కి దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత సమయానికి గ్రామంలో ఒక సైరన్ మోగుతుంది. ఆ సైరన్ వినగానే అందరూ తమ మొబైల్‌ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను పక్కన పెట్టేస్తారు. ఈ డిజిటల్ అలవాట్లు పిల్లల భవిష్యత్తును దెబ్బతీయకుండా ఉండాలని, వారు ప్రతిరోజు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించేలా ఈ నిబంధనను తీసుకువచ్చారు.

ఈ డిజిటల్ డిటాక్స్ నిర్ణయం గ్రామంలో ఎంత అద్భుతమైన ఫలితాల్ని తీసుకు వచ్చిందంటే... ఏకంగా ఆ గ్రామంలోని 53 మంది విద్యార్థులు జాతీయ స్కాలర్‌షిప్‌లను గెలుచుకునేంతగా... మరికొంత మంది విద్యార్థులు యూపీఎస్సీ, నేషనల్ డిఫెన్స్ అకాడమీ వంటి పోటీ పరీక్షల్లోనూ ఉత్తీర్ణులయ్యారు. గ్రామ సర్పంచ్ శివ్‌దాస్ భోస్లే తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బ్యూటిప్స్

పైనాపిల్ రసాన్ని ముఖానికి రాసుకొని పదిహేను నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత శుభ్రపరుచుకోవాలి. రోజూ ఇలా చేయడం వల్ల చర్మం కొత్తకాంతితో మెరుస్తుంది.

చిన్న సైజు బంగాళ దుంప, రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సాస్ కలిపి గుజ్జు చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి పదిహేను నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత శుభ్రపరుచుకోవాలి. చర్మం సహజ కాంతితో మెరుస్తుంది.

గుడ్డు సొన, ఆలివ్ ఆయిల్, కీర గుజ్జు సమభాగంలో తీసుకొని కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జుట్టుకు పట్టులాంటి మృదుత్వం లభిస్తుంది. కేశాల ఎదుగుదల మెరుగవుతుంది.

మిన్నంటిన సంతోషం

మధ్య తరగతి వారికి విమాన ప్రయాణం ఒక తీరని కల. ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఆ వైపుగా ఆలోచన కూడా చేయరు. కానీ .. ఓ కుమారుడు తల్లిదండ్రుల కోసం ఆ కలను నిజం చేస్తే..? ఆ భావోద్వేగ క్షణాలకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతూ అందరి మనసుల్ని గెలుచుకుంటోంది.

మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన ఒక యువకుడు, ఇప్పుడు తన తల్లిదండ్రులకు ఆ మేఘాలపై విహరించే ఆనందాన్ని అందించాడు. తన తల్లిదండ్రులని విమానాశ్రయం వద్దకి తీసుకువెళ్లగానే భారీ విమానాశ్రయ భవనం, అక్కడి వెలుగులను చూసి వారు ఎంతగానో ఆశ్చర్యపోయారు. ఉత్సాహంతోపాటు, విమానం ఎక్కే ముందు కొంచెం కంగారుగా కనిపించినా.. తమ కుమారుని చేయి పట్టుకుని విమానంలోకి ప్రవేశించినపుడు వారి ఆందోళన అంతా పోయి ముఖాల్లో చిరునవ్వులు విరిశాయి. ఆ క్షణం ఎంతో విలువైనది. తన తల్లిదండ్రుల ముఖాల్లో ఆనందాన్ని చూసి, ఆ కుమారుడి ముఖంలో ఎంతో తృప్తి, గర్వం. దీనికి సంబంధించిన వీడియోని చూసిన నెటిజనులు తల్లిదండ్రుల కల నెరవేరిన సంతోష సమయం అనీ... కొడుకు కళ్లల్లో ఆనందం వెలకట్టలేనిది అనీ కామెంట్లు చేస్తున్నారు.

బులియన్ (బంగారం 10 గ్రా.: వెండి కిలో) జనవరి 16న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,44,400	1,45,810	1,43,400	1,45,810	1,43,300	1,44,330
బంగారం (22 క్యారెట్లు)	1,32,740	1,31,450	1,31,450	1,35,390	1,31,840	1,32,300
వెండి	2,86,000	2,87,000	3,06,000	2,87,000	2,81,000	3,06,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

పక్కా ప్రణాళిక.. ఫలితం పదిలమిక..

ఏడాదంతా చదివినా.. ఫలితం మాత్రం పరీక్ష రాసే మూడు గంటల్లో చూపే ప్రతిభపైనే ఆధారపడి ఉంటుంది. ప్రశ్నలకు సరైన సమాధానం రాసిన వారే విజేతలు. పరీక్షలంటే భయపడుతూ ఒత్తిడికి గురై చదివింది కాస్త మర్చిపోయే విద్యార్థులు ఎందరో ఉంటారు. ఫిబ్రవరి, మార్చిలో పరీక్షల నిర్వహణకు ప్రభుత్వాలు తేదీలను ప్రకటించాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఎలా చదవాలి.. సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే మీమాంసతో సతమతమవుతున్నారు. భయపడాల్సిన పనిలేదని, ఒత్తిడికి గురికాకుండా మిగిలిన ఈ కీలక సమయంలో పక్కా ప్రణాళికతో చదివితే విజయంతోపాటు అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

సమీపిస్తున్న టెన్త్, ఇంటర్, జేఈఈ, నీట్ పరీక్షలు

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు | కఠిన పాఠ్యాంశాలపై ప్రత్యేక దృష్టి అవసరం

తిరుపతి సిటీ: పరీక్షల కాలం సమీపిస్తోంది. టెన్త్, ఇంటర్‌తోపాటు జేఈఈ మెయిన్స్, నీట్ పరీక్షలు దగ్గర పడ్డాయి. విద్యార్థులు పుస్తకాలకు పరిమితం కావాల్సి సమయం ఆసన్నమైంది. పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యార్థులను ఇటు టీచర్లు అటు తల్లిదండ్రులు సన్నద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యా సంస్థల యాజమాన్యా లు, ప్రభుత్వాధికారులు, ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. ఈ నేప థ్యంలో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్త మ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని మేధావులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

విజయానికి సూచనలివే...

- సిలబస్ పూర్తి అయ్యిందని ఇంటి వద్ద ఉండకుండా తరగతులకు హాజరుకావాలి. సందేహాల నివృత్తి చేసుకోవాలి.
- పరీక్షలంటే భయం వీడాలంటే పాఠశాలు, కళాశాలల్లో అధ్యాపకులు నిర్వహించే స్లిప్ టెస్ట్‌లు, వారంతపు పరీక్షలు, ప్రీఫైనల్ పరీక్షలకు తప్పక హాజరు కావాలి.
- పాత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయాలి.
- సబ్జెక్టుల వారీగా ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకుని సన్నద్ధం కావాలి.
- కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబడిన పిల్లలను టీచర్లతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేకంగా పరిశీలించి శ్రద్ధ తీసుకోవాలి.
- పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో తల్లిదండ్రులు విద్యార్థులల్లో ఆత్మస్థైర్యం నింపి, ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేయాలి.
- కఠిన పాఠ్యాంశాలపై ప్రత్యేక దృష్టి సారించేందుకు సంక్రాంతి సెలవులు విద్యార్థులకు సువర్ణావకాశం. సెలవుల్లో రోజుకు కనీసం 5 గంటల పాటు క్లిష్టమైన సబ్జెక్టులపై దృష్టి సారిస్తే పరీక్షలను సులువుగా ఎదుర్కొనవచ్చు.
- ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బోటనీ వంటి ప్రధాన సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాలను కేవలం చదివి వదిలేయకుండా, చదివిన ప్రతి అంశాన్ని రాయడం ప్రాక్టీసు చేస్తే చిన్న తప్పులు దొర్లడానికి వీలులేకుండా పూర్తి మార్కులు పొందే అవకాశం ఉంటుంది.
- ఏకధాటిగా గంటల కొద్ది కూర్చొని పుస్తకానికి అతుక్కుపోకుండా మధ్య మధ్యలో కాస్త విశ్రాంతి తీసుకోవాలి.
- పాఠ్యాంశాలను బట్టీ పట్టకుండా అర్థం చేసుకుని చదివితే క్లిష్టమైన ప్రశ్నలకు సైతం సులువుగా సమాధాలు రాయవచ్చు.
- సమస్యాత్మక పాఠ్యాంశాలను టీచర్ల దృష్టికి తీసుకువెళ్లి అర్థమయ్యే వరకు చెప్పించుకోవాలి.
- నీట్, జేఈఈ మెయిన్స్ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు గతంలో జరిగిన 10 ఏళ్ల పేపర్లను క్షుణంగా పరిశీలించాలి. ఎన్‌సీఆర్‌టీ పాఠ్యాంశాలతోపాటు నిపుణులు రచించి ప్రత్యేక పుస్తకాలను చదవాలి.

ఇవి పాటించాలి

- పరీక్ష రాసే సమయంలో విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా సమయపాలన పాటించాలి.
- ప్రశ్నపత్రాన్ని 2 నిమిషాలపాటు చివరి వరకు చదవాలి.
- బాగా తెలిసిన ప్రశ్నలను ఎంచుకుని జవాబు పత్రంలో తొలిత సమాధానాలు రాయాలి.
- ప్రశ్నల ప్రాధాన్యతను గుర్తించి సమయాన్ని కేటాయించాలి
- ప్రశ్నను పూర్తిగా అర్థం చేసుకుని, ఆ తర్వాత సమాధానం రాయాలి. అర్థం చేసుకోకుండా సమాధానాలు రాస్తే మార్కులు కోల్పోవాల్సి ఉంటుంది.
- సమాధానాలను పేజీలు నింపడం కాకుండా క్లుప్తంగా కచ్చితమైన సమాధాన్ని రాయాలి.
- సాధ్యమైనంతవరకు కొట్టివేతలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశ్నలకు సమాధానం రాయాలి. చేతిరాత విషయంలో జాగ్రత్తలు పాటించాలి.
- చివరి 10 నిమిషాలు తాను రాసిన సమాధానాలను ఒక సారి పరిశీలించుకుంటే తప్పులను సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుంది.
- జేఈఈ, నీట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు ఆబ్జెక్టివ్ ప్రశ్నల విషయంలో సమాధానాలు అన్ని సరైనవిగా కన్పించవచ్చు. సమాధానం తెలిస్తేనే మార్కు చేయాలి. లేనిపక్షంలో వదిలి వేయాలి. లేదంటే మైనస్ మార్కుల ప్రమాదం ఉంటుందని గ్రహించాలి.

పరీక్షలు ఎప్పుడంటే!

టెన్త్ పబ్లిక్ పరీక్షలు (స్టేట్ సిలబస్): మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు
టెన్త్ పబ్లిక్ (సీబీఎస్‌ఈ సిలబస్): ఫిబ్రవరి 17 నుంచి మార్చి 10 వరకు
ఇంటర్ ప్రాక్టికల్స్ : ఫిబ్రవరి ఒకటి నుంచి 5వ తేదీ వరకు
ఇంటర్(స్టేట్ సిలబస్) పబ్లిక్ పరీక్షలు: ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు
12వ తరగతి (సీబీఎస్‌ఈ) పబ్లిక్: ఫిబ్రవరి 17 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు
జేఈఈ మెయిన్స్ తొలివిడత: ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు
నీట్ పరీక్ష – మే 3వ తేదీ

వీటికి దూరంగా ఉండాల్సిందే!

- పరీక్షల సమయంలో ఏకాగ్రతను దెబ్బతీసే టీవీ, సెల్‌ఫోన్లు, సాంకేతిక ఆట పరికరాలకు దూరంగా ఉండాలి.
- సినిమాలు, ఫంక్షన్లు, విందు వినోదాలకు హాజరు కాకపోవడం ఉత్తమం.
- చెడు వ్యసనాలకు లోనుకాకుండా జాగ్రత్త పడాలి. చెడు స్నేహాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- పరీక్షలకు సమయం ఉందిగా, రేపు చదువుదామని వాయిదా వేస్తూ నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.
- మంచి మెరిట్ విద్యార్థులతో స్నేహం ఏర్పరచుని తెలియని విషయాలను చర్చించాలే తప్ప, అనవసరమైన చర్చలు జరిపి సమయాన్ని వృథా చేసుకోవద్దు.

ఆరోగ్యం ప్రధానమే

- పరీక్ష సమయంలో ఆసన్నమవుతున్న సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. తల్లిదండ్రులు ప్రధానంగా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- కనీసం రోజుకు 6 నుంచి 7గంటల పాటు సంపూర్ణ నిద్ర అవసరం.
- యోగా, ధ్యానం నిత్యం 30 నిమిషాల పాటు చేస్తే మెదడు చురుకుగా పనిచేస్తుంది.
- సమయం ఉంటే 30 నిమిషాల పాటు ఉదయం లేదా సాయంత్రం ఏకాంతంగా వాకింగ్ చేస్తే మంచిది.
- బిర్యానీలు, జంక్ ఫుడ్‌లు, బేకరీ ఐటమ్స్, చైనీస్ ఫుడ్స్, మసాలా అధికంగా ఉండే ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి.
- ఆకుకూరలు, విటమిన్లు, ప్రొటీన్లు, మినరల్స్ అధికంగా ఉండే ఆహారాలను తల్లిదండ్రులు విద్యార్థులకు అందించాలి.
- పరీక్షలు ముగిసే వరకు మాంసాహారానికి దూరంగా ఉంటే మంచిది.

పక్కా ప్రణాళికతో విజయం సాధ్యం

పది పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు పక్కా ప్రణాళికతో చదివితే టాపర్లుగా నిలిచే అవకాశ ఉంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేస్తున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి సామర్థ్యపు పరీక్షలతో విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

– జి సురేష్, సీఎంఓ, సమగ్ర శిక్ష, తిరుపతి జిల్లా

పోటీ పరీక్షలకు ప్రత్యేక శ్రద్ధ అవసరం

నీట్,జేఈఈ మెయిన్స్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతు న్న విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. మార్కెట్‌లో దొరికే బిట్ బ్యాంక్‌లు చది వితే ఉపయోగం ఉండదు. పది,ఇంటర్ సిలబస్‌ను లోతుగా అధ్యయనం చేయాలి. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణంగా చదివి ప్రాక్టీస్ చేయాలి.

– రవిశంకర్, రిటైర్డ్, అధ్యాపకులు, తిరుపతి

కొత్త సిలబస్‌తో పరీక్షలు..జాగ్రత్త సుమా

ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు కొత్త సిలబస్‌తో నూ తన పరీక్షా విధానాన్ని ఎ దుర్కొబోతున్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే ప్రీఫైనల్ పరీక్షలతో పేపర్ నమూనా తెలిసి ఉంటుంది. క్లిష్టమైన మ్యాథ్స్, ఫిజిక్స్, బోటనీపై ప్రత్యేక శ్రద్ధవహించాలి.

–సరస్వతి, లెక్చరర్ తిరుపతి

అనంత లక్ష్మీదుర్గ పిటిషన్‌పై విచారణ వాయిదా

సాక్షి, అమరావతి: కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ అనంతబాబు సతీమణి అనంత లక్ష్మీదుర్గ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. ఫిర్యాదుదారుగా ఉన్న హతుని తల్లి నూకరత్నంకు తన తరపున వాదనలు వినిపించాలంటూ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఉద్యోగులను నట్టేట ముంచిన చంద్రబాబు సర్కార్

- సంక్రాంతికి డీఏ, ఐఆర్, పీఆర్సీ ఏదీ?
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను చంద్రబాబు ప్రభుత్వం నమ్మించి నట్టేట ముంచిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఉద్యోగులకు పీఆర్సీ అమలు, డీఏ, ఐఆర్‌తోపాటు ఇతర బకాయిలు చెల్లించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. ఈ సంక్రాంతికైనా ప్రభుత్వం డీఏ చెల్లిస్తుందని, ఐఆర్, పీఆర్సీలను ప్రకటిస్తుందని ఉద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూసినా, భంగపాటు తప్ప లేదన్నారు. ఇప్పటివరకు పీఆర్సీ చైర్మన్‌ను కూడా నియమించలేదని, జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి రూ.35 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అమలు చేస్తామని, తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మధ్యంతర భృతి ఇస్తామని చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని, ఆయన ముఖ్యమంత్రి అయ్యి 20 నెలలు పూర్తయినా ఏ సమస్యనూ పరిష్కరించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఖమ్మం సభకు సీపీఐ శ్రేణులు భారీగా తరలి రావాలి: రామకృష్ణ

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 18వ తేదీన తెలంగాణలోని ఖమ్మంలో జరుగనున్న బహిరంగ సభ, ప్రదర్శనకు ఏపీ నలుమూలల నుంచి వేలాదిగా పార్టీ శ్రేణులు తరలి రావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం వర్చువల్‌గా నిర్వహించారు. విజయవాడ నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జల్లి విల్సన్, వివిధ జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభకు ఇంటికొకరు చొప్పున తరలి రావాలని కోరారు.

విక్టిమ్ ఎవరు? స్టేట్‌మెంట్ ఎక్కడ?

- ఎన్టీవీ రిపోర్టర్ల అరెస్టు వ్యవహారంలో పోలీసులకు మేజిస్ట్రేట్ ప్రశ్నలు
- కేసులో ఫిర్యాదుదారు ఎవరు? విక్టిమే లేనప్పుడు కేసు ఎలా నమోదు చేశారు? సెక్షన్లు ఎలా పెట్టారు?
- సీనియర్ అధికారులైనా.. సామాన్యులైనా అందరికీ ఒకే చట్టం వర్తిస్తుందన్న మేజిస్ట్రేట్
- రిమాండ్ రిక్వెస్టు తిరస్కరణ..జర్నలిస్టులకు బెయిల్

సాక్షి, హైదరాబాద్: మంత్రి, ఐఏఎస్ అధికారిపై కథనాల ప్రసారానికి సంబంధించిన కేసులో.. హైదరాబాద్ సిటీ పోలీసులపై మేజిస్ట్రేట్ ప్రశ్నల వర్షం కురిపించారు. కేసులో ఫిర్యాదుదారు ఎవరు? విక్టిమ్ ఎవరు? బాధితుల స్టేట్‌మెంట్ ఎక్కడ? అని ప్రశ్నించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కేసు దర్యాప్తులో భాగంగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌ను, రిపోర్టర్లు పరిపూర్ణాచారి, సుధీర్‌లను సుదీర్ఘంగా విచారించిన సీసీఎస్ పోలీసులు చారిని మధ్యలోనే పంపించేశారు. మిగతా ఇద్దరిని 24 గంటల పాటు విచారణ పేరుతో అదుపులో పెట్టుకున్నారు. కింగ్‌కోఠిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల తర్వాత తిరిగి సీసీఎస్‌కు తీసుకొచ్చారు. అక్కడ రిమాండ్ రిపోర్ట్‌లో అదనంగా మరో 3 సెక్షన్లు జోడించారు. అర్ధరాత్రి మణికొండలోని మేజి స్ట్రేట్ ఇంటికి తరలించారు. ఒంటిగంట సమయంలో రమేష్, సుధీర్‌లను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. మేజిస్ట్రేట్ ప్రశ్నలకు పోలీసులు సమాధానం చెప్పలేకపోయారు.

బాధితుల మనోభావాలు దెబ్బతిన్నాయన్న పోలీసులు

పోలీసులకు ప్రశ్నలు వేసిన న్యాయమూర్తి..ఎఫ్ఐఆర్‌లో పెట్టిన సెక్షన్లకు, రిమాండ్ రిపోర్ట్‌లో ఉన్న అంశాలకు సంబంధం లేదని అన్నారు. దీంతో విక్టిమ్ ఎవరూ లేరని, విక్టిమ్ స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా లేరని, వాళ్ల అసోసియేషన్ ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని పోలీసులు చెప్పారు. సీని యర్ ఐఏఎస్ అధికారిపై అభ్యంతరకర వార్తలు ప్రసారం చేశారని, దాంతో వారి మనోభావాలు దెబ్బతిన్నాయని, సమాజంలో తలెత్తుకోలేకపోతున్నారని అన్నారు. ఈ కేసులో మరింత విచారణ జరపాల్సి ఉందంటూ రిమాండ్ విధించాలని పీపీ కోరారు.

ఎలాంటి విచారణ చేయకుండా అరెస్టు: జర్నలిస్టులు

ఎన్టీవీ రిపోర్టర్ల తరపు న్యాయవాదులు కిరణ్, జగదీశ్, శేరియార్ వాదిస్తూ..పోలీసులు చట్టవిరుద్ధంగా చర్యలు చేపట్టడం దారుణమని అన్నారు. ఈ కేసులో పెట్టిన కొన్ని సెక్షన్లు ఏడేళ్ల లోపువే ఉన్నాయని, ఈ కేసులో బాధితుల పేర్లు లేవని, వారి నుంచి ఎలాంటి స్టేట్‌మెంట్ కూడా పోలీసులు రికార్డు చేయలేదని తెలిపారు. పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండానే అరెస్టు చేశారన్నారు. అధికారిక పర్యటన కోసమే దొంతు రమేష్ విదేశాలకు వెళ్తున్నారని, కుటుంబాన్ని తీసుకుని ముందుగా బ్యాంకాక్ వెళ్లి, ఆ తర్వాత దావోస్‌లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు వెళ్తున్న క్రమంలో అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. నిరాధారమైన ఆరోపణలతో అరెస్టు చేశారని వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన మేజిస్ట్రేట్.. పోలీసుల రిమాండ్ రిక్వెస్ట్‌ను తిరస్కరిస్తున్నట్టు తెలిపారు. 'విక్టిమే లేనప్పుడు కేసు ఎలా నమోదు చేశారు..? సెక్షన్లు ఎలా పెట్టారు..? సీనియర్ అయినా.. జూనియర్ అయినా.. ఐఏఎస్ అయినా.. అందరికీ ఒకే చట్టం వర్తిస్తుంది. సదరు అధికారుల కోసం ప్రత్యేక చట్టాలు ఏం లేవు. కాబట్టి రిమాండ్ రిక్వెస్ట్‌ను రిజెక్ట్ చేస్తున్నాం..' అని మేజిస్ట్రేట్ స్పష్టం చేశారు. సుధీర్, రమేష్‌లకు బెయిల్ మంజూరు చేశారు. వారు తమ పాస్‌పోర్ట్‌లు సరెండర్ చేయాలని, రూ.20 వేల విలువైన రెండు ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించారు.

అరెస్టులు ఖండించిన జర్నలిస్టు సంఘాలు

ఎన్టీవీ రిపోర్టర్లను అరెస్టు చేయడంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జర్నలిస్టుల అరెస్టును పలు జర్నలిస్టు సంఘాలు, పౌరహక్కుల సంఘాలు ఖండించాయి. ఐఏఎస్‌పై కథనానికి సంబంధించి ఈనెల 10న ఎన్టీవీ తోపాటు తెలుగు స్క్రైబ్, ఎమ్ఆర్ మీడియా తెలంగాణ, ప్రైమ్ 9, పీవీ న్యూస్, సిగ్నల్ టీవీ, వ్లోగా టైమ్స్, మిర్రర్ టీవీ, టీ న్యూస్ తెలుగు ఛానల్స్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ–1 గా ఎన్టీవీని చేర్చారు. ఆ తర్వాత ఇదే తరహా మరో కేసును కలిపి రెండు కేసుల దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అప్పగిస్తూ డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సిట్ దర్యాప్తు పర్యవేక్షణను హైదరాబాద్ సిటీ సీపీ వీసీ సజ్జనార్‌కు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఈనెల 13న రాత్రి 11 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దొంతు రమేష్‌ను అరెస్టు చేసి నేరుగా సీసీఎస్‌కు తరలించారు. అదేరోజు రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య మరో ఇద్దరు ఎన్టీవీ రిపోర్టర్లు సుధీర్, పరిపూర్ణాచారిని వాళ్ల ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలోనే రిపోర్టర్ సుధీర్ ఇంటి వద్ద హైడ్రామా నడిచింది. ఒక దశలో ఇంటి తలుపులు బద్ధలు కొడతామంటూ పోలీసులు బెదిరించినట్లు రిపోర్టర్లు చెప్పారు. చివరకు సుధీర్, చారి, రమేష్ ముగ్గురిని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయానికి తరలించారు. ఓ వైపు సీసీఎస్‌లో విచారణ జరుగుతుండగానే.. ఎన్టీవీ సీఈఓ ఇంటికి, యాంకర్ దేవి ఇంటికి మరికొన్ని పోలీస్ బృందాలను పంపారు. అక్కడ కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించినట్లు జర్నలిస్టు వర్గాల సమాచారం. దేవి, రాజశేఖర్ ఎక్కడ అని ప్రశ్నిస్తూ.. అర్జెంట్‌గా తమ ముందు హాజరవ్వాలని.. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ హెచ్చరించినట్లు తెలిసింది. సాక్షిగా స్టేట్‌మెంట్ ఇచ్చిన యాంకర్ దేవిని కూడా ఇబ్బంది పెట్టినట్లు రిపోర్టర్లు తెలిపారు.

కమిషనర్ సజ్జనార్ తీరుపై విస్మయం

ఎన్టీవీ కథనంపై కేసు, రిపోర్టర్ల అరెస్టు వ్యవహారంలో నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ వ్యవహరించిన తీరుపై జర్నలిస్టు సంఘాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. రిపోర్టర్ల అరెస్టు విషయంలో ఆయన మీడియాతో ఆగ్రహంగా బెదిరించేలా మాట్లాడారనే విమర్శలు విన్పిస్తున్నాయి.

ఎడిటర్లు ఎక్కడ? ఇన్‌చార్జిలు ఎక్కడ?

ఎన్టీవీ ఆఫీస్‌లోకి వెళ్లిన ఇన్‌స్పెక్టర్‌తో పాటు మరో ఆరుగురితో కూడిన బృందం.. ఎడిటర్లు ఎక్కడ? ఇన్‌చార్జిలు ఎక్కడ..? అంటూ సిబ్బందిని ప్రశ్నించారు. హార్డ్ డిస్క్‌లు, సీపీయూలు సీజ్ చేస్తామని, సర్వర్ వైర్లు లాగేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు అక్కడి సిబ్బంది తెలిపారు. సీఈఓ, దేవి, రాంబాబు.. ఎక్కడున్నారో చెప్పకపోతే, ఇక్కడున్న మిమ్మల్ని అదుపులోకి తీసుకోవాల్సి వస్తుందంటూ భయభ్రాంతులకు గురిచేశారని వారు వాపోయారు.

చంద్రబాబు ప్రభుత్వంలో పేదవాడికి దక్కని న్యాయం

సీపీఐ జాతీయ నేత నారాయణ



చిల్లకూరు: బాధితులకు అండగా నిలవాల్సిన పోలీస్‌స్టేషన్లను టీడీపీ కార్యాలయాలుగా మార్చేశారని సీపీఐ జాతీయ నేత కె.నారాయణ విమర్శించారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న నక్కల కాలువ కండిగ్ర భూముల్లో తానే ట్రాక్టర్ ఎక్కి దుక్కి దున్నారు. భూమిలో వరి సాగు చేయాలని పేదలకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేద వానికి ఎక్కడా న్యాయం జరగడం లేదన్నారు. నక్కల కాలువ కండ్రిగలోని మిగులు భూములను పేదలు సాగు చేసుకుంటే వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బెదిరించడం దారుణమన్నారు. పేదలు సాగు చేసుకునేందుకు సిద్ధమైన భూమిని అధికార పార్టీ నేతలు సాగు చేసుకుంటే వారిని మాత్రం ఏమి అనరని ధ్వజమెత్తారు. భూములు ఏపీఐఐసీకి ఇచ్చినట్లు చెబుతున్నారని, అయినా 10 ఎకరాల వరకు ఇంకా మిగులు భూమి ఉందన్నారు. ఇందులో పేదలు సాగు చేసుకుంటే పోలీసులకు వచ్చిన నష్టం ఏమిటని నిలదీశారు. ఈ భూములను టీడీపీ వారే ఆక్రమించుకునేందుకే పేదలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పేదలు సాగు చేసుకునే భూములను అడ్డుకుని ఇబ్బందులకు గురి చేస్తే పేదలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

50 కిలోల గంజాయి స్వాధీనం

మార్టూరు: బాపట్ల జిల్లా మార్టూరు పోలీసులు 50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకొన్నారు. ఈ కేసు వివరాలను శుక్రవారం బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు మీడియాకు వెల్లడించారు. అల్లూరి జిల్లా అరకు ప్రాంతం నుంచి గంజాయి అక్రమంగా తరలిస్తున్న ముందస్తు సమాచారంతో మార్టూరు పోలీసులు గురువారం బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద నిఘా పెట్టారు. అనుమానాస్పదంగా ఉన్న మారుతి స్విఫ్ట్ డిజైర్ కారుని తనిఖీ చేయగా అందులో 50 కిలోలకు సమానమైన 2 కిలోల బరువు ఉన్న 25 గంజాయి ప్యాకెట్లను గుర్తించి ఓ జంటను విచారించారు. బెంగళూరు సిటీలో నివాసం ఉండే చిత్తూరు జిల్లాకు చెందిన అబ్దుల్ అజీజ్ నెల్లూరులో ఉంటున్న షేక్ సైడ్ ఫర్జానా బేగం అలియాస్ హుస్నారా అనే మహిళతో కలిసి అరకు నుంచి గంజాయి అక్రమంగా తరలిస్తూ బెంగళూరులో విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం అరకు నుంచి గంజాయి కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తూ నిందితులు గురువారం రాత్రి పోలీసులకు దొరికిపోయారు. గంజాయి పాకెట్లను కారు డిక్కీలో ప్రత్యేకంగా తయారు చేసిన అరలో దాచుకొని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లతో నిందితులను చూపుతున్న డీఎస్పీ

సంక్రాంతి వేళ తమ్మడపల్లిలో వింత ఆచారం

యర్రగొండపాలెం: మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో తరతరాల నుంచి వస్తున్న వింత ఆచారం కొనసాగుతోంది. సంక్రాంతి సందర్భంగా గురువారం గ్రామంలో అంకాళమ్మ చెన్నకేశవ స్వామి వార్లకు గ్రామస్తులు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పోలేరమ్మ గుడి వద్ద నుంచి పొంగళ్లు ఊరేగింపుగా తీసుకెళ్తున్న సందర్భంగా భక్తులు ఒళ్లు గగుర్పాటు కలిగించేలా కత్తులతో సాములు చేస్తూ గుండెలకు బాదుకుంటూ తమ భక్తిని చాటుకున్నారు.

తిరుమలలో ఘనంగా శ్రీవారి పార్వేట ఉత్సవం

వైభవంగా కాకబలి

తిరుమల: తిరుమల వేంకటేశ్వరస్వామివారికి పార్వేట ఉత్సవం ఘనంగా జరిగింది. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు కైంకర్యాలు పూర్తైన తరువాత మలయప్పస్వామివారు కృష్ణస్వామి తిరుచ్చిలపై పార్వేట మండపానికి చేరుకున్నారు. అక్కడ అర్చకులు స్వామివారికి పుణ్యాహము, ఆరాదనము, నివేదనము జరిగి హారతులు సమర్పించారు. అనంతరం ఉభయదారులైన తాళ్లపాక వారికి, మఠం వారికి మర్యాదలు జరిగాయి. కృష్ణస్వామివారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు వేంచేపు చేసి పాలు, వెన్న, హారతులు సమర్పించారు. అంతకముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు స్వామివారి కీర్తనలు ఆలపించారు తరువాత మలయప్పస్వామి వేటకు బయలుదేరారు. స్వామి కొంత దూరము ముందుకు పరుగెత్తగా స్వామి తరపున అర్చకులు ఈటెను వేసి వెనుకకు వచ్చారు. ఇలా మూడు పర్యాయాలు నిర్వహించారు. దీంతో పార్వేట ఉత్సవము ముగిసింది.కాగా, శ్రీవారి ఆలయంలో ప్రతి ఏడాది కనుమ పండుగను పురస్కరించుకుని ఉదయాత్పూర్వం నిర్వహించే కాకబలి కార్యక్రమం శుక్రవారం వైదికోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా అర్చక స్వాములు పసుపు, కుంకుమ వేరువేరుగా కలిపిన అన్నాన్ని ఆనంద నిలయం విమాన వేంకటేశ్వరస్వామివారికి నివేదించారు.

శ్రీవారికి గోదా మాలలు

శ్రీవారికి మహాభక్తురాలైన (ఆండాళ్ అమ్మవారు) శ్రీ గోదాదేవి పరిణయోత్సవాన్ని పురస్కరించుకుని గోదామాలలు శ్రీవారి మూలవిరాట్‌కు శుక్రవారం ఆలంకరించారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని ఆండాళ్ శ్రీ గోదాదేవి చెంత నుండి శ్రీవారికి ప్రత్యేక మాలలు కానుకగా అందాయి. గోదాదేవి మాలలను శ్రీ తిరుమల పెద్ద జీయర్ స్వామి వారి మఠానికి ఉదయం చేరుకున్నాయి. అనంతరం పెద్ద జీయర్ మఠం నుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీవారి మూలవిరాట్టుకు అలంకరించారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు చెల్లించాలి

సాక్షి, అమరావతి: సంక్రాంతి కానుకగా ప్రభుత్వం విడుదల చేసిన డీఏ బకాయిలు కేవలం 10 శాతం మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకే జమ అయ్యాయని, 90 శాతం మందికి పైసా కూడా రాలేదని ఏపీ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.చిట్టిబాబు ఎల్‌కే చిన్నప్ప, ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. రిటైర్డ్, పనిచేస్తున్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులకు సీఎఫ్ఎంఎస్‌లో గ్రీన్ చానల్ సమస్యను మండల విద్యాశాఖ, ట్రెజరీ అధికారులు పరిష్కరించాలని కోరారు. తక్షణమే ఎయిడెడ్ ఉపాధ్యాయులు, రిటైర్డ్ టీచర్లకు డీఏ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గుకేశ్‌పైనే అందరి దృష్టి

- నేటి నుంచి టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నీ
- తొలి రౌండ్‌లో ప్రజ్ఞానందతో అర్జున్ ఢీ

విక్ ఆన్ జీ (నెదర్లాండ్స్): ప్రతిష్టాత్మక టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌కు రంగం సిద్ధమైంది. నేటి నుంచి జరిగే ఈ పోరులో టాప్ గ్రాండ్‌మాస్టర్లంతా తమ సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నారు. ఫిబ్రవరి 1 వరకు 13 రౌండ్ల పాటు ఈ టోర్నీ సాగుతుంది. చెస్‌లో అత్యంత పురాతనమైన (1938 నుంచి జరుగుతున్న) ఈ టోర్నీ ఫార్మాట్‌లో మార్పు లేకపోయినా... నిర్వాహకులు ఈ సారి టైమ్ కంట్రోల్‌లో స్వల్ప మార్పు చేశారు. క్యాండిడేట్స్ టోర్నమెంట్ తరహాలో 40 ఎత్తులు పూర్తయ్యే వరకు కూడా ఆటగాళ్లకు ఎలాంటి అదనపు సమయం అందుబాటులో ఉండదు.

భారత్‌నుంచి నలుగురు ఆటగాళ్లు బరిలోకి దిగుతుండగా...అందరి దృష్టి వరల్డ్ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌పైనే ఉంది. 2024లో జగజ్జేతగా నిలిచిన తర్వాత గత ఏడాది గుకేశ్‌కు గొప్పగా సాగలేదు. గత ఏడాది ఇదే టోర్నీలో రన్నరప్‌గా నిలిచి, నార్వే ఓపెన్‌లో దిగ్గజ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్‌ను గుకేశ్ ఓడించాడు. అయితే వరల్డ్ కప్, గ్రాండ్ స్విస్ టోర్నీల్లో వైఫల్యం అతడిని తీవ్రంగా నిరాశపర్చింది. మాస్టర్స్ టోర్నమెంట్ కోసం సన్నద్ధమయ్యేందుకు గుకేశ్ టాటా స్టీల్ ర్యాపిడ్, బ్లిట్జ్ నుంచి కూడా తప్పుకున్నాడు. 'డ్రా'ల కోసం ప్రయత్నించకుండా గెలుపు కోసమే ప్రయత్నించే గుకేశ్ శైలి ఈసారి ఎలాంటి ఫలితాన్నిస్తుందనేది ఆసక్తికరం. మొదటి రౌండ్‌లో జవోకిర్ సిందరోవ్ (ఉజ్బెకిస్తాన్)తో గుకేశ్ తలపడతాడు. 19 ఏళ్లకే వరల్డ్ కప్ నెగ్గిన సిందరోవ్... అతి పిన్న వయసులో వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన భారత స్టార్ మధ్య హోరాహోరీ పోరు ఖాయం.

డిఫెండింగ్ చాంపియన్ ప్రజ్ఞానంద కూడా కొత్త ఉత్సాహంతో ఆటకు సిద్ధమయ్యాడు. అయితే క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించిన తర్వాత ప్రజ్ఞానంద పెద్దగా ఫామ్‌లో లేడు. తొలి రౌండ్‌లో మరో భారత ప్లేయర్, తెలంగాణ ఆటగాడు అర్జున్ ఇరిగేశిని ప్రజ్ఞానంద ఎదుర్కొంటాడు. ఈ ఈవెంట్‌లో అర్జున్ టాప్‌సీడ్‌గా అడుగు పెడుతుండటం విశేషం. క్యాండిడేట్స్‌కు అర్హత సాధించకపోయినా... 2025లో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన భారత ఆటగాడిగా అర్జున్ నిలిచాడు. మరో భారత గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం తన కెరీర్‌లో కఠినమైన టోర్నీలో బరిలోకి దిగుతున్నాడు. తొలి పోరులో అతను మథియాస్ బ్లూబామ్ (జర్మనీ)తో తలపడతాడు. గత కొంత కాలంగా 2700 ఎలో రేటింగ్ చిదంబరం నిలకడగా ఆడుతున్నాడు.

500 మిలియన్ టికెట్ల దరఖాస్తులు!

'ఫిఫా' ప్రపంచకప్‌కు భారీ డిమాండ్

కోరల్ గాబెల్స్ (ఫ్లోరిడా): ఫుట్‌బాల్ ప్రపంచ కప్ – 2026 టోర్నీ కోసం అభిమానుల్లో భారీ డిమాండ్ కనిపిస్తోంది. మ్యాచ్‌లను ప్రత్యక్షంగా తిలకించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ టికెట్ల కొనుగోలు కోసం ఎగబడుతున్నారు. ఈ మెగా టోర్నీలో టికెట్లు పొందేందుకు నిబంధనల ప్రకారం ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే తమకు 500 మిలియన్లు (50 కోట్లు) టికెట్ దరఖాస్తులు వచ్చినట్లు ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) ప్రకటించింది. ఆతిథ్య దేశాలైన అమెరికా, కెనడా, మెక్సికోలను మినహాయిస్తే జర్మనీ, ఇంగ్లండ్, బ్రెజిల్, స్పెయిన్, పోర్చుగల్, అర్జెంటీనా, కొలంబియా దేశాలనుంచి తమకు ఎక్కువగా దరఖాస్తులు అందినట్లు 'ఫిఫా' వెల్లడించింది. కొన్ని మ్యాచ్‌ల కోసం కనీస టికెట్ ధర 60 డాలర్లు (సుమారు రూ. 5,445) కాగా...గరిష్టంగా 8, 680 డాలర్లు (సుమారు రూ.7 లక్షల 88 వేలు)గా ఉంది. డిసెంబర్ 11 నుంచి జనవరి 13 మధ్య మూడో దశ మ్యాచ్ టికెట్ల అభ్యర్థనలు స్వీకరించారు. ఇందులో అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో మ్యాచ్‌లో తలపడుతున్న జట్లను బట్టి ఆయా దేశాలకు తాము టికెట్లను అందిస్తామని, వాటిని ఎలా అభిమానులకు ఇవ్వాలనేది ఆయా ఫెడరేషన్‌లే నిర్ణయించుకుంటాయని 'ఫిఫా' స్పష్టం చేసింది. ఈ ప్రపంచ కప్‌లో మొత్తం 48 దేశాలు పాల్గొంటున్నాయి. ఇప్పటికే వచ్చిన కోట్లాది అభ్యర్థనలనుంచి పలు వడపోతలు చేసి ఫిబ్రవరి 5 తర్వాత అభిమానులకు 'ఫిఫా' అసలైన మ్యాచ్ టికెట్లు జారీ చేస్తుంది.

రాంచీ రాయల్స్ 'హ్యాట్రిక్'

4-1 గోల్స్ తేడాతో సూర్మా హాకీ క్లబ్‌పై గెలుపు

రాంచీ: హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)లో రాంచీ రాయల్స్ జోరు కొనసాగుతోంది. గత రెండు మ్యాచ్‌ల్లో చక్కటి విజయాలు సాధించిన రాయల్స్... శుక్రవారం సూర్మా హాకీ క్లబ్‌పై గెలిచి 'హ్యాట్రిక్' నమోదు చేసింది. మ్యాచ్‌లో సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన రాంచీ రాయల్స్ 4–1 గోల్స్ తేడాతో సూర్మా హాకీ క్లబ్‌పై గెలుపొందింది. రాయల్స్ తరపున టామ్ బూన్ (20వ, 22వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో సత్తాచాటగా... మన్‌ప్రీత్ సింగ్ రాయ్ (14వ నిమిషంలో), మన్‌దీప్ సింగ్ (47వ నిమిషంలో) చెరో గోల్ చేశారు. సూర్మా హాకీ క్లబ్ తరపున జీత్‌పాల్ (52వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. లీగ్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన రాంచీ రాయల్స్ 3 విజయాలు, 2 పరాజయాలతో 9 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో మూడో స్థానానికి చేరింది. కళింగ లాన్సర్స్ (11 పాయింట్లు) పట్టిక 'టాప్'లో ఉండగా... హెచ్ఐఎల్ గవర్నింగ్ కౌన్సిల్ జట్టు (10 పాయింట్లతో) రెండో స్థానంలో కొనసాగుతోంది. మ్యాచ్ ఆరంభంలో ఇరు జట్లు హోరాహోరీగా పోరాడగా... తొలి క్వార్టర్ ఆఖర్లో మన్‌ప్రీత్ సింగ్ గోల్‌తో రాంచీ రాయల్స్ ఖాతా తెరిచింది. రెండో క్వార్టర్‌లో రెండు నిమిషాల వ్యవధిలో టామ్ బూన్ రెండు గోల్స్ చేయడంతో రాయల్స్ మంచి ఆధిక్యం సాధించింది. ఒక ఫీల్డ్ గోల్ చేసిన బూన్... మరో పెనాల్టీ కార్నర్‌ను సద్వినియోగ పరుచుకున్నాడు. మూడో క్వార్టర్‌లో గోల్స్ నమోదు కాకపోగా... చివరి క్వార్టర్ ఆరంభంలోనే మన్‌దీప్ సింగ్ గోల్‌తో రాంచీ రాయల్స్ 4–0తో పటిష్ట స్థితిలో నిలిచింది. మ్యాచ్ ముగియడానికి ఎనిమిది నిమిషాలు ఉన్న దశలో సూర్మా హాకీ క్లబ్ తరపున జీత్ పాల్ గోల్ చేసినా... అప్పటికే ఆలస్యమైపోయింది. లీగ్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన సూర్మా హాకీ క్లబ్ 2 విజయాలు, 3 పరాజయాలతో 5 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో ఏడో స్థానంలో ఉంది. శనివారం బెంగాల్ టైగర్స్‌తో హైదరాబాద్ ...కళింగ లాన్సర్స్‌తో ఎస్‌జీ పైపర్స్ తలపడనున్నాయి.

విశ్వరాజ్ జడేజా దూకుడు

127 బంతుల్లో 18 ఫోర్లు, 3 సిక్స్‌లతో 165 నాటౌట్

- సెమీస్‌లో సౌరాష్ట్ర జయభేరి
- 9 వికెట్ల తేడాతో పంజాబ్ పరాజయం
- ఆదివారం ఫైనల్లో విదర్భతో సౌరాష్ట్ర ఢీ
- విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నమెంట్

విశ్వరాజ్ జడేజా

బెంగళూరు: దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో సౌరాష్ట్ర ఫైనల్‌కు దూసుకెళ్లింది. టోర్నీ ఆసాంతం రాణించిన సౌరాష్ట్ర ఫైనల్‌లోనూ అదే జోరు కొనసాగిస్తూ తుది పోరుకు చేరింది. శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో సౌరాష్ట్ర 9 వికెట్ల తేడాతో పంజాబ్‌పై విజయం సాధించింది. గ్రూప్ దశలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో ఐదింట గెలిచిన సౌరాష్ట్ర... క్వార్టర్ ఫైనల్లో ఉత్తరప్రదేశ్‌ను చిత్తు చేసి సెమీస్‌కు చేరింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 50 ఓవర్లలో 291 పరుగులకు ఆలౌటైంది. అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (105 బంతుల్లో 100; 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ సాధించగా... కెప్టెన్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (89 బంతుల్లో 87; 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. రమణ్‌దీప్ సింగ్ (42; 3 ఫోర్లు), హర్‌నూర్ సింగ్ (33; 5 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. ఒక దశలో 200/2తో పటిష్ట స్థితిలో ఉన్న పంజాబ్... ఆ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఆశించిన స్కోరు సాధించలేకపోయింది. సౌరాష్ట్ర బౌలర్లలో చేతన్ సకారియా 4 వికెట్లు పడగొట్టగా... అంకుర్ పన్వర్, చిరాగ్ జానీ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనలో సౌరాష్ట్ర 39.3 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 293 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విశ్వరాజ్ జడేజా (127 బంతుల్లో 165 నాటౌట్; 18 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ శతకంతో అదరగొట్టాడు. కెప్టెన్ హర్విక్ దేశాయ్ (63 బంతుల్లో 64; 9 ఫోర్లు), ప్రేరక్ మన్కడ్ (49 బంతుల్లో 52 నాటౌట్; 7 ఫోర్లు) హాఫ్ సెంచరీలతో రాణించారు. పంజాబ్ బౌలర్లలో గుర్‌నూర్ బ్రార్ ఏకైక వికెట్ పడగొట్టాడు. ఆదివారం జరగనున్న విజయ్ హజారే ట్రోఫీ ఫైనల్లో విదర్భతో సౌరాష్ట్ర అమీతుమీ తేల్చుకోనుంది.

పంజాబ్ చేజేతులా...

విజయ్ హజారే ట్రోఫీ ఫైనల్ చేరే అవకాశాన్ని పంజాబ్ చేజేతులా జారవిడుచుకుంది. టాప్–3 బ్యాటర్లు రాణించడంతో ఒక దశలో పటిష్ట స్థితిలో కనిపించిన పంజాబ్... ఆ తర్వాత అదే జోరు కొనసాగించడంలో విఫలమైంది. హర్‌నూర్ సింగ్‌తో కలిసి కెప్టెన్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ జట్టుకు మంచి ఆరంభం అందించాడు. తొలి వికెట్‌కు 60 పరుగులు జోడించిన అనంతరం హర్‌నూర్ అవుట్ కాగా...

అన్‌మోల్‌ప్రీత్

అన్‌మోల్‌ప్రీత్ రాకతో ఇన్నింగ్స్ సజావుగా సాగింది. వీరిద్దరూ బంతికో పరుగు రాబడుతూ ముందుకు సాగారు. రెండో వికెట్‌కు 109 పరుగులు జోడించిన తర్వాత ప్రభ్‌సిమ్రన్ అవుట్ కాగా... ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్ (8), నేహల్ వధేరా (0) విఫలమయ్యారు. రమణ్‌దీప్ అండతో అన్‌మోల్‌ప్రీత్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 75 పరుగులు జోడించింది. సౌరాష్ట్ర బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో... పరుగుల రాక గగనంకాగా... ఆఖర్లో సాన్‌వీర్ సింగ్ (1), క్రిష్ భగత్ (1), సుఖ్‌దీప్ సింగ్ బజ్వా (0), గుర్‌నూర్ బ్రార్ (0) ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు చేరారు. దీంతో పంజాబ్ జట్టు ఆలౌటైంది.

బాదుడే బాదుడు..

లక్ష్యం మరీ చిన్నది కాకపోయినా... సౌరాష్ట్ర బ్యాటర్లు దాన్ని అలవోకగా ఛేదించారు. కెప్టెన్ హర్విక్ దేశాయ్, విశ్వరాజ్ జడేజా తొలి వికెట్‌కు 172 పరుగులు జోడించి... జట్టుకు గట్టి పునాది వేశారు. పంజాబ్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోగా... ఈ జంట మంచినీళ్లు తాగినంత సులువుగా పరుగులు రాబట్టింది. బౌలర్‌తో సంబంధం లేకుండా చక్కటి టైమింగ్‌తో షాట్‌లు ఆడుతూ లక్ష్యాన్ని కరిగించింది. కెప్టెన్ హర్విక్ దేశాయ్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన ప్రేరక్ మన్కడ్ కూడా... విశ్వరాజ్‌కు చక్కటి సహకారం అందించాడు. ఈ క్రమంలో విశ్వరాజ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అబేధ్యమైన రెండో వికెట్‌కు ఈ జంట 121 పరుగులు జోడించింది. పంజాబ్ పసలేని బౌలింగ్‌తో... సౌరాష్ట్ర జట్టు 7.41 రన్ రేట్‌తో పరుగులు రాబట్టి మరో 63 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది.

అమన్ సూపర్ సెంచరీ

ఫైనల్ చేరిన విదర్భ • సెమీస్‌లో కర్ణాటక ఓటమి

బెంగళూరు: విజయ్ హజారే టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ కర్ణాటక జట్టుకు చుక్కెదురైంది. గురువారం జరిగిన తొలి సెమీ ఫైనల్లో కర్ణాటక జట్టు 6 వికెట్ల తేడాతో విదర్భ చేతిలో ఓడింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో కర్ణాటకపై విదర్భకు ఇదే తొలి విజయం కావడం విశేషం. మొదట బ్యాటింగ్ చేసిన కర్ణాటక 49.4 ఓవర్లలో 280 పరుగులకు ఆలౌటైంది. సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్ (90 బంతుల్లో 76; 8 ఫోర్లు, 1 సిక్స్), క్రష్ణన్ శ్రీజిత్ (53 బంతుల్లో 54; 7 ఫోర్లు) అర్ధ శతకాలు సాధించారు. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (9), దేవదత్ పడిక్కల్ (4) విఫలం కావడంతో కర్ణాటక భారీ స్కోరు చేయలేకపోయింది. ధ్రువ్ ప్రభాకర్ (28), శ్రేయస్ గోపాల్ (36), అభినవ్ మనోహర్ (26) తలా కొన్ని పరుగులు చేశారు. విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే 48 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టగా... యశ్ ఠాకూర్ 2 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం లక్ష్యఛేదనలో విదర్భ 46.2 ఓవర్లలో 4 వికెట్లకు 284 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అమన్ మోఖడే (122 బంతుల్లో 138; 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) సూపర్ సెంచరీతో చెలరేగాడు. ఈ సీజన్‌లో అతడికిది ఐదో శతకం. కర్ణాటక బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న అమన్ ఆడుతూ పాడుతూ ముందుకు సాగాడు. అతడికి ధ్రువ్ షోరే (64 బంతుల్లో 47; 5 ఫోర్లు), సమర్థ్ (69 బంతుల్లో 76 నాటౌట్; 7 ఫోర్లు) చక్కటి సహకారం అందించారు. రెండో వికెట్‌కు ధ్రువ్ షోరేతో కలిసి 98 పరుగులు జోడించిన అమన్... మూడో వికెట్‌కు సమర్థ్‌తో కలిసి 112 బంతుల్లోనే 147 పరుగులు జతచేసి జట్టును విజయానికి చేరువచేశాడు. కర్ణాటక బౌలర్లలో అభిలాశ్ శెట్టి 48 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు.

విదేశీ శిక్షణకు నీరజ్

న్యూఢిల్లీ: భారత స్టార్ జావెలిన్ త్రోయర్, రెండు ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా విదేశాల్లో శిక్షణ ప్రారంభించాడు. ఇటీవల దిగ్గజ కోచ్ జాన్ జెలెన్‌జీ నుంచి విడిపోయిన నీరజ్ ప్రస్తుతం చిన్ననాటి కోచ్ జై చౌదరి వద్ద శిక్షణ పొందుతున్నాడు. సీజన్ ప్రారంభానికి ముందు నీరజ్ దక్షిణాఫ్రికాలోని పోష్‌స్ట్రూమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. 32 రోజుల పాటు సాగనున్న ఈ శిక్షణ శిబిరానికి కేంద్ర క్రీడా శాఖ అనుమతివ్వడంతో పాటు... టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్) కింద రూ.11.80 లక్షల నిధులు కేటాయించింది. ఈ ఏడాది ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ జరగనున్న నేపథ్యంలో 28 ఏళ్ల నీరజ్‌చోప్రా వచ్చే నెల 5 వరకు దక్షిణాఫ్రికాలోనే శిక్షణ పొందనున్నాడని అధికారులు తెలిపారు. నీరజ్‌తో పాటు పలువురు ప్లేయర్లకు కోచింగ్ కోసం కేంద్ర క్రీడా శాఖ అవసరమైన నిధులను తాజాగా విడుదల చేసింది. మొత్తంగా రూ. 1.40 కోట్లు కేటాయించింది.

బంగ్లాకు ఐసీసీ బృందం

వివాద పరిష్కారానికి ప్రయత్నం

దుబాయ్: భారత్‌లో తాము ఆడే టి20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలనే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) డిమాండ్‌ను పరిష్కరించేందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రయత్నిస్తోంది. భద్రతాపరమైన కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఇక్కడ ఆడేది లేదని తమ ధోరణిని వెల్లడించింది. ఈ విషయంపై చర్చించేందుకు ఇద్దరు సభ్యుల ఐసీసీ టీమ్ నేడు ఢాకాకు వెళుతోంది. బీసీబీ సభ్యులతో వీరు అన్ని అంశాలు చర్చించనున్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారని సమాచారం. ఇటీవలే తమ సమస్యలను వీడియో కాన్ఫరెన్ ద్వారా ఐసీసీ దృష్టికి తీసుకువచ్చినట్లు బీసీబీ వెల్లడించింది. ముంబైలో ఇటీవల కొందరు నాయకులు చేసిన ప్రకటనలు చూస్తే తమ ఆటగాళ్లపై దాడులు కూడా జరిగే అవకాశం ఉందని బంగ్లా బోర్డు చెబుతోంది. వీలైతే మ్యాచ్‌లను దక్షిణాది రాష్ట్రాల వేదికలకు మార్చాలని కూడా కోరుతోంది. అయితే దీనిపై ఐసీసీ ఇప్పటికే తమ అభిప్రాయాన్ని చెప్పేసింది. ఇలాంటి ఊహాజనిత విషయాలు చెప్పడం వేదిక మార్చేందుకు బలమైన కారణం కాదని స్పష్టం చేసింది. టోర్నీకి చాలా తక్కువ సమయం ఉండటంతో మార్పులు సాధ్యం కాదన్న ఐసీసీ... తాము బంగ్లా ఆటగాళ్ల కోసం తీసుకోబోయే ప్రత్యేక భద్రతా ఏర్పాట్ల గురించి వివరించనుంది. మరో వైపు బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌ను బాయ్‌కాట్ చేసేందుకు సిద్ధమైన ఆటగాళ్లు ఇప్పుడు వెనక్కి తగ్గారు. ఆటగాళ్ల డిమాండ్‌పై బంగ్లాదేశ్ బోర్డులో కీలక అధికారి నజ్ముల్ హుసేన్‌పై వేటు వేయడంతో ఇది సాధ్యమైంది. క్రికెట్ మేలును దృష్టిలో పెట్టుకొని లీగ్‌ను కొనసాగిస్తామని ఆటగాళ్లు చెప్పారు. ఫలితంగా మూడు రోజుల విరామం తర్వాత ప్రీమియర్ లీగ్‌లో శుక్రవారం మళ్లీ మ్యాచ్‌లు మొదలయ్యాయి.

గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం గౌహతిలోని స్టేడియంలో శుక్రవారం సంప్రదాయ దుస్తుల్లో రిహార్సల్ చేస్తున్న బగురుంబ డ్యాన్సర్లు

తమిళనాడులోని మదురై శుక్రవారం సంప్రదాయ జల్లికట్టులో భాగంగా ఎద్దును లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్న యువకులు

పెదాలు కదిలించే రోబో సింగర్!

తొలిసారిగా పర్‌ఫెక్ట్ లిప్ సింకింగ్ | కొలంబియా సైంటిస్టుల ఘనత

లిప్ సింకింగ్ రోబో తాలూకు ఘనత వెనక కొలంబియా సైంటిస్టుల అవిశ్రాంత శ్రమ దాగుంది. క్రియేటివ్ మెషీన్స్ ల్యాబ్‌కు చెందిన ప్రొఫెసర్ హోడ్ లిప్సన్ బృందం ఇందుకోసం రొటీన్‌కు భిన్నంగా వెళ్లి మరీ ప్రయోగం చేసింది. ప్రతి అచ్చుకూ, హల్లుకూ రూల్స్ ఫ్రేం చేసే సాధారణ పద్ధతికి బదులుగా ఓ చిన్నారి ఎలా మాటలు నేర్చుకుంటుందో ఈ రోబో కూడా అచ్చం అలాగే నేర్చుకునేటట్టు చేశారు. దాని మృదువైన రోబో శరీరం కింద 26 బుల్లి మోటార్లు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నుంచి దాని 'స్వర సాధన' మొదలైంది. ముందుగా అద్దం

యూట్యూబ్ వీడియోలు చూసి...

ముందు గంటల తరబడి గడిపింది. సొంత ముఖ కవళికలనే వేలాది రకాలుగా మారుస్తూ, వాటిని తన జ్ఞాపకాల్లో పదిల పరుచుకుంటూ వచ్చింది. అలా తన ముఖాన్ని పూర్తిస్థాయిలో గుర్తు పెట్టుకున్నాక పరిశీలనాత్మక అభ్యసన వైపు మళ్లింది. అంటే ఇతరుల మాటతీరును లోతుగా పరిశీలించింది. ఇందుకోసం ఏఐ సాయంతో యూట్యూబ్‌లో గంటల తరబడి వీడియోలు చూస్తూ గడిపింది. ఎవరెలా మాట్లాడుతున్నదీ, పాడుతున్నదీ నిశితంగా గమనించింది. ఏ సందర్భంలో పెదాలు ఎలా కదులుతున్నదీ గుర్తు పెట్టుకుంటూ వెళ్లింది. అలా ఎట్టకేలకు ఆడియో సిగ్నళ్లను నేరుగా మోటార్ మూవ్‌మెంట్స్‌గా మార్చడంలో విజయం సాధించింది. ఏం మాట్లాడినా దాదాపుగా అందుకు తగ్గట్టుగా పెదాలను కదల్చగల సామర్థ్యాన్ని కూడా సంతరించుకుంది. తన సరికొత్త నైపుణ్యాన్నంతా రంగరించి 'హెలో వరల్డ్'పేరిట సొంత పాటల ఆల్బం కూడా రూపొందించేసిందీ గాయక రోబో! అందులోని ఓ పాటను, పలు భాషల్లో మాటలను పెదాల కలయికతో పాటుగా ఇటీవలే ప్రదర్శించి అందరినీ ఆకట్టుకుంది కూడా.

అవడానికి అదో యంత్రుడే. అయితేనేం? సుమధుర గాత్రం దాని సొంతం. ఎంచక్కా పాడగలదు. అంతేనా? తాను ఆలపించిన పాటలతో ఏకంగా ఓ ఆల్బం కూడా విడుదల చేసేసింది! కొలంబియాకు చెందిన ఈ రోబో ఘనత అక్కడితో ఆగిపోలేదు. పాటలకు సరిగ్గా సరిపోయే విధంగా లిప్‌సింక్ కూడా ఇవ్వడం దీని ప్రత్యేకత. ఈ అరుదైన రోబోను కొలంబియా ఇంజనీర్లు అభివృద్ధి చేశారు. హ్యూమనాయిడ్లతో సమాచార మార్పిడి మరింత వాస్తవికంగా ఉండేందుకు ఇది తోడ్పడుతుందని వారంటున్నారు.

మనిషిని దాదాపుగా అన్ని విషయాల్లోనూ రోబోలు అనుకరించేస్తున్న రోజులివి. కాకపోతే ఎంత చేసినా వాటిలోని కృత్రిమత్వం మాత్రం కొట్టొచ్చినట్టుగా కన్పిస్తూనే ఉంటుంది. బిగుసుకుపోయినట్టుగా ఉండటం, జీవంలేని రూపం వాటికీ మనిషికీ తేడాను ఎప్పటికప్పుడు పట్టిస్తూనే ఉంటుంది. మిగతా శరీరం మాటంతా ఎలా ఉన్నా కనీసం ముఖం వరకూ అయినా మనిషి మాదిరిగా భావాలు పలకడం రోబోలకు ఇప్పటిదాకా సాధ్యపడని విషయమే. ముఖ్యంగా ఇప్పటిదాకా తయారైన స్పీకింగ్ రోబోలు మాటలకు తగ్గట్టుగా పెదాలను కదిలించలేవు. సరిగ్గా ఈ అడ్డంకినే కొలంబియా సైంటిస్టులు ఇప్పుడు విజయవంతంగా దాటేశారు. మాటలకు, పాటలకు పెదాల కదలిక (లిప్ సింక్) సరిగ్గా సరిపోయేలా వారు రూపొందించిన సరికొత్త రోబో ఇప్పుడు అందరినీ తెగ ఆకర్షిస్తోంది.

యంత్రానికి మానవీయ కోణం

రోబోకు మానవీయ కోణాన్ని జోడించాలన్నదే తమ ప్రయత్నమని ప్రొఫెసర్ లిప్సన్ వివరించారు. ''బి, డబ్ల్యూ వంటి ఆంగ్ల శబ్దాలను పలకడం మా రోబోకు ఇప్పటికీ సవాలుగానే ఉంది. త్వరలోనే వీటినీ అధిగమిస్తుందన్న నమ్మకం మాకుంది''అని ధీమా వెలిబుచ్చారు. మనుషులతో కమ్యూనికేట్ చేసిన కొద్దీ అది మరింత మెరుగవుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ''రోబోల తయారీలో వాటి నడక, దేన్నయినా పట్టుకోగల నేర్పు వంటివాటికే ప్రాధాన్యమిస్తుంటారు. కానీ ప్రేమ, ఆప్యాయత, ఇష్టం వంటి భావోద్వేగాలను చూపేందుకు ముఖ కవళికలే చాలా ముఖ్యం. ఇప్పటిదాకా రూపొందిన రోబోల్లో ఈ అతి ముఖ్యమైన కోణం లోపించింది. పెద్దలకు రోజువారీ పనుల్లో, లేదా పిల్లలకు చదువులో సాయపడే రోబోలు వారికి ఎంతగా దగ్గరైతే ఫలితం అంత మెరుగ్గా ఉంటుంది. ముఖ కవళికలు ఇందుకు బాగా దోహదపడగలవు. ఈ విషయంలో మేం చెప్పుకోదగ్గ విజయమే సాధించాం. వచ్చే దశాబ్ద కాలంలో కనీసం 100 కోట్ల హ్యూమనాయిడ్ రోబోలు పుట్టుకొస్తాయంటున్న అంచనాల నేపథ్యంలో వాటితో మనుషులు మరింత దగ్గరితనం ఫీలయ్యేందుకు మా టెక్నాలజీ ఎంతగానో దోహదపడనుంది. జీవకళ ఉట్టిపడే రోబో వారికి సాటిమనిషితోనే గడిపిన భావం కలిగించగలదు. కనుక ఇకపై రోబోలు కేవలం మీ ఆజ్ఞలను పాటించడంతోనే సరిపెట్టవు. మీ కళ్లలోకి చూస్తూ నవ్వుతాయి. అప్పుడు మనకు కలిగే భావాలకు వెలకట్టగలమా?''అన్నారు ప్రొఫెసర్ లిప్సన్. ఈ సరికొత్త లిప్ సింకింగ్ రోబోకు సంబంధించిన వివరాలను సైన్స్ రోబోటిక్ జర్నల్‌లో ప్రచురించారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

పోస్టుమార్టం గది దాకా... తల్లికి తానే తోడయ్యాడు!

ఎనిమిదేళ్ల పసివాని దైన్యం

- హెచ్ఐవీ భయంతో ముఖం చాటేసిన బంధువులు
- దగ్గరుండి అంత్యక్రియలు జరిపించిన పోలీసులు

ఎటా (యూపీ): పాపం పాలుగారే పసివాడు! కేవలం ఎనిమిదేళ్ల వయసు. అసలే తండ్రి లేడు. ఇటీవలే హెచ్ఐవీతో కన్నుమూశాడు. తల్లి కూడా అదే మహమ్మారితో పోరాడుతూ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచింది. అంతటి విపత్కర పరిస్థితుల్లో కనీసం ఓదార్చేందుకు, మేమున్నామంటూ అక్కున చేర్చుకునేందుకు నా అనేవారంటూ ఎవరూ లేకుండా పోయారు. బహుశా హెచ్ఐవీ భయంతోనేమో, కనీసం తల్లి తరఫు దగ్గరి బంధువులైనా ఆస్పత్రి ముఖం కూడా చూడలేదు! దాంతో ఉబికివస్తున్న కన్నీటిని బిగబట్టి, పోస్టుమార్టం గది దాకా తల్లి మృతదేహం వెంట బిక్కుబిక్కుమంటూ ఒక్కడే వెళ్లాడు. ఆ తర్వాత తల్లి ఎడబాటును, ఎద లోతుల్లోంచి తన్నుకొస్తున్న బాధను తట్టుకోలేక గుండెలవిసేలా రోదించాడు. ఈ హృదయ విదారక ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఎటా జిల్లాలో గురువారం జరిగింది. చివరికి విషయం తెలుసుకున్న పోలీసులే అతనికి ధైర్యం చెప్పారు. చట్టపరమైన ప్రక్రియలన్నీ దగ్గరుండి పూర్తి చేయడమే గాక అంత్యక్రియల దాకా బాలునికి తోడుగా నిలిచారు.

అన్నీ తామైన పోలీసులు

హెచ్ఐవీ చికిత్స నిమిత్తం బాలుని తల్లి రెండు నెలల క్రితం అత్తగారింటికి చేరింది. వ్యాధి బాగా ముదిరిపోవడంతో నెల రోజులుగా నరకయాతన పడింది. అత్తారింటి నుంచి ఐదు రోజుల క్రితం కొడుకుతో పాటు తల్లిగారి వద్దకు వెళ్లింది. పరిస్థితి విషమించడంతో రెండు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరింది. చికిత్స పొందుతూ గురువారం మరణించింది. పోస్టుమార్టం సందర్భంగా గది ముందు ఒంటరిగా కూర్చున్న బాలుడు, పోలీసులు ఆరా తీయగా తన దైన్యం గురించి చెప్పుకున్నాడు. అయిన వారెవరూ కనీసం ఆస్పత్రికి కూడా రాలేదని, వారి ఫోన్ నంబర్లు కూడా తన వద్ద లేదని చెప్పాడు. దాంతో పోలీసులే ఆరా తీసి మృతురాలి తండ్రికి, అత్తమామలకూ విషయం చేరవేశారు. అనంతరం తామే దగ్గరుండి వారందరి సమక్షంలో అంత్యక్రియలు కూడా జరిపారు. ఆ బాలునిది నిరుపేద కుటుంబమని ఇన్‌స్పెక్టర్ రితేశ్ ఠాకూర్ చెప్పారు. ''భూ తగాదాలకు సంబంధించి పెదనాన్న, చిన్నాన్నల నుంచి తనకు ముప్పుందని కూడా పిల్లాడు చెప్పాడు. కానీ అలాంటిదేమీ లేదని విచారణలో తేలింది''వాళ్లెక్కడో ఢిల్లీలో ఉంటారు. బాలుని తల్లి మరణం గురించి తెలిశాకే ఊరికి వచ్చారు''అని ఆయన వివరించారు. బాలునికి కూడా హెచ్ఐవీ పరీక్షలు జరిపినట్టు ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు. అతనికి వ్యాధి ఉన్నదీ లేనిదీ ఫలితాలు వచ్చాకే తెలుస్తుందన్నారు.

భార్య కాలిపోతుంటే... వీడియో తీశాడు!

గుజరాత్‌లో ఓ ప్రబుద్ధుని నిర్వాకం

సూరత్: వారిద్దరూ భార్యాభర్తలు. కొన్నాళ్లుగా తరచూ కీచులాడుకుంటూ వస్తున్నారు. ఆ క్రమంలో ఒక రోజు వారి నడుమ మాటామాటా పెరిగింది. ఆవేశంలో భార్య ఒంటిపై డీజిల్ గుమ్మరించుకుని నిప్పంటించుకుంది. మంటల్లో చిక్కి హాహాకారాలు చేస్తుంటే కాపాడాల్సింది పోయి, ఆ ప్రబుద్ధుడు ఆమె మరణయాతనను తీరిగ్గా వీడియో తీస్తూ కూచున్నాడు! అంతేగాక, డీజిల్ పోసుకునేలా ఆమెను కావాలనే రెచ్చగొట్టినట్టు కూడా పోలీసుల విచారణలో తేలింది!! జనవరి 4న గుజరాత్‌లో జరిగిన ఈ ఘోరం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బిహార్‌కు చెందిన రంజిత్ సాహా (33), ప్రతిమాదేవి (31) 2013లో ఇంటినుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. బతుకుదెరువు కోసం మూడేళ్ల క్రితం సూరత్‌లోని ఇచ్ఛాపూర్‌లో స్థిరపడ్డారు. వారికి ఇద్దరు కొడుకులు, ఓ కూతురు. పిల్లలు, వారి చదువులు తదితరాల విషయమై కొంతకాలంగా దంపతులు తరచూ ఘర్షణ పడుతూ వస్తున్నారు. జనవరి 4న వారి మధ్య గొడవ పెద్దదైంది. ఆ క్రమంలో, చేతనైతే ఒంటిపై ఏమన్నా పోసుకుని అంటించుకోవాల్సిందిగా రంజిత్ రెచ్చగొట్టాడు. దాంతో ఆవేశానికి లోనైన ప్రతిమ, అతను అప్పటికే గ్యారేజీ నుంచి తెచ్చి ఉంచిన డీజిల్ పోసుకుని నిప్పంటించుకుంది. ఆమెను వారించేందుకు గానీ, నిప్పంటించుకున్నాక కాపాడేందుకు గానీ రంజిత్ ఏమాత్రమూ ప్రయత్నించలేదు. పైగా, ఈ ఘటనలో తన ప్రమేయం లేదని నిరూపించుకునేందుకు ఆమె డీజిల్ పోసుకోవడం మొదలుకుని నిప్పంటించుకుని హాహాకారాలు చేయడం దాకా మొత్తం ఘటనను తన మొబైల్లో వీడియో తీస్తూ కూచున్నాడు! కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రతిమ వారం తర్వాత స్పృహలోకి వచ్చింది. తానే డీజిల్ పోసుకుని నిప్పంటించుకున్నానంటూ వాంగ్మూలమిచ్చి మరణించింది. కానీ ఆమె సోదరుడు మాత్రం రంజిత్ తీరుపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో రంజిత్‌ను అదుపులోకి తీసుకుని అతని మొబైల్‌ను పరిశీలించగా ఈ వీడియో నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఫ్లోర్ క్లీనింగ్ కోసం ఫినాయిల్‌లో కలిపేందుకంటూ రంజిత్ గ్యారేజీ నుంచి డీజిల్ తెచ్చి ఇంట్లో పెట్టినట్టు విచారణలో తేలింది. బహుశా పక్కా ప్లాన్ ప్రకారమే అతను ఇదంతా చేసినట్టు వారు అనుమానిస్తున్నారు. అతనిపై ఆత్మహత్యకు ప్రేరేపించడం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

జస్టిస్ వర్మకు సుప్రీంలో చుక్కెదురు

న్యూఢిల్లీ: నోట్ల కట్టల కేసులో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయనను పదవి నుంచి తొలగించాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ అనుమతించడం తెలిసిందే. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఇలా పార్లమెంటరీ కమిటీ వేయడంలోని చట్టబద్ధతను ప్రశ్నిస్తూ జస్టిస్ వర్మ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశంపై ఈ నెల 8వ తేదీన వాదనలను పూర్తి చేసిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్‌సీ శర్మ ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

అల్ ఫలాహ్ వర్సిటీ ఆస్తులు అటాచ్

న్యూఢిల్లీ: హరియాణాలోని అల్ ఫలాహ్ యూనివర్సిటీకి చెందిన రూ.140 కోట్ల విలువైన భూములు, భవనాల్ని ఆస్తుల్ని అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శుక్రవారం తెలిపింది. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో నవంబర్ 10వ తేదీన జరిగిన పేలుడు ఘటనతో వర్సిటీకి సంబంధాలున్నట్లు వివిధ నిఘా విభాగాలు దర్యాప్తు చేస్తున్నాయి. అల్ ఫలాహ్ గ్రూప్ చైర్మన్ జవాద్ అహ్మద్ సిద్ధిఖీతోపాటు ఛారిటబుల్ ట్రస్ట్‌పై ఢిల్లీలోని ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో ఈడీ ఛార్జిషీటు దాఖలు చేసింది.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ కార్మికులపై వేధింపులు: మమత

కోల్‌కతా: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బీజేపీపై విమర్శలు సంధించడంతోపాటు మైనార్టీలను మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను చిత్రహింసలు పెడుతున్నారంటూ ఆరోపించారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో గొడవలు సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆమె ఉత్తర బెంగాల్‌లో పర్యటనకు బయలుదేరుతూ మీడియాతో మాట్లాడారు. బెంగాల్ వలసకార్మికులపై దాడులను నిరసిస్తూ ముర్షిదాబాద్‌లోని బెల్దంగలో జరుగుతున్న నిరసనలను ప్రస్తావిస్తూ మమత..మైనారిటీల ఆందోళనలు సరైనవేనంటూ సమర్థిస్తూ మాట్లాడారు. 'బెల్దంగలో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడున్నది ఎవరో మీకు తెలుసు. వారెవరో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెచ్చగొట్టే చర్యలకు దిగవద్దని, శాంతియుతంగా ఉండాలని మైనారిటీ సోదర, సోదరీమణులను కోరుతున్నా'అన్నారు. 'వాళ్లు శుక్రవారాల్లో ఒకే చోట చేరుతారు. మనం దుర్గ పూజ, శివరాత్రి రోజు మనం కూడా కూడుతాం. వాళ్లను నేను ఆపగలనా? వాళ్ల అసంతృప్తిని మనం అర్థం చేసుకోవచ్చు. అదేసమయంలో నాకు నిరుత్సాహంగానూ అనిపిస్తోంది. మనం అన్ని మతాలపట్ల సామరస్యంతో మెలగాలి'అని ఆమె అన్నారు.

ప్రపంచంలోనే ఎత్తైన శివుని విగ్రహం

ఉత్తర బెంగాల్‌లోని సిలిగురి నగరంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనశివుని విగ్రహం నెలకొల్పుతామని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. మాతిగరాలోని ఆలయ సముదాయంలో మహాకాల్ అవతారంలో 216 అడుగుల ఎత్తయిన శివుని విగ్రహంతో 108 అడుగుల కాంస్య విగ్రహాన్ని కూడా ప్రతిష్టిస్తామన్నారు. 17.41 ఎకరాల విస్తీర్ణంలో మహాకాల్ మహాతీర్థ పేరుతో చేపట్టే ఈ ప్రాజెక్టు రెండున్నరేళ్లలో పూర్తవుతుందన్నారు.

సీపీఎం వెటరన్ బసు కన్నుమూత

కోల్‌కతా: బీమా ఉద్యమ మార్గదర్శకుడు, సీపీఎం సీనియర్ నేత చంద్రశేఖర్ బసు శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. 103 ఏళ్ల బసు.. కోల్‌కతాలోని బిధాన్‌నగర్ నివాసంలో తుది శ్వాస విడిచారు. అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) మాజీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగానూ పనిచేశారు. ప్రస్తుతం సీపీఎం పార్టీలో అత్యంత సీనియర్ నేత. ఆయనకు కొడుకు, కోడలు, మనవడు ఉన్నారు. బసు మృతి పట్ల లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ బిమన్ బోస్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మమహ్మద్ సలీ, ఏఐఐఈఏ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కోల్‌కతా విశ్వవిద్యాలయంలో చదివిన బసు.. చిన్న వయసులోనే వామపక్ష ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారు. 1944లో హిందుస్తాన్ ఇన్సూరెన్స్ కంపెనీలో చేశారు. మొదట అవిభక్త కమ్యూనిస్టు పార్టీలో, ఆ తరువాత సీపీఎంలో జీవితాంతం సభ్యునిగా ఉన్నారు. బీమా రంగాన్ని జాతీయం చేసిన తరువాత ఉద్యోగులను సంఘటితం చేయడంలో అఖిల భారత స్థాయిలో కీలక పాత్ర పోషించారు. పదిరోజుల కిందట జరిగిన బీమా ఉద్యోగుల అఖిల భారత సదస్సులోనూ పాల్గొన్నారు. రెండు రోజుల సభలో ఆయన ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.

రిజర్వ్‌డ్ అభ్యర్థులకు కటాఫ్ మించి మార్కులొస్తే జనరల్‌లో సీట్లివ్వాలి: సుప్రీం

న్యూఢిల్లీ: రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు జనరల్‌లో సీట్ల కేటాయింపుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కటాఫ్‌కు మించి అత్యధికంగా మార్కులు సాధించిన సందర్భాల్లో రిజర్వ్‌డ్ అభ్యర్థులను జనరల్ కోటా సీట్లలో సర్దుబాటు చేయవచ్చని స్పష్టం చేసింది. వయస్సు, ఫీజు మినహాయింపు లేవీ వాడుకోకుండా సాధారణ అభ్యర్థులను మించి ప్రతిభ కనబర్చిన రిజర్వ్‌డ్ అభ్యర్థిని ఓపెన్ క్యాండిడేట్‌గానే పరిగణించాలని తెలిపింది. అన్‌రిజర్వ్‌డ్ అంటే జనరల్ అభ్యర్థులకు ప్రత్యేకించిన కేటగిరీ కాదని, మెరిట్ ప్రాతిపదికన అందరికీ అందుబాటులో ఉండే 'ఓపెన్ పూల్'అని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మల ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరీల రిజర్వ్‌డ్ అభ్యర్థి జనరల్ కేటగిరీ కటాఫ్ కంటే ఎక్కువ మార్కులు సాధించిన సందర్భాల్లో, ఆ అభ్యర్థిని ఓపెన్, అన్ రిజర్వ్‌డ్ ఖాళీకి అర్హత సాధించినట్లుగానే భావించాలని తెలిపింది. ఇలా నియమించడం వల్ల ఆ తర్వాత ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థికి రిజర్వ్‌డ్ కేటగిరీలో అవకాశం లభిస్తుందని తెలిపింది.

కశ్మీర్‌లో ఇరాన్ అనుకూల ర్యాలీలు

శ్రీనగర్: ఇరాన్‌పై అమెరికా బెదిరింపుల నేపథ్యంలో కశ్మీర్‌లో ఇరాన్‌కు అనుకూల ప్రదర్శనలు జరిగాయి. శుక్రవారం సామూహిక ప్రార్థనల తర్వాత శ్రీనగర్, పుల్వామా, బుద్గామ్‌లోని అనేక షియా ప్రాబల్య ప్రాంతాల్లో ప్రదర్శనలు శాంతియుతంగా జరిగాయని అధికారులు తెలిపారు. హస్నాబాద్‌లోని నెహ్రూ పార్క్, నగరంలోని గుండ్ హస్సి భట్ ప్రాంతాల్లో ర్యాలీలు జరిగాయి. ఆందోళనకారులు ప్లకార్డులు, బ్యానర్లను చేతపట్టుకుని ఇరాన్‌కు అనుకూలంగా, అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మధ్య కశ్మీర్‌లోని బుద్గాం, దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోనూ ర్యాలీలు జరిగాయి.

ఆర్టికల్ 32 దుర్వినియోగం: సుప్రీం

న్యూఢిల్లీ: పౌరులు ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు రాజ్యాంగపరమైన రక్షణలు కోరేందుకు ఉద్దేశించిన ఆర్టికల్ 32 దుర్వినియోగమవుతోందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. బాంబే హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఓ వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టుల్లో జరిగే విచారణ వాయిదాలను పేర్కొంటూ సైతం ఆర్టికల్ 32ను వాడుకోవడంపై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ విస్మయం వ్యక్తం చేశారు. 'ఆర్టికల్ 32ను దుర్వినియోగం చేస్తున్నారు. ఆర్టికల్ 32 కింద దాఖలయ్యే పిటిషన్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే వాళ్లే ఎక్కువగా వేస్తున్నారు. కేసు వాయిదాను సవాల్ చేస్తూ తాజాగా ఓ పిటిషన్ వచ్చింది. దుర్వినియోగం కాకపోతే మరేమిటిది?'అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దుర్వినియోగానికి, న్యాయవ్యవస్థను పూర్తి స్థాయిలో దుర్వినియోగపరుస్తూ ఆర్టికల్ 32 కింద వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

ముకుల్ రాయ్ అనర్హతపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి బీజేపీ తరఫున ఎన్నికై అధికార టీఎంసీలో చేరిన సీనియర్ నేత ముకుల్ రాయ్‌కి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన్ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం నిలిపింది. 2021 ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై పోటీ చేసి గెలుపొందిన ముకుల్ రాయ్ అనంతరం టీఎంసీలో చేరారు. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ముకుల్ రాయ్‌ను అనర్హుడిగా పేర్కొంటూ గతేడాది నవంబర్ 13వ తేదీన హైకోర్టు తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ రాయ్ కుమారుడు సుభ్రాన్షు రాయ్ వేసిన పిటిషన్‌పై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం విచారణ చేపట్టింది. న్యాయ సమీక్ష హక్కు పేరుతో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ముకుల్ రాయ్‌ను అనర్హుడిగా ప్రకటించే అధికారం హైకోర్టుకు లేదని పిటిషనర్ పేర్కొన్నారు. దీంతో, ప్రస్తుతానికి హైకోర్టు తీర్పును తాత్కాలికంగా పక్కనబెడుతున్నట్లు తెలిపింది.

సీవీసీ విజిలెన్స్ కమిషనర్‌గా ప్రవీణ్ వశిష్ట

న్యూఢిల్లీ: సెంట్రల్ విజిలెన్స్ కమిషన్(సీవీసీ) విజిలెన్స్ కమిషనర్‌గా మాజీ ఐపీఎస్ ప్రవీణ్ వశిష్ట నియమితులయ్యారు. సీవీసీ కమిషనర్ పీకే శ్రీవాస్తవ శుక్రవారం ఆయనతో ప్రమాణం చేయించారు. నిబంధనల ప్రకారం సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్, గరిష్ఠంగా ఇద్దరు విజిలెన్స్ కమిషనర్లు ఇందులో ఉంటారు. ప్రవీణ్ వశిష్ట నియామకంతో సీవీసీ ఇప్పుడు పూర్తి స్థాయిలో పనిచేయనుంది. కాగా, హోం శాఖలోని అంతర్గత భద్రతా విభాగంలో ప్రత్యేక కార్యదర్శిగా ప్రవీణ్ వశిష్ట రిటైరయ్యారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అయిన ప్రవీణ్ వశిష్ట బిహార్ కేడర్ అధికారి. మూడు దశాబ్దాలుగా కీలక విభాగాల్లో పనిచేశారు. ఆయన నాలుగేళ్లపాటు లేదా 65 ఏళ్లు వచ్చే వరకు బాధ్యతల్లో కొనసాగుతారు.

మహిళలకు 30% ప్రాతినిధ్యం కల్పించాలి

పంజాబ్, హరియాణా బార్ అసోసియేషన్‌కు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: పంజాబ్ హరియాణా బార్ అసోసియేషన్ త్వరలో జరిగే ఎన్నికల్లో మహిళా లాయర్లకు 30 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బార్ అసోసియేషన్‌లో పెరిగిన సభ్యుల సంఖ్యకు అనుగుణంగా మహిళల వాటా పెరగాలని సూచించింది. రాష్ట్రాల బార్ అసోసియేషన్లలో మహిళా లాయర్ల ప్రాతినిధ్యం తగిన రీతిలో ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం ఈ మేరకు పేర్కొంది. ఇకపై ఎన్నికలు జరిగే బార్ అసోసియేషన్లలో ఈ మేరకు 30 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలంది. ఈ అంశంపై తగు సహకారం అందించాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటిలను కోరింది.

అమర్త్యసేన్ ఇంటికి ఎస్ఐఆర్ అధికారులు

కోల్‌కతా: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కోసం అవసరమైన పత్రాలను అమర్త్య సేన్ పూర్వీకుల ఇంటివద్ద ఎన్నికల అధికారులు శుక్రవారం సేకరించారు. సేన్ పూర్వీకుల ఇంటికి ఎస్ఐఆర్ విచారణ సందర్భంగా అధికారులు..ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు నంబర్, ఆయన తల్లి అమితాసేన్ మరణ ధ్రువీకరణ పత్రం, తన తరఫున విచారణకు హాజరయ్యేందుకు ఆయన కజిన్ శాంతభాను సేన్‌కు అధికారం ఇస్తూ అమర్త్య సేన్ రాసిన లేఖను తీసుకున్నారు. ఆయనకు 85 ఏళ్లు పైబడినందున అధికారులు బీఎల్ఓతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి లాంఛనాలు పూర్తి చేశారని ఈసీ కార్యాలయం వెల్లడించింది. ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ బీర్భూమ్ జిల్లాలోని బోల్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు. ఆయన ప్రస్తుతం భారత్‌లో లేరు. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రం, తత్వశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. దీంతో బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి అమర్త్యసేన్‌కు ఎన్నికల సంఘం గత వారం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

హోం, సిబ్బంది శాఖలను కక్షిదారులుగా చేర్చాలి

- కోల్‌కతా ఐ-ప్యాక్ సోదాల కేసులో సుప్రీంలో ఈడీ పిటిషన్
- సీఎం మమత జోక్యాన్ని తీవ్రమైందిగా పేర్కొన్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: కోల్‌కతాలోని రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐ-ప్యాక్‌పై దాడి సమయంలో పశ్చిమబెంగాల్ సీఎం సహా యంత్రాంగం జోక్యం చేసుకున్న కేసులో కేంద్ర హోం శాఖతోపాటు సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖను కూడా కక్షిదారులుగా చేర్చాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శుక్రవారం సుప్రీంను ఆశ్రయించింది. ఐ-ప్యాక్ కార్యాలయాలపై దాడి సమయంలో సీఎం మమత వెంట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా దీని చక్కర్ల ఉన్నారన్న వార్తల నేపథ్యంలో ఈడీ వేసిన క్రిమినల్ రిట్ పిటిషన్ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో నంబర్ 7, 8, 9 కక్షిదారులుగా హోం, సిబ్బంది వ్యవహారాల శాఖల కార్యదర్శులను, బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా చేర్చాలని అందులో ఈడీ కోరింది. జనవరి 8వ తేదీన బొగ్గు కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా సోదాలకు వెళ్లగా అడ్డుకున్న పోలీసు అధికారులపై తగు చర్యలు తీసుకునేందుకు వీరు ముగ్గురు అత్యంత కీలకమని పేర్కొంది. ఈడీ పేర్కొన్న ముగ్గురు పోలీసు అధికారులు.. బెంగాల్ డీజీపీ, కోల్‌కతా కమిషనర్, దక్షిణ కోల్‌కతా డీసీపీలు. కాగా, ఈడీ దాడుల సమయంలో సీఎం మమత అక్కడికి రావడం తీవ్రమైన అంశమని గురువారం విచారణ సందర్భంగా జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ విపుల్ పంచోలీల ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈడీ అధికారులపై బెంగాల్ పోలీసులు కేసు నమోదు చేయడంపై స్టే ఇచ్చింది. దాడుల సమయంలో సీసీటీవీ ఫుటేజీని భద్రపర్చాలని ఆదేశాలు జారీ చేసింది. ఐ-ప్యాక్ కార్యాలయంలో దాడిని అడ్డుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాలంటూ సీఎం బెనర్జీ, బెంగాల్ ప్రభుత్వం, డీజీపీ ఇతర ఉన్నతస్థాయి పోలీసు అధికారులకు నోటీసులు పంపింది.

యూన్ సుక్ యోల్‌కు ఐదేళ్ల జైలు శిక్ష

సియోల్: దక్షిణ కొరియా కోర్టు శుక్రవారం సంచలన తీర్పు ఇచ్చింది. మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. గతేడాది దేశంలో అశాంతికి కారణమయ్యారని సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు నిర్ధారించింది. ఆయనపైన నమోదైన 8 క్రిమినల్ విచారణల్లో ఇది మొదటి తీర్పు. మాజీ ప్రధానిపై ప్రధానంగా మూడు ఆరోపణలు... వారెంట్ అమలు చేయడానికి వచ్చిన అధికారులను అడ్డుకోవడం, 2024 డిసెంబర్‌లో మార్షల్ లా ప్రకటించడానికి ముందు అధికారిక పత్రాలను తారుమారు చేయడం, ప్రతిపక్షాలను, ప్రభుత్వ వ్యతిరేక శక్తులను అణిచివేసేందుకు ప్రజాస్వామ్యాన్ని ఉద్దేశపూర్వకంగా ప్రమాదంలోకి నెట్టడం రుజువయ్యాయి. అధికారంలో ఉండగానే అరెస్ట్ అయిన తొలి అధ్యక్షుడిగా రికార్డుకెక్కిన యూన్‌కు ఇది మరో ఎదురుదెబ్బ. ఈ నిర్ణయం రాజకీయంగా ఉందని, తీర్పును అప్పీల్ చేస్తామని యూన్ తరఫు న్యాయవాది జంగ్ హ్యో తెలిపారు. యూన్ మొదట్లో తిరుగుబాటుకు పెద్ద నాయకుడిగా వ్యవహరించారని కూడా కేసు. మార్షల్ లా అమలు తిరుగుబాటుకు సమానమని ఆరోపణ ఉన్నది. ఈ కేసులో వచ్చే నెల తీర్పు వెలువడనుంది. ఈ కేసులో ప్రాసిక్యూటర్లు ఆయనకు మరణశిక్ష విధించాలని కోర్టును కోరారు. అయితే 1997 నుంచి దక్షిణ కొరియా మరణశిక్షలపై మారటోరియం కొనసాగిస్తోంది. కోర్టులు చాలా అరుదుగా మరణశిక్షలను విధిస్తాయి. అయితే మార్షల్ లా వల్ల ప్రాణ నష్టం జరగలేదని, అది ఎక్కువకాలం కొనసాగలేదని కూడా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. జీవిత ఖైదు విధించే అవకాశం ఉందంటున్నారు.

ప్రధాని రాజీనామా చేస్తే మంత్రి మండలి రద్దవుతుందా?

భారత రాజ్యాంగం పార్లమెంటరీ లేదా మంత్రివర్గ పాలిత ప్రభుత్వాన్ని నిర్దేశించింది. పార్లమెంటరీ వ్యవస్థ ముఖ్య లక్షణం రెండు రకాలైన అధిపతులు ఉండటం. రాజ్యాంగ పరంగా ఉండే రాష్ట్రపతికి నామమాత్ర అధికారాలు ఉంటే, ప్రధాన మంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి అన్ని అధికారాలను చెలాయిస్తుంది.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

ప్రధాన మంత్రి-మంత్రి మండలి

రాజ్యాంగ రీత్యా దేశాధిపతి రాష్ట్రపతి అయితే ప్రధాన మంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రి మండలి వాస్తవమైన కార్యనిర్వాహక అధికారాలను కలిగి ఉంటుంది. భారతదేశంలో బ్రిటిష్ తరహా పార్లమెంటరీ వ్యవస్థ ఉంది. దీన్నే 'వెస్ట్ మినిస్టర్' పద్ధతి అంటారు. (వెస్ట్ మినిస్టర్ అనేది ఇంగ్లండ్‌లో ఒక ప్రాంతం. అక్కడే పార్లమెంటు భవనం ఉంది. అందువల్ల దీనికి ఆ పేరు వచ్చింది.)

రాజ్యాంగ స్థానం

భారత రాజ్యాంగంలోని 5వ భాగంలో ప్రకరణలు 74, 75, 78లో ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రి మండలికి సంబంధించిన వివరాలను పొందుపరిచారు.

ప్రకరణ 74(1): రాష్ట్రపతికి తన విధి నిర్వహణలో సహాయం, సలహాలను అందించడానికి ప్రధాన మంత్రి అధ్యక్షతన మంత్రి మండలి ఉంటుంది. వీరి సలహా మేరకే రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించాలి.

ప్రత్యేక వివరణ: మౌలిక రాజ్యాంగంలో మంత్రి మండలి సలహాను రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలి అని అర్థం వచ్చేలా ఎలాంటి పదబంధం లేదు. అయితే 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణకు 'షల్' (Shall) అనే పదం చేర్చారు. దీని ప్రకారం మంత్రి మండలి సలహా మేరకే రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది.

1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ 74లో మరో అంశాన్ని చేర్చారు. మంత్రి మండలి నిర్ణయాన్ని రాష్ట్రపతి పునర్ పరిశీలనకు పంపవచ్చు. పునర్ పరిశీలనకు పంపిన అంశాలను మంత్రి మండలి మార్చు చేయవచ్చు, చేయకపోవచ్చు. రెండో పర్యాయం రాష్ట్రపతి ఆమోదానికి పంపితే ఆ అంశాలను ఆయన తప్పకుండా ఆమోదించాలి.

ప్రకరణ 74(2) ప్రకారం మంత్రిమండలి రాష్ట్రపతికి ఏ సలహా ఇచ్చారో, ఆ సలహా ఎందుకు ఇచ్చారో న్యాయస్థానాల్లో ప్రశ్నించడానికి వీలు లేదు.

నియామకం

- ప్రకరణ 75(1) ప్రకారం ప్రధాన మంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. అదేవిధంగా ప్రధాని సలహా మేరకు ఇతర మంత్రులను కూడా నియమిస్తారు.
- ప్రకరణ 75(1ఎ) ప్రకారం కేంద్రంలో మంత్రిమండలి సంఖ్య, ప్రధాన మంత్రితో కలిపి లోక్‌సభ సభ్యుల మొత్తం సంఖ్యలో 15 శాతానికి మించరాదు.
- ప్రకరణ 75(1బి) ప్రకారం ఏదైనా గుర్తింపు ఉన్న రాజకీయ పార్టీకి చెందిన సభ్యుడు పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం అనర్హుడైతే, అతడిని మంత్రిగా నియమించరాదు. ఈ అనర్హత అతడు మంత్రిగా ఉన్న కాలంలో జరిగితే, అది అతడి సభ్యత్వ కాలం ముగిసేంత వరకు కొనసాగుతుంది. ఒకవేళ తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధిస్తే, అంతటితో అనర్హత ముగుస్తుంది.

  గమనిక: 75(1ఎ), (1బి) క్లాజులను 2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
- ప్రకరణ 75(2) ప్రకారం రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకు ప్రధాన మంత్రి, మంత్రి మండలి పదవుల్లో కొనసాగుతారు.
- ప్రకరణ 75(3) ప్రకారం మంత్రులు సంయుక్తంగా లోక్‌సభకు బాధ్యత వహిస్తారు.
- ప్రకరణ 75(4) ప్రకారం, మంత్రులందరూ తమ పదవిలోకి ప్రవేశించే ముందు మూడో షెడ్యూల్‌లో పేర్కొన్న నమూనా ప్రకారం రాష్ట్రపతి సమక్షంలో ప్రమాణం చేయాలి.
- ప్రకరణ 75(5) ప్రకారం ఎవరైనా వ్యక్తి మంత్రి పదవి చేపట్టాక ఆరు నెలల్లోపు పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక కాకుంటే ఆయన మంత్రి పదవిని కోల్పోతారు.
- ప్రకరణ 75(6) ప్రకారం మంత్రుల జీతభత్యాలను పార్లమెంటు నిర్ణయిస్తుంది. వీటి ప్రస్తావన రెండో షెడ్యూల్‌లో ఉంది.

ప్రధాని నియామకానికి సంబంధించి రాజ్యాంగంలో ప్రత్యేకమైన ప్రక్రియ గురించి పేర్కొనలేదు. పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించిన రాజకీయ పార్టీకి చెందిన నాయకుడిని రాష్ట్రపతి ఆహ్వానించి, ప్రధాన మంత్రిగా నియమించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరతారు. లోక్‌సభలో ఏ రాజకీయ పార్టీకి నిర్దిష్టమైన మెజారిటీ సీట్లు లభించనప్పుడు రాష్ట్రపతి తన విచక్షణాధికారాన్ని వినియోగించి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరిచే క్రమంలో అత్యధిక స్థానాలు సాధించిన రాజకీయ పార్టీ లేదా పార్టీల కూటమి నాయకుడిని ప్రధానిగా నియమించి, మెజారిటీ నిరూపించుకోమని కోరతారు.

ఉదాహరణకు 1979లో నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా ఉన్నప్పుడు చరణ్‌సింగ్‌ను ప్రధానిగా నియమించడం కొంత వివాదానికి దారితీసింది. నాటి ప్రతిపక్ష నాయకుడైన వై.బి.చవాన్‌ను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా సంజీవరెడ్డి ఆహ్వానించారు. కానీ, చవాన్ తన అశక్తతను వ్యక్తపరిచారు. ఈ పరిస్థితిలో జగ్జీవన్‌రామ్‌ను విస్మరించి చరణ్‌సింగ్‌ను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని ఆహ్వానించడం వివాదానికి కారణమైంది. అయితే చరణ్‌సింగ్ లోక్‌సభ సమావేశాలకు హాజరు కాకుండానే ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

ఈ విధంగా లోక్‌సభలో సంపూర్ణ మెజారిటీ లేకుండా 1989లో వి.పి.సింగ్, 1990లో చంద్రశేఖర్, 1991లో పి.వి. నరసింహారావు, 1996లో ఎ.బి.వాజ్‌పేయి, 1996లో దేవెగౌడ, 1997లో ఐ.కె. గుజ్రాల్, 1998లో ఎ.బి. వాజ్‌పేయి, 2004, 2009లో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రులుగా నియమితులయ్యారు.

సుప్రీం కోర్టు తీర్పులు: మెజారిటీ కోల్పోయిన ప్రధాన మంత్రి రాజీనామా చేసి, తదనంతరం లోక్‌సభ రద్దయితే, ఆ వ్యక్తిని ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగించి పరిపాలన చేయవచ్చు. అయితే విధాన నిర్ణయాలు చేయరాదని 1971లో యు.ఎన్.రావు Vs ఇందిరా గాంధీ కేసు సందర్భంగా సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.

ప్రధాన మంత్రి అర్హతలు: రాజ్యాంగంలో ప్రధాన మంత్రి పదవికి సంబంధించి ఎలాంటి ప్రత్యేక అర్హతలు గురించి పేర్కొనలేదు. అయితే పార్లమెంట్‌లో సభ్యుడిగా ఉండాలి. నియమితులయ్యే సమయానికి పార్లమెంటులో సభ్యత్వం లేకపోతే నియామకం పొందిన రోజు నుంచి ఆరు నెలల్లోపు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికవ్వాలి.

ప్రత్యేక వివరణ: రాజ్యాంగపరంగా ప్రధాన మంత్రిగా నియమితులవడానికి పార్లమెంటు సభ్యుడైతే చాలు. సాధారణంగా ప్రధానమంత్రి లోక్ సభలో సభ్యుడై ఉండాలి. రాజ్య సభలో సభ్యులుగా ఉండి ప్రధాన మంత్రులైనవారు ఇందిరా గాంధీ (1966), దేవెగౌడ (1996), ఇందర్ కుమార్ గుజ్రాల్ (1997), మన్మోహన్ సింగ్ (2004, 2009).

ప్రధాని ప్రమాణ స్వీకారం - జీతభత్యాలు

- ప్రధాన మంత్రితో రాష్ట్రపతి పదవీ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రాజ్యాంగ పరంగా భారత ఐక్యతను, సమగ్రతను పరిరక్షిస్తామని, నమ్మకంతో, నిర్భయంగా, నిజాయితీగా విధులు నిర్వర్తిస్తామని ప్రధాన మంత్రి ప్రమాణం చేయాలి.
- ప్రధాన మంత్రి, ఇతర మంత్రుల జీతభత్యాలను పార్లమెంటు ఒక చట్టం ద్వారా నిర్ణయిస్తుంది. పార్లమెంటు సభ్యులకు వచ్చే జీతభత్యాలు, ఇతర సౌకర్యాలను కలిగి ఉంటారు.
- ప్రకరణ 78 ప్రకారం రాష్ట్రపతికి ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని తెలియజేయడం ప్రధాన మంత్రి బాధ్యత.
- ప్రకరణ 78(ఎ) ప్రకారం కేంద్ర మంత్రి మండలి నిర్ణయాన్ని ప్రధాన మంత్రి రాష్ట్రపతికి తెలియజేస్తారు.
- ప్రకరణ 78 (బి) ప్రకారం, ప్రభుత్వానికి సంబంధించిన ఇతర సమాచారాన్ని రాష్ట్రపతి ప్రధాన మంత్రి ద్వారా తెలుసుకోవచ్చు.
- ప్రకరణ 78 (సి) ప్రకారం.. సమర్పించిన సమాచారంలో ఏదైనా అంశం మంత్రి చేసిన నిర్ణయమా లేదా మంత్రి మండలి చేసిన నిర్ణయమా అనే సంశయం ఉన్నప్పుడు, దాన్ని మంత్రి మండలి పరిశీలనకు పంపమని రాష్ట్రపతి ప్రధాన మంత్రిని కోరవచ్చు.

ప్రత్యేక వివరణ: మంత్రి మండలి ఏర్పాటు పూర్తిగా ప్రధాన మంత్రి విశిష్టాధికారం. ఎవరిని మంత్రిగా తీసుకోవాలి, ఎవరిని తొలగించాలి, ఎలా పునర్ వ్యవస్థీకరించాలి అనేది ప్రధాన మంత్రి అభీష్టం. అయితే రాజకీయ పరమైన అంశాలు, వివిధ వర్గాలకు, ప్రాంతాలకు ప్రాతినిధ్యం ఇవ్వడం, పరిపాలనా సౌలభ్యం మొదలైన అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అధికార పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ప్రధాన మంత్రికి ఇష్టం లేకపోయినా కొందరు ప్రముఖులను మంత్రి మండలిలోకి తీసుకోవాల్సి వస్తుంది.

ప్రధాన మంత్రి పదవీ కాలం, తొలగింపు

సాధారణంగా ప్రధాన మంత్రి పదవీ కాలం లోక్‌సభతో పాటుగా అయిదేళ్లు ఉంటుంది. అయితే ఇది లోక్‌సభలోని మెజారిటీ సభ్యుల విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. పదవిలో కొనసాగడానికి ఇష్టపడనప్పుడు రాష్ట్రపతికి రాజీనామా పత్రాన్ని సమర్పిస్తారు. ప్రధాన మంత్రి రాజీనామా చేస్తే మంత్రి మండలి స్వతహాగా రద్దవుతుంది. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం ప్రధాన మంత్రి కింద పేర్కొన్న పరిస్థితుల్లో పదవి కోల్పోతారు.

- లోక్ సభలో మంత్రి మండలిపై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు.
- లోక్ సభలో విశ్వాసం కోరిన తీర్మానానికి మెజారిటీ లభించనప్పుడు.
- లోక్ సభ ద్రవ్య బిల్లును తిరస్కరించినప్పుడు.
- బడ్జెట్‌పై కోత తీర్మానం నెగ్గినప్పుడు.
- రాష్ట్రపతి ప్రసంగానికి సంబంధించిన ధన్యవాద తీర్మానం వీగిపోవడం లేదా ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణ తీర్మానం నెగ్గడం.

జలాంతర్గామి పనిచేయడంలో ఉపయోగించే సూత్రం?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

ఫిజిక్స్

ద్రవ పదార్థాలు

పీడనం (PRESSURE)

ప్రమాణ వైశాల్యంపై ప్రయోగించే బలాన్ని పీడనం అంటారు.

$$\text{పీడనం } P = \frac{F}{A}$$

ప్రమాణాలు:

1. డైన్ / సెం.మీ.^{2}
2. న్యూటన్ / మీ^{2}
3. 1 పాస్కల్
4. BAR
5. TORR

- ఒక ప్రవాహిని వల్ల (ద్రవాలు, వాయువులు) కలిగే పీడనం $P = hdg$

  $h \rightarrow$ ప్రవాహి ఎత్తు

  $d \rightarrow$ ప్రవాహి సాంద్రత

  $g \rightarrow$ భూమి గురుత్వ త్వరణం
- ఒక వస్తువుతో కలిగించే పీడనం, దాని వైశాల్యాని(అడ్డుకోత వైశాల్యం)కి విలోమానుపాతంలో ఉంటుంది.

$$P \propto \frac{1}{A}$$

కాబట్టి వస్తువుల అడ్డుకోత వైశాల్యం తగ్గితే వాటి వల్ల కలిగే పీడనం పెరుగుతుంది.

ఉదాహరణ:

- కత్తి, కత్తెరల అంచులను నునుపుగా తయారు చేయడం వల్ల వాటి వల్ల కలిగే పీడనం పెరుగుతుంది.
- సూది, దబ్బనం, గడ్డపార, మేకు, మొదలైన వాటి అడ్డుకోత వైశాల్యాలను తగ్గించడం వల్ల వీటి వలన కలిగే పీడనం ఎక్కువగా ఉంటుంది.
- మానవుడు నేల మీద నిలుచున్నప్పుడు అధిక పీడనాన్ని కలుగజేస్తాడు.
- వెడల్పైన పాత్రలో ఉండే ద్రవాన్ని పొడవైన, తక్కువ వ్యాసం ఉన్న పాత్రలో పోసినప్పుడు ద్రవస్తంభ పొడవు పెరగడంతో ఆ ద్రవం వల్ల కలిగే పీడనం కూడా పెరుగుతుంది.
- సమాన ఘనపరిమాణం ఉన్న మూడు భిన్న పాత్రల్లో వరసగా పాదరసం (Hg), నీరు (H_2O), ఆల్కహాల్ నింపారు. వీటిలో పాదరస సాంద్రత, నీటిసాంద్రత కంటే ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటి సాంద్రతలు ఆల్కహాల్ సాంద్రత కంటే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి పాదరసం వల్ల కలిగే పీడనం ఎక్కువగా, నీటి పీడనం తక్కువగా, ఆల్కహాల్ పీడనం కనిష్ఠంగా ఉంటాయి.

భారమితి

ఒక ప్రదేశంలో ఉండే వాతావరణ పీడనాన్ని కొలవడానికి భారమితిని ఉపయోగిస్తారు. దీన్ని టారిసెల్లీ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.

పనిచేసే విధానం:

భారమితి ఎత్తు 100 సెం.మీ., వ్యాసం 1 సెం.మీ. దీనిలో పాదరసాన్ని ఉపయోగిస్తారు.

- సాధారణ వాతావరణ పీడనం పాదరస మట్టం 76 సెం.మీ. లేదా 760 మి.మీ.

ఫలితాలు:

- ఒక ప్రదేశంలో భారమితిలోని పాదరస స్తంభం పొడవు అకస్మాత్తుగా తగ్గితే రాబోయే తుపాన్‌ను, క్రమక్రమంగా తగ్గితే రాబోయే వర్షాన్ని సూచిస్తుంది.
- భారమితిలో తగ్గిన పాదరస మట్టం క్రమక్రమంగా పెరిగితే అక్కడ మారిన వాతావరణ పరిస్థితులు తిరిగి సాధారణ స్థాయికి చేరుకుంటున్నాయని అర్థం.
- భారమితి ఎత్తు, దానిలో ఉపయోగించే ద్రవ సాంద్రతకు విలోమానుపాతంలో ఉంటుంది.

  $P = hdg$

$$\frac{P}{d} = hg \quad \therefore h \propto \frac{1}{d}$$

- ద్రవ సాంద్రత తగ్గితే భారమితిలోని ద్రవ మట్టం పెరుగుతుంది.

నోట్: ఇంక్ ఫిల్లర్స్, గాలిపంపులు, స్ట్రాలు వాతావరణ పీడనాన్ని అనుసరించి పనిచేస్తాయి.

స్నిగ్ధత వివరణ

- సమాన ద్రవ్యరాశులు ఉన్న పక్షి ఈక, ఒక రాయిని ఒకే ఎత్తు నుంచి జారవిడిచినప్పుడు, ఆ రాయి వాతావరణంలోని స్నిగ్ధతా బలాలను తొందరగా అధిగమించడం వల్ల ఈక కంటే ముందుగా భూమిని చేరుతుంది.

  ఒకవేళ ఈ రెండు వస్తువులను ఒకే ఎత్తునుంచి ఒకేసారి శూన్యంలో జారవిడిచినప్పుడు అవి రెండూ ఒకేసారి భూమిని చేరుతాయి. కారణం.. శూన్యంలో ఎలాంటి స్నిగ్ధతా బలాలు ఉండవు.
- అన్ని ద్రవ పదార్థాల కంటే గ్రీజు స్నిగ్ధత స్థానం ఎక్కువగా ఉంటుంది. తేనె స్నిగ్ధత కూడా ఎక్కువగా ఉంటుంది.

నోట్ :

1. స్నిగ్ధత.. పీడనంపై ఆధారపడుతుంది.
2. ఉష్ణోగ్రత పెరిగితే వాయువుల స్నిగ్ధత పెరుగుతుంది.
3. ఉష్ణోగ్రత పెరిగితే ద్రవాల స్నిగ్ధత తగ్గుతుంది.
4. గాలిలో ఉన్న స్నిగ్ధతా బలాల కంటే నీటిలోని స్నిగ్ధతా బలాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఒక వస్తువు భారం గాలిలో కంటే నీటిలో తక్కువగా ఉంటుంది.

స్నిగ్ధత మారడానికి కారణాలు

- ద్రవ పదార్థాలను వేడి చేసినప్పుడు ద్రవాణువుల మధ్య ఉండే సంసంజన బలాలు బలహీనపడి స్నిగ్ధత తగ్గిపోతుంది.
- వాయువులను వేడిచేసినప్పుడు వాటి అనుచలనం పెరిగి అవి పరస్పరం ఒకదానికి మరొకటి దగ్గరగా రావడంతో స్నిగ్ధత బలం పెరుగుతుంది.

1. పర్వతాలు ఎక్కినప్పుడు ముక్కు నుంచి రక్తం కారడం, వాంతులు కావడానికి ప్రధాన కారణం.. వాతావరణ పీడనం కంటే రక్తపీడనం ఎక్కువగా ఉండటం.
2. విమానాల్లో ప్రయాణించేటప్పుడు బాల్‌పెన్‌లోని ఇంక్ బయటకి రావడానికి కారణం- వాతావరణ పీడనం కంటే పెన్నులోని పీడనం ఎక్కువగా ఉండటం.

నోట్:

1. పాదరసం సాంద్రత ఎక్కువగా ఉండటం వల్ల దానితో పనిచేసే భారమితి ఎత్తు 1 మీ. ఉంటుంది.
2. నీటితో పనిచేసే భారమితి ఎత్తు నీటి సాంద్రతను బట్టి 10 మీ. నుంచి 11 మీ. ఉంటుంది. ఆల్కహాల్‌తో పనిచేసే భారమితి ఎత్తు 13.6 మీటర్లు.
3. ప్రయోగశాలలో ఉపయోగించే ఫోర్టీన్ (FORTINE) భారమితి ఎత్తు 80 సెం.మీ., దీనిలో పాదరసం వాడతారు.
4. అనార్ద్ర భారమితిలో ఉండే వివిధ పరికరాలన్నీ ఘన స్థితిలో మాత్రమే ఉంటాయి.

బాయిల్ నియమం

స్థిరమైన ఉష్ణోగ్రత వద్ద నియమిత ద్రవ్యరాశిని ఉన్న వాయువు ఘనపరిమాణం, దానిపై ప్రయోగించిన పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది.

$$V \propto \frac{1}{P}$$

ఉదాహరణ:

1. నీటి అడుగు భాగంలో ఉండే గాలి బుడగ ఉపరితలం పైకి చేరినప్పుడు గాలిపై నీటి వల్ల కలిగే పీడనం ఉండదు. కాబట్టి గాలి బుడగపై పనిచేస్తున్న పీడనం తగ్గడం వల్ల దాని ఘనపరిమాణం పెరుగుతుంది.
2. భూమి ఉపరితలం నుంచి పైకి వెళ్లే బెలూన్‌పై ఉండే వాతావరణ పీడనం తగ్గడం వల్ల ఆ బెలూన్ పరిమాణం పెరుగుతుంది.
3. చంద్రుడిపై ఎలాంటి వాతావరణం లేదు. కాబట్టి అక్కడ బెలూన్ పైకి ఎగరదు.

పాస్కల్ నియమం

ఒక ప్రవాహినిపై కలిగించే పీడనం అన్ని వైపులా సమానంగా విభజితమవుతుంది.

అనువర్తనాలు:

1. బట్టలు, కాగితాలను అదిమి పట్టడానికి ఉపయోగించే 'బ్రామాప్రెస్' సాధనం పాస్కల్ నియమం ఆధారంగా పనిచేస్తుంది.
2. వ్యవసాయ రంగంలో ఉపయోగించే స్ప్రేయర్ ఈ నియమం ఆధారంగా పనిచేస్తుంది. ఈ సాధనాన్ని ఉపయోగించి క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తారు.
3. హైడ్రాలిక్ బ్రేకులు, హైడ్రాలిక్ పంపులు, హైడ్రాలిక్ క్రేన్లు, టిప్పర్లు, సాధనాలు, ఎయిర్ బ్రేకులు పాస్కల్ నియమం ఆధారంగానే పనిచేస్తాయి..

గతంలో అడిగిన ప్రశ్నలు

1. జతపరచండి.

i. బలం — 1. పాయిజ్

ii. ప్రచోదనం — 2. పాస్కల్

iii. స్నిగ్ధత — 3. న్యూటన్

iv. పీడనం — 4. న్యూటన్ – సెకన్

	i	ii	iii	iv
ఎ)	1	2	3	4
బి)	3	4	1	2
సి)	2	1	4	3
డి)	4	3	2	1

2. తలతన్యత అనువర్తనం.

1. వేడి ఆహారం చల్లని ఆహారం కంటే రుచిగా ఉండడం
2. వర్షం చినుకులు, సబ్బు బుడగ, పాదరస బిందువులు గోళాకారంలో ఉండడం
3. రంగులు, ల్యూబ్రికెంట్ సులభంగా విస్తరించడానికి అవసరం
4. నిలకడగా ఉన్న నీటిపై దోమలు స్వేచ్ఛగా చలించడం

ఎ) 2, 4 బి) 2 మాత్రమే

సి) 2, 3, 4 డి) అన్నీ

3. సమాన ద్రవ్యరాశి ఉన్న ఒక ఆస్ట్రిచ్ పక్షి ఈక, 100 గ్రాముల రాయిని భూమికి 200 మీటర్ల ఎత్తు నుంచి ఒకేసారి జారవిడిచినప్పుడు వాతావరణ పొరలోని స్నిగ్ధతా బలాల వల్ల అవి....

ఎ) రెండూ ఒకేసారి భూమిని చేరుతాయి

బి) రాయి ముందుగా భూమి చేరుతుంది

సి) పక్షి ఈక ముందుగా చేరుతుంది

డి) రెండూ స్నిగ్ధతా బలాల వల్ల భూమిని చేరవు

4. సమాన ద్రవ్యరాశి ఉన్న ఒక ఆస్ట్రిచ్ పక్షి ఈకను 100 గ్రా. రాయిని 200 మీ. ఎత్తునుంచి ఒకేసారి శూన్యంలో జారవిడిచినప్పుడు...

ఎ) రెండూ ఒకేసారి భూమిని చేరుతాయి

బి) రాయి ముందుగా చేరుతుంది

సి) పక్షి ఈక ముందుగా చేరుతుంది

డి) రెండూ స్నిగ్ధతా బలాల వల్ల భూమిని చేరవు

5. కింది వాటిలో సరైనది.

1. ద్రవాల తలతన్యత ఉష్ణోగ్రతకు విలోమానుపాతంలో ఉంటుంది.
2. సందిగ్ధ ఉష్ణోగ్రత వద్ద ప్రతి ద్రవం తలతలన్యత శూన్యం.

ఎ) 1 సరైనది, 2 తప్పు

బి) 1 తప్పు, 2 సరైనది

సి) రెండూ సరికావు డి) రెండూ సరైనవే

6. నిలకడగా ఉన్న నీటిపై కిరోసిన్‌ను వెదజల్లినప్పుడు దేనిలో మార్పు జరిగి దోమల గుడ్లు, లార్వాలు మునుగుతాయి.

ఎ) నీటి తలతన్యత తగ్గడం

బి) నీటి తలతన్యత పెరగడం

సి) నీటి స్నిగ్ధత పెరగడం

డి) నీటి స్నిగ్ధత తగ్గడం

7. కేశనాళికీయత అనువర్తనం కానిది

ఎ) కిరోసిన్ స్టవ్, దీపం, మైనం క్యాండిల్ పనిచేయడం

బి) ఇసుక నేలలు తేమగా ఉండడం

సి) ఎడారుల్లో ఒయాసిస్‌లు ఏర్పడటం

డి) మొక్కలు దారువు ద్వారా పీల్చుకున్న నీరు పైకి ఎగబాకడం

8. జతపరచండి. (పదార్థాలు- స్పర్శకోణం)

i. పాదరసం — 1. 0°

ii. స్వచ్ఛమైన నీరు — 2. $8^\circ – 9^\circ$

iii. వెండితో నీరు — 3. 90°

iv. సాధారణ నీరు — 4. $135^\circ – 140^\circ$

	i	ii	iii	iv
ఎ)	2	3	4	1
బి)	4	1	3	2
సి)	1	4	2	3
డి)	3	2	1	4

9. 1. ఒక ప్రదేశంలో భారమితిలోని పాదరస స్తంభం పొడవు అకస్మాత్తుగా తగ్గితే అది తుపాను రాకను సూచిస్తుంది.

2. పాదరస మట్టం క్రమంగా తగ్గితే రాబోయే వర్షసూచనను తెలుపుతుంది.

ఎ) 1, 2 సరైనవి బి) రెండూ తప్పు

సి) 1 సరైనది, 2 తప్పు

డి) 1తప్పు, 2 సరైనది

10. జలాంతర్గామి పనిచేయడంలో ఉపయోగించే సూత్రం?

ఎ) బాయిల్ నియమం

బి) పాస్కల్ నియమం

సి) బెర్నౌలీ నియమం

డి) ఆర్కిమిడిస్ ప్లవన సూత్రం

11. నదిలో ప్రయాణిస్తున్న ఓడ సముద్రజలాల్లోకి ప్రవేశించినప్పుడు ఓడ మట్టం పెరుగుతుంది. కారణం?

ఎ) సముద్ర నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం

బి) నది నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం

సి) నది నీటి సాంద్రత తక్కువగా ఉండటం

డి) సముద్ర నీటి సాంద్రత తక్కువగా ఉండటం

12. టారిసెల్లీ కనుగొన్న భారమితి దేన్ని కొలుస్తుంది?

ఎ) సాంద్రత బి) వాతావరణ పీడనం

సి) స్నిగ్ధత డి) నీటి అసంగత వ్యాకోచం

13. నీటిలో తేలే మంచు కరిగితే, నీటిమట్టం?

ఎ) పెరుగుతుంది

బి) తగ్గుతుంది

సి) పెరిగి తగ్గుతుంది

డి) మారదు

14. ప్రెషర్ కుక్కర్‌లో పదార్థాలు త్వరగా ఉడుకుతాయి. ఎందుకు?

ఎ) ఉష్ణం తగ్గడం వల్ల

బి) ఉష్ణోగ్రత పెరగడం వల్ల

సి) నీటి బాష్పీభవన స్థానం పెరగడం వల్ల

డి) నీటి బాష్పీభవన స్థానం తగ్గడం వల్ల

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) ఎ 5) డి
6) ఎ 7) బి 8) బి 9) ఎ 10) డి
11) డి 12) బి 13) డి 14) సి

ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

సైన్స్ అండ్ టెక్నాలజీ

జీవ వైవిధ్యం

భూమిపై ఉన్న విభిన్న జీవ జాతుల సముదాయాన్నే 'జీవ వైవిధ్యం'గా పేర్కొనవచ్చు. ఇది మానవుడికి అనేక విధాలుగా ఉపయోగపడుతూ భూమిపై మనుగడ సాగించడానికి తోడ్పడుతోంది. ఆహార, శక్తి వనరులు, ఔషధాలు, కలప, నార, పీచు రూపంలో మొక్కలు మానవుడికి ఉపయోగపడుతున్నాయి. జంతువులు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, భూమిపై ఉన్న ప్రతి జీవి మానవుడికి ఏదో ఒక విధంగా ఉపయోగపడుతున్నాయి.

ఇంతటి ప్రాధాన్యం ఉన్న జీవ వైవిధ్యానికి ప్రస్తుతం అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న చర్యల వల్ల నష్టం వాటిల్లుతోంది. ఇంతకుముందెన్నడూ లేనివిధంగా దీనికి తీవ్ర స్థాయిలో ముప్పు పొంచి ఉన్నట్లు యూఎన్ఈపీ (United Nations Environment Programme) ఇటీవల ప్రకటించింది. గత శతాబ్దకాలంలో అనేక వన్య జీవులు కనుమరుగైన నేపథ్యంలో జీవ వైవిధ్యాన్ని సంరక్షించాల్సిన అవసరం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని సివిల్స్, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షల్లో పర్యావరణ అంశాల ప్రాధాన్యం పెంచారు. అందువల్ల అభ్యర్థులు ఈ అంశంపై అవగాహన పెంచుకోవాలి.

జీవ వైవిధ్యం - నేపథ్యం

జీవ సంబంధ వైవిధ్యం (Biological Diversity) అనే పదాన్ని మొదట రేమండ్ ఎఫ్. డాస్‌మన్ అనే పరిరక్షణవేత్త 1968లో "A Different Kind of Country" పుస్తకంలో ఉపయోగించాడు. 1985లో వాల్టర్ జి. రోజెన్ అనే శాస్త్రవేత్త 'జీవ వైవిధ్యం'(Bio diversity) అనే సంక్షిప్త పదాన్ని ప్రతిపాదించాడు.

జీవులతో ముడిపడి ఉన్న అన్ని రకాల వైవిధ్యాలను జీవ సంబంధ వైవిధ్యంగా పేర్కొంటారు. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ (IUCN) ప్రకారం .. ఒక భౌగోళిక ప్రాంతంలోని మొత్తం జన్యువులు, జాతులు, జీవావరణ వ్యవస్థల సముదాయమే జీవ వైవిధ్యం. ప్రకృతిలో ఇది సహజంగా ఉంటుంది. జీవ వైవిధ్య పరిరక్షణ భావన 1980 నుంచి బలపడింది. అడవులను సంరక్షించడంలో భాగంగా.. అక్కడ ఉండే అన్ని రకాల జీవులు, వాటి తెగలు, వాటిలోని విభిన్న జన్యువులు, జీవులు మధ్య ఉన్న సంబంధాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు సూచించారు.

జీవ వైవిధ్యం - వివిధ స్థాయిలు

1. **జన్యు వైవిధ్యం (Genetic Diversity):** ఒక జాతి జీవుల్లో ఉండే విభిన్న జన్యువుల సముదాయమే జన్యు వైవిధ్యం.
   ఉదా: మనుషుల్లో వివిధ తెగలు (ఆస్ట్రలాయిడ్, మంగోలాయిడ్, నిగ్రాయిడ్); మానవుడిలో విభిన్న రక్త గ్రూపులు.
2. **జాతి వైవిధ్యం (Species Diversity):** ఒక నిర్దిష్ట ప్రాంతంలోని విభిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని 'జాతి వైవిధ్యం'గా పేర్కొంటారు. దీని ఆధారంగా ప్రపంచంలో అత్యధిక జీవ వైవిధ్యం ఉన్న 17 మెగా బయోడైవర్సిటీ దేశాలను గుర్తించారు. ఈ రకమైన వైవిధ్యం జీవుల వర్గీకరణలో ఉపయోగపడుతుంది.
3. **ఆవరణ వ్యవస్థ వైవిధ్యం (Ecosystem Diversity):** విభిన్న రకాల భూచర, జలచర ఆవరణ వ్యవస్థల సముదాయాన్ని 'ఆవరణ వ్యవస్థ వైవిధ్యం' అంటారు.

పైన పేర్కొన్నవాటితో పాటు మైక్రోబియల్ డైవర్సిటీ, అగ్రి బయోడైవర్సిటీ లాంటి విభిన్న స్థాయి జీవ వైవిధ్యం కూడా ఉంటుంది. రాబర్ట్ విట్టేకర్ అనే శాస్త్రవేత్త జీవ వైవిధ్యాన్ని 3 రకాలుగా విభజించాడు.

1. **α – జీవ వైవిధ్యం:** దీన్ని Species Richness అంటారు. ఒక ఆవరణ వ్యవస్థలోని జాతి వైవిధ్యాన్ని ఇది తెలుపుతుంది.
2. **β – వైవిధ్యం:** రెండు భిన్న ఆవరణ వ్యవస్థల్లో జాతి వైవిధ్యంలోని భేదాన్ని ఇది తులనాత్మకంగా తెలుపుతుంది.
3. **γ – వైవిధ్యం:** ఒక విశాల భౌగోళిక ప్రాంతంలోని విభిన్న జీవ సమాజాల్లో మొత్తం వైవిధ్యాన్ని 'గామా వైవిధ్యం'గా పేర్కొంటారు.

మెగా బయోడైవర్సిటీ దేశాలు

మెక్సికో 2002లో ప్రపంచవ్యాప్తంగా అధిక జీవ వైవిధ్యం, సంప్రదాయ విజ్ఞానానికి నిలయంగా ఉన్న దేశాలను (Like-minded Mega Diverse Countries) గుర్తించింది. Conservation International గుర్తించిన 17 మెగా బయోడైవర్సిటీ దేశాల జాబితా..

1. ఆస్ట్రేలియా 2. బ్రెజిల్
3. చైనా 4. కొలంబియా
5. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో
6. ఇక్వెడార్ 7. ఇండియా
8. ఇండోనేషియా 9. మడగాస్కర్
10. మలేషియా 11. మెక్సికో
12. పపువ న్యూగినియా
13. పెరూ 14. ఫిలిప్పీన్స్
15. దక్షిణాఫ్రికా
16. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
17. వెనిజులా

ఈ జాబితాలో పేర్కొన్న మొదటి దేశంలో అత్యధిక జీవ వైవిధ్యం, చివరి దేశంలో తక్కువ జీవ వైవిధ్యం ఉంటుంది.

జీవ వైవిధ్య హాట్ స్పాట్స్

అధిక జీవ వైవిధ్యానికి నిలయంగా ఉండి ముప్పు పొంచి ఉన్న జీవ భౌగోళిక ప్రాంతాలను 'బయోడైవర్సిటీ హాట్‌స్పాట్స్'గా పేర్కొంటారు.

నార్మన్ మేయర్స్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త ఈ భావనను మొదటిసారిగా ప్రతిపాదించాడు. 1985–90లో ఈయన ప్రచురించిన "The Environment" అనే ఆర్టికల్‌లో దీని గురించి ప్రస్తావించాడు. 1996లో Conservation International ఈ భావనపై పరిశోధన చేసి మేయర్స్‌తో ఏకీభవించింది.

ఏదైనా ఒక భౌగోళిక ప్రాంతాన్ని బయోడైవర్సిటీ హాట్‌స్పాట్‌గా గుర్తించడంలో రెండు అంశాలను ప్రామాణికంగా తీసుకుంటారు.

1. కనీసం 1500 జాతుల నాళిక కణజాలయుత మొక్కలు (Vascular Plants) ఎండమిక్ (స్థానియ) జాతులుగా ఆ ప్రాంతానికే పరిమితమై ఉండాలి.
2. కనీసం 70 శాతం తమ సహజ ఆవాసాన్ని లేదా వృక్షజాలాన్ని కోల్పోయి ఉండాలి.

1999లో ఇలాంటి 25 ప్రాంతాలను గుర్తించారు. ఆ తర్వాత మరో 10 ప్రదేశాలను గుర్తించారు. నార్మన్ మెయిర్స్ 1999లో "Hotspots: Earth's Biologically Richest and Most Endangered Terrestrial Eco-region" పుస్తకాన్ని ప్రచురించారు. 2000లో దీన్ని 'నేచర్' అనే అంతర్జాతీయ పత్రికలో ప్రచురించారు. 2007లో రస్సెల్ మిట్టర్ మియర్ అనే శాస్త్రవేత్త "Hotspots Revisited" అనే గ్రంథాన్ని రచించాడు.

ప్రపంచంలో ప్రస్తుతం 35 బయోడైవర్సిటీ హాట్‌స్పాట్లు ఉన్నాయి. **అవి:**

ఉత్తర, మధ్య అమెరికా

1. కాలిఫోర్నియా ఫ్లోరిస్టిక్ ప్రావిన్స్
2. మ్యాడ్రియన్ పైన్ ఓక్ ఉడ్‌లాండ్స్
3. మిసో అమెరికా
4. కరేబియన్ దీవులు

దక్షిణ అమెరికా

1. టంబెస్ చోకో మ్యాగ్డెలిన
2. ట్రాపికల్ ఆండీస్
3. చిలీయన్ వింటర్ రెయిన్‌ఫాల్ వాల్డీవియన్ ఫారెస్ట్
4. బ్రెజిల్ సిర్రాడో
5. బ్రెజిల్ అట్లాంటిక్ ఫారెస్ట్

యూరప్, మధ్య ఆసియా

1. కాకాసస్
2. మధ్య ఆసియా అడవులు
3. మధ్యధరా ప్రాంతం
4. ఇరాన్ అనతోలియన్

ఆఫ్రికా

1. పశ్చిమ ఆఫ్రికా – గినియా అడవులు
2. సక్కులెంట్ కరూ
3. కేప్ ఫ్లోరోస్టిక్ ప్రాంతం
4. మపుటలాండ్ – పాండో లాండ్ ఆల్బని
5. తూర్పు ఆఫ్రికా తీర అడవులు
6. ఈస్ట్రన్ అఫ్రోమోంటేన్
7. హార్న్ ఆఫ్ ఆఫ్రికా
8. మడగాస్కర్ – హిందూ మహాసముద్ర దీవులు

ఆసియా పసిఫిక్

1. పశ్చిమ కనుమలు – శ్రీలంక
2. హిమాలయాలు
3. ఇండో బర్మా
4. నైరుతి చైనా
5. ఫిలిప్పీన్స్
6. సుందా లాండ్
7. వాలేసియా
8. న్యూ కాలిడోనియా
9. ఈస్ట్ మెలనేసియా అడవులు
10. పాలినేసియా మైక్రోనేసియా
11. న్యూజిలాండ్
12. జపాన్
13. నైరుతి ఆస్ట్రేలియా
14. తూర్పు ఆస్ట్రేలియా

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్యసమితి 'జీవ వైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
   ఎ) 2001–10 బి) 2011– 20
   సి) 2021–30 డి) 1991–2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
   ఎ) ఏప్రిల్ 22 బి) మే 22
   సి) జూన్ 20 డి) డిసెంబర్ 21
3. "Convention on Biological Diversity" అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
   ఎ) యునెస్కో బి) యూఎన్ఈపీ
   సి) ఎ, బి డి) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో 'లయన్ టెయిల్డ్ మకాక్' అనే కోతి కనిపిస్తుంది?
   ఎ) పశ్చిమ కనుమలు
   బి) ఈశాన్య హిమాలయాలు
   సి) తూర్పు కనుమలు
   డి) అండమాన్ నికోబార్ దీవులు
5. "Conservation International" అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
   ఎ) మెక్సికో బి) నైరోబి
   సి) లండన్ డి) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయోడైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
   ఎ) శ్రీలంక బి) వెనిజులా
   సి) కొలంబియా డి) ఇండోనేసియా
7. ప్రపంచంలోని మెగా బయోడైవర్సిటీ కేంద్రాల్లో భారత్ స్థానం?
   ఎ) 3 బి) 5 సి) 7 డి) 9
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న "Convention on Biological Diversity" (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   ఎ) 1993 బి) 1994
   సి) 1995 డి) 1996
9. 'నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ' ఎక్కడ ఉంది?
   ఎ) చెన్నై బి) బెంగళూరు
   సి) తిరువనంతపురం డి) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) జెనీవా బి) న్యూఢిల్లీ
    సి) వాషింగ్టన్ డి) నైరోబి
11. 'వరల్డ్ ఎర్త్ డే'ను ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) మార్చి 22
    బి) ఏప్రిల్ 22
    సి) సెప్టెంబర్ 16
    డి) అక్టోబర్ 12
12. భారత్‌లో ఉభయచర వైవిధ్యం అధికంగా ఉన్న ప్రాంతం ఏది?
    ఎ) వింధ్య పర్వతాలు
    బి) పశ్చిమ కనుమలు
    సి) పశ్చిమ హిమాలయాలు
    డి) తూర్పు కనుమలు
13. బట్టమేక పక్షులు (Great Indian Bustard) ఎక్కువగా ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తెలంగాణ
    సి) మధ్యప్రదేశ్ డి) రాజస్థాన్
14. కర్ణాటకలో ఎన్ని టైగర్ రిజర్వులు ఉన్నాయి?
    ఎ) 4 బి) 5 సి) 6 డి) 7
15. ఏ జీవి నుంచి లభించే ప్రత్యేక నూనెను ఔషధాలు, పర్‌ఫ్యూమ్‌ల తయారీలో ఉపయోగిస్తారు?
    ఎ) చింకారా బి) కృష్ణజింక
    సి) కస్తూరి జింక డి) సాంబారు దుప్పి
16. 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' చిహ్నం ఏది?
    ఎ) ధ్రువ ఎలుగుబంటి
    బి) పాండా
    సి) నీలి తిమింగలం డి) ఏదీకాదు
17. 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' ఎక్కడ ఉంది?
    ఎ) బెంగళూరు బి) గౌహతి
    సి) డెహ్రాడూన్ డి) తిరువనంతపురం
18. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
    ఎ) గిర్ అడవులు
    బి) వేనాడ్ అభయారణ్యం
    సి) పెంచ్ జాతీయ పార్కు
    డి) పైవన్నీ

సమాధానాలు

1) బి; 2) బి; 3) బి; 4) ఎ; 5) డి; 6) ఎ; 7) సి; 8) ఎ; 9) ఎ; 10) డి; 11) బి; 12) బి; 13) డి; 14) సి; 15) సి; 16) బి; 17) సి; 18) ఎ.

Capital punishment was regarded as

MODEL QUESTIONS

Directions (Q.No. 1-5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The two colleges (1)/ have a reciprocal arrangement (2)/ whereby students from one college (3)/ can attend classes for the other. (4)/ No error (5)
2. You may (1)/ need to reconfigure (2)/ the firewall if you added (3)/ a new machine to your network. (4)/ No error (5)
3. The leading banks (1)/ are expected to redouble (2)/ their efforts to keep (3)/ the value of the dollar down. (4)/ No error (5)
4. The number (1)/ of employees was (2)/ reduced (3)/ to forty from twenty five. (4)/ No error (5)
5. The study program (1)/ concentrates more (2)/ on group work and placed less reliance (3)/ on lectures. (4)/ No error (5)

Directions (Q.No. 6 - 10) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

6. The project is to go ahead following renewed promises of aid from the United Nations.
   1) Going head fast
   2) Going steadfast
   3) Go head 4) Go faster
   5) No correction required
7. A friend of mine has called her birthday party.
   1) Called of 2) Called off
   3) Called with 4) Called us
   5) No correction required
8. IT is being blamed by some for being the cause for the digital division between the people and the states.
   1) Division among
   2) Divide between
   3) Divide among
   4) Devise among
   5) No correction required
9. We talked to the concerned person about the payment of fees.
   1) Responsible person
   2) Respondent person
   3) Concerned people
   4) Person concerned
   5) No correction required
10. When I have gone to his house, he was having lunch.
    1) Has gone 2) Was going
    3) Gone 4) Went
    5) No correction required

Directions (Q.No. 11-15): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) This light energy through a photochemical process is transformed into nerve energy
B) This interpretation is based on past experience
C) Hence to a considerable extent seeing is a learned skill
D) Seeing is a complex act wherein the optical system of the eye takes light emanating from the object and forms an image on a light-sensitive layer, the retina.
E) And passes through the visual pathways to the brain.
F) In the broadest sense seeing is not complete until what is seen is interpreted by the observer

11. What is the SECOND sentence after rearrangement?
    1) A 2) B 3) C 4) D 5) F
12. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) F 5) E
13. What is the FIFTH sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F
14. What is the FIRST sentence after rearrangement?
    1) B 2) A 3) C 4) D 5) E
15. What is the LAST sentence after rearrangement?
    1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 16-25): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

16. Make sure you get your mail____ to your new address.
    1) send 2) posted
    3) reached 4) delivered
    5) redirected

BANK EXAMS

General English

17. Capital punishment was regarded as____ and ____.
    1) criminal, moral
    2) legal, binding
    3) constitutional, convenient
    4) inhuman, immoral
    5) prosecution, witness
18. Under the new regulations____ on office equipment will be ____ controlled.
    1) spending, strictly
    2) selling, lightly
    3) buying, regularly
    4) taking, severely
    5) costing, vigorously
19. The calm of the countryside came as a welcome relief from the____ and ____ of city life.
    1) rush, josh
    2) tension, worries
    3) quick, vibrant
    4) hustle, bustle
    5) rustle, ruthless
20. Heavy reliance on one client is_____when you are building up a business.
    1) advantage 2) profitable
    3) relief 4) relentless
    5) risky
21. There is_____ some reluctance on the part of all the employees to become _____in this project.
    1) of course, part
    2) after all, interested
    3) overall, associate
    4) still, involved
    5) in turn, attached
22. The incident _____as a timely reminder of just how _____ mountaineering can be.
    1) saved, fright
    2) termed, depressing
    3) posted, treacherous
    4) remains, responsible
    5) served, dangerous
23. Three students were removed from the school for ____ bad behavior.
    1) percolate 2) perceptive
    3) permissive 4) persistent
    5) personified
24. Troops ____ an attempt to ____ the south of the island.
    1) refused, diffuse
    2) attacked, slaughter
    3) resist, attack
    4) charged, protest
    5) repelled, infiltrate
25. To the surprise of many, employees reported that, graduates are__ in writing and problem___skills.
    1) deficient, solving
    2) proficient, probing
    3) well versed, poking
    4) suitable, posing
    5) many, posting

Directions (Q.No. 26-30): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Psychiatrists have observed that no other inadequacy creates as great a sense of frustration and failure as a reading difficulty. This is partly due to the fact that everyone is expected to be able to read adequately in order to advance in his schooling. Reading is also considered a criterion, in the cultural sense, of an individual's mental ability. If a person is deficient in some academic subject such as arithmetic or geography, he can **avoid** facing his inadequacy by avoiding those subjects. A reading defect cannot, however, be easily circumvented. His disability is brought to his attention, not only when he attends school, but in almost every other situation. He finds himself culturally in an inferior position because he cannot read books as ably as others, nor in some cases can he even read the newspapers with a **semblance** of competence. In one sense, therefore, the person with a serious reading defect finds himself in the same cultural position as the illiterate. He is reputationally classified by his fellow-men either as an inferior individual or as a queer person. As he grows older he is less able to rationalize the defect or to avoid the conflict associated with his deficiency and therefore accumulates further and further **frustration**.

26. Which of the following best expresses the central meaning of the passage?
    1) The ability to read is a yardstick of a person's mental ability.
    2) A reading difficulty creates a greater conflict and sense of frustration than any other inadequacy.
    3) All people are expected to be able to read competently.
    4) Anyone who has difficulty in reading is considered either inferior or peculiar.
    5) As he grows younger he is less able to rationalize the defect.
27. The defect which cannot be thwarted is
    1) disability to attend school
    2) disability to comprehend thoughts
    3) disability to compute mathematics
    4) disability to recollect geography
    5) disability to read
28. The antonym of **frustration** is
    1) contentment 2) irritation
    3) nuisance 4) disturbance
    5) annoyance
29. The synonym of **semblance** is
    1) airs 2) reschedule
    3) appearance 4) register
    5) summon
30. The synonym of **avoid** is
    1) evade 2) aversion
    3) avid 4) keen
    5) fervent

KEY

1) 4	2) 3	3) 3	4) 4
5) 3	6) 5	7) 2	8) 3
9) 4	10) 4	11) 1	12) 5
13) 2	14) 4	15) 3	16) 5
17) 4	18) 1	19) 4	20) 5
21) 4	22) 5	23) 4	24) 5
25) 1	26) 2	27) 5	28) 1
29) 3	30) 1		